RNI NO. APTEL/2008/23088



# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY
నిజం మా విజన్
తెలుగు దినపత్రిక

17వ వసంతంలోకి దిగ్విజయంగా..

4 నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల చప్పుడు తెలంగాణ పత్రిక..

కరీంనగర్ | సంపుటి : 16 | సంచిక : 293 | ఎడిటర్ : బి. వెంకటేశం | సోమవారం, జనవరి, 27, 2025 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-

రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా

## గణతంత్ర వేడుకలు..







సికింద్రాబాద్ పరేడ్‌గ్రౌండ్స్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించిన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ
పాల్గొన్న సీఎం రేవంత్,ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, ఎమ్మెల్యేలు..
రాష్ట్రాల హక్కులను హరిస్తే సహించబోం
మోడీకి రేవంత్ స్ట్రాంగ్ వార్నింగ్
నాలుగు కొత్త పథకాలను ప్రారంభించిన రేవంత్ రెడ్డి
పద్మ పురస్కారాల ఎంపికలో కేంద్రం వివక్ష చూపిందన్న సీఎం రేవంత్
తెలంగాణ నుంచి పలువురు ప్రముఖుల పేర్లు ప్రతిపాదించినా పరిశీలించలేదంటూ రేవంత్ అసంతృప్తి
139 పద్మ పురస్కారాల్లో తెలంగాణకు కనీసం ఐదు కూడా ప్రకటించలేదన్న రేవంత్...

**హైదరాబాద్, జనవరి, 26, తెలంగాణ పత్రిక :** రాష్ట్ర వ్యాప్తంగా గణతంత్ర వేడుకలు ఘనంగా జరుగుతున్నా యి. దీనిలో భాగంగా సికింద్రాబాద్ పరేడ్‌గ్రౌండ్స్‌లో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, ఎమ్మెల్యేలు, పాల్గొన్నారు.

ఈ సందర్భంగా గవర్నర్ జిష్ణుదేవ్ మాట్లాడుతూ.. ప్రజాప్రభుత్వం తెలంగాణ సంస్కృతికి పెద్దపీట వేస్తుంది. అందెశ్రీ రాసిన జయజయహే గీతాన్ని రాష్ట్ర గీతంగా ప్రకటించాం. వ్యవసాయం రాష్ట్ర ఆర్థికరంగానికి వెన్నెముక. రైతులను ఆదుకునేందుకు రుణమాఫీ చేశాం. 25 లక్షల మందికిపైగా రైతుల రుణాలు మాఫీ చేశాం. ప్రజా ప్రభుత్వం కర్షకులకు రైతు భరోసా అందిస్తుంది. వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇస్తున్నాం. సన్నరకం బియ్యానికి బోనస్ అందించాం. 2024 వానాకాలంలో 1.59 కోట్ల టన్ను ధ్యానంఉత్పత్తి చేశాం. ఉచిత బస్సు రవాణాతో మహిళలకు రూ.4500 కోట్లు ఆదాచేశామని చెప్పారు.. యూజీసీ నిబంధనలు మార్పు చేయాలని చూడటం రాజ్యాంగంపై దాడి చేసినట్లే అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఆదివారండాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఓపెన్ యూనివర్సిటీ కేవలం సర్టిఫికెట్ల కోసం మాత్రమే కాదని, సామాజిక బాధ్యతఉందని ఆనాడు పీవీ నరసింహారావు ముందుకు తీసుకెళ్లారని గుర్తుచేశారు. సమాజంలో సమస్యలకు ఇక్కడి నుంచే పరిష్కారం ప్రారంభం కావాలన్నారు. విద్యా హక్కును దూరం చేసే హక్కు పాలకులకు ఎవరూ ఇవ్వలేదని, నిర్లక్ష్యానికి గురవుతున్న విద్యావ్యవస్థను గాడిన పెట్టేందుకు తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని చెప్పారు. తెలంగాణ ప్రజలఆకాంక్షలకునుగుణంగా తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా యూనివర్సిటీలను బలోపేతం చేసేందుకు వీసీలను నియమించామని రేవంత్ రెడ్డి అన్నారు.



దేశ రాజధానిలో ఘనంగా గణతంత్ర

## దినోత్సవం..



ఢిల్లీలోని కర్తవ్య పథ్ లో రిపబ్లిక్ డే వేడుకలు
ఏటికొప్పాక బొమ్మలు కాన్సెప్ట్ తో ఏపీ శకటం
అందరి దృష్టిని ఆకర్షించిన ఏపీ శకటం
దేశ ప్రజలకు ప్రధాని మోదీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు
ఈ వేడుక మన రాజ్యాంగ విలువలను కాపాడుతుందన్న ప్రధాని మోదీ
అభివృద్ధి చెందిన దేశంగా భారత్‌ను నిర్మించడంలో ప్రధాని మోదీకి సహకరిస్తానని ప్రతిజ్ఞ చేద్దామన్న అమిత్ షా

**న్యూఢిల్లీ, జనవరి, 26 :** భారత రిపబ్లిక్ డే (జనవరి 26) సందర్భంగా దేశ రాజధాని ఢిల్లీలోని కర్తవ్య పథ్ లో నిర్వహించిన పరేడ్ కార్యక్రమం దేశ సమగ్రతను, సత్తాను, సాంస్కృతిక వైవిధ్యాన్ని, రక్షణ రంగ పాటవాన్ని చాటేలా అత్యంత ఘనంగా సాగింది. ఈ రిపబ్లిక్ డే పరేడ్ లో వివిధ రాష్ట్రాల శకటాలు అందరినీ ఆలరించాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి కూడా శకటం ఈ పరేడ్ లో పాల్గొంది. ఏపీ శకటాన్ని ప్రఖ్యాత ఏటికొప్పాక లక్క బొమ్మల కాన్సెప్ట్ తో రూపొం దించారు. ఎటు చూసినా నునుపుగా ఉండేలా తయారు చేసే ఈ లక్క బొమ్మలు సృజనాత్మకతకు మారుపేరులా నిలుస్తాయి. ప్రధాని నరేంద్ర మోదీ కూడా వివిధ సందర్భాల్లో ఏటికొప్పాక బొమ్మల విశిష్టతను కొనియాడారు.

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దేశ ప్రజలకు 76వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ రాజ్యాంగాన్ని రూపొందించి ప్రజాస్వామ్యం, గౌరవంతో పాటు ఐక్యతగా దేశ అభివృద్ధి ప్రయాణం సాగేలా కృషి చేసిన మహనీయులం దరికీ ఈ సందర్భంగా నివాళులర్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ వేడుక మన రాజ్యాంగ విలువలను కాపాడుతుందన్నారు. బలమైన సంపన్నమైన దేశాన్ని నిర్మించే దిశగా మన ప్రయ త్నాలను బలోపేతం చేస్తుందని ఆశాభా వం వ్యక్తం చేస్తూ మోదీ ట్వీట్ చేశారు. దేశ విదేశాల్లో ఎంతో ఖ్యాతి పొందిన ఈ బొమ్మలే కా న్సెప్ట్ గా నేడు ఏపీ శకటం రిపబ్లిక్ డే వేడు కల్లో అందరి దృ ష్టిని ఆకర్షించింది. ఏపీ శకటం ముందు భాగంలో వినాయ కుడి బొమ్మ, వెనుకభాగంలో వెంకటేశ్వర స్వామి బొమ్మలు ఏర్పాటు చేశారు.

## బాలయ్యపై అభినందనల వర్షం

- బాలకృష్ణకు ప్రతిష్ఠాత్మక పద్మభూషణ్ అవార్డు
- శుభాకాంక్షలు తెలిపిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి
- బాలకృష్ణను ఆయన నివాసంలో సత్కరించిన కిషన్ రెడ్డి




**హైదరాబాద్,జనవరి,26,తెలంగాణ పత్రిక :** పద్మ భూషణ్ పురస్కారానికి ఎంపికైన టాలీవుడ్ కథానాయకుడు,హిందూపురం హ్యాట్రిక్ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణపై అభినందనల జడివాన కురుస్తోంది. హైదరాబాదులోని ఆయన నివాసం సందర్శకులతో రద్దీగా మారింది. ఈ ఉదయం నుంచి ప్రముఖులు ఆయన నివాసానికి వచ్చి స్వయంగా అభినందిస్తున్నారు. తాజాగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి జూబ్లీహిల్స్ లోని బాలకృష్ణ నివాసానికి వచ్చారు. ప్రతిష్ఠాత్మక పద్మ భూషణ్ అవార్డుకు ఎంపికైన సందర్భంగా ఆయనను అభినందించారు. బాలయ్య తెలుగు చిత్రపరిశ్రమకు విశేష సేవలు అందించారని, అందుకే ఈ విశిష్ట పురస్కారం ఆయనను వరించిందని కిషన్ రెడ్డి కొనియాడారు. బాలకృష్ణ తిరుగులేని నటుడు అనే విషయం పక్కనబెడితే... ప్రజలకు అందిస్తున్న సేవలకు గాను పద్మభూషణ్ అందుకునేందుకు మరింత అర్హుడని పేర్కొన్నారు.

## ఇది అంతం కాదు ఆరంభం...

- 4 పథకాల ద్వారా ప్రజల సంక్షేమానికి 45 వేల కోట్లు ఖర్చు - డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క





**తెలంగాణ పత్రిక ఖమ్మం కొనిజర్ల (జనవరి 26):** కొణిజెర్ల మండలం చిన్న గోపతి గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన భాగంగా నాలుగు పథకాల ప్రారంభోత్సవ గ్రామసభలో రాష్ట్రఉపముఖ్యమంత్రి, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కలెక్టర్ ముజమిల్ ఖాన్ కలిసి ప్రారంభించారు ఈ సందర్భంగా డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మాట్లాడుతూ,స్వాతంత్ర్యం వచ్చిన తరువాత రాజ్యాంగాన్ని తయారు చేసుకుని నేడు అమలు చేసుకున్న పవిత్రమైన రోజు అని, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా ఉంటూ ప్రపంచంతో పోటీ పడేలా ఎదిగేందుకు మన రాజ్యాంగం బలమైన పునాదులు వేసిందని అన్నారు. పరమ పవిత్రమైన ఈ రోజు 4నూతన పథకాలను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ నాలుగు పథకాల క్రింద సంవత్సరానికి ప్రజలకు 45వేల కోట్లు అందించడం జరుగుతుందని అన్నారు. ఈరాజ్యాంగాన్ని భిన్నంగా లేదా రాజ్యాంగాన్ని మార్చాలని మా సొంత బావాజలాన్ని దేశ ప్రజలపై రుద్దాలని కానీ కొన్ని రాజకీయ పార్టీలు సైతం ఉన్నాయి వాటిలో గత పది సంవత్సరాలు బిఆర్ఎస్ పార్టీ సంమనత్వం లేని నాయకత్వం భారత రాజ్యాంగాన్ని మార్చాలని కేసీఆర్ టిఆర్ఎస్ పార్టీ అనుకున్నారు కాని దానికి భిన్నంగా ప్రజలు తిరస్కరించారని అన్నారు ఈ దేశం అత్యంత అంతా నిరుపేదలకు ఇల్లు, రేషన్ కార్డు దశబ్దకాలం అల్లల్లాడిపోతున్న పేదలకి భూమిలేని వ్యవసాయ కుటుంబానికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ప్రవేశపెట్టామన్నారు గతంలో పాలకులు రైతు కూలీలు, పేదలకు ఇండ్ల గురించి ఆలోచన చేయలేదని అన్నారు. నేడు భూమి లేని రైతు కూలీలకు సంవత్సరానికి 12 వేల ఆర్థిక సహాయం, ఇండ్లు లేని చివరి పేద కుటుంబానికి ఇండ్లు ఇచ్చేవరకు ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమం కొనసాగుతుందని అన్నారు ఇది అంతం కాదు ఆరంభం మాత్రమే ఇందిరమ్మ రాజ్యం క్రింద సంపద సృష్టించి పేదలకు పంచడమే లక్ష్యమని అన్నారు.

## మహాకుంభమేళాలో స్వచ్ఛమైన గాలి..!

- ఏర్పాట్లలో జపాన్ టెక్నిక్
- రెండేళ్ల క్రితమే మియవాకి టెక్నిక్ తో ప్రయాగ్ రాజ్ లో
- మొక్కలు నాటిన యోగి సర్కారు
- ప్రయాగ్ రాజ్ చుట్టుపక్కల ఏపుగా పెరిగిన చెట్లు
- 18 ఎకరాలలో ఏకంగా ఓ చిట్టడివి రూపుదిద్దుకుంది



**ప్రయాగ్ రాజ్:** మహాకుంభమేళా సందర్భంగా ప్రయాగ్ రాజ్‌లోని త్రివేణి సంగమానికి భక్తులు పోటెత్తుతున్నారు. నిత్యం కోట్లాదిమంది భక్తులు వచ్చి పుణ్య స్నానం చేసి వెళుతున్నారు. కోట్లాదిమంది ఒక్కచోట చేరినా కూడా అక్కడ స్వచ్ఛమైన గాలి వీస్తుండడం విశేషం. అయితే, దీని వెనక ఉత్తరప్రదేశ్ సర్కారు రెండేళ్ల కృషి దాగి ఉంది. మహాకుంభమేళా కోసం రెండేళ్ల ముందు నుంచే ఏర్పాట్లు ప్రారంభించిన యూపీ ప్రభుత్వం.. గాలి నాణ్యతపై ప్రత్యేక దృష్టిపెట్టింది. కోట్లాది మంది భక్తులు వచ్చే ప్రాంతం కావడంతో స్వచ్ఛమైన గాలి లభించే మార్గాలను అన్వేషించింది. అందులో భాగంగా జపాన్ టెక్నిక్ 'మియవాకి'ను ఉపయోగించి మొక్కలు నాటారు. ప్రయాగ్ రాజ్ పరిధిలో పదిచోట్ల మొత్తం 18.50 ఎకరాల్లో ఏకంగా ఓ చిట్టడివినే తయారుచేసింది.

## రాజ్ భవన్ లో ఎట్ హోమ్ కార్యక్రమం...

హాజరైన సీఎం రేవంత్ రెడ్డి.. - గవర్నర్ ఆధ్వర్యంలో తేనీటి విందు



**హైదరాబాద్,జనవరి,26,తెలంగాణ పత్రిక :** రిపబ్లిక్ డే సందర్భంగా హైదరాబాదులోని రాజ్ భవన్‌లో ఎట్ హోమ్ కార్యక్రమం నిర్వహించారు. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఎట్ హోమ్ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, హైకోర్టు సీజే జస్టిస్ సుజయ్ పాల్, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు హాజరయ్యారు. ఎట్ హోమ్ కార్యక్రమం సందర్భంగా... ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగను సన్మానించారు. మంద కృష్ణకు కేంద్రం పద్మశ్రీ అవార్డు ప్రకటించడం పట్ల ఆయనను అభినందించారు

కొచ్చి - చెన్నై ఇండిగో విమానంలో

## బాంబు బెదిరింపు కలకలం..!

కొచ్చి - చెన్నై ఇండిగో ఎయిర్‌లైన్స్ విమానంలో ఇద్దరు ప్రయాణీకుల మధ్య గొడవ తన వద్ద బాంబు ఉంది, పేల్చేస్తానంటూ బెదిరించిన ఓ ప్రయాణీకుడు..

చెన్నై ఎయిర్ పోర్టులో బాంబు బెదిరింపు కలకలం రేపింది. విమానం టేకాఫ్ అవుతున్న సమయంలో తన వద్ద బాంబు ఉందని, పేల్చేస్తామని ఓ ప్రయాణీకుడు బెదిరించడంతో తోటి ప్రయాణీకులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఈ ఘటన శనివారం అర్ధరాత్రి సమయంలో జరిగింది. అయితే చెన్నై విమానాశ్రయంలో విమానం లాండ్ అయిన వెంటనే అధికారులు విస్తృతంగా తనిఖీలు చేసి బాంబు లేదని నిర్ధారించడంతో అందరు ఊపిరి పీల్చుకున్నారు. ఇద్దరు ప్రయాణీకులను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారణ చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే.. చెన్నైకి కొచ్చి నుంచి 171 మంది ప్రయాణీకులతో శనివారం అర్ధరాత్రి ఇండిగో ఎయిర్‌లైన్స్ విమానం బయలుదేరింది.

## సిద్దయ్య కుటుంబానికి బియ్యం చేయూత



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక) జనవరి 26 :ఇటీవల మరణించిన తోట సిద్దయ్య కుటుంబానికి బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు కంతుల శంకర్ వారి కుటుంబాన్ని పరామర్శించి 50 కిలోల బియ్యాన్ని అందజేయడం జరిగింది. వారి కుటుంబానికి బీజేవైఎం వెన్ను దన్నుగా నిలుస్తుందని అన్ని విధాల ఆదుకుంటామని దైర్యం గా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కౌన్సిలర్ నెంబర్ వడ్డమాను నరేందర్ బూత్ అధ్యక్షులు ఎగ్గిడి సిద్ధులు మైనార్టీ మోర్చా నాయకులు ఎండి మక్షుద్ బింగి భాను గౌర సాయి కంతుల మల్లేష్ తదితరులు పాలుగోన్నారు.

## చారకొండ లో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవం వేడుకలు



తెలంగాణ పత్రిక,చారకొండ మండలంలో ఎంపీడీవో, సింగల్ విండో కార్యాలయం, ప్రభుత్వ పాఠశాలలో పలు ప్రభుత్వ కార్యాలయంలో 76 గణతంత్ర దినోత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. 76 సంవత్సరాలుగా గణతంత్ర దినోత్సవం జరుపుకోవడానికి కారణమైన మహనీయులను వాళ్ల త్యాగాలను గుర్తుతెచ్చుకుంటూ ఆదర్శంగా తీసుకొని ముందుకు ప్రజలు సాగాలని తెలుపుతూ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు ప్రజలకు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు, విద్యార్థులు, యువకులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధుల చెక్కుల పంపిణీ



పెద్ద గూడూరు /కొత్తగూడ/ గంగారం:- జనవరి 26. (తెలంగాణ పత్రికప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, గూడూర్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో, బ్లాక్ కాంగ్రెస్ ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన సమావేశంలో, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మాట తప్పకుండా 6 గ్యారంటీ అర్హులైనా వారికి అందిస్తున్నందుకు, వారికి మండలం తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తూ.. అనంతరం రాజన్ పల్లి, లక్ష్మీపురం గ్రామాలకు చెందిన, మహబూబాబాద్ పార్లమెంట్ స భ్యులు పోరిక బలరాం నాయక్ సహకారంతో, ముఖ్యమంత్రి సహాయ నిధుల నుండి, పది లక్షల రూపాయల చెక్ లు మంజూరు కాగా, వా టిని లబ్ధిదా రులకి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి, సొసైటీ చైర్మన్ చల్ల లింగారెడ్డి, మాజీ ఎంపీపీ, సర్పంచ్ నూనావత్ రమేష్ నాయక్, సొసైటీ వైస్ చైర్మన్ వేం శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎండి. యాకుబ్ పాషా, జిల్లా నాయకులు మాధవ పెద్ది అమరేందర్ రెడ్డి లు అందజేశారు. వారితో పాటుగా, కన్నబోయిన వెంకన్న, కోరే కుమార స్వామి, ఐలబోయిన సమ్మక్క, బ్లాక్ వైస్ ప్రెసిడెంట్ పెసరి శివ, మాజీ వార్డు సభ్యుడు శివ, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తిమ్మంపేటలో ఘనంగా గణతంత్ర దినోత్సవం

మంగపేట, జనవరి 26(తెలంగాణ పత్రిక)ములుగు జిల్లా మంగపేట మండలం తిమ్మంపేట గ్రామం లో అంబేద్కర్ సెంటర్ లో అంబేద్కర్ గ్రామ కమిటీ అధ్యక్షులు ఎల్పి కిరణ్ ఆధ్వర్యంలో 76 వ గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. తిమ్మంపేట అంబేద్కర్ గ్రామ కమిటీ ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి కొబ్బరికాయలు కొట్టారు. తదుపరి అంబేద్కర్ గ్రామ కమిటీ అధ్యక్షులు ఏల్పి కిరణ్ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కిరణ్ మాట్లాడు తూ.. భారత రాజ్యాంగం 1949 నవంబర్ 26న ఆమోదించబడినప్పటికీని మన భారతదేశములోని మనల్ని మనమే పరి పాలించుకునే విధి విధానం రూపుదిద్దుకోలేదు 1947 ఆగస్ట్ 15 ను న బ్రిటిష్ వారి నుంచి స్వతంత్రం పొందినాము కానీ భారతదేశం అధికారికంగా మనల్ని మనం పరిపాలించుకునే దిశా నిర్దేశం కాలేదుకనుక రాజ్యాంగ పరిషత్ కమిటీ లోని సభ్యులు అయినటువంటి డా బిఆర్ అంబేద్కర్ ఆరుగురు సభ్యులు దాదాపు రెండు సంవత్సరాల 11 నెలల 18రోజులు శ్రమించి వారి యొక్క జ్ఞానాన్ని ఆలోచనలను సమయాన్ని కేటాయించి భారత రాజ్యాంగాన్ని1950 జనవరి 26 రోజున భారతదేశంలో భారత రాజ్యాంగం నిర్మించడం జరిగింది అన్నారు.



# జాతీయ జెండాను ఆవిష్కరించిన కలెక్టర్

## అలరించిన విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు

### హాజరైన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఉత్తమ ఉద్యోగులు, సిబ్బందికి ప్రశంస పత్రాల అందజేత



సిరిసిల్ల, జనవరి26,(తెలంగాణ పత్రిక): గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా క్యాంప్ కార్యాలయం, కలెక్టరేట్ కార్యాలయం ఆవరణలో ఆవిష్కరించారు. అనంతరం జిల్లా పోలీసు కార్యాలయం ఆవరణలోని పరేడ్ గ్రౌండ్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముందుగా కలెక్టర్ జాతీయ జెండాను ఆవిష్కరించి, పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా అభివృద్ధి పనులు, వివిధ పథకాల సందేశాన్ని కలెక్టర్ వివరించారు. ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ అందజేసి, అభినందించారు. అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు గణతంత్ర దినోత్సవం సందర్భంగా వివిధ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల నృత్యాలు, ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ప్రతిష్టాత్మక పథకాల పై సీఎం వివరణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాలు, రేషన్ కార్డుల జారీ పై గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు. అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయని తెలిపారు. ఇది నిరంతర ప్రక్రియ అని స్పష్టం చేశారు.

# పండగల సాగిన ప్రజాపాలన

## - అర్హులందరికి నాలుగు సంక్షేమ పథకాలు.... ఆనందోత్సవంలో మెటుపల్లి గ్రామస్తులు- మండల పార్టీ అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్



చిన్నకోడూరు/ సిద్దిపేట, జనవరి 26 (తెలంగాణ పత్రిక): ప్రజా పాలన కార్యక్రమం పండగల జరిగిందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్ అన్నారు. ప్రజా పాలనలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చినా మాటకు కట్టుబడి ఘణతంత్ర దినోత్సవం సందర్భంగా నాలుగు పథకాలు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల పంపిణి నియోజకవర్గంలో చిన్నకోడూరు మండల పరిధిలోనీ మెటుపల్లి గ్రామాన్ని పైలట్ ప్రాజెక్టు గా అధికారులు ఎంపిక చేసి నిజమైన లబ్దిదారులకు ప్రొసీడింగ్స్ అందించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం బీఆర్ఎస్ హయాంలో 10 ఏండ్ల పాలనలో కనీసం ఒక్క రేషన్ కార్డు ఇవ్వకుండా మరియు పేదవారికీ ఇండ్లు ఇవ్వకుండా రైతు కూలీలను ఆదుకోకుండా కేసీఆర్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. అంతేకాకుండా ఈ నాలుగు పథకాల ప్రొసీడింగ్స్ అందుకున్న మెట్ పల్లి గ్రామస్తులు ఆనందంతో కాంగ్రెస్ ప్రభుత్వనికి.. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదములు తెలియజేశారు. త్వరలోనే మండలంలో వున్నా అన్ని గ్రామాల ప్రజలకు నిజమైన లబ్ధిదారులందరికి ఈ నాలుగు సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. అబద్దాపు బిఆర్ఎస్ నాయకుల మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని తెలిపారు. ప్రజలకు మంచి జరుగుతుంటే ఓర్వలేక హరీష్ రావు అనుచరుల కడుపు మండుతుందని ఏద్దేవా చేసారు. ఈ కార్యక్రమం లో మెటుపల్లి ఇందిరమ్మ కమిటీ సభ్యులు కోరిమి రాజు, సంపంగి పోచయ్య, బోశే స్వామి, కుంట అర్చన, కోరిమి లావణ్య,మండల పార్టీ ఉప అధ్యక్షులు సందబోయిన పర్శరాం, ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ పొన్నాల రాజేష్, మండల కన్వీనర్ కొమ్ము ప్రశాంత్, కిసాన్ సెల్ జిల్లా కార్యదర్శి పాకాల భూపతి రెడ్డి, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు చంద్ పాషా, ఫిషర్మెన్ జిల్లా కార్యదర్శి గుండు వెంకట్, యూత్ కాంగ్రెస్ మండల ఉప అధ్యక్షులు ఉడుత ప్రశాంత్, ఆయా గ్రామల ఇందిర్మ కమిటీ సభ్యులు బత్తిని గణేష్,నముండ్ల వినోద్, మిట్టపల్లి కనకరాజు,మంద శ్రీకాంత్, మహేష్, ఇర్మల్లా ముత్యం,మంకాళి యాదగిరి, కోర్రి శంకర్, ఎగుర్ల రాములు,నక్క రాజు, భాస్కర్, మాసం శేషు, తాళ్లపల్లి రాజు, కొమ్ము రాజు, పెరబోయిన కనకరాజు, కొమ్ము ఎల్లయ్య, రాజవర్ధన్ రెడ్డి,మహేందర్, య్యూసఫ్, గొట్టపర్తి చందు తదితరులు పాల్గొన్నారు

## ప్రజా సంక్షేమమే లక్ష్యంగా

# ప్రభుత్వం ముందుకు సాగుతోంది

### ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



చొప్పదండి, తెలంగాణ పత్రిక, జనవరి 26 చొప్పదండి మండలం చిట్యాలపల్లి గ్రామంలో పైలట్ ప్రాజెక్టులో భాగంగా చేపట్టిన రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి అర్హులైన లబ్ధిదారులకు కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతితో కలసి చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం మంజూరు పత్రాలను అందజేశారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి మండలంలోని ఒక గ్రామాన్ని పైలట్ ప్రాజెక్టుగా తీసుకొని సంక్షేమ పథకాలను అందించాలని ప్రభుత్వం నిర్ణయించిందని, దీనిలో భాగంగా గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నేడు మండలంలోని చిట్యాలపల్లిలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి మంజూరు పత్రాలను ఇవ్వడం జరిగిందన్నారు. రానున్న నాలుగేళ్లతో పాటు, మరో ఐదేండ్లు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుందని, నియోజకవర్గంలోని అర్హులైన ప్రతీ కుటుంబానికి సంక్షేమ పథకాలను అందజేస్తామన్నారు. ప్రభుత్వంపై వ్యతిరేక ప్రచారం చేస్తూ గ్రామాల్లో కొంతమంది ప్రజలను రెచ్చగొట్టడానికి ప్రయత్నం చేస్తున్నారని, వారు మాత్రం పదేళ్లు అధికారంలో ఉండి ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని అలాగే ఒక్క ఇల్లు కట్టించిన పాపాన పోలేదన్నారు. అబద్ధపు ప్రచారం చేసే వారిని నమ్మి ప్రజలు ఆందోళనకు గురి కావద్దన్నారు. చొప్పదండి నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి పెద్ద కొడుకునై సంక్షేమ పథకాలు వారి గడపలకు చేరవేర్చే విధంగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల, జిల్లాస్థాయి అధికారులతో పాటు మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా అవార్డుల ప్రధానం



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- జనవరి 26. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, గణతంత్ర దినోత్సవం సందర్భంగా, ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ కమలహాసన్ రెడ్డి, గూడూరు ఎక్సైజ్ స్టేషన్ సిఐ ఎన్. బిక్షపతి, హెడ్ కానిస్టేబుల్ పి.బుచ్చయ్య, కానిస్టేబుల్ కె. సుధాకర్ లను అవార్డులకు ఎంపిక చేయగా, వాటిని వరంగల్ డిప్యూటీ కమిషనర్ జి. అంజన్ రావు, సిఐ ఎన్. బిక్షపతి, హెడ్ కానిస్టేబుల్ పి.బుచ్చయ్య, కానిస్టేబుల్ కె. సుధాకర్ లకు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ అంజన్ రావు మాట్లాడుతూ.. ఒకే స్టేషన్ నుంచి ముగ్గురు రాష్ట్ర ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ కమలహాసన్ రెడ్డి లు అవార్డుకు ఎంపిక కావటం అభినందనీయ మని ప్రశంసించారు. అలాగే ప్రస్తుతం నడుస్తున్నటువంటి గుడుంబా నిర్మూలన స్పెషల్ డ్రైవ్ లో, చాలా యాక్టివ్ గా పని చేయాలని, పనిచేసి గూడూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో నాటు సారాయిని పూర్తిగా నిర్మూలించాలని దిశ నిర్దేశం చేశారు.

## వేములవాడ ఆల్ టు వీలర్ మెకానిక్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో 76 వ గణతంత్ర దినోత్సవ



వేములవాడ, జనవరి 26,(తెలంగాణ పత్రిక) రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ ఆల్ టు వీలర్ మెకానిక్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ ఎగిరివేయడం జరిగింది. భారత పౌరులందరికీ సమాన హక్కులు కల్పిస్తూ ప్రతీ ఒక్కరి ఆత్మగౌరవాన్ని కాపాడుతూ రూపొందించుకున్న రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజు సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ 76 వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేములవాడ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ వేములవాడ అధ్యక్షులు పిట్టల నాగరాజ్ ప్రధాన కార్యదర్శి మోటం సంజీవ్ క్యాషియర్ కందుల సురేష్ సంయుక్త కార్యదర్శి బోయిని కిషన్ సలహాదారులు గోయకారి శ్రీనివాస్ నర్సింగ్గి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు-మోతె రాజిరెడ్డి



వేములవాడ, జనవరి 26,(తెలంగాణ పత్రిక) భారత పౌరులందరికీ సమాన హక్కులు కల్పిస్తూ ప్రతీ ఒక్కరి ఆత్మగౌరవాన్ని కాపాడుతూ రూపొందించుకున్న రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజు సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ 76వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన తెలుగుదేశం పార్టీ వేములవాడ నియోజకవర్గ అడాక్ కమిటీ సభ్యులు టి,ఎన్,ఎస్,ఎఫ్ కరీంనగర్ పార్లమెంట్ అధ్యక్షులు మోతె రాజిరెడ్డి.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు...





నిర్మల్ జిల్లా లోకేశ్వరం జనవరి 26 (తెలంగాణ పత్రిక): మండల వ్యాప్తంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలలో జాతీయ జెండాలను ఆవిష్కరించారు. మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ మోతీరామ్, పోలీసు స్టేషన్ లో ఎస్సై జి. రమేష్, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో వెంకట రమేష్, అదేవిదంగా వివిధ గ్రామాల్లోని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ఆయా పంచాయతీ కార్యదర్శులు జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత డా. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు.

## ప్రజా పాలన పథకాలు ప్రారంభం..



(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు జనవరి 26: ప్రజాపాలన సంక్షేమ పథకాలు మండలంలోని హేమ్ల తండాలో శుక్రవారం కొత్త రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,ఇందిరమ్మ ఇండ్లు,రైతు భరోసా అధికారులు ప్రారంభించారు. స్పెషలా ఫీసర్ జినుగు మరియన్న,తహసిల్దార్ కోనిచింతల రాజు ఎంపీడీవో బాలరాజు మాట్లాడుతూ..ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎం పి ఓ బానోతు పద్మ,ఎంఎఒ షేక్ యాస్మిన్, పంచాయతీ కార్యదర్శి చందన, కాంగ్రెస్ పార్టీ జిల్లా నేత నాయిని సత్యపా ల్ రెడ్డి, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవం- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కలెక్టర్ ఇలా త్రిపాఠి



తెలంగాణ పత్రిక,నల్లగొండ జనవరి 26:76వ భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని నల్లగొండ జిల్లా కేంద్రంలోని పోలీస్ హెడ్ క్వార్టర్స్ మైదానంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి జాతీయ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. వివిధశాఖల ద్వారా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి వివరించారు. ఈ సందర్భంగా ఉత్తమ సేవలందించిన ప్రభుత్వ అధికారులు ఉద్యోగులకు,స్వచ్ఛంద సంస్థలకు జిల్లా కలెక్టర్, ఎస్పీ శరత్ చంద్ర పవార్ (ఐపీఎస్) తో కలిసి ప్రశంసపత్రాలను అందజేశారు. అనంతరం జిల్లాలో అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలపై వివరించారు. పోలీస్ శాఖ ద్వారా ఏర్పాటు చేసిన ప్రదర్శనశాలలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# సంపాదకీయం

## జనాభా పెంపుదల ఎవరికోసం?

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ మధ్య రాష్ట్రంలో పెద్ద ఎత్తున జనాభా పెంచాలని ప్రచారం చేస్తున్నారు. ఇటీవల ప్రకటించిన స్వర్ణాంధ్ర విజన్ 2047 డాక్యుమెంట్‌లో కూడా దీనిని ఒక ప్రధాన అంశంగా పొందుపరిచారు. అధికారంలోకి వచ్చిన వెంటనేగతంలో జనాభా నియంత్రణలో భాగంగా తీసుకొచ్చిన%ా%ఇద్దరు పిల్లల కంటే ఎక్కువ మంది ఉంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు అర్హత లేదనే చట్టాన్ని రద్దు చేశారు. ఇప్పుడు కనీసం ఇద్దరు పిల్లలు ఉంటేనే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి అర్హత కల్పిస్తూ త్వరలో చట్టం తేబోతున్నట్లు కూడా ప్రకటించారు. ఇకపై ఏ పథకం అమలు చేయాలన్నా కుటుంబ పరిమాణాన్ని ప్రామాణికంగా తీసుకుంటామని, ఇకపై జనాభా పెంచేందుకు ప్రోత్సాహకాలు కూడా ఇస్తామని ప్రచారం చేస్తున్నారు. రాష్ట్రంలో జనాభా పెంచాల్సిన అవసరాన్ని ప్రతిపాదిస్తూ దానికిగల కారణాలను కూడా తెలియజేస్తున్నారు. 2047 నాటికి భారతదేశం ప్రపంచంలోనే ఆర్థికంగా అభివృద్ధి చెందిన సంపన్న దేశంగా మారుతుందని, అలాగే ఆంధ్ర రాష్ట్రం కూడా 2.41 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థకు చేరి దేశంలోనే గాక ప్రపంచంలోనే అత్యంత సంపన్నమైన రాష్ట్రంగా మారుతుందని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం రాష్ట్రంలో జనాభా పెరుగుదల తగ్గే ప్రమాదం కనిపిస్తున్నదని ఇది ప్రమాదకరమని సూత్రీకరించారు. నేడు రాష్ట్ర జనాభా 5.38 కోట్లుగా ఉండగా 2031లో అది 5.42 కోట్లకు, 203 6కి 5.44 కోట్లకు చేరి 2051కి 5.41 కోట్లకు పడిపోతుందని అంచనా వేశారు. 2026లో ఒక జంట సగటున 1.51 మందికి జన్మనిస్తే 2051 నాటికి 1.07కి తగ్గిపోతుందని, ఇది ప్రమాదకరమని కనుక ఒక జంటకు సగటున 2.1 మంది పిల్లలు జన్మిస్తేనే జనాభా స్థిరంగా కొనసాగటం సాధ్యమవుతుందని అంటున్నారు. ఈ అంచనాల ఆధారంగా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో జనాభాను పెంచాల్సిన అవసరాన్ని తెలియజేస్తున్నారు. ముఖ్యంగా జనాభా పెంచడం ద్వారా ఆంధ్ర రాష్ట్రం లో పెద్దయెత్తున యుక్త వయస్సు కలిగిన జనాభాగా ఆంధ్ర రాష్ట్రం ఆవిర్భవిస్తుందని, ఈ అవకాశాన్ని రాష్ట్రం ఉపయోగించుకొని ప్రతి కుటుంబం సుసంపన్నం అవుతుందనే వాదనను ముందుకు తెచ్చారు. చంద్రబాబు నాయుడు 2050 నాటికి యువ జనాభా కలిగి ఉండటం వల్ల వచ్చే ప్రయోజనాల గురించి ఇప్పుడు మాట్లాడుతున్నారు. కాని నేడు ప్రపంచంలో అత్యంత యువ జనాభా కలిగిన దేశంగా భారత్ ఉంది. దేశ జనాభా ప్రస్తుత మధ్యస్థ వయస్సు 29.5 శాతంగా వుంది. యువత రూపంలోనేగాక పరిమాణంలో కూడా ఎక్కువ కోట్ల మంది యువ జనాభాను కలిగిన దేశం ప్రపంచంలో మరొకటి లేదు. 1991లో 15–59 వయస్సు మధ్య వున్న జనాభా 55.4 శాతం ఉండగా నేడు 65 శాతానికి పెరిగింది. ఈ వయస్సుల మధ్య వున్న జనాభానే పని చేయటానికి అందుబాటులో వున్న శ్రామిక జనాభాగా పరిగణిస్తారు. నేడు ఇంత పెద్ద సంఖ్యలో అందుబాటులో వున్న శ్రామిక జనాభా ప్రపంచంలో మరే దేశంలో లేరు. అలాగే ప్రతి ఏడాది 25 ఏళ్ల లోపు వయస్సు వున్న యువత 2 కోట్లకు పైగా శ్రామిక మార్కెట్ లోకి వస్తున్నారు. ఈ జనాభాను ఎందుకు ఉపయోగించు కోవడంలేదు? దీనికి చంద్రబాబు సమాధానం చెప్పటంలేదు. చెప్పలేరు కూడా? ఎందుకంటే వీరు అనుసరిస్తున్న విధానాలే దీనికి ముఖ్య కారణం. అందువల్లే 65 శాతం శ్రమ చేసే జనాభా దేశం కలిగివున్నా, కేవలం 45.2 శాతం మాత్రమే వినియోగించుకోగలుగుతున్నది. పట్టణ ప్రాంత మహిళా శ్రామికులలో ఇది 23.4 శాతం గానే వుంది. ఏ దేశమైనా శక్తివంతమైన జనాభా కలిగి ఉందనే దానికి రెండు ముఖ్యమైన సూచికలను పరిగణలోకి తీసుకుంటారు. ఆ జనాభాకి విద్య, వైద్య సదుపాయాలు, అవి అందుబాటులో ఉన్న తీరు, వాటి నిర్వహణలో ప్రభుత్వ పాత్ర కీలకమైనవిగా ఉంటాయి. ప్రపంచ దేశాలతో పోలిస్తే వీటిల్లో నేడు భారత దేశం, ఆంధ్ర రాష్ట్రం అత్యంత అధ్వాన్న స్థితిలో ఉన్నాయి. ఆంధ్ర రాష్ట్ర అక్షరాస్యత చూస్తే నేటికీ 72 శాతం మాత్రమే. మహిళా అక్షరాస్యతలో ఆంధ్ర రాష్ట్రం దేశంలో 35వ ర్యాంకుతో అట్టడుగున వుంది. విద్యా నమోదు నిష్పత్తి, చదువు నుండి మధ్యంతరంగా వైదొలగడం దారుణంగా ఉన్నాయి. పదవ తరగతి లోపున 16.3 శాతం విద్యార్థులు చదువులకు స్వస్తి పలుకుతున్నారు. ఇంటర్ స్థాయికి వచ్చేసరికి 56.7 శాతానికే పరిమితం అవుతున్నారు. ఉన్నత విద్యకి వచ్చే సరికి అది 36.5 శాతానికి పడిపోయింది. పదేపదే నైపుణ్యం గురించి చంద్రబాబు మాట్లాడుతున్నారు. వృత్తి నైపుణ్యంలో చైనా తన జనాభాలో 60 శాతం మందిని కలిగి వుంటే, అదే భారతదేశం కేవలం రెండు శాతం, ఆంధ్ర రాష్ట్రం ఒక శాతంలోనే వున్నాయి. ఇక ఆరోగ్య సూచికలు చూస్తే స్వాతంత్ర్యం వచ్చిన 78 ఏళ్ళు దాటినా ఆందోళనకరంగానే ఉన్నాయి. జీవిత కాలపు సగటు వయస్సు రాష్ట్రంలో నేటికీ 70 ఏళ్ళు దాటలేదు. తీవ్ర రక్తహీనతతో బాధపడే మహిళలు 50.5 శాతం ఉన్నారు. అదే వయస్సుకు తగ్గ బరువు లేనివారు 36 శాతం ఉండగా ప్రసూతి మరణాలు 65, సమతుల్య పోషకాహారం తీసుకోలేని వారు 56 శాతం నేటికీ ఉన్నారు. అలాగే అంటువ్యాధులు ప్రబలి ప్రజలను ఎలా బలి తీసుకుంటున్నాయో చూస్తున్నాం. నయా ఉదారవాద విధానాల అమలు ప్రారంభమైన తర్వాత దేశంలో ఈ విధానాలకు ఎక్కువ ప్రభావానికి గురైంది విద్యా, వైద్య రంగం. అందులో ఆంధ్ర రాష్ట్రం మొదటి స్థానంలో ఉంది. పెద్ద ఎత్తున ప్రైవేటు రంగాన్ని విస్తరించి లాభాల సరుకులుగా మార్చేశారు. ప్రభుత్వ పెట్టుబడుల కల్పన, ప్రభుత్వ జోక్యాన్ని ఈ రంగాల్లో దెబ్బ తీశారు. ఈ పరిణామాలు సమాజాన్ని రెండుగా విభజిస్తున్నాయి. ఉన్నత సదుపాయాలు, సేవలు కేవలం కొద్ది మందికే ఈ రంగంలో పరిమితం కాగా, అత్యధిక మంది నాణ్యత లేని సేవలకే పరిమితం అయ్యారు. ఆరోగ్య సంరక్షణపై ఖర్చు పెట్టలేని వారి సంఖ్య పెరిగిపోతూ వయస్సు పైబడుతున్న వారు పెద్ద ఎత్తున అనేక వ్యాధుల బారిన పడుతున్నారు. తగిన ఆదాయాలు లేకపోవడంతో కుటుంబాల్లో భారమైన వ్యక్తుల సంఖ్య పెరుగుతున్నది. అలాగే అతి తక్కువ మంది యువతను నైపుణ్యం కలిగిన వ్యక్తులుగా సృష్టిస్తూ అత్యధిక మందిని నైపుణ్యం లేని వారిగా మార్చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో భారతదేశం యువత ప్రపంచంలో ఏర్పడే అనేక నూతన అవకాశాలను కూడా అందిపుచ్చుకోలేక పోతున్నారు. వీటిని సరి చేయకుండా, విద్యా వైద్య రంగాలను ప్రభుత్వ పెట్టుబడులతో శక్తివంతమైనవిగాచేయకుండా పని చేసే వయస్సు కలిగిన వారి సంఖ్య పెరిగినా దేశ, రాష్ట్ర ప్రజలకు ఎలాంటి ప్రయోజనం ఉండదు. ఇప్పుడు విజన్ 2047లోఈ రంగాలను పూర్తిగా ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యం (పి 4) పేరుతో ప్రైవేట్ శక్తుల పరం చేయబోతున్నట్లు పేర్కొన్నారు. ఈ పరిస్థితుల్లో యువ జనాభా భవిష్యత్‌లో పెద్ద ఎత్తున నిరుద్యోగానికి, దోపిడికి గురవుతారనేది వాస్తవం. వాస్తవంగా ఈ కాలంలో యువతరం సంసార సాగరం ఈదేందుకు వెనుకాడుతున్నది. ఇది జనాభా క్షీణతకు దారితీస్తుంది.ఫలితంగా యువ శ్రామిక శక్తి గణనీయంగా తగ్గిపోతున్నది. పెళ్లి చేసుకొని పిల్లలను కనటానికి ముందుకు రావడం లేదు.

# పద్మశాలీలు..ఐక్యత చాటాలి..

### మున్సిపల్ చైర్పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్





జగిత్యాల పట్టణం, జనవరి 26, (తెలంగాణ పత్రిక): పద్మశాలీలు ఎక్కడున్నా ఐక్యతతో ఉండాలని జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని శ్రీ భక్త మార్కండేయ దేవాలయంలో పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో, మున్సిపల్ చైర్ పర్సన్ కు మున్సిపల్ పద్మశాలి కౌన్సిలర్లకు, పాలక వర్గం పదవి కలం ముగిసిన సందర్భంగా ఆత్మీయ సత్కారం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ మాట్లాడుతూ.. అన్ని రంగాల్లో ముందున్న పద్మశాలీలు రాజకీయ రంగంలో వెనుకంజలో ఉన్నారని, రానున్న రోజుల్లో ఐక్యతను చాటి రాజ్యాధికారం సాధించుకుందామని అన్నారు. మున్సిపల్ పాలక వర్గం తీర్మానంతో అంగడి బజార్ ప్రాంతంలో చేనేత మరమగ్గం చిహ్నంగా ఏర్పాటు చేసుకోవడం గర్వకారణం అన్నారు. అంగడి బట్టల వర్తక సంఘం ఆధ్వర్యంలో దుకాణం సదుపాయాలు కల్పించేందుకు కృషి చేశామని పద్మశాలి సంఘం అభివృద్ధికి, చేనేత సహకార సంఘం ఎండోమెంట్ నుండి మన సంఘం అధీనంలోకి వచ్చేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. బీసీ జనాభాలో అత్యధిక సంఖ్యలో ఉన్న పద్మశాలీకు చట్టసభల్లో తగిన ప్రాతినిధ్యం లేదని, అన్ని రాజకీయ పార్టీలు పద్మశాలీలను కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే వాడుకొని చట్టసభలకు ప్రాతినిధ్యం కల్పించకుండా విస్మరిస్తున్నాయని అన్నారు. గ్రామాల్లో వార్డు సభ్యుడి నుంచి అసెంబ్లీ వరకు పద్మశాలీల ప్రాతినిధ్యం ఉండే విధంగా రానున్న రోజుల్లో క్రియాశీలకంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని, పేర్కొన్నారు. పద్మశాలిలు యువత రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా రాణించాలని సూచించారు. విద్యా,వైద్య, పారిశ్రామికవేత్త, వ్యాపారవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. పద్మశాలీలు వచ్చే ఎన్నికల నాటికి రాజకీయ శక్తిగా ఎదగాలని అన్నారు. అనంతరం పద్మశాలి సేవా సంఘం అధ్యక్షుడు భోగ గంగాధర్ మాట్లాడుతూ.. రాబోయే రోజుల్లో పద్మశాలిల నాయకత్వాన్ని మరింత బలపర్చుకోవాలని పిలుపునిచ్చారు. అప్పుడే అభివృద్ధితో పాటు తగిన గౌరవం ఉంటుందన్నారు. మన కుటుంబంలో ఏమైనా ఇబ్బందులుంటే సర్దుకుపోవాలన్నారు. పద్మశాలీలు అంటే ఒక కులం కాదనీ ఒక కుటుంబం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు క్యాధాసు నవీన్, గుర్రం రాము, దాసరి లావణ్య, ఆల్లె గంగాధర్, పద్మశాలి సేవా సంఘ అధ్యక్షులు బోగ గంగాధర్ చిన్న (జిఆర్), ఉపాధ్యక్షులు బోగ రాజ్ కుమార్, జనరల్ సెక్రెటరి గాదాసు రాజేందర్, జాయింట్ సెక్రెటరి మనపురి మహేష్, ట్రేజరర్ కొక్కుల ప్రభాకర్, డైరెక్టర్లు మంచాల జమున, మ్యాన శబరీ, కస్తూరి నరేష్, కొప్పు సందీప్, వేముల శంకర్, సంబరి కళావతి మాజీ అధ్యక్షుడు అకుబత్తినీ శ్రీనివాస్, దాసరి మహేందర్ అంగడి బట్టల వర్తక సంఘం అధ్యక్షుడు ఎలిగేటి నర్సయ్య, మనపూరి శ్రీనివాస్, పద్మశాలి యువజన సంఘం నాయకులు అలిశెట్టి వేణు, మ్యాన రమేష్, కుసుంబ వినయ్, శేఖర్ కుల సంఘం నాయకులు తదితరులు ఉన్నారు.

## షూ వేసుకొని జెండా ఆవిష్కరణ అని వచ్చిన దుష్ప్రచారని ఖండించిన సీఐ

ఆందోల్ నియోజకవర్గం తెలంగాణ పత్రిక జనవరి 26రాయికోడ్ మండలం పోలీస్ స్టేషన్‌లో షూ వేసుకొని జెండా ఆవిష్కరణ అంటూ కొందరు వ్యక్తులు లోకల్ గ్రూపులలో సిఐ బూట్లు వేసుకొని జెండాను ఆవిష్కరించారు అంటూ దుష్ప్రచారం చేశారు దానిని ఖండిస్తూ జహీరాబాద్ రూలర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ హనుమంతు వివరణ ఇచ్చారు బాధ్యతగల ఉద్యోగంలో ఉన్న నేను జెండా ఆవిష్కరించడానికి షూ నుండి టోపీ వరకు ఏ ఒక్కటి లేకున్నా జెండాను అవమానపరిచినట్టే అని వివరణ ఇచ్చారు జెండాను గౌరవించడం అంటే షూ నుండి టోపీ వరకు ప్రతి ఒక్కటి ధరించి జెండా ఆవిష్కరణ చేస్తేనే జెండాకు గౌరవ వందనం ఇచ్చినట్టు ఉంటుంది లేదంటే జాతీయ జెండా ను అవమాన పరిచినట్టు అవుతుందని సిఐ హనుమంతు వివరణ ఇచ్చారు ఎవరికైనా తెలియకపోతే పూర్తి వివరాలు సేకరించి నా తర్వాత ఇలా లోకల్ గ్రూపులలో ప్రచారం చేయాలి వివరాలు తెలియకుండా మాకు ఏదో న్యూస్ దొరికింది కదా ఫోటో దొరికింది కదా ఏదైనా చేసేస్తాం ఏదో బట్ట కాల్చి మీద వేస్తామంటే ఊరుకునేది లేదు అలా చేసిన వారిపై తగిన చర్యలు తీసుకుంటాను నేనేమైనా గుడికి వెళ్లి గుడిలో దేవుణ్ణి ఏమైనా అవమానించానా గుడిలోకి వెళ్ళినప్పుడు లేదా మసీదులోకి వెళ్ళినప్పుడు విప్పి వెళతాం అంతే తప్ప అఫీషియల్ గా ఉన్న ప్రతి ప్రోగ్రాం లో పూర్తి యూనిఫామ్ తో మా కర్తవ్యాన్ని నిర్వర్తిస్తాం జాతీయ జెండాకి పూర్తి గౌరవం ఇవ్వడం కోసం నేను పూర్తి యూనిఫామ్ లో ఉండి జెండా ఆవిష్కరించడం నా ధర్మం కాబట్టి పూర్తి యూనిఫాంలోనే జెండాను ఆవిష్కరించాను



## కన్నూర్ లో మార్మోగిన సిద్ధార్థ విద్యాలయం విద్యార్థుల ఆటపాట

### - ఈదునూరి అవంతిక, డాకూరి దీపిక లకు పెర్క రమాకాంత్ నగదు అందజేత

### - విద్యార్థుల ఆట పాట లతో దద్దరిల్లిన సిద్ధార్థ స్కూల్

కమలాపూర్ తెలంగాణ పత్రిక ప్రతినిధి ( జనవరి 26 )కమలాపూర్ మండల పరిధిలోని కన్నూర్ గ్రామం లో సిద్దార్థ విద్యాలయం లో 76 వ రిపబ్లిక్ డే ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల ఆటా, పాట లతో ఆ పాఠశాల మార్మోగింది. విద్యార్థుల ఉపాన్యాసాలు తల్లిదండ్రులలో సంతోషాన్ని నింపాయి. ఈ సందర్భంగా సిద్దార్థ విద్యాలయం ప్రిన్సిపల్ దొమ్మటి రమేష్ మాట్లాడుతూ తమ పాఠశాలలో విద్యార్థులకు చదువుతో పాటు, క్రమ శిక్షణ, సాంస్కృతిక కార్యక్రమాలు, సేవా కార్యక్రమాలు కూడా నిర్వహించి వారిలో సేవా గుణాన్ని అలవార్చుకునేలా చేస్తామని, అలాగే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా వచ్చిన కమలాపూర్ టీజేయూ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పెర్క రమాకాంత్, మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత చదువులు చదివి తల్లిదండ్రులకు మరియు గ్రామానికి, తాము చదువుకున్న పాఠశాలకు మంచి పేరు తేవాలని అన్నారు. అలాగే చదువు తో ఏదైనా సాధ్యమే అని చిన్నప్పటి నుండే చదువు పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు.సిద్దార్థ విద్యాలయం లో నాల్గవ తరగతి చదువుతున్న విద్యార్థులకు మొదటి ర్యాంక్ వచ్చిన ఈదునూరి అవంతిక రెండవ ర్యాంక్ వచ్చిన డాకూరి దీపిక లకు రమాకాంత్ నగదు బహుమతి అందజేశారు. పంచాయితీ కార్యదర్శి రాజు మాట్లాడుతూ సిద్దార్థ విద్యాలయం లో చదువుకునే విద్యార్థులు క్రమ శిక్షణ తో ఉన్నారని, మంచి చదువులు చదివి ఉన్నత స్థాయిలో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నారని అన్నారు. అనంతరం ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకి అతిధుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు దొమ్మటి విజయ,మిల్కూరి సుష్మ తోగరి మౌనిత, పిల్లల తల్లిదండ్రులు మరియు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.





## 12వ వార్డులో జాతీయ జెండాను ఆవిష్కరించిన కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పులిమామిడి రాజు....

(తెలంగాణ పత్రిక ప్రతినిధి సదాశిపేట జనవరి 26):సదాశివపేట పట్టణంలోని 12 వ వార్డులో ఏర్పాటు చేసిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు పాల్గొని జాతీయ జెండాను ఎగురవేసి జనగణమనను ఆలాపించారు. తదనాతరం మన జాతీయ నాయకులందరిని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా పులిమామిడి రాజు మాట్లాడుతూ ఈ రోజు భారత దేశానికి పెద్ద జాతీయ పండుగ, ఇక స్వాతంత్రం వచ్చాక కూడా బ్రిటిష్ చట్టాలే అమలులో ఉండేవని, దానికి మన రాజ్యాంగ రచయిత డా. బి ఆర్. అంబేద్కర్ గారి నాయకత్వంలో డా. బాబు రాజేంద్ర ప్రసాద్ గారి ఆధ్వర్యంలో 1950 జనవరి 26న మనకు రాజ్యాంగాన్ని రచించడం జరిగిందన్నారు. ఈ రాజ్యాంగానికి 2సం. 11 నెలల 18 రోజులు ఎంతో కష్టపడి వివిధ దేశాల్లోని మంచి మంచి సంస్కరణలను తీసుకొని దీనిని రాయడం జరిగింది. జనవరి 26, 1950 వలన భారతదేశం స్వయం సంపత్తి దేశంగా విద్యా, వైద్యం అభివృద్ధి చెందడానికి అంబేద్కర్ రాసిన రాజ్యాంగం అమలులోకి వచ్చింది కాబట్టి ఈ రోజు మనం ఖచ్చితంగా గణతంత్ర దినోస్తవాన్ని జరుపుకుంటున్నామన్నారు. ఈ సందర్భంగా ఇట్టి కార్యక్రమంలో ఉషాకిరణ్ సభ్యులు మరియు పి. ఎం. ఆర్. యువసేన సభ్యులు మరియు వార్డు ప్రజలు పాల్గొన్నారు.



## గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఆర్మీ అధికారికి సన్మానం



జనవరి 26 (తెలంగాణ పత్రిక) పెగడపల్లి మండలం76 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా పెగడపల్లి మండలం బతికపల్లి గ్రామంలో ఆర్మీ అధికారి జలపతికి సన్మానం చేశారు ఈ సందర్భంగా ఆర్మీ అధికారి జలపతి మాట్లాడుతూ, యువకులు దేశ రక్షణలో అంతర్భాగం కావాలని గ్రామంలో స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహించాలని, యువతకు మార్గ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ క్యాస రఘునందన్ బూరుగు తిరుపతి, గ్రామ యువకులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్



జనవరి 26 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణం76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జగిత్యాల జిల్లా పోలీసు పరేడ్ గ్రౌండ్ లో జాతీయ పతాక ఆవిష్కరణలో పాల్గొని,ఉత్తమ సేవలు అందించిన పలువురు ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేసి,వివిధ ప్రభుత్వ విభాగాలు ఏర్పాటు చేసిన స్టాల్ లను సందర్శించిన ప్రభుత్వ విప్ ఆడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యే సంజయ్ కుమార్,జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్, ఎస్పీ అశోక్, కుమార్, పట్టణ మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్., జిల్లా అధికారులు, నాయకులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## క్యాంప్ ఆఫీస్ లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కలెక్టర్



జనవరి 26 (తెలంగాణపత్రిక) జగిత్యాల పట్టణం:76 గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పాలనాధికారి బి. సత్య ప్రసాద్ తన క్యాంప్ ఆఫీస్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం సమీకృత జిల్లా కార్యాలయం సముదాయంలో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమాల్లో ,అదనపు కలెక్టర్లు బి, ఎస్ లత, గౌతమ్ రెడ్డి, కలెక్టరేట్ ఏ.ఓ హన్మంతరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## చొప్పదండి క్యాంపు కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

### జెండా ఆవిష్కరణ చేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



చొప్పదండి, తెలంగాణ పత్రిక, జనవరి 26 చొప్పదండి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని స్థానిక నాయకులతో కలసి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం జెండా ఆవిష్కరణ చేశారు.ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగఫలం, దేశ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రూపొందించబడ్డ భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 76 సంవత్సరాలు పూర్తి కావస్తున్న నేపథ్యంలో నియోజకవర్గంలోని అధికారులకు, పాత్రికేయ మిత్రులకు, నియోజకవర్గ ప్రజలందరికీ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ జెండాను మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆవిష్కరణ చేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సై రమేష్ బాబు కు ఉత్తమ అవార్డు.

( తెలంగాణ పత్రిక) నెల్లికుదురు జనవరి 26: మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు ఎస్సై చిర్ర రమేష్ బాబును ఉత్తమ అవార్డు వరించింది. గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఇచ్చే పురస్కారం ఆదివారం జిల్లా కేంద్రం మానుకోటలో ప్రభుత్వ విప్ రామచంద్రు నాయక్, ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యే డా.మురళి నాయక్, కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పి రామ్నాథ్ కేతన్ చేతుల మీదుగా ఎస్సై రమేష్ బాబు అందుకున్నారు. ఈ సందర్భంగా పురస్కార గ్రహీత ఎస్సై మాట్లాడుతూ.. అవార్డుతో కర్తవ్య నిర్వహణ లో మరింత జాగరూకత బాధ్యత పెరిగినట్లయిందన్నారు.



## బిజెపి పార్టీ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



తంగళ్ళపల్లి తెలంగాణ పత్రిక డిసెంబర్ 26 :తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని బిజెపి పార్టీ ఆఫీసులో బిజెపి మండల అధ్యక్షులు వేన్నమనేని శ్రీధర్ రావు ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగరవేసి గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను స్మరించుకుంటూ తంగళ్ళపల్లి మండల బిజెపి పార్టీ కార్యాలయ ఆవరణలో జాతీయ జెండా ఎగురవేసి గణతంత్ర దినోత్సవన్ని ఘనంగా నిర్వహించడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఇట్టి గణతంత్ర దినోత్సవ కార్యక్రమంలో మండల బిజెపి ఉపాధ్యక్షులు ఇటికల రాజు, ప్రధాన కార్యదర్శి కాళీ చరణ్, బీజేవైఎం కోసిని వినయ్, జీవన్ రెడ్డి, సోషల్ మీడియా అరుణ్ అరవింద్ రెడ్డి, నాగుల శ్రీనివాస్ బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తాసిల్దార్ హరిబాబుకు ఉత్తమ ఉద్యోగి ప్రతిభ పురస్కారం



తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ జనవరి 26:మిర్యాలగూడ సబ్ డివిజన్ కార్యాలయంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా మిర్యాలగూడ ఎమ్మార్వో హరిబాబుకు ఉత్తమ అవార్డు సబ్ కలెక్టర్ అందజేశారు.సమర్థవంతంగా విధులు నిర్వహిస్తూ నిత్యం ప్రజలతో ఉండాలని తత్వం ఆయనలో ప్రత్యేక లక్షణం, రెవెన్యూ పరిపాలన అంశాలపై అవగాహన కలిగిన హరిబాబుకు అవార్డు రావడం పట్ల ప్రజలు రాజకీయ నాయకులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ తిరునగర్ భార్గవ్ మున్సిపల్ కమిషనర్ యూసఫ్ తదితరులు ఉన్నారు.

## భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో 76వ గనతంత్ర దినోత్సవ వేడుకలు



భీమారం జనవరి 26(తెలంగాణ పత్రిక ):భీమారం మండల కేంద్రం లో గణతంత్ర దినోత్సవం రోజున జాతీయజెండా ఎగరేసిన బీజేపి మండల అధ్యక్షులు బోరుకుంట శెంకర్ ఈ సందర్భంగామాట్లాడుతూ ఎందరో ప్రాణం త్యాగానికి గుర్తు గా స్వాతంత్ర ము వచ్చింది. భారత రాజ్యాంగాన్ని అమలు చేసిన రోజును ఇలా ఘన గణత్రంతా దినోత్సవం గా జరుపుకుంటామని అన్నారు. మండల నాయకుల సమక్షంలో ఘనంగా జాతీయ జెండా ఆవిష్కరించినందుకు చాలా సంతోషం గా ఉందన్నారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా జిల్లా ప్రధనకార్యదర్శి చెన్నూర్ అసెంబ్లీ కంటిస్తెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి దుర్గం అశోక్, కోటపెల్లి మాజీ ఎంపీపీ మంత్రి సురేఖ రామయ్య , మండల నాయకులు, మాడెం శ్రీనివాస్ , ఆవిడపు సురేష్, కొమ్ము దుశాంత్ యాదవ్ ,దుర్గం జెనార్ధన్, ఆకుదారి శెంకర్ , దుర్గం కత్తెరసాల , సెగ్గెం సందీప్, వేల్పుల రాజేష్ యాదవ్, కొమ్ము కుమార్ యాదవ్, దుర్గం బాలయ్య, గజ్జెల సురేష్ సెగ్గెం మల్లేష్, జిమిడి మహేందర్, దుర్గం వినోద్, ఆకుదారి చెంద్రయ్య,మేడి విజయ తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ నిర్బంధ పాలన.. బిఆర్ఎస్ నాయకుల అరెస్ట్..

పాలక వీడు:-(సూర్యాపేట జిల్లా) తెలంగాణ పత్రిక ప్రతినిధి:-జనవరి 26:హుజూర్నగర్ నియోజకవర్గ పరిధిలోని నేరేడుచర్ల మున్సిపాలిటీ మున్సిపల్ కమిషనర్ తాగి విధులు నిర్వర్తిస్తూ, బిఆర్ఎస్ నాయకులపై దురుసుగా ప్రవర్తిస్తూ దుర్భాషలాడుతూ, దౌర్జన్యం చేస్తున్న కమిషనర్ ను వెంటనే సస్పెండ్ చేసి, అరెస్టు చేయాలని ఈరోజు శాంతియుతంగా నేరేడుచర్ల మున్సిపల్ ఆఫీసు ముందు ఆమరణ నిరహార దీక్ష చేస్తున్న డీసీసీబీ డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి ని, మాజీ జెడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డిని, నేరేడుచర్ల బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు అరిబండి సురేష్ ని మరియు పలువురు బీఆర్ఎస్ నాయకులను బీఆర్ఎస్ నేరేడుచర్ల పట్టణ నాయకులను అక్రమంగా అరెస్టు చేసి బలవంతంగా పాలకీడు పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది.




# అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందజేస్తాం

### ప్రతిష్టాత్మక నాలుగు పథకాలు అమలు-శాభాష్ పల్లి లో ప్రారంభించిన విప్

వేములవాడ, జనవరి26,(తెలంగాణ పత్రిక)అర్హులందరికీ రాష్ట్ర ప్రభుత్వ పథకాలు అందజేస్తామని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆదే శ్రీనివాస్ స్పష్టం చేశారు. వేములవాడ అర్బన్ మండలం శభాష్ పల్లి గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం, ఇందిరమ్మ ఇళ్లు, నూతన రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరై లబ్దిదారులకు అందజేశారు.అనంతరం ప్రభుత్వ విప్ మాట్లాడారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం, ఇందిరమ్మ ఇళ్లు, నూతన రేషన్ కార్డుల పంపిణీనీ గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిందని తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు ఇల్లు రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని స్పష్టం చేశారు. ఇంకా ఆయా గ్రామాల్లో పథకాలకు



సంబంధించి దరఖాస్తు చేసుకోని వారు ఉంటే సంబంధిత కార్యాలయాల్లో అర్జీలు అందజేయాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా ఆడిట్ ఆఫీసర్ శ్రీనివాస్, వేములవాడ ఎంపీడీవో మల్హోత్రా తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిపక్షంలో ఇచ్చిన హామీలను నెరవేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

### గూడూరు మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- జనవరి 26. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 75వ రిపబ్లిక్ దినోత్సవం జెండా ఆవిష్కరణను ఘనంగా నిర్వహించిన, గూడూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి. తదానంతరం ఆయన మాట్లాడుతూ... గత బి ఆర్ ఎస్ అధి కార పార్టీ హయాంలో, తెలంగాణ రాష్ట్రంలో ప్రతిపక్ష హోదాలో పాదయాత్ర చేస్తూ.. ప్రత్యక్షంగా ప్రజలను కలిసిన తరుణంలో, తెలంగాణ ప్రజలు పడుతున్న ఇబ్బందులను ప్రత్యక్షంగా చూసినా ఇనుముల రేవంత్ రెడ్డి, బి.ఆర్.ఎస్ ప్రభుత్వంలో మాకు రైతు రుణమాఫీ కాలేదని, డబుల్ బెడ్ రూములో ఇండ్లు రాలేదని, కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేసిన ప్రజలకు, ఆనాడు ఇచ్చిన హామీలను, అధికారం రాగానే తొలి సంతకం రైతు రెండు లక్షల రుణమాఫీ పై చేసి, వాటితో పాటుగా, 200 యూనిట్ల ఉచిత కరెంట్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్ ప్రయాణం సౌకర్యాలను కల్పించారని, నేడు 75వ రిపబ్లిక్ గణతంత్రపు దినోత్సవం సందర్భంగా, మరో నాలుగు పథకాలను ప్రారంభించి, ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన రేవంత్ రెడ్డికి, తెలంగాణ రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయి, తెచ్చిన అప్పులకు, పెద్ద మొత్తంలో మిత్తీలు చెల్లించుకుంటూ, ఎన్ని అవాంతరాలు ఎదురైనా, వాటిని అధిగమించి, మాటిచ్చి మడమతిప్పను అని నిరూపించుకున్న



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని కొనియాడారు. ఆయనకు తెలంగాణ ప్రజల తరఫున ధన్యవాదాలు తెలుపుతున్నానని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి అన్నారు. ఈ పథకాలన్నింటినీ దారిద్ర్య దిగువరేఖకు కింద ఉన్న వారికి, ముందుగా ఈ పథకాలు నిష్పక్షపాతంగా, అందే విధంగా ప్రభుత్వ అధికారులకు ఆదేశాలను జారీ చేయాలని, వీటిని ఉపేక్షించిన అధికారులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని కోరారు. గూడూరు మేజర్ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్, మాజీ ఎంపీపీ నూనావత్ రమేష్ నాయక్, గూడూరు పిఎసిఎస్. చైర్మన్, చల్లా లింగారెడ్డి, వైస్ చైర్మన్ వేం శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎం డి. యాకూబ్ పాషా, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అమరేందర్ రెడ్డి, కన్నబోయిన వెంకన్న యాదవ్, మాజీ ఎంపీటీసీలు, సర్పంచులు, వార్డ్ మెంబర్ లు, మండల, గ్రామాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేరేడుచర్ల భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



నేరేడుచర్ల (సూర్యాపేట జిల్లా):-తెలంగాణ పత్రిక ప్రతినిధి:- జనవరి 26:గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఈరోజు మండల%డ% పట్టణ అధ్యక్షులు గొడ్డేటి పవన్ కుమార్, కొణతం నాగిరెడ్డి ల అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకురాలు మరియు హుజూర్నగర్ నియోజకవర్గ ఇన్చార్జి చల్లా శ్రీలత రెడ్డి భరతమాత , అంబేద్కర్ ల చిత్రపటాలకు పూలమాల వేసి, నమస్కరించి తదుపరి జెండా ఆవిష్కరణ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎందరో త్యాగమూర్తుల వలన వచ్చిన స్వాతంత్ర్య ఫలాలు ప్రజలకు అందాలని అంబేద్కర్ రాజ్యాంగ రచన కమిటీలో భాగస్వామ్యం అయ్యారని ఇందుమూలంగానే ప్రజలకు స్వాతంత్ర్య ఫలాలు అందుతున్నాయని, కుల నిర్మూలన కోసం అంబేద్కర్ ఎంతో పాటు పడ్డారని తెలియజేశారు ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ మెంబర్ బాల వెంకటేశ్వర్లు, జిల్లా కౌన్సిల్ మెంబర్ సంకలమద్ది సత్యనారాయణరెడ్డి, పార్తనబోయిన విజయ్ కుమార్, పట్టణ ఉపాధ్యక్షులు జూలూరి అశోక్, ఉరిమళ్ళ రామమూర్తి, ప్రధాన కార్యదర్శి పగిడి శ్రీనివాస్, పట్టణ కోశాధికారి రాచకొండ శ్రీనివాస్, దళిత మోర్చా అధ్యక్షులు ఉప్పెళ్ళి ప్రవీణ్, కిసాన్ మోర్చా అధ్యక్షులు తాళ్ల నరేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు తాళ్లూరి రమేష్, మండల , పట్టణ బూత్ అధ్యక్షులు బండ్ల సైదులు, కదారి ఎల్లయ్య, పూర్ణ చందర్ రావు, ఏమిరెడ్డి శంకర్ రెడ్డి, కాలం నాగయ్య, కొణతం కిరణ్ రెడ్డి, గరిడేపల్లి బూత్ అధ్యక్షులు పందిరి శ్రీనివాసరెడ్డి మరియు ఇతరులు మెట్టు వేణుగోపాల్ రెడ్డి, రాచకొండ శేఖర్ , గంధం శావయ్య, తాళ్ళ నవీన్ రెడ్డి, అనిల్ కుమార్, భాను ప్రకాష్, గరిణె సతీష్, నాగరాజు, తాటికొండ సంజీవ రెడ్డి, ఆఫీస్ ఇంచార్జి దేవిరెడ్డి నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి:వాస పల్లయ్యా

నేరేడుచర్ల (సూర్యాపేట జిల్లా) తెలంగాణ పత్రిక ప్రతినిధి:-జనవరి 26:- సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో నేరేడుచర్ల సెంటర్లో కేంద్ర రాష్ట్రం ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు చట్టాలు రద్దు, మరియు స్వామినాథన్. ,(%ఽ%2ం50%) ప్రకారం రైతులకు కనీస మద్దతు ధర ఎం ఎస్ పి చట్టబద్ధం చేయాలి. మూడు ఎకరాల రైతులను వ్యవసాయ కార్మికుల గుర్తించి ఐడి కార్డులని ఇవ్వాలి. వ్యవసాయ కార్మికులందరికీ 200 రోజుల పని దినాలను కల్పించి, కనీస వేతనం 600 వందలు కనీస వేతనం చెల్లించాలని నిరసన తెలియజేస్తూ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కోదాడ హుజూర్నగర్ కార్యదర్శి వాసపల్లయ్య మాట్లాడడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో టి యు సి ఐ జిల్లా అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్, పి వై ఎల్ జిల్లా నాయకులు వాస కరుణాకర్, వ్యవసాయ రైతు సంఘం నాయకులు అంబటి బిక్షం, పి ఓ డబ్ల్యు



డివిజన్ అధ్యక్షురాలు చందన బోయిన లక్ష్మి, వేమనూరు పావని, సటు నాగేంద్ర, షేక్ రజాక్, ఉబ్బపల్లి సైదులు, షేక్ సయ్యద్, వెంకటేశ్వర్లు, లక్ష్మయ్య, వెంకటేష్ పాక గోపి తదితరులు పాల్గొనడం జరిగింది.

## గుండాలలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



గుండాల, తెలంగాణ పత్రిక: మండల కేంద్రంలోని వివిధ గ్రామాలతో పాటు గుండాల మండల కేంద్రంలో 76వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు జాతీయ నాయకుల రూపంలో పలుచోట్ల ఏర్పాటుచేసిన జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమ0లో పాల్గొన్నారు. తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ ఎన్. జల కుమారి, మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం వద్ద మండల ప్రత్యేక అధికారి విష్ణువర్ధన్ రెడ్డి, స్థానిక ప్రెస్ క్లబ్ వద్ద సిరిపురం దశరథ, గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ప్రత్యేక అధికారి పరమేశ్వర్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు గంధం చంద్రకళ, రక్షక భట నిలయం లో ఎస్సై జి.సైదులు, పిఎసిఎస్ బ్యాంకు వద్ద చైర్మన్ లింగాల బిక్షం, కస్తూర్బా గాంధీ పాఠశాలవద్ద ఎస్ ఓ విజయలక్ష్మి, ఆదర్శ పాఠశాల/ కళాశాల వద్ద ప్రధానాచార్యులు జి. రాము, చేనేత సహకార సంఘం లో చైర్మన్ దుడుక ఉప్పలయ్య, కాంగ్రెస్, బీఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయం వద్ద మండల అధ్యక్షులు ఏలూరి రాంరెడ్డి, ఎండి. ఖలీల్ , సబ్స్టేషన్ వద్ద ఏఈ. కురాకుల అంజయ్య, రైతు వేదిక వద్ద ఏఈ ఓ క్రాంతి, ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మందడి.రామకృష్ణారెడ్డి, ఇమ్మడి దశరథ, మద్దెపురం రాజు, మద్దుల బాల్ రెడ్డి, కోల్కొండ రాములు, గిరి కత్తుల శ్రీనివాస్, మదర్ బోయిన శ్రీనివాస్, మల్లేష్,అన్నెపర్తి బిక్షం, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆకర్షణీయంగా చాణక్య,సిద్ధార్థ, స్కూల్లో గణతంత్ర వేడుకలు





న్యాబుపేట తెలంగాణ పత్రిక ప్రతినిధి.26 జనవరి.మండలంలోని చాణక్య మరియు సిద్ధార్థ స్కూల్ లో 76 వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని చాణక్య,సిద్ధార్థ ప్రైవేటు హైస్కూల్ లో ఘనంగా జరుపుకోవడం జరిగింది. విద్యార్థులు నృత్యాలతో,మిలిటరీ యూనిఫామ్ లో విద్యార్థులు చేసిన కవాతు చూపరులకు ఎంతో ఆకర్షణీయంగా కనువిందు కనిపించింది. ఈ కార్యక్రమంలో చాణక్య స్కూల్ ప్రిన్సిపాల్ ఎండి సిద్ధార్థ స్కూల్ ప్రిన్సిపల్ ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు కావలసిన బోధనతో పాటు సమాజంలో జరిగే పరిణామాలపై అవగాహన కల్పిస్తూ ఇలా మిలటరీ యూనిఫాంలో మిలటరీలో జరిగే విన్యాసాలను ప్రజలకు తెలియజేయడం కోసం మా యొక్క చిన్ని ప్రయత్నం చేసాం నేటి బాలలే రేపటి పౌరులు అనే విధంగా విద్యార్థులు దేశ సేవలో ముందుకెళ్లాలని ఇలాంటి ప్రోగ్రామ్స్ చేయడం వల్ల విద్యార్థుల్లో ఐక్యమత్యం పెరిగి దేశ సేవ చేయాలని ఆలోచన వస్తుంది అదే విధంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.

## నేరేడుచర్ల మున్సిపాలిటీ ఎదుట ధర్నా చేపట్టిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు..



నేరేడుచర్ల (సూర్యాపేట జిల్లా) తెలంగాణ పత్రిక ప్రతినిధి:-జనవరి 26 ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి డైరెక్టర్ అప్పిరెడ్డిపై వ్యక్తిగత దుర్భాషలాడినందుకుగాను నిరాహార దీక్ష చేస్తూ కమిషనర్ పై చర్యలు తీసుకోవాలంటూ డిమాండ్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు.. అవినీతి కమిషనర్ అశోక్ రెడ్డి పై చర్యలు తీసుకొని అతని అవినీతిపై విచారణ జరిపించాలని డిమాండ్. నేరేడుచర్ల మున్సిపాలిటీ ఎదుర ఉధృత పరిస్థితులు.. కనీసం పోలీసులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని ధర్నాకు దిగిన బిఆర్ఎస్ శ్రేణులు..

## రిలయన్స్ డ్రాయింగ్ పోటీల్లో 'సరస్వతి' ప్రతిభ





రామడుగు జనవరి 26 (తెలంగాణ పత్రిక): 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా కరీంనగర్ పట్టణంలోని రిలయన్స్ ఇండియా చేంజ్లర్నింగ్ అకాడమీ ఫర్ సాఫ్ట్ స్కిల్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన డ్రాయింగ్, రూబిక్ క్యూబ్ పోటీల్లో రామడుగు మండలం వెలిచాల సరస్వతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ చాటినట్లు స్కూల్ కరస్పాండెంట్ ఉప్పుల శ్రీనివాస్ తెలిపారు. డ్రాయింగ్ పోటీల్లో వీర వర్షిని బంగారు పతకం సాధించగా ఉప్పు అన్విత, వంగపల్లి విహాస కన్సోలేషన్ బహుమతులు, రూబిక్ క్యూబ్ లో బుర్ర కార్తీక్, దైవాల రాము, దైవాల ప్రనిష్, ఉప్పు హరికుమార్, బొల్లబత్తిని అక్షిత్ కన్సోలేషన్ బహుమతులు సాధించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ శ్రీనివాస్, కో కరస్పాండెంట్ ఉప్పుల సత్యం విద్యార్థులను అభినందించారు.

## డెస్క్ టేబుల్స్ వితరణ చేసిన తాజా మాజీ సర్పంచ్

గంగాధర జనవరి 26 (తెలంగాణ పత్రిక) : గంగాధర మండలం గట్టు బూత్కూర్ గ్రామ ప్రభత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యప్రకాష్ పదో తరగతి విద్యార్థులకు డెస్క్ టేబుల్స్ అవసరం ఉన్నవి అని కోరగా తాజా మాజీ సర్పంచ్ కంకణాల విజేందర్ రెడ్డి స్పందించి 25 వేల రూపాయల స్వంత ఖర్చుతో 20 డెస్క్ టేబుల్స్ ని కొనుగోలు చేసి ఘనతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా పాఠశాలకు అందజేశారు.ఈ సందర్భంగా తను మాట్లాడుతూ గట్టు భూత్కూర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు సౌకర్యాలను మెరుగు పరచాలనే సంకల్పంతో సర్పంచ్ గా గెలిచిన అనంతరం పాఠశాలను దత్తత తీసుకుని ప్రతి సంవత్సరం పంద్రాగష్టు,ఘనతంత్ర దినోత్సవాల సందర్భంగా సొంత ఖర్చుతో పాఠశాలకు అవసరం అయినా సౌకర్యాలను ఒక్కొక్కటిగా తీరుస్తానని తెలిపాడు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సత్య ప్రకాష్, ఇతర పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు గ్రామస్థులు పాల్గొన్నారు.



# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సాతారం నకు లాప్ టాప్ బహుకరణ

మల్లాపూర్ జనవరి 26 2025 (తెలంగాణ పత్రిక) గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా సాతారం చెందిన జక్కుల రాజ్ కుమార్ ఎన్ఆర్ఐ గారు వారి యొక్క తల్లిదండ్రుల అయినా జక్కుల భాగ్యలక్ష్మి నాగరాజు దంపతుల చేతుల మీదుగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సాతారం నకు లాప్టాప్ బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్ శ్రీహరి గారు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ బొడ్డు సుమలత గారు, తాజా మాజీ సర్పంచ్ ఎంపీటీసీ బొడ్డు రాజేశ్ సుమలత, గున్నాల శ్రీనివాస్, వీడిసి చైర్మన్ శ్రీనివాస్ , జగన్మోహన్ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు



# వెల్దుర్తి మండలం ధర్మారం గ్రామాన్ని పైలట్ ప్రాజెక్టుగా అధికారులు ఎంపిక

లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ పత్రాలను అందజేసిన నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డివెల్దుర్తి మండలం ధర్మారం గ్రామాన్ని పైలట్ ప్రాజెక్టుగా అధికారులు ఎంపిక చేసిఆదివారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన నాలుగు సంక్షేమ పథకాలను అధికారులు ప్రజాప్రతినిధులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేస్తున్న సమావేశంలో నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, రైతు భరోసా లబ్ధిదారులకు ప్రొసిడింగ్ పత్రాలను అందజేశారు. ఇచ్చిన హామీ మేరకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని ఆవుల రాజిరెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో వెల్దుర్తి మండల తహసిల్దార్ కృష్ణ ఎంపీడీవో ఉమాదేవి వ్యవసాయ శాఖ అధికారి ఝాన్సీ జిల్లా కాంగ్రెస్ నాయకుడు నరేందర్ రెడ్డి, మాజీ వైస్



ఎంపీపీ సుధాకర్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు మహేష్ రెడ్డి, నరసింహారెడ్డి, హౌస్ల మల్లేష్ ,శేఖర్ గౌడ్, జగ్గ శంకరయ్య గౌడ్, తలారి మల్లేశం, నంబూద్రి గుప్తా, ముత్తబాయ్, మరియు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# వెల్దుర్తి మండల వ్యాప్తంగా 76వ గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు

**- విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి**

వెల్దుర్తి మండలం జనవరి26 తెలంగాణ పత్రిక మెదక్ జిల్లా వెల్దుర్తి మండల వ్యాప్తంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. 76వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద మండల ప్రత్యేక అధికారి తహసిల్దార్ కృష్ణ జాతీయ జెండా ఆవిష్కరించి సంబరాలు నిర్వహించారు. గాంధీ చౌరస్తా వద్ద తాజా మాజీ సర్పంచ్ ఆముదా భాగ్యలక్ష్మి ఆంజనేయులు జాతీయ జెండా ఆవిష్కరించగా, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో ఉమాదేవి, శ్రీ శక్తి భవన వద్ద శంకరయ్య, తహసిల్దార్ కార్యాలయం వద్ద తహసిల్దార్ కృష్ణ పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐ రాజు జ్యోతి యోజన సంఘం వద్ద కిష్టా గౌడ్ జాతీయ జెండా ఆవిష్కరించి సంబరాలు నిర్వహించారు. మండల పరిధిలోని అన్ని గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు, ప్రత్యేక అధికారులు జాతీయ జెండా ఆవిష్కరించి సంబరాలు నిర్వహించారు. ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల వద్ద ఉపాధ్యాయులు జాతీయ జెండా ఆవిష్కరించి సంబరాలు నిర్వహించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా భాష్యం స్కూల్ విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. పురవీధుల కుండా



జాతీయ జెండా పట్టుకుని జాతీయ గీతం ఆలపిస్తూ విద్యార్థులు సందడి చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నరేందర్ రెడ్డి సుధాకర్ గౌడ్, మహేష్ రెడ్డి నరసింహారెడ్డి జగ్గా శంకరయ్య బి ఆర్ ఎస్ నాయకులు మోహన్ రెడ్డి కృష్ణ గౌడ్ అశోక్ గౌడ్ తోట నరసింహులు వివిధ శాఖల అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# నూతనకల్ లో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు...



నూతనకల్.జనవరి 26,(తెలంగాణ పత్రిక) నూతనకల్ మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సునీత, తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ శ్రీనివాసరావు, మండల పోలీస్ స్టేషన్ లో ఎస్సై మహేంద్రనాథ్, పిఎసిఎస్ కార్యాలయంలో పిఎసిఎస్ చైర్ పర్సన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి, ఆరోగ్య కేంద్రంలో మండల వైద్యాధికారి ఆశ్రిత, పశు వైద్యశాలలో పశు వైద్యాధికారి రవికుమార్, వెలుగు కార్యాలయంలో ఏపీఎం రమణాకర్, మండల విద్యాధికారి కార్యాలయంలో విద్యాధికారి రాములు నాయక్,విద్యుత్ కార్యాలయంలో విద్యుత్ ఏఈ ప్రణయ్ కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మున్న మల్లయ్య యాదవ్,ఆయా గ్రామాలలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పంచాయతీ కార్యాలయాలలో పంచాయితీ కార్యదర్శులు, జాతీయ పతాక ఆవిష్కరణ చేశారు. గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని నిర్వహించిన క్రీడలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ప్రత్యేకించి మండల కేంద్రంలోని నాగార్జున ఉన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడంతోపాటు వివిధ రకాల పిరమిడ్స్ ను ప్రదర్శించి ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమాలలో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు,యువజన సంఘాల నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# శేషగిరి నగర్ గ్రామపంచాయతీలో గణతంత్ర దినోత్సవం

కొత్తగూడెం ఆర్ సి జనవరి 26 (తెలంగాణ పత్రిక)లక్ష్మీదేవి పల్లి మండల పరిధిలో శేషగిరి నగర్ పంచాయతీ ఆఫీసులో సెక్రటరీ సంజీవిని జెండా ఆవిష్కరించడం జరిగినది ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్, కిషన్, మాజీ కో ఆప్షన్ కరిష రత్నకుమారి, మాజీ వార్డ్ నెంబర్ శాంతి,,రవీందర్, ధర్మ, కొప్పుల రమేష్ .మహేష్, మల్లికార్జున్, కోటయ్య, రామ్మూర్తి, మురళి, ఆశా వర్కర్ దేవి,రేణిగుంట్ల లక్ష్మి,, జయమ్మ, రాజమణి, జైనబి, సరోజిని, జమ్మి తదితరులు పాల్గొన్నారు



# కామ్రేడ్ కాసాని అయిలయ్య గారి మృతికి సంతాపం వ్యక్తం చేసిన వనమా రాఘవ...

కొత్తగూడెం ఆర్ సి జనవరి 26 (తెలంగాణ పత్రిక సిపిఎం రాష్ట్ర సీనియర్ నాయకులు, సుజాతనగర్ మాజీ సర్పంచ్ కామ్రేడ్ శ్రీ కాసాని ఐలయ్య గారి పార్థివ దేహాన్ని సందర్శించి, పూలమాలవేసి, ఘన నివాళులు అర్పించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు శ్రీ వనమా రాఘవ వనమా రాఘవ వెంట మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, కౌన్సిలర్ రుక్మవేందర్ బండారి, మాజీ ఉర్దూగర్ కమిటీ చైర్మన్ అన్వర్ పాషా, మండల కార్యదర్శి సత్యనారాయణ (సంపు) బిఆర్ఎస్ పార్టీ నాయకులు పెద్దమల్ల నరేందర్ నాగబాబు, వినోద్, బొమ్మిడి రమాకాంత్ యాదవ్, సురేందర్, ఆవునూరి చంద్రయ్య, శ్రీకాంత్, నరసింహారావు, ఉపేందర్, బాలాజీ, కళ్యాణ్, సాంబ,



రమేష్, చిన్న, చిల్డ్ రవి, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవం...





**- బాబా సాహెబ్ భారీ విగ్రహానికి గజమాలతో సత్కారం.**

**- బీసీ ఎస్సీ ఎస్టీల ఐక్యతకు నిదర్శనంగా వేడుక.**

**- ధర్మ సమాజ్ పార్టీ నాయకులు సామ్రాట్ సంజీవన్ మహారాజ్ అధ్యక్షతన భారీ నిర్వహణ.**

కొత్తగూడెం ఆర్ సి జనవరి 26 (తెలంగాణ పత్రిక ) కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్ సెంటర్ నందు గల రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారీ విగ్రహానికి బీసీ ఎస్సీ ఎస్టీ రాజ్యాధికార సాధన జేఏసీ నాయకులు గజమాలవేసి ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. అనంతరం రాజ్యాంగ లక్ష్యాలను, పాలకవర్గాల నిరంకుశత్వాన్ని, భవిష్యత్తు కార్యచరణగా బీసీ ఎస్సీ ఎస్టీలు సంఘటితం కావలసిన అంశాలపై చర్చించారు. సంజీవన్ మాట్లాడుతూ తండ్రి అంబేద్కర్ కొనసాగింపు ఉద్యమం అంటే రాజకీయ యుద్ధం అని, రాజకీయ యుద్ధం చేయకుండా మన హక్కులు, అవకాశాలు పొందుకోలేవని బాధితులను పాలకులు చేయడానికి అంబేద్కర్ రాజ్యాంగం అనే మార్గాన్ని ఇచ్చాడని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి ఎస్సీ ఎస్టీ నాయకులు అంతోటి నాగేశ్వరరావు, వ్యాపారవేత్త, సామాజిక సంఘాల నాయకులు మంద హనుమంతు, వెంకటేశ్వర్లు , బీసీ సంఘం నాయకులు అంకినీడు ప్రసాద్, యువ నాయకులు మహేష్, ఆదివాసీ సంఘం నాయకులు సనప కోటేశ్వరరావు దొర, మాల మహానాడు నాయకులు పూల రవీందర్, తెలంగాణ ఉద్యమకారులు నవతన్, ప్రముఖ లాయర్ మారుపాక రమేష్, మరియు నాగేశ్వరరావు, బుద్ధిష్టి సొసైటీ జిల్లా బాధ్యులు కమల రాణి, బీసీ మహిళ జిల్లా నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ పత్రిక నూతన క్యాలెండర్ ఆవిష్కరించిన సుజాతనగర్ ఎమ్మార్వో శిరీష

కొత్తగూడెం ఆర్సి జనవరి 26 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండల కేంద్రంలో స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో 2025 తెలంగాణ పత్రిక నూతన క్యాలెండర్ ను ఎమ్మార్వో గారి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది.. ప్రజలకు ప్రభుత్వాలకు మధ్య వారెదిగా మీడియా ఉండాలని. ఆమె సూచించారు. అవినీతికి అక్రమాలకు ఎండ గట్టే విధంగా మీడియా ముందుంటుందని. ప్రజాస్వామ్యాన్ని అమలుపరిచే విధంగా మీడియా నాలుగో స్తంభంగా ఉంటుందని పేర్కొన్నారు ఈ యొక్క కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్టు మీడియా జిల్లా అధ్యక్షులు. కురుమెల్ల శంకర్. రాష్ట్ర ఆర్గనైజ్ సెక్రెటరీ కొప్పుల రమేష్. మరియు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జక్కుల పాల్గున్న. జిల్లా ఉపాధ్యక్షులు. కత్తి



బాలకృష్ణ. తాసిల్దార్ శిరీష మేడం. ఆర్ఐ బాబు. మరియు నాగరాజు. కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

# మండల వ్యాప్తంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

పినపాక ఆర్ సి ,జనవరి 26 (తెలంగాణ పత్రిక ) పినపాక మండల వ్యాప్తంగా ఆదివారం 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, ఆసుపత్రులు, బ్యాంకులు, పార్టీ కార్యాలయాలలో జాతీయ జెండా ఆవిష్కరించారు. మండల కేంద్రంలోని విద్యా శాఖ కార్యాలయంలో ఎంఈఓ కొమరం నాగయ్య, పంచాయతీ రాజ్ కార్యాలయంలో ఎంపీడీఓ రఘువరపు రామకృష్ణ, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ అద్దంకి నరేష్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. తహశీల్దార్ కార్యాలయంలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో మండల ప్రత్యేకాధికారి తాతారావు ముఖ్య అతిథిగా



పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన గణతంత్ర దినోత్సవ విశిష్టతను చాటి చెప్పారు.

# వాసవి, వనిత క్లబ్బుల ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు...

నేరేడుచర్ల (సూర్యాపేట జిల్లా) తెలంగాణ పత్రిక ప్రతినిధి–జనవరి 26:–వాసవి, వనిత క్లబ్ ల ఆధ్వర్యంలో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షుడు ఈగ శ్రీనివాసరావు, సెక్రటరీ అయిత కృష్ణ సుమంత్, చెరుకు కవిత, డిస్టిక్ గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి, గరినే అరుణకుమారి, కంది బండ శ్రీనివాసరావు, కొత్త లక్ష్మణ్, వీరవెల్లి శ్రీలత,కందిబండ



వాసంతి, గెల్లి లక్ష్మీప్రసన్న, జోన్ చైర్మన్ గెల్లి లక్ష్మీనరసింహారావు, జూలూరి అశోక్, తాళ్లూరు శ్రీనివాసరావు, హరి ప్రసాద్, రాచకొండ రవికుమార్, పోలిశెట్టి వెంకటేశ్వర్లు,మా శెట్టి లక్ష్మయ్య, గుండా సత్యనారాయణ,చిత్తలూరి సత్యనారాయణ, ఆర్యవైశ్య ఉపాధ్యక్షుడు గొల్ల సుధాకర్, తడకమల్ల స్వామి, ఈగ శ్రీనివాస్, పోలిశెట్టి వినయ్, శ్రవణ్,శ్రీనివాస్, గుంటూరు శ్రీనివాస్, గుంటూరు రవికుమార్, గోపాలకృష్ణ నటరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



మల్లాపూర్ జనవరి 26 2025 (తెలంగాణ పత్రిక) పాతదాంరాజ్ పల్లి ప్రాథమికొన్నత పాఠశాలలో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు చేసిన నృత్యాలు గ్రామస్తులను అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణు, ఉపాధ్యాయులు భవాని, అరుణ్, అమ్మా ఆదర్శ కమిటీ అధ్యక్షురాలు వనిత, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ లో గణతంత్ర దినోత్సవ వేడుకలు..



హుజురాబాద్ జనవరి 26 (తెలంగాణ పత్రిక) జమ్మికుంట ప్రెస్ క్లబ్ లో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ హుజరాబాద్ డివిజన్ కమిటీ అధ్యక్షుడు సౌడమల్ల యోహన్ ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగింది. వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన 1950 జనవరి 26వ తేదీ నుంచి మనం గణతంత్ర దినోత్సవం జరుపుకుంటున్నాం అని వారు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి ఏబూసి సంపత్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు భూపతి సంతోష్, అరికెల భానుచందర్, కోశాధికారి సుధాకర్, సహాయ కార్యదర్శి ఖాజా ఖాన్, శ్రీనివాస్, రాజు, కొక్కుల శ్రీరాములు, నరేష్, ఎండి రఫీ, రవికృష్ణ, నాగపురి రాజు, వంశీ, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## పండగల సాగిన ప్రజాపాలన...



**- అర్హులందరికి నాలుగు సంక్షేమ పథకాలు**
**- ఆనందోత్సవంలో దమ్మన్నపేట గ్రామస్తులు**

గంభీరావుపేట (తెలంగాణ పత్రిక) జనవరి 26రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం దమ్మన్నపేట గ్రామంలో తహసిల్దార్ భూపతి ఎంపీడీవో రాజేందర్ ఆధ్వర్యంలో ప్రజా పాలన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమం పండగల సాగింది ప్రజా పాలనలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చినా మాటకు కట్టుబడి ఘణతంత్ర దినోత్సవం సందర్భంగా నాలుగు పథకాలు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇందిరమ్మ భరోసా. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల పంపిణి గంభీరావుపేట మండల పరిధిలోనీ దమ్మన్నపేట గ్రామాన్ని పైలట్ ప్రాజెక్టు గా అధికారులు ఎంపిక చేసి లబ్దిదారులకు ప్రొసీడింగ్స్ అందించారు గ్రామంలో రానివారు ఎవరు ఉన్న మళ్లీ అప్లికేషన్స్ పెట్టుకున్నట్టయితే ఇస్తామని అధికారులు తెలిపారు దమ్మన్నపేట గ్రామం ఒక పండగ వాతావరణం సంతరించుకుంది దమ్మన్నపేట గ్రామాన్ని ఎంపిక చేసినందుకు ప్రభుత్వానికి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వం బీఆర్ఎస్ హయాంలో 10 ఏండ్ల పాలనలో కనీసం ఒక్క రేషన్ కార్డు ఇవ్వకుండా మరియు పేదవారికీ ఇండ్లు ఇవ్వకుండా రైతు కూలీలను ఆదుకోకుండా కేసీఆర్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు అంతేకాకుండా ఈ నాలుగు పథకాల ప్రొసీడింగ్స్ అందుకున్న దమ్మన్నపేట గ్రామస్తులు ఆనందంతో కాంగ్రెస్ ప్రభుత్వనికి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదములు తెలియజేశారు త్వరలోనే మండలంలో వున్నా అన్ని గ్రామాల ప్రజలకు నిజమైన లబ్ధిదారులందరికి ఈ నాలుగు సంక్షేమ పథకాలు అందుతాయన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కొమిరిశెట్టి విజయ తిరుపతి మండల అధ్యక్షులు హమీద్ జిల్లా ఉపాధ్యక్షులు కొమిరిశెట్టి తిరుపతి బీసీ అధికార ప్రతినిధి కాంగ్రెస్ సీనియర్ నాయకులు పర్ష హన్మా%శీ%డ్లు మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు పాతూరి అంజిరెడ్డి మండల యువజన నాయకులు గంగి స్వామి జిల్లా ప్రధాన కార్యదర్శి మూల రామచంద్ర రెడ్డి సోషల్ మీడియా గౌరీ శంకర్ జంగం రాజు యువ నాయకులు దేశెట్టి రాజశేఖర్ బంగ్లా రాజు గౌడ్ పిట్ల వెంకటి అజ్మీర భాస్కర్ కాస శ్రీనివాస్ గ్రామ శాఖ నాయకులు కార్యకర్తలు స్థానికులు తదితరులు పాల్గొన్నారు

# ఎర్ర సూర్యునికి కన్నీటి నివాళులర్పించిన తెలంగాణ జర్నలిస్ట్ మీడియా యూనియన్...

**- టీజేఎంయు జిల్లా నాయకులు**

కొత్తగూడెం ఆర్ సి జనవరి 26 (తెలంగాణ పత్రిక)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండల కేంద్రంలోని. కా సాని ఐలయ్య సంతాప సభలో పాల్గొని మాట్లాడుతూ చరిత్రలో నిలిచిపోయే నాయకులలో కొద్దిమందికే స్థానం లభిస్తుందని అందులో కాసాని ఒకరని అన్నారు, ఆయన మరణం ఈ ప్రాంత ప్రజలకే కాదు పార్టీకి తీరని లోటని అన్నారు, 50 సంవత్సరాలలో అనేక ఉద్యమాలు చేశారని,ఈ కాలంలో నేటి యువతకి ఆదర్శప్రాయుడని అన్నారు, బతికున్నప్పుడు త్యాగం చేసిన చనిపోయిన కూడా తన పార్థివ దేహం ఏదో ఒక విధంగా ఉపయోగపడాలని మెడికల్ కళాశాలకు ఇవ్వటం కూడా అతి పెద్ద త్యాగమని అన్నారు, ఇటువంటి నాయకులు నేటి సమాజానికి చాలా అవసరం అని నేటి రాజకీయ నాయకులు ఈయనను చూసి స్ఫూర్తి పొందాలని అన్నారు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ మాట్లాడుతూ నేటి తరం నాయకులు వీరిని ఆదర్శంగా తీసుకోవాలని ఇళ్ల స్థలం పోడు భూములపోరాటాలలో ఎనిమిది వేల ఎకరాలు భూమిని పేదలకు పంచారని అన్నారు,సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు,ఎం సాయిబాబా, మాట్లాడుతూ నేటి తరంలో ఇలాంటి నాయకులు అరుదుగా కనిపిస్తారని తన కోసం కాకుండా జీవితాంతం జనాల కోసం బతికిన ఒకే ఒక వ్యక్తి కాసాని అని



అన్నారు, అనేక సమస్యలపై గుండె ధైర్యంతో పోరాడారని తన మరణం కూడా జనాల కోసం పనిచేసే విధంగా ఉండాలని, పరితపించిన వ్యక్తి ఆయనని అన్నారు, గొప్ప విప్లవకారుడని తన వ్యక్తిగత కుటుంబం కోసం ఏనాడు పనిచేయలేదని చుట్టూ ఉన్న ప్రజల కోసమే పనిచేశాడని అన్నారు, నిరంతరం ప్రజలలో ఉంటూ ప్రజా పోరాటాలు నిర్వహించాడని అన్నారు సిపిఐ జిల్లా కార్యదర్శి షబ్బీర్ పాషా మాట్లాడుతూ ఈ ప్రాంతంలో పీడిత ప్రజల కొరకు ఎల్లప్పుడు జనం దగ్గరే ఉంటూ వ్యవసాయ కార్మికులు కూలి రేట్ల కోసం పోరాటాలు చేశారని అన్నారు, ఈ సంతాప సభలో మాజీ



టిఆర్ఎస్ ఎమ్మెల్యే రేగా కాంతారావు వనమా రాఘవ, కాంగ్రెస్ నాయకులుకోనేరు చిన్ని, కంచర్ల చంద్రశేఖర్, టీపీసీసీ సభ్యులునాగ సీతారాములు, జేబీ శౌరి, సొసైటీ డైరెక్టర్ మండే వీర హనుమంతరావు,అన్నవరపు కనకయ్య,అన్నవరపు సత్యనారాయణ,ఏజే రమేష్,వీర్ల రమేష్, తాళ్లూరి వెంకటేశ్వర్లు, టీజేఎంయు జిల్లా అధ్యక్షులు కురుమల శంకర్, టీజే ఎం యు నాయకులు, కొప్పుల రమేష్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జక్కుల ఫాల్గుణ, జిల్లా ఉపాధ్యక్షులు కత్తి బాలకృష్ణ, జిల్లా నాయకులు సాంబశివరావు,తదితరులు పాల్గొన్నారు.

# మాలమహానాడు ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

కొత్తగూడెం ఆర్ సి జనవరి 26 తెలంగాణ పత్రిక) గణతంత్ర దినోత్సవం సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పోస్ట్ ఆఫీస్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహం వద్ద మాల మహానాడు జిల్లా నాయకులు కొప్పరి.నవతన్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి రాష్ట్ర ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.మహిళా జిల్లా అధ్యక్షురాలు బడకల. పుష్పలత జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైనటువంటి జిల్లా అధ్యక్షులు పూల రవీందర్ మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు రచించిన రాజ్యాంగం వల్ల ఎస్సీ ఎస్టీ బీసీలకు నిజమైన స్వాతంత్రం వచ్చిందని, 1956 మునుపు ఎస్సీ, ఎస్టీ బీసీ మైనారిటీలకు ఆస్తి మీద భూమి మీద విద్య మీద రాజ్యాధికారం మీద హక్కులు లేవని, ఊర్లోకి రావాలంటే వీసా తీసుకున్నంత పని అయ్యేది అని కానీ రాజ్యాంగం అమలులోకి వచ్చిన తర్వాతనే వీటన్నిటిని అధిగమించి నిజమైన స్వాతంత్రం పొందామని కొంతమంది మనువాదులు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలను విడగొట్టి



రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసి మళ్లీ మనువాదాన్ని అమలులోకి తీసుకొచ్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని వీటన్నింటినీ గ్రహించి మనందరం కూడా తిప్పి కొట్టాల్సిన అవసరం ఉందని తెలియజేస్తూ అందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం నియోజకవర్గ జనరల్ సెక్రెటరీ పి ఎన్ మూర్తి, లక్ష్మీదేవి పల్లి మండలం అధ్యక్షులు



గుండమాల్ల. లక్ష్మణ్, జిల్లా యువజన అధ్యక్షులు వాసుమల్ల గౌతం, లక్ష్మీ నరసింహ మహిళా నాయకురాలు రమాదేవి, గంధం కల్పన, మాధవి లత, కొచ్చర్ల.కమల రాణి,స్వర్ణలత, భవాని, బాల అఖిల్, మహేష్, శ్రీకాంత్, సంజు, సాయి కృష్ణ తదితర మాల మహానాడు నాయకులు పాల్గొన్నారు.

# హామీలు ఇస్తే అమలు చేస్తామంతే...

**- ప్రభుత్వ పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.**
**- ప్రతిపక్షాల రాద్ధాంతాన్ని పట్టించుకోవద్దు.**
**- బీ ఆర్ ఎస్ పదేళ్లు అధికారంలో ఉండి చేసింది ఏమీ లేదని వ్యాఖ్య.**

పినపాక ఆర్ సి,,జనవరి 26,(తెలంగాణ పత్రిక )కాంగ్రెస్ ప్రభుత్వం అందించనున్న 4 ప్రభుత్వ పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమం మండలంలోని భూపాలపట్నం గ్రామపంచాయతీలో ఆదివారం ప్రారంభించారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా పథకాల మంజూరు కాపీలను ఎమ్మెల్యే పాయం చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ప్రజా పాలనలో భాగంగా రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, భూమి లేని నిరుపేదలకు ఆత్మీయ భరోసా, రైతులకు పెట్టుబడి సాయం గా రైతు భరోసా అందిస్తోందని.. తద్వారా ప్రతి పథకం సామాన్యులకు చేరువవుతుందని అన్నారు. గత బీ ఆర్ ఎస్ ప్రభుత్వం సామాన్యుడి సంక్షేమ పథకాలు అందించలేకపోయిందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుంటే చూసి ఓర్వలేక రాద్ధాంతం చేస్తుందన్నారు. ప్రజలకు మేలు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికే సాధ్యమని, పదేళ్లు చేయడం చేతకాక ఇప్పుడు ఒరగబెడతామని బీ ఆర్ ఎస్ నాయకులు మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. ప్రజల్లో విశ్వాసం కోల్పోయి, అసహనం తో వ్యవహరిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా భూపాలపట్నం పంచాయతీ లో నూతనంగా 40 రేషన్ కార్డులు, 64 మంది పేదలకు ఇందిరమ్మ ఇల్లు, 19 మందికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, 41 మంది రైతులకు రైతు భరోసా మంజూరు పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో భద్రాచలం ఆర్ డీ ఓ దామోదర్ రావు, మండల ప్రత్యేక అధికారి ఏ డీ ఏ బీ



తాతారావు, తహశీల్దార్ నరేష్ ఎంపిడిఓ రామకృష్ణ, ఎంపిఓ వెంకటేశ్వర రావు , డీ టీ సమ్మయ్య, కే బాలకృష్ణ, ఏ ఓ వెంకటేశ్వర్లు, ఏపీఓ వీరభద్రస్వామి కార్యదర్శులు, తదితరుల పాల్గొన్నారు.

# ఆళ్లపల్లి మండల అన్ని గ్రామాలలో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు...

తెలంగాణ పత్రిక:జనవరి 26:ఆళ్లపల్లి మండలం:మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది.ఈ సందర్భంగా మండల తాసిల్దార్ శకుంతల,ఎస్సై రతీష్ కుమార్,డాక్టర్ సంఘమిత్ర,ఎంపీడీవో ధారావత్ శ్రీను,మాట్లాడుతూ ఈరోజు పూర్తిగా మన భారతదేశం స్వేచ్ఛావాయలు తీసుకున్న రోజని1950 సంవత్సరంలో జనవరి 26వ తారీకున భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిందని ఈరోజు గణతంత్ర దినోత్సవం జరుపుకుంటున్నాం అని అన్నారు మన భారత రాజ్యాంగాన్ని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మరియు డాక్టర్ రాజేంద్రప్రసాద్ రచించారని తెలిపారు మన భారత రాజ్యాంగాన్ని రచించడానికి (2)సంవత్సరాల (11)నెలల(18)రోజుల సమయం పట్టిందని తెలిపారు మన భారతదేశం ప్రపంచంలోకెల్లా పెద్దది దీనిని అంకిత పూర్వకంగా రచించారని తెలిపారు భారత రాజ్యాంగాన్ని రచించడానికి సుమారుగా 64 లక్షల రూపాయలకు మించి ఖర్చు అయిందని తెలిపారు మన రాజ్యాంగంలో ప్రతి ఒక్క పౌరునికి సమాన న్యాయ విద్యా వైద్యం అందించి న్యాయం చేయాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగాల్లో పొందపరచారని తెలిపారు ఇప్పటి బాలులే రేపటి పౌరులు అని తెలిపారు మండలంలోని ప్రజలు రైతులు సస్యశ్యామలంగా ఉండాలని అన్నారు అన్ని పార్టీల మండల అధ్యక్షులు 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జాతీయ జెండాలను ఆవిష్కరించి వందేమాతర గీతాన్ని ఆలపించి మండలంలో ప్రతి పౌరునికి సమాన హక్కులు అందాలని కోరుకున్నారు అన్ని ప్రభుత్వ స్కూల్స్ అంగన్వాడి స్కూల్ లలో జెండాని ఆవిష్కరించి గణతంత్ర దినోత్సవ వేడుకలకు వచ్చిన గ్రామ ప్రజలు పౌరులకి మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పాయం నరసింహారావు,మండల నాయకులు కార్యకర్తలు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాయం రామ నరసయ్య,మండల నాయకులు కార్యకర్తలు,బిజెపి మండల అధ్యక్షులు తాటికొండ శ్రీనివాస చారి,సిపిఐ మండల అధ్యక్షులు రేసు ఎల్లయ్య,టీచర్స్,ఆశా వర్కర్స్,అంగన్వాడి టీచర్స్,పంచాయతీ సిబ్బంది,పశు శాఖ సిబ్బంది,పోలీస్ శాఖ సిబ్బంది,సెర్ప్ సిబ్బంది,వైద్య శాఖ సిబ్బంది,ఫారెస్ట్ సిబ్బంది,విద్యార్థులు ప్రజలు గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు.



# 76వ, గణతంత్ర దినోత్సవ సంబరాలు





మందమర్రి టౌన్ జనవరి 26తెలంగాణ( తెలంగాణ పత్రిక మందమర్రి మున్సిపాలిటీ 15వ వార్డ్ భాగ్యనగర్ కాలని లో పిల్లలు, పెద్దలు గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు, కాలనీవాసులు పిల్లలకి పాటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు కాలనీ పెద్దలు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఇదే విధంగా పోటీలు నిర్వహించి బహుమతులు ఇస్తామని తెలిపారు తెలిపిన వారిలో సకినాల రాజు, సముద్రాల సంతోష్, మైదం చంద్రశేఖర్, చంద సతీష్, వడ్డేపల్లి వెంకటేష్ తదితరులు ఉన్నారు

# అర్హులైన ప్రతి నిరుపేదకు నాలుగు సంక్షేమ పథకాలు

నార్సింగి జనవరి 29 తెలంగాణ పత్రిక మెదక్ జిల్లా నార్సింగి మండలం వల్లూరు గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు పరుస్తున్న నూతన పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన పథకాలకు సంబంధించిన రైతు భరోసా 397, కొత్త రేషన్ కార్డులు 51, ఇందిరమ్మ ఇల్లు 125, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 41 లబ్ధిదారులకు మండల ఎంపీడీవో ఆనంద్ ఆధ్వర్యంలో ముఖ్య అతిథి డి.ఎల్.పి.ఓ యాదయ్య చేతుల మీదుగా ప్రమాణ పత్రాలు అందజేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రతి నిరుపేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.ఇది నిరంతర ప్రక్రియ అని, పథకాల లో అర్హులుగా పేర్లు రాని వారు కలత చెందవద్దని, పేర్లు రాని వాళ్ళు మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని, నిజమైన లబ్ధిదారు కి సంక్షేమ పథకాలు అందుతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ షేక్ కరీం,మండల వ్యవసాయ అధికారి యాదగిరి, ఎంపీఓ షేక్ సయీద్, ఏపీఓ రాజేశ్వర్ గౌడ్, ఎస్ఐ అహమ్మద్



మోహిఉద్దీన్, నాయబ్ తహసీల్దార్ అనూష రెడ్డి, ఆర్.ఐ శ్రీధర్, మేఘన, వల్లూరు గ్రామ పంచాయతీ కార్యదర్శి అంజి రెడ్డి, జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షుడు గోవర్ధన్, టీజేఎస్ జిల్లా నాయకుడు బాలరాజు గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు రాజేష్, మైనారిటీ మండల అధ్యక్షుడు రఫీఖ్, మాజీ ఉప సర్పంచ్ రుక్ముద్దీన్, రవీందర్, స్థానిక ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో డాక్టర్ దుర్గా భవాని నేతృత్వం లో సాధారణ ప్రసవం

పినపాక,ఆర్ సి,, జనవరి 26 ( తెలంగాణ పత్రిక ) 26వ తేదీ ఆదివారం రిపబ్లిక్ డే సందర్భంగా పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో డాక్టర్ దుర్గా భవాని నేతృత్వం లో ఏల్చిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన కె. రమ్య కృష్ణ కి ఉదయం 8గంటల 50 నిమిషాలకు సాధారణ ప్రసవం చేశారు. పుట్టిన పాప 2కేజీల 600 గ్రాముల బరువు ఉన్నదని ఆమె తెలిపారు.. తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారని చెప్పారు. గణతంత్ర దినోత్సవం రోజు బిడ్డ పుట్టిన సందర్భంగా బేబీ తల్లిదండ్రులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ ఈ సందర్భంగా డాక్టర్ దుర్గ భవానికి పాప తల్లి దండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ దుర్గా భవాని, నర్సింగ్ ఆఫీసర్ భవాని, ఆశ, సిబ్బంది పాల్గొన్నారు



# ఎమ్మెల్యే చేతులు మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్న తహశీల్దార్ - షేక్ కరీం

నార్సింగి జనవరి 26 తెలంగాణ పత్రిక 76 వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా మెదక్ జిల్లా కలెక్టరేట్ లో నార్సింగి మండల తహసిల్దార్ షేక్ కరీం కు మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు చేతులు మీదుగా "బెస్ట్ ఎంప్లాయ్" ప్రశంసాపత్రం అందుకున్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు,కలెక్టర్ రాహుల్ రాజ్,ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి చేతులు మీదుగా నార్సింగి తహసిల్దార్ షేక్ కరీం కు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. షేక్ కరీం వృత్తి ధర్మంలో భాగంగా అందించిన సేవలను గుర్తింపుగా ప్రశంసా పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, రాజకీయ నాయకులు తహసీల్దార్ షేక్ కరీం ను అభినందించారు. ప్రశంసా పత్రాన్ని అందుకున్న సందర్భంగా షేక్ కరీం మాట్లాడుతూ తన




సేవలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఇదే స్పూర్తితో ఇంకా మంచి పట్టుదలతో పనిచేసే ప్రజలకు ఉత్తమ సేవలందిస్తానని అన్నారు.

# ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

నార్సింగి జనవరి 26 తెలంగాణ పత్రిక మెదక్ జిల్లా నార్సింగి మండల వ్యాప్తంగా 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయం లో షేక్ కరీం ఆవిష్కరించగా ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ ఆనంద్, పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ అహ్మద్ మోహిఉద్దీన్,రైతు వేదిక లో మండల వ్యవసాయ అధికారి యాదగిరి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో మండల వైద్య ఆరోగ్య అధికారిని రేఖ,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇంచార్జీ ప్రధాన ఉపాధ్యాయుడు పూర్ణచందర్ రావు,నార్సింగి గ్రామ పంచాయితీ కార్యాలయం లో ఈఓ నాగభూషణం, మండల పరిధి గ్రామ పంచాయితీ లలో స్థానిక పంచాయితీ కార్యదర్శులు జాతీయ జెండాను ఆవిష్కరించారు.మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జెండా ఆవిష్కరణ అనంతరం ర్యాలీ



నిర్వహించారు.అనంతరం పాఠశాల ఆవరణలో గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి.

# మోడల్ స్కూల్‌కి 2.3 లక్షల విరాళం అందజేత

మల్లాపూర్ జనవరి 26 2025 (తెలంగ పత్రిక). స్థానిక మల్లాపూర్ మోడల్ స్కూల్ నందు రిపబ్లిక్ డేని పురస్కరించుకొని మోడల్ స్కూల్ లో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు ఇందులో భాగంగా అల్లాడి శ్రీనివాస్ అనే ఒక సాఫ్ట్వేర్ సీఈవో పాఠశాలకు రూ.2.3 లక్షల సామాగ్రిని విరాళంగా అందించడం జరిగింది. ఇందులో విద్యార్థులు స్టడీ అవర్స్ లో కూర్చునేందుకు గాను కుర్చీలు మరియు పాఠశాలకు లక్ష రూపాయల విలువ గల సౌండ్ సిస్టం ని విరాళంగా అందజేసి రిపబ్లిక్ డే ను పురస్కరించుకొని పాఠశాలకు అతిథిగా విచ్చేసి ఈ విరాళాన్ని అందించడం జరిగింది ప్రిన్సిపల్ భూమేష్ మాట్లాడుతూ ఈ విరాళం స్కూలు అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని ఈ పారిశ్రామికవేత్త స్నేహితుడు అయినందున




అతనికి కృతజ్ఞతలు చెప్పడం జరిగింది. ఇందులో ఉపాధ్యాయ బృందం మరియు చైర్మన్ మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు

# బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో లబ్ధిదారులకు సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

నార్సింగి జనవరి 26 తెలంగాణ పత్రిక మెదక్ జిల్లా నార్సింగి బిఆర్ఎస్ పార్టీ మండల కార్యాలయం లో తాజా మాజీ జెడ్పీటీసీ బాణాపురం కృష్ణారెడ్డి,పార్టీ మండల అధ్యక్షుడు మైలారం బాబు ల ఆధ్వర్యంలో లబ్ధిదారులకు సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. మండల కేంద్రానికి చెందిన ఎండీ రహీముద్దీన్,సత్తవ్వ,జెట్టి కిష్టయ్య, వల్లూరుకు చెందిన లక్ష్మి నారాయణ లు అనారోగ్యానికి చికిత్స పొంది సిఎంఆర్ఎఫ్ కోసం దరఖాస్తు చేసుకోగా ఆదివారం వారికి బీఆర్ఎస్ పార్టీ నాయకులు మంజూరు అయిన చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ,నాయకులు పేదలకు బాధితులకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని అన్నారు.ప్రతిపక్షం లో ఉన్నా ప్రజా సేవకే అంకితమై ఉండే నాయకుడు దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అని అన్నారు.చెక్కులు పొందిన లబ్ధిదారులు ఈ సందర్భంగా చెక్కులు మంజూరు చేసిన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, మంజూరు కు కృషి



చేసిన తాజా మాజీ జెడ్పీటీసీ కృష్ణా రెడ్డి, మండల అధ్యక్షుడు బాబు లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఉపసర్పంచ్ యోగి,పార్టీ ప్రధాన కార్యదర్శి భూపతి రాజు, వల్లూరు గ్రామ అధ్యక్షుడు అబ్దుల్ వహీద్,మాజీ వార్డు సభ్యులు ఫరీద్,గణేష్,పార్టీ నాయకులు రాముెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

(రేగోడు తెలంగాణ పత్రిక) మండల కేంద్రమైన రేగోడుతోపాటు ఆయా గ్రామాల్లోని ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల్లో మువ్వెనల జెండాలను ఎగుర వేసి ఘనంగా గణతంత్ర వేడుకలను జరుపుకున్నారు. పిఎసిఎస్ కార్యాలయం వద్ద చైర్మన్ రాజు యాదవ్. తాసిల్దార్ కార్యాలయం వద్ద తాసిల్దార్ నరేష్, ఎంపీడీవో కార్యాలయం ఎంపీడీవో సీతారావమ్మ, గాంధీ చౌక్ వద్ద కార్యదర్శి అరుణ్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ వద్ద రేగోడు బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు రాచోటి సుభాష్, ఈ కార్యక్రమంలో మాజీ కోఆప్షన్ సభ్యులు చోటు బాయ్, మాజీ ఎంపిటిసిలు నరేందర్ ,నరసింహులు, మాజీ సర్పంచ్ నర్సింలు, నాయకులు ప్రభాకర్, శంకరప్ప తదితరులు పాల్గొన్నారు.



# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు...

## - జెండా ఆవిష్కరించిన వాసవి క్లబ్ అధ్యక్షుడు అయితు రమేష్.

హుజురాబాద్ జనవరి 26 (తెలంగాణ పత్రిక)జమ్మికుంట పట్టణంలో వాసవి క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగురవేసి గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వాసవి క్లబ్ అధ్యక్షుడు అయితు రమేష్ జాతీయ పతాకావిష్కరణ చేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహాత్మా గాంధీ చూపిన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని హింసకు తావు లేకుండా అహింసతో ఏ సమస్యనైనా పరిష్కరించుకోవచ్చని ఆయన సూచించారు.రాబోయే రోజుల్లో వాసవి క్లబ్ ద్వారా నిరుపేదలకు విశిష్ట సేవలు అందిస్తామని దానికి వాసవి క్లబ్ కుటుంబ సభ్యులంతా సహకరించి ప్రోత్సహించాలని ఆయన తెలిపారు. అనంతరం ప్రతిరోజు ఉదయం వివిధ దినపత్రికలను సరఫరా చేసే భూపతి సంతోష్ అనే యువకుడికి చిరు సన్మానం చేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ప్రధాన కార్యదర్శి గుడివాడ వెంకట సతీష్ కోశాధికారి



రేణికుంట రాజు జిల్లా బాధ్యులు తంగళ్ళపల్లి రాజ భాస్కర్ గందే ప్రవీణ్ వ్యా%శీ%సానీ రమేష్ బాబు గంప సురేందర్ రావికంటి మధుబాబు రావికంటి నీలకంతం జెర్సీ సుద్దాల శ్రీనివాస్ వాసవి క్లబ్ కార్యవర్గం సభ్యులు పాల్గొన్నారు.

# పార్వతి పరమేశ్వరుల కళ్యాణం...


తెలంగాణ పత్రిక ఖమ్మం: వైరా ( జనవరి 26) వైరా నియోజకవర్గ కేంద్రంలో దిద్దుపూడి రోడ్డు నందు శాస్త్రా నగర్ లోని శ్రీ సత్య సాయి వేద పాఠశాల ఆవరణలో సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో భగవాన్ సత్యసాయిబాబా శత జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు మూడవ రోజు శతజయంతి ఉత్సవాల సందర్భంగా దేవత మూర్తుల కళ్యాణ మహోత్సవాలు శివపార్వతుల కళ్యాణం మహోత్సవ కార్యక్రమాన్ని వేద పండితులు సత్యసాయి సేవా భక్తులు ఘనంగా జరిపించారు శివపార్వతుల కళ్యాణ మహోత్సవానికి వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ హాజరై పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ మాట్లాడుతూ సత్యసాయి శతదేయంతి ఉత్సవాల సందర్భంగా దేవత మూర్తులకు కళ్యాణాలు జరిపించడం మంచి శుభప్రదమని దీని ఫలితంగా భక్తులకు మంచి శుభ ఫలితాలు అందుతాయని అన్నారు సత్యసాయి సేవకులు సేవా దృక్పథాన్ని అలవర్చుకొని పేదవారికి ఆర్థిక చేయూతనందించాలని కోరారు అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.. కళ్యాణ మహోత్సవం కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్యసాయి సేవాసమితి సభ్యులు భక్తులు పాల్గొన్నారు

# తెలంగాణ పత్రిక నూతన క్యాలెండర్ ఆవిష్కరించిన ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్..

నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 26: నిజామాబాద్ జిల్లా ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ కార్యాలయంలో 2025 తెలంగాణ పత్రిక నూతన క్యాలెండర్ ను డిప్యూటీ కమిషనర్ గారి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ప్రజలకు ప్రభుత్వాలకు మధ్య వారధిగా మీడియా ఉండాలని ఆయన సూచించారు. అవినీతికి అక్రమాలను ఎండగట్టే విధంగా మీడియా ముందుంటుందని. ప్రజాస్వామ్యాన్ని అమలుపరిచే విధంగా మీడియా నాలుగో స్తంభంగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ సిబ్బంది. తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి ఎ.నవీన్ కుమార్. ఎక్సైజ్ కానిస్టేబుల్స్ విజయ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



## త్తమ రక్తదాతకు పురస్కారం..



రేగోడు తెలంగాణ పత్రిక.రక్తదానమే ప్రాణదానమని నలుగురికి తెలియజేస్తూ నేను సైతం అంటూ ఇప్పటివరకు 35 సార్లు రక్తదానాన్ని చేసిన రేగోడు మండలం టి లింగంపల్లి గ్రామానికి చెందిన సామజిక సేవకులు, జర్నలిస్ట్ యువకులు శాంరాయినోళ్ళ సంతోష్ రావు కి ఉత్తమ బ్లడ్ డోనర్ పురస్కారం దక్కింది. ఆదివారం 76వ గణతంత్ర్య దినోత్సవం సందర్బంగ నారాయణఖేడ్ బ్లడ్ డోనర్స్ ఆధ్వర్యంలో జహీరాబాద్ ఎంపీ సురేష్ శెట్కర్, ఎమ్మెల్యే సంజీవరెడ్డి చేతుల మీదుగా ఉత్తమ రక్త దాతగా ప్రశంసా పత్రాన్ని అందజేశారు. 32 సార్లు రక్తాన్ని, 3 ప్లేట్లెట్స్ అందజేశానని. తెలిపారు. తనకు ఈ పురస్కారం దక్కడానికి సహకరించిన తోటి రక్తదాత లైన మిత్రులకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా" గణతంత్ర దినోత్సవం వేడుకలు...



కోరుట్ల (తెలంగాణ పత్రిక )జనవరి 26. కోరుట్ల పట్టణములోని జనసేన పార్టీ ఆద్వర్యంలో76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ పతాక ఆవిష్కరణ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఆ తదుపరి ప్రభుత్వ పాఠశాలలోని పిల్లలకు నోట్ బుక్స్ , పెన్స్ మరియు మిఠాయిల పంపిణీ చేయడం జరిగింది ఈ వేడుకలో జనసేన పార్టీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా సీనియర్ నాయకులు వోడ్నాల రామారావు మరియు జన సైనికులు సాయికృష్ణ, విజయ్, అనిల్ అభినవ్, సంజీవ్ రంజిత్,. అరవింద్ వినయ్, సురేష్, ప్రశాంత్, రాకేష్, మరియు అధిక సంఖ్యలో జనసైనికులు పాల్గొన్నారు

## సర్పంచులకు పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి



మల్లాపూర్ జనవరి 26 2025 (తెలంగణ పత్రిక) మల్లాపూర్ మండలం మొగిలిపేట గ్రామసభలో మాజీ సర్పంచ్ నాగరాజు పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నం చేసుకోగా ఈరోజు వారిని నియోజకవర్గ మాజీ సర్పంచులతో కలిసి మోగిలేపేట గ్రామంలో పరామర్శించిన కోరుట్ల ఎమ్మెల్యే డా.సంజయ్ గారు. అనంతరం నిన్నటి వరకు తెలంగాణ పరువు పోయేలా జరిగిన గ్రామా సభల తీరు గురించి, తక్షణమే మాజీ సర్పంచులకు పెండింగ్ బిల్లుల విడుదల చేయాలనీ డిమాండ్ చేస్తూ.... సంక్షేమ పథకాల గురించి ప్రజలకు తక్షణమే స్పష్టత ఇయ్యాలని ప్రభుత్వాన్ని కోరుతు మీడియాతో మాట్లాడారు...విరి వెంట నాయకులు యువకులు ప్రజలు పాల్గొన్నారు...

## మడిపల్లి రైల్వే గేటు తాత్కాలికంగా మూసివేత..




హుజురాబాద్ జనవరి 26 (తెలంగాణ పత్రిక) జమ్మికుంట, మడిపల్లి ల మధ్య అనుసంధానించే రహదారిపై, 332/17-19 వద్ద లెవెల్ క్రాసింగ్ నంబర్ 20 ఈ, వద్ద పలు పనుల నిమిత్తం తేదీ 27 /1 నుండి 30/01 వరకు మూసి వేయబడును అని ఎస్ ఎస్ ఇ పీవే కాజిపేట్ నార్త్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ దారి గుండా వెళ్లేవారు ప్రత్యామ్నాయ మార్గం ఎంచుకోవాలని సూచించారు.

# శ్రీ ఇందు ఇంజినీరింగ్ కాలేజీలో అంగరంగ వైభవంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు





ఇబ్రహీంపట్నం, జనవరి26,(తెలంగాణ పత్రిక) శ్రీ ఇందు ఇంజినీరింగ్ కాలేజీలో ఎన్ఎస్ఎస్ (నేషనల్ సర్వీస్ స్కీమ్) బృందంతో కలిసి గణతంత్ర దినోత్సవం కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు , విద్యార్థులకు రాష్ట్రీయ గౌరవం, సమాజ సేవ మరియు దేశభక్తి విలువలను అవగాహన చేసారు . ఈ కార్యక్రమంలో జాతీయ గీతం, కాలేజ్ యాజమాన్యుల ప్రసంగం, నృత్యం మరియు సర్టిఫికెట్ డిస్ట్రిబ్యూషన్ ప్రోగ్రామ్ కూడా నిర్వహించారు . శ్రీ ఇందు కాలేజ్ ఎన్ఎస్ఎస్ విద్యార్థులు గత సంవత్సరం పాటు చేసిన సేవా కారయక్రమాలకు గుర్తుగా సర్టిఫికెట్స్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలేజ్ యాజమాన్యం, అకాడమిక్ డైరెక్టర్ మల్లేశం గారు,ఏవో సత్యనారాయణ గారు,బాలకృష్ణ గారు,ప్లేస్మెంట్ డైరెక్టర్ వెంకట్ మరియు ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్స్ పాల్గొన్నారు

# ఏజెన్సీలో రైస్ మిల్లు మోసాలు!...

- పాలిష్ పేరుతో ధాన్యాన్ని నూకలు చేస్తున్న వైనం ?
- తౌడు కోసమే ఇలాంటి మోసాలకు పాల్పడుతున్నారంటూ ప్రచారం !
- అమాయక గిరిజనులను మోసం చేస్తున్న యాజమాన్యం
- ప్రశ్నించే తత్వం లేకనే ఇలాంటి ఆగడాలు
- రెవెన్యూ శాఖ స్పందించాలంటూ గిరిజనులు విజ్ఞప్తి




అశ్వారావుపేట జనవరి 26 (తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మండలంలోని ఓట్ల పల్లి వంటి ఏజెన్సీ గ్రామాల్లో కొందరు రైస్ మిల్లర్లు అమాయక గిరిజన ధాన్యాన్ని పాలిష్ పేరుతో నూకలు చేసి అందిస్తున్న ఘరానా మోసం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది పట్టణంలోని రైస్ మిల్లు లేకపోవడంతో ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న మిల్లులపైనే సుమారు వందల కుటుంబాలు రైతులు ధాన్యాన్ని ఆడించుకునే విధంగా ఉండటంతో గచ్చింతరం లేక అటువంటి మిల్లర్లను నమ్ముకోవడంతో మెల్లగా యజమాని తౌడు నూక లాభాల కోసం ధాన్యాన్ని పాలిష్ పేరుతో నిలువు దోపిడీ చేస్తున్నారు ఇటువంటి దానిని ప్రశ్నించే వారు లేకపోవడంతో వారి గణాన మోసానికి హద్దు అదుపు లేకుండా పోతుంది. పట్టణంలోని కేవలం రెండు రైస్ మిల్లులే ప్రజలకు అందుబాటులో ఉండటంతో కిలోలు లెక్క బియ్యం సైతం తగ్గిస్తున్నారని గిరిజనుల వాదన

**పాలిష్ పేరుతో జరుగుతున్న ఘరానా**



**మోసం...**

గ్రామాలలో కొందరు మిల్లర్ యాజమాన్యం ధాన్యాన్ని మిల్లింగ్ చేసే సందర్భంలో మూడు విభాగాలుగా ఆడటం ప్రారంభిస్తారని మొదటిది ధాన్యం నుండి బియ్యానికి మార్చి పద్ధతిలో మొదటిగా ముడి బియ్యం కింద మారుస్తారని రెండో విడతలో పాలిష్ పట్టే పద్ధతులు కొనసాగుతుందని దీనివల్ల మిల్లర్లకు తౌడు నూకలు తోపాటు ఆడెందుకు గిరిజనలు కొంత రొక్కన్ని సైతం ఇవ్వటం గత 20 సంవత్సరాలు నుంచి వస్తున్న ఆనవాయితీగా మారిందని ఆయా గ్రామ పంచాయతీలోని పలు గిరిజనలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు మూడో పద్ధతిలో పూర్తిగా ధాన్యాన్ని పాలిష్ పట్టడంతో బియ్యం పూర్తిగా సన్నబడి మిల్లర్లకు అధికంగా ఆదాయాన్నిచ్చే పద్ధతిగా మారుతున్నాయని గిరిజన ఆవేదన ఇప్పటికైనా ఉన్నత స్థాయి అధికారులు స్పందించి ఇటువంటి మిల్లర్ల అక్రమాలపై పట్టిన చర్యలు తీసుకొని గిరిజనులు కాపాడే విధంగా చర్యలు చేపట్టాలని ఓట్లపల్లి గ్రామస్తులు కోరుకుంటున్నారు

# అడవి రక్షకుడుకు రివార్డు ?...

- ఏడాదిన్నర కాలంలో రెండు లక్షల మొక్కల నాటిన వైనం !
- 9. ప్లాంటేషన్లను అభివృద్ధి చేయటంలో దిట్ట ?
- 30 రకాల చెట్లను నాటిన రక్షకుడు !
- అలుపెరగని సైనికుని గుర్తించిన ప్రభుత్వం !
- పదివేల రూపాయల రివార్డు ప్రశంస పత్రం అందుకున్న అధికారి



అశ్వరావుపేట.జనవరి 26.( తెలంగాణ పత్రిక)పర్యవరణానికి ప్రధాన వాయువు ఆక్సిజన్. ఇటువంటి ఆక్సిజన్ అందించే పెంచడమే కాకుండా కాపాడేందుకు అనేక రకాలుగా మానవులు పోరాటాలు చేస్తూనే ఉంటారు. విధి నిర్వహణలో ఎన్ని సమస్యలు ఉన్నప్పటికీ అడవి తమ సర్వహక్కులని అభివృద్ధి బాటగా వందల కొద్ది హెక్టార్ల భూముల్లో లక్షల మొక్కల నాటడమే కాకుండా 30 రకాల చెట్లను నాటిన అడవి రక్షకుడు ప్రభుత్వం గుర్తించి రివార్డును ప్రకటించింది భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట పట్టణంలోని ఉన్న ఫారెస్ట్ కార్యాలయంలో పనిచేస్తున్న రేంజర్ .%ఎ%.మురళి గత సంవత్సర క్రితం అశ్వరావుపేట ఫారెస్ట్ రేంజర్ బాధితులను చేపట్టడం జరిగింది అప్పటినుండి అలుపెరగని శ్రామికుల్లాగా సుమారు తొమ్మిది ప్లాంటేషన్ అభివృద్ధి చేయడం జరిగిందని అందులో భాగంగా నందిపాడు గ్రామంలోని రెండు ప్లాంటేషన్లు, కావిడి గొల్ల గ్రామ సమీపంలో రెండు ప్లాంటేషన్లు, అశ్వరావుపేట పట్టణ సమీపంలోని రెండు ప్లాంటేషన్లు, ఓట్లపల్లి సమీపంలో ఒక ప్లాంటేషన్, నారాయణపురం గ్రామ సమీపంలో ఒక ప్లాంటేషన్, అలాగే లంకాలపల్లి ప్లాంటేషన్ ఏర్పాటు చేసి సుమారు రెండు లక్షల మొక్కలను సంవత్సరం నరకాలంలో నాటించడం జరిగింది. వీటిలో భాగంగా సుమారు 30 రకాల చెట్లను నాటినందుకుగాను ఆదివారం



రిపబ్లిక్ డే సందర్భంగా అడవి రక్షకుడు అయిన రేంజర్ మురళి కి పదివేల రూపాయలు రివార్డు మరియు ప్రశంసా పత్రం జిల్లా కలెక్టర్ జితేష్ వి పటేల్ చేతుల మీదుగా అందుకోవటంతో పలు అధికారులు అభినందిస్తున్నారు. మండల పరిధిలోని వేల హెక్టార్ల భూములను అభివృద్ధితో మొక్కలు నాటించడం ఇటువంటి వాటి నుండి మానవులకు ఆక్సిజన్ అందించడంలో ఫారెస్ట్ అధికారులు ఎంతో తోడ్పడుతున్నారని నిజానికి పర్యావరణ లో భాగంగా ఫారెస్ట్ అధికారులు కేనలేని కృషి చేస్తున్నారని నిజానికి వీరిని ఎంత గుర్తించిన తక్కువేనని జిల్లా స్థాయి అధికారులు సైతం ప్రశంసంచటం సంతోషకరంగా ఉందని కార్యాలయం సిబ్బంది ఆనందం వ్యక్తం చేస్తున్నారు

# 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా పాల్గొన్నా వైయస్ఆర్




మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 26( తెలంగాణ పత్రిక ఘట్కేసర్ గోల్డెన్ కంట్రి కాలనీలో బిజెపి ఘట్కేసర్ మున్సిపాలిటీ అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్ రెడ్డి తోఫీర్జాదిగూడ మేడిపల్లి శ్రద్దా పాఠశాలలో ఫీర్జాదిగూడ బిజెపి అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి కలిసికొర్రేముల బిజెపి గ్రామ శాఖ అధ్యక్షులు జగదీష్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని జెండా ఆవిష్కరణ చేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు బిజెపి మేడ్చల్ నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి, ఈ సందర్భంగా ఆయన స్వాతంత్ర్యం తరువాత బ్రిటీష్ పాలకుల చట్టాలను చెరిపివేసి భారత ప్రజలకు సంపూర్ణ పాలలను అందించేందుకు సొంత రాజ్యాంగం రూపొందించి అమలు చేసుకోవడం ప్రారంభించి 75 వసంతాలలో దేశంలోని పౌరులందరికీ సమాన అవకాశాలు,హక్కులు బాధ్యతలతో పాటు ఎప్పటికప్పుడు నూతన చట్టాల ద్వారా దేశం సమగ్ర అభివృద్ధిలో ముందుకు సాగుతుంది అని పేర్కొన్నారు.



# నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందించేందుకు సమర్ధవంతంగా కృషి...

**- కొత్తగూడెం ప్రగతి మైదానంలో అంగరంగ వైభవంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు.**

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి జనవరి 26 (తెలంగాణ పత్రిక)కొత్తగూడెం : నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందించేందుకు జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ పేర్కొన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రగతి మైదానంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన మరియు వివిధ శాఖల అధికారులతో కలిసి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం పోలీసుల కవాతులో పాల్గొని, గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లా ప్రగతి పై వివిధ శాఖల ద్వారా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి వివరించారు. ఈ సందర్భంగా ఉత్తమ సేవలు అందించిన ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులకు జిల్లా కలెక్టర్, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, ఎస్పీ రోహిత్ రాజ్, అదనపు కలెక్టర్ ఇంటి వేణుగోపాల్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందనతో కలిసి ప్రశంసా పత్రాలు అందించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా విద్యార్థిని విద్యార్థులచే ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, దేశభక్తి నృత్యాలు అహుతలను ఎంతగానో ఆకట్టుకున్నాయి. కూడా ప్రశంసా పత్రాలు అందజేయడం జరిగింది. ఇందు వెంట సందేశం పత్రిని జత పరచనైనది76వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు విచ్చేసిన ప్రతి ఒక్కరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత మనల్ని మనం పరిపాలించుకోవడానికి దేశానికి రాజ్యాంగం అవసరమని భావించిన నాటి దార్శనికులు, మేధావులు రాజ్యాంగ పరిషత్తు ఏర్పాటు చేసి రాజ్యాంగ ముసాయిదా కమిటి చైర్మన్ గా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ను ఎన్నుకున్నారు. డ్రాఫ్టింగ్ కమిటి రూపొందించిన రాజ్యాంగం 1950 జనవరి 26న అమల్లోకి రావడంతో జనవరి 26ను గణతంత్ర దినోత్సవంగా ఎంతో ఘనంగా జరుపుకుంటున్నాం. రాజ్యాంగంలో ప్రజలకు అన్ని హక్కులను కల్పిస్తూ రాజ్యాంగాన్ని రూపొందించారు. బ్రిటీష్ పరిపాలన నుండి విముక్తి పొందిన తరువాత భారత పౌరులందరిని ఒక ప్రజాస్వామ్య వ్యవస్థలో నడిపించడానికి, స్వాతంత్ర్య పోరాట ఆశయాలను నెరవేర్చడానికి ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య రాజ్యాంగాన్ని రూపొందించుకున్నాం. రాజ్యాంగ రచనలో పాల్గొన్న మహనీయులందరికీ పేరు పేరున హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. ప్రజా సేవకులుగా, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా సాగుతున్న మన ఉద్యోగ జీవన ప్రయాణం ఫలప్రదం కావాలని, మన సేవా కాలం ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగాలని మనసారా ఆకాంక్షిస్తున్నాను. దేశ భక్తుల ఆశయాలు, త్యాగాల స్ఫూర్తితో మన సంస్కృతి, సాంప్రదాయాలు ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలుస్తున్న ఈ శుభతరుణంలో జిల్లాలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల ప్రగతి మీకు తెలియచేస్తున్నందుకు ఎంతో సంతోషిస్తున్నాను. నాలుగు సంక్షేమ పథకాలు అమలుకు శ్రీకారం:- పేదలకు అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందాలనే లక్ష్యంతో రాష్ట్రప్రభుత్వం ఈ నెల 16వ తేదీ నుండి 20వ తేదీ వరకు రైతు భరోసా, నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు క్షేత్రస్థాయి విచారణ నిర్వహించాం. క్షేత్రస్థాయి విచారణ అనంతరం 21 నుండి 24వ తేదీ వరకు జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపాల్టీలలో ప్రజల సమక్షంలో పూర్తివివరాలతో గ్రామసభలు నిర్వహించి, ఇట్టి పథకాలకు జాబితాల్లో పేర్లు లేని ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరిగింది. సంక్షేమ పథకాలు అమలు చేయడం అనేది నిరంతర ప్రక్రియ అని ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు గ్రామసభల్లోను, ప్రజాపాలన సహాయ కేంద్రాల్లోను దరఖాస్తులు తీసుకుంటున్నాం. వచ్చిన ప్రతి ధరఖాస్తును జవాబుదారీ తనంగా రిజిష్టర్లలో నమోదు చేయడం జరిగింది .మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం ::- మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలు రాష్ట్ర నలుమూలలకు ఎక్కడినుండిఎక్కడికైనా ఎలాంటి ఖర్చు లేకుండా ఆర్టీసి బస్సుల్లో ప్రయాణించేందుకు ఉచిత బస్సు ప్రయాణం అమలు లో భాగంగా జిల్లాలో ఇప్పటి వరకు కోటి 83 లక్షల మంది మహిళల కు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించడం జరిగిందిరాజీవ్ ఆరోగ్య శ్రీ ం ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా ప్రజలకు మెరుగైన కార్పోరేట్ వైద్య సేవలు అందించేందుకురాజీవ్ ఆరోగ్య శ్రీ సాయాన్ని 10 లక్షల రూపాయలకు పెంచడం జరిగింది. జిల్లాలో ఇప్పటి వరకు 5997 మందికి ఈ పథకం ద్వారా వైద్య సేవలు కు గాను 13 కోట్ల 70 లక్షల రూపాయలు ఖర్చు అయింది . తెలంగాణ డయాగ్నస్టిక్ హబ్ ద్వారా లక్షా 16 వేల 256 మందికి పరీక్షలు నిర్వహించి, ఆరోగ్య శిబిరాలు ద్వార జిల్లాలో 3,896 క్యాంపులు నిర్వహించి ఒక లక్షా 53 వేల 824 మందికి వైద్యసేవలు అందించడం జరిగింది . ఆరోగ్య మహిళా కార్యక్రమంలో భాగంగా 26,016 మంది మహిళలను పరీక్షించడం జరిగింది .వ్యవసాయశాఖ :- రైతును రాజును చేయాలన్న సంకల్పంతో దేశ చరిత్రలో తొలిసారిగా రెండు లక్షల రూపాయలవరకు రైతన్నలను రుణ మాఫీ అమలు చేయడం జరిగింది. జిల్లాలో రెండు లక్షలు రుణం పొందిన 61 వేల 790 మంది రైతులకు 437 కోట్ల 94 లక్షల రూపాయలు రుణమాఫీ చేయడం జరిగింది. ప్రభుత్వమే వార్షిక ప్రీమియం చెల్లిస్తూ రైతు బీమా అమలు అవుతుంది. ఒక లక్షా 8 వేల 223 మంది రైతులకు రైతుబీమా మంజూరు అయింది. 273 మంది రైతు కుటుంబాలకు 13 కోట్ల 60 లక్షలు ఆర్థిక సహాయం అందింది .23 రైతువేదికల్లో ప్రతి మంగళవారం రైతునేస్తం కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆధునిక పంటలసాగుపై అవగాహన కల్పిస్తున్నాం. ఉద్యానవన పట్టు పరిశ్రమల శాఖ: తెలంగాణ రాష్ట్రంలోనే ఆయిల్ ఫామ్, కోకో సాగు విస్తీర్ణంలో మొదటి స్థానంలోమన జిల్లా ఉన్నది. జిల్లాలో 68 వేల 521 ఎకరాలలో ఆయిల్ ఫామ్, 657 ఎకరాలలో అంతర్ పంటగా కో కో సాగు లో ఉన్నది. బిందు సేద్య పథకం కింద ఎస్సీ ఎస్టీ రైతులకు 100 శాతం, బీసీ మరియు ఇతర రైతులకు 90 శాతం, ఐదు ఎకరాల పైబడిన రైతులకు 80 శాతం సేద్య పరికరాలపై రాయితీని అందించడం జరిగింది. గృహజ్యోతి :- వ్యవసాయంతో పాటు మిగిలిన అన్ని రంగాలకు 24 గంటలు నిరంతరాయ విద్యుత్ సరఫరా చేస్తున్నాం. జిల్లాలో 3 వేల 79 ఉచిత వ్యవసాయ విద్యుత్తు కనెక్షన్లు ఉన్నాయి. రెండు వందల లోపు విద్యుత్తు వినియోగిస్తున్న ఒక లక్షా, 70 వేల 635 మంది వినియోగదారులకు 53 కోట్ల 34 లక్షల రూపాయలు ప్రభుత్వమే చెల్లిస్తున్నది. 250 లోపు యూనిట్లు వినియోగించిన 751 మంది నాయి బ్రాహ్మణులకు, లాండరీ, ధోబీ ఘాట్ 2218 మంది వినియోగదారులకు 2 కోట్ల 41 లక్షల రూపాయలు ప్రభుత్వమే విద్యుత్తు చార్జీలు చెల్లిస్తున్నది. మహాలక్ష్మి పథకం ం మహాలక్ష్మి పథకం నిరుపేద కుటుంబాలకు వరం. ఈ పథకం ద్వారా అర్హులైన ఒక లక్షా, 47 వేల 161 మంది లబ్దిదారులకు 500 రూపాయలకే గ్యాస్ సిలెండర్ ఇస్తూ, ఇప్పటి వరకు 4 లక్షల 18 వేల 509 సిలెండర్లు సరఫరా చేయడం జరిగింది. పౌర సరఫరాల శాఖ :- జిల్లాలో చౌకధరల దుకాణాల ద్వారా 8 లక్షల 38 వేల 399 కార్డుదారులకు లబ్ధిచేకూరుతుంది. 233 సంక్షేమ వసతిగృహాల విద్యార్థులకు ప్రతి నెలా 77139 మందికి 1634 పాఠశాలలకు మధ్యాహ్న భోజన సౌకర్యానికి 146 మెట్రిక్ టన్నుల ఫోర్టిఫైడ్ సన్న బియ్యం సరఫరా చేస్తున్నాం. 160 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు ద్వారా 17 వేల 706 మంది రైతుల నుండి ఒక లక్షా 12 వేల 720 టన్నుల ధాన్యం కొనుగోలు చేసి 261.09 కోట్లు చెల్లించాం. జిల్లా లో సన్న రకం వరి ధాన్యం 91 వేల 670 టన్నులకు గాను 14 కోట్ల 18 లక్షలు బోనస్ చెల్లించడం జరిగింది. మహిళలు, శిశు, దివ్యాంగులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ - జిల్లాలో 2060 అంగన్వాడీ కేంద్రాలు ద్వారాపౌష్టికాహార పథకం క్రింద 31 వేల 268 మంది పిల్లలకు బాలామృతంతో పాటు ప్రీ స్కూలు విద్యను అందిస్తున్నాం. 6 వేల 92 మంది గర్భిణీలకు, 6 వేల 989 మంది బాలింతలకు పౌష్టికాహారం అందిస్తున్నాం. ఆపరేషన్ స్మైల్ ద్వారా 13 మందిని, ఆపరేషన్ ముస్కాన్ ద్వారా 33 మంది బాలలను గుర్తించి విముక్తి కల్పించాం. దివ్యాంగులకు సంక్షేమం కొరకు స్వయం ఉపాధి పథకం కింద 30 యూనిట్లకు గాను 52 లక్షల 50 వేలు అందించడంవిద్యాశాఖ ::- 860 పాఠశాలల్లో 25 కోట్ల 38 లక్షల రూపాయలతో మౌలిక సదుపాయాలు కల్పన పనులు చేపట్టాము. ఆకాంక్షిత జిల్లాల పథకంలో భాగంగా కోటి రూపాయల వ్యయంతో 165 ప్రాథమిక పాఠశాలల్లో గ్రంథాలయాలు ఏర్పాటు చేసి పిల్లల్లో పుస్తక పఠనం పట్ల ఆసక్తి కలిగిస్తున్నాం. 10వ తరగతిలో ఉ త్తమ ఫలితాలు సాధనకు విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నాంగిరిజన సంక్షేమ శాఖ::- గిరిజన విద్య సంక్షేమం కోసం. 306 గిరిజన ఆశ్రమ, ప్రాథమిక, వసతి గృహాల్లో 24345..మంది విద్యార్థులు విద్యానభ్యసిస్తున్నారు. జిల్లాలో విద్యార్థులకు పోస్టుమెట్రిక్ స్కాలర్షిప్



విభాగంలో ఒక కోటి 25 లక్షల 02 వేల 289 రూపాయలను ఖర్చు చేయడం జరిగింది. ప్రీ మెట్రిక్ విభాగంలో 2 కోట్ల 26 లక్షల 80 వేలను మంజూరు చేయడం జరిగింది. ప్రాథమిక పాఠశాల స్థాయి విద్యార్థులకు నైపుణ్యం పెంపుదల కొరకు ఉ పాధ్యాయులతో ఉద్దీపకం వర్క్ బుక్ తయారుచేసి విద్యార్థులకు సులభరీతిలో అర్థమయ్యేలా బోధన చేయడం జరుగుతుంది. వెనుకబడిన తరగతుల అభివృద్ధిశాఖ - జిల్లాలో 12 బాలురు, 5 బాలికల ప్రీ మెట్రిక్ వసతి వసతిగృహాలు...నిర్వహించబడుతున్నాయి. ఇందులో 1376 మంది విద్యార్థులకు వసతి సౌకర్యం కల్పించాం. 10 పోస్ట్ మెట్రిక్ కళాశాలల వసతిగృహాల్లో 69 6 విద్యార్థిని, విద్యార్థులకు వసతి కల్పించాం. ఈ విద్యా సంవత్సరంలో ఆర్ టి ఎఫ్ ద్వారా 2 కోట్ల 95 లక్షలు, ఎంటిఎఫ్ ద్వారా 14 కోట్ల 85 లక్షల 17 వేలు, అలాగే ఈబిసి విద్యార్థులకు ఒక కోటి 72 లక్షల 69 వేల రూపాయలు ఉపకార వేతనాలు చెల్లించడం జరిగింది. 288 మంది గీత కార్మికులకు భద్రతా కిట్స్ పంపిణీ చేశాం. ప్రభుత్వం విడుదల చేసిన నూతన మెనూ ప్రకారం విద్యార్థులకు పోషకాలతో కూడిన ఆహారం అందిస్తున్నాం. ఎస్సీ అభివృద్ధి శాఖ ::- 22 ప్రీ మెట్రిక్ వసతిగృహాల్లో 1155 మంది బాలురు, 569 మంది బాలికలు,9 పోస్టు...మెట్రిక్ వసతిగృహాల్లో 442 మంది బాలురు, 389 మంది బాలికలకు వసతి కల్పించాం. 7 కోట్ల 7లక్షల 50 వేల రూపాయలు ఫీజు రీఎంబర్స్మెంట్, కోటి 38 లక్ష 53 వేల రూపాయలు ఉపకార వేతనాలు చెల్లించాం . 5 నుండి 8తరగతుల బాలురకు వేయి రూపాయలు బాలికలకు ఒక వేయి 500 రూపాయలు చెల్లిస్తున్నాం. ఇప్పటి వరకు నాలుగు లక్షల 14 వేల రూపాయలు చెల్లించాం. 9, 10తరగతుల విద్యార్థులకు రాజీవ్ విద్యా దీవెన ద్వారా ఒక్కొక్కరికి 3 వేలు చొప్పున ఇప్పటి వరకు 4లక్షల 47 వేలు చెల్లించాం. బెస్ట్ అవైలబుల్ స్కీం క్రింద 378 మంది విద్యార్థులకు ఒక కోటి 24 లక్షల 88 వేలు మంజూరు చేశాం. కులాంతర వివాహాలు చేసుకున్న 4 జంటలకు 10 లక్షలు మంజూరు చేశాం. అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకం ద్వారా ముగ్గురికి 51 లక్షలు మంజూరు చేశాం. మైనార్టీ సంక్షేమ శాఖ : మైనార్టీ సంక్షేమ శాఖ ద్వారా జిల్లాలో 6 గురుకుల పాఠశాలలు, 6 గురుకుల కళాశాలలోవిద్యార్థులకు ఇంగ్లీష్ మీడియం లో విద్యాబోధన చేపడుతున్నాము. ఒక్కొక్క విద్యార్థికి ఏడాదికి ఒక లక్షా 25 వేలు ఖర్చు చేయబడుతుంది. 21 వేల 137 మంది విద్యార్థులకు ఇప్పటివరకు 24 కోట్ల 67 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగింది. షాది ముబారక్ క్రింద 794 మందికి 8 కోట్ల 38 లక్షలు మంజూరు చేయడం జరిగింది. ఇందిరా మహిళా శక్తి పథకం క్రింద పేద ముస్లిం మరియు క్రిస్టియన్ మైనారిటీ మహిళలకు కుట్టు మిషన్లు మంజూరు చేయడం జరిగిందికామన్ డైట్ చార్జీలు పెంపకం ::- విద్యార్థులు రాష్ట్ర సంపద. వారికి నాణ్యమైన విద్యతో పాటు మౌలికసదుపాయాలుకల్పించాల్సిన భాధ్యతను ప్రభుత్వం గుర్తించి, పేద విద్యార్థుల చదువుతో పాటు వారి ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో ఒకే రకమైన పౌష్టిక ఆహారం అందించేందుకు డైట్ చార్జీలు 40 శాతం, కాస్మోటిక్ చార్జీలు 200 శాతం పెంచారు. దీంతో జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ సంక్షేమ వసతిగృహాల్లో ఒకేసారి కామన్ మెనూ విజయవంతంగా



ప్రారంభమైంది. పరిశ్రమల శాఖ :- టిజి ఐపాస్ ద్వారా 18 యూనిట్లుకు అనుమతులు జారీ చేయడం జరిగింది . ఇట్టి యూనిట్లువ్యయం 65 కోట్లు కాగా 186 మందికి ఉపాధి కల్పన జరుగుతుంది. టి ప్రైడ్ పథకం ద్వారా ఎస్సీ, ఎస్టీ పారిశ్రామిక వేత్తలకు ప్రోత్సాహకాలు ఇస్తున్నాం. ఈ సంవత్సరం 177 యూనిట్లకు గాను 9 కోట్ల 59 లక్షల 21 వేల రూపాయలు సబ్సిడీ మంజూరు చేసి 399 మంది యువతకు ఉపాధి అవకాశాలు సులభతరం చేయడానికి డిజిటల్ ఎంప్లాయ్మెంట్ ఎక్సేంజ్ ఆఫ్ తెలంగాణను ప్రారంభించడం జరిగింది. ఇది నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలను, అలాగే సంస్థలకు నైపుణ్యాలున్న అభ్యర్థులను ఎంపిక చేసుకోవడానికి ఉపయోగపడుతుంది. పీఎం విశ్వకర్మ పథకం క్రింద 289 మందికి 2 కోట్ల 88 లక్షల 50 వేలు మంజూరు చేయడం జరిగింది. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ =- ఈ ఆర్థిక సంవత్సరానికి 52 లక్షల 2 వేలు పని రోజులు కల్పన లక్ష్యం కాగా ఇప్పటివరకు 45 లక్షల 53 వేల పని రోజులు పూర్తి చేసి, ఇప్పటి వరకు కూలీలకు 105 కోట్ల 43 లక్షలు, మెటీరియల్ కాంపోనెంట్ క్రింద 34 కోట్ల 67 లక్షలు ఖర్చు చేయడం జరిగింది వనమహోత్సవంలో 65 లక్షల 74 వేల మొక్కలు నాటడం లక్ష్యం కాగా 69 లక్షల 27 వేల మొక్కలు నాటి, జిల్లాలోని 481 పంచాయతీ నర్సరీల్లో 59 లక్షల మొక్కల పెంపకం చేపట్టాం. ఒక వేయి 484 నూతన మరుగుదొడ్లు, మండలాల్లో 14 సామూహిక మరుగుదొడ్లు నిర్మాణాలు చేపట్టాం. మైక్రో ఎంటర్ప్రైజెస్ ద్వారా 7 వేల 351 మందికి పాడి పశువుల పెంపకం, పెరటి కోళ్ల పెంపకం, కోళ్ల పెంపకం, మిల్క్ పార్లర్లు మరియు క్యాంటీన్ల ఏర్పాటుకు రుణాలు మంజూరు చేయడం జరిగింది. 8 మండలాల్లో 18 మంది మహిళా గ్రూప్ సభ్యులకు ఒక్కొక్కరికి 50,000 చొప్పున బ్యాంక్ రుణ సహాయం ద్వారా పుట్టగొడుగుల పెంపకం ప్రారంభించడం జరిగింది. చేయూత పింఛన్ లో భాగంగా ఒక లక్షా 17 వేల 102 మందికి నెలకు 26 కోట్ల 40 లక్షలు చెల్లించడం జరుగుతుంది. బ్యాంక్ లింకేజీ క్రింద 4360 గ్రూపులకు 344 కోట్ల 23 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగింది. 2024-25 గాను స్వయం సహాయక మహిళా సంఘాలకు 211 కోట్ల 80 లక్షల స్త్రీ నిధి ఋణాలు మంజూరు చేయబడివి. మహిళాశక్తి - జిల్లాలో నాలుగు మున్సిపాలిటీలలో 3,521 సంఘాలు, 140 పేద ప్రాంత సమాఖ్యలు నాలుగుపట్టణ సమాఖ్యలు ఉన్నాయి. 2024 25 సంవత్సరానికి గాను పట్టణ పేదల స్వయం సహాయక సంఘాల ఏర్పాటులో 170 శాతం ప్రగతి సాధించడం జరిగింది. బ్యాంక్ లింకేజ్ క్రింద 56.82 కోట్ల రూపాయలను 417 సంఘాలకు మంజూరు చేయడం జరిగింది. ఇందిరా మహిళా శక్తి పథకం క్రింద క్యాంటిన్లు, మీసేవ కేంద్రాలు, సంఘ వ్యాపారాలు మరియు వ్యక్తిగత వ్యాపారాల నిమిత్తం 2 కోట్ల 14 లక్షల రూపాయల వ్యయంతో 28 యూనిట్లు అదేవిధంగా సూక్ష్మ ఋణ వ్యాపారాలకు ఏడు కోట్ల వ్యయంతో 322 యూనిట్ల స్థాపనకు రుణాలు మంజూరు చేయడం జరిగింది. జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీలలో పీఎం స్వానిది పథకం లో భాగంగా 19 వేల 337 మందిని గుర్తించి మూడు విడతలలో 32 కోట్ల 96 లక్షల రూపాయలను వారి ఖాతాలలో జమ చేయడంఇందిరమ్మ ఆత్మీయ భరోసా - 2023-24 ఆర్థిక సంవత్సరంలో కనీసం 20 రోజులు ఉపాధిహామి పథకం పనులకుహాజరైన భూమిలేని వ్యవసాయ కూలీల కుటుంబానికి సంవత్సరానికి 12 వేలు అందించేందుకు గ్రామసభల తో అమలుచేసే ప్రక్రియ మొదలు అయిందిమారుమూల గ్రామాలు, నిరుపేదలు నివసిస్తున్న ఈ జిల్లా సమగ్రాభివృద్ధికి నిరంతర కృషి చేస్తున్న గౌరవ ప్రజా ప్రతినిధులకు, జిల్లా ప్రజలకు, ప్రభుత్వ యంత్రాంగానికి, పాత్రికేయులకు నా హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

## నేరేడుచర్ల లో డిసిసిబి డైరెక్టర్ దొండపాటి అప్పి రెడ్డి దుర్భాషలాడిన మున్సిపల్ కమిషనర్..





నేరేడుచర్ల (సూర్యాపేట జిల్లా) తెలంగాణ పత్రిక ప్రతినిధి: జనవరి 26 సూర్యాపేట జిల్లా. నేరేడుచర్ల లో డిసిసిబి డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి పై దుర్భాషలడిన కమిషనర్.... ధర్నా చేపట్టిన ఘటనలో నిరాహార దీక్షకు దిగిన అప్పిరెడ్డి తో పాటు పలువురు నాయకులను అరెస్ట్ చేసిన పోలీసులు. నేరేడు చర్ల వచ్చి నాయకులను పరామర్శించి, డిసిసిబి డైరెక్టర్ అప్పిరెడ్డి దీక్షా విరమింప చేసిన మాజీ మంత్రి,, సూర్యాపేట ఎం ఎల్ ఏ జగదీష్ రెడ్డి...

## 76 గణతంత్ర దినోత్సవ వేడుకలు....

వేములవాడ, జనవరి 26,(తెలంగాణ పత్రిక) రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని ఆరే కటికే సంఘం ఆధ్వర్యంలో సంఘం అధ్యక్షులు ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగాయి. ఇట్టి కార్యక్రమంలో కోయల్ కార్ మస్తాన్ మటన్ మార్కెట్ దగ్గర జెండా ఆవిష్కరించారు. ఇట్టి కార్యక్రమంలో కోయల్ కార్ రాజన్న , మహేష్, రాజ్ కుమార్, దేవయ్య, సాయి, ప్రశాంత్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేసిన రాష్ట్ర ఆగ్రో చైర్మన్...



కోటగిరి (తెలంగాణ పత్రిక) జనవరి 26. కోటగిరి మండల కేంద్రంలో అడ్కస్ పల్లి గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాలుగు పథకాల లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డు, రైతు భరోసా మంజూరు పత్రాలను రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజు లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... నిజమైన పేదవారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. గత ప్రభుత్వం పదేళ్లలో పేదలకు రేషన్ కార్డులు అందివ్వలేదన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి అలీమొద్దీన్ తహసిల్దార్ గంగాధర్ ఎంపీడీఓ శ్రీనివాస్ రెడ్డి నాయకులు మార్కెట్ కమిటీ ఛైర్మెన్ గాయక్వాడ్ హన్మంతు మాజీ జెడ్పిటిసిలు శంకర్ పటేల్ పుప్పాల శంకర్ మాజీ ఎంపిటిసి కొట్టం మనోహర్ పుట్ట శ్రీధర్ ఎజాస్ నార్ల సూరిగోపాల్ రెడ్డి రామకృష్ణ , రేఖభాయి తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం వద్ద జాతీయ పథకాన్ని ఎగరవేసిన శ్రీ. తీగల గిరిధర్ రెడ్డి





తుంగతుర్తి నియోజకవర్గ : ప్రతినిధి. తెలంగాణ పత్రిక జనవరి 26.తుంగతుర్తి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ పతక అవిష్కరణ కార్యక్రమం లో పాల్గొన్న తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ శ్రీ తీగల గిరిధర్ రెడ్డి, వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న,డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు,సెక్రటరీ సురేష్ కుమార్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కొమ్ము వెంకన్న, బానోత్ శీను, పాక అమృతమల్లు,జటంగి లింగయ్య, కారింగుల యాకసాయిలు,బత్తుల నాగమల్లు,నసీమూన్నిసా బేగం,సగ్గం నరసయ్య,వాసం వెంకన్న,భూక్య మధు, సిబ్బంది, రైతులు, తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# కుల మతాలకు అతీతంగా జరుపుకునే జాతీయ పండుగ గణతంత్ర దినోత్సవం...

**- ఎమ్మెల్యే బండారి కార్పోరేటర్ బన్నాల**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 26( తెలంగాణ పత్రిక)స్వతంత్ర భారతదేశ 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉప్పల్ శాసనసభ్యులు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తో కలిసి చిలుక నగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ ఉప్పల్ మున్సిపల్ కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు ఆవిష్కరించిన జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ చిల్కానగర్ డివిజన్ టిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులతో కలిసి తన వార్డు కార్యాలయంలో, చిలుక నగర్ చౌరస్తా పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జెండాను జాతీయ జెండాను ఆవిష్కరించి అనంతరం డివిజన్లోని సాయిరాం నగర్ కాలనీ, సౌత్ ప్రశాంత్ నగర్, అంబేద్కర్ నగర్ ప్రభుత్వ పాఠశాల, ఇంద్రానగర్, న్యూ రాంనగర్, బి బ్లాక్ న్యూ రాంనగర్ సి బ్లాక్' కుమ్మరి కుంట, మల్లికార్జున నగర్, చిల్కానగర్ ప్రభుత్వ పాఠశాల, చిల్కానగర్ గుట్ట, బాలాజీ ఎంక్లేవ్, బీరప్ప గడ్డ లైబ్రరీ వద్ద, చిల్కానగర్ చైతన్య వెల్ఫేర్ అసోసియేషన్ ఆదర్శనగర్ కాలనీలలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ అన్నీ కులాలు మతాలు జాతీయ భేదాలు లేకుండా చేసుకునే ఏకైక జాతీయ పండుగ గణతంత్ర దినోత్సవం అని కొని ఆడారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన పలు క్రీడల్లో గెలుపొందిన పిల్లలకి బహుమతులు అందజేశారు, అదేవిధంగా పలు ఎన్జీవోలు ప్రభుత్వ పాఠశాల పిల్లలకు స్టడీ మెటీరియల్, స్పోర్ట్స్ కిట్లు మరియు సర్టిఫికెట్లు కార్పొరేటర్ గారి చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున డివిజన్ టిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు వివిధ కాలనీల అధ్యక్ష కార్యదర్శులు వారి కాలనీ సభ్యులు టిఆర్ఎస్ పార్టీ మహిళా నాయకురాలు మొదలగువారు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## క్యాలెండర్ ఆవిస్కరణ కార్యాక్రమం లో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు గంధం నాగేశ్వరావు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్జనవరి 26 ( తెలంగాణ పత్రిక) రామాంతపూర్ డివిజన్ ఆదివారం గ్రేటర్ ప్రైవేట్ ఎలక్ట్రికల్ యూనియన్ ఆధ్వర్యంలో రామంతపూర్ గొఖలే నగర్ నేహ్రూనగర్ ముదిరాజ్ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం విజయవంతం చేయడం జరిగింది, ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గంధం నాగేశ్వరావు చేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరణ జరిగిందిఈ కార్యక్రమం లో గ్రేటర్ అధ్యక్షులు కొండ బాల్ రెడ్డీ, మాట్లాడుతూ గ్రేటర్ ఆధ్వర్యంలో ప్రతి ఏరియా ప్రెసిడెంట్ జనరల్ సెక్రెటరీలకు పది లక్షల ఇన్సూరెన్స్ చేయబడుతుందని మాట ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి గ్రేటర్ కమిటీ సభ్యులు రామంతపూర్ గౌరవ సలహాదారులు కొండ సుధాకర్ రెడ్డి ఆదినారాయణ నాచారం దామోదర్ రామంతపూర్ ప్రెసిడెంట్ గణేష్ గౌడ్, దేవేందర్, రవీందర్ సింగ్, వెంకటేశ్వర్లు, మాలాద్రి, శ్రీశైలం, రమేష్, అశోక్, కృష్ణ, యాదగిరి చారి, భాష, అన్వర్ భాష, మిగతా ఎలక్ట్రిషన్ సభ్యులు పాల్గొన్నారు,

# రాయికల్ మండల ప్రెస్ క్లబ్ జేఏసీ నూతన పాలక వర్గం ఏకగ్రీవం...

జగిత్యాల జనవరి 26 (తెలంగాణ ప్రతిక జిల్లా ప్రతినిధి):రాయికల్ మండల ప్రెస్ క్లబ్ నూతన పాలక వర్గం రెండవ సారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఇట్టి ఎన్నికల్లో మండల ప్రెస్ క్లబ్ జేఏసీ అధ్యక్షులు గా వాసరి రవి,ప్రధాన కార్యదర్శి గా కడకుంట్ల జగదీశ్వర్,కోశాధికారిగా మచ్చ శేఖర్,ఉపాధ్యక్షులుగా చింతకుంట సాయికుమార్, నాగిరెడ్డి రఘుపతి,సంయుక్త కార్యదర్శి గంగాధర్ సురేష్, సాంస్కృతిక కార్యదర్శిగా ఏద్దండి ముత్యపు రాజు,నిజనిర్ధారణ కమిటీ సభ్యులుగా సింగిడి శంకర్, నాగమల్ల శ్రీకర్,పటేల్ నరేందర్ రెడ్డి ,గుర్రాల వేణు,ఎండి ముజాఫర్,బోంగోని శ్రీనివాస్, బొమ్మ కంటి వెంకటరమణ, సయ్యద్ రసూల్,ఎనుగంటి రవి, కార్యవర్గ సభ్యులుగా కల్లెం శ్రీనివాస్,అనుపురం లింబాద్రిగౌడ్, ఇమ్మడి విజయ్ కుమార్,బొమ్మకంటి నాగరాజు, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.నూతన పాలక వర్గం సభ్యులను వివిధ పార్టీల నాయకులు,అధికారులు అభినందించారు.



అధ్యక్షుడు రవి



ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్



కోశాధికారి శేఖర్

# జాతీయ జెండాను ఆవిష్కరించైనా ప్రాజెక్టు అధికారి ఐటిడిఏ...

ఏటూరునాగారం జనవరి26 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్: 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఐటీడీఏ ఎటునాగారం కార్యాలయంలోజాతీయ జెండాను ఆవిష్కరించి మహనీయులకు నివాళి అర్పించిన ప్రాజెక్టు అధికారి ఐటిడిఏ ఎటురూనాగారం అనంతరం గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ద్వారా చేసిన నృత్యాలను తిలకించినారు.అనంతరం ఐటిడిఏ నందు వివిధ విభాగాలలో పనిచేయుచున్న ఉద్యోగస్తులకు ఉత్తమ ఉద్యోగులకు ప్రశంస పత్రాలను అందజేసినారు.ములుగు నందు జరిగిన గణతంత్ర దినోత్సవలలో గౌరవ పంచాయతీరాజ్ రూరల్ డెవలప్మెంట్ మరియు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ అనసూయ చేతుల మీద గాశమంతకమణి ఎటునాగారం కి జ్యూట్ బ్యాగ్ తయారు చేయుటకు జూకి మిషను అందజేయడం జరిగింది. అదేవిధంగా మహబూబాబాద్ జిల్లా కొత్తగూడా లో ఉన్నటువంటి మోడల్ స్పోర్ట్స్ స్కూల్లో విద్యను అభ్యసిస్తున్నటువంటి విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్ లను అందజేయడం జరిగింది. ఈ యొక్క కిట్టిలో



విద్యార్థినీ విద్యార్థులు కావలసిన ట్రాక్స్ షూస్ టీషర్ట్, నైట్ డ్రెస్ వారికి అందజేయడం జరిగింది. వాయిస్ ఫోర్ ఆర్గనైజేషన్ స్వచ్ఛంద సంస్థ ద్వారా ఐటిడిఏ ఎటురునాగారం ఆరు జిల్లాల్లో ఉన్నటువంటి ఆశ్రమ పాఠశాలలో 7 మరియు 8వ తరగతిలోచదువుతున్నటువంటి



విద్యార్థిని విద్యార్థులకు వారికి కమ్యూనికేషన్ మరియు ఆరోగ్యం, వ్యక్తిగత పరిచయాలు గురించి తరగతులు నిర్వహించుకునేందుకు ఒప్పందం చేసుకోవడం జరిగింది. ట్రైబల్ రిలీఫ్ ఫండ్ ద్వారా ఇద్దరికీ చెక్కులు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఐటిడిఏ ఉద్యోగస్తులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## వర్ద్ అండ్ డీడ్ ప్రైమరీ స్కూల్ లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ జనవరి 26:మిర్యాలగూడ పట్టణంలోని వార్డ్ అండ్ డీడ్ ప్రైమరీ స్కూల్ లో వైభవంగా 76 గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు.ముందుగా పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన జాతీయ పతాకాన్ని ప్రిన్సిపాల్ యం.డి కలీమ్ ఆవిష్కరించారు.జాతీయ నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం విద్యార్థినీ, విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ... దేశ స్వాతంత్ర సంగ్రామంలో ఎంతోమంది ప్రాణాలు అర్పించి భారతదేశానికి..స్వాతంత్ర్యాన్ని తీసుకొచ్చారని గుర్తు చేశారు. స్వాతంత్రం పొందిన భారతదేశ ప్రజలందరికీ సమాన హక్కును కల్పిస్తూ రాజ్యాంగాన్ని రూపొందించుకొని 26 తారీకు నుండి పూర్తిస్థాయిలో స్వయం పాలనను ఏర్పాటు చేస్తుందని తద్వారా 26 జనవరి నుండి స్వాతంత్రం పూర్తిస్థాయిలో అమలులోకి వచ్చిందని అన్నారు.అనంతరం విద్యార్థినీ, విద్యార్థులు వివిధ సాంస్కృతిక కళారూపాలు ప్రదర్శించారు.గణతంత్ర దినోత్సవం సందర్భంగా దేశ నాయకులు చరిత్ర పై వ్యాసరచన, క్రీడా పోటీలు నిర్వహించారు.విజేతలకు బహుమతులు అందజేశారు.విద్యార్థులకు మిఠాయిలు పంచి పండుగ వాతావరణంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించగా పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# పేదవాడి సొంత ఇంటి కల నెరవేర్చే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం:ఎమ్మెల్యే బి.ఎల్.ఆర్...

**- లాంచనంగా ప్రారంభమైన ప్రభుత్వ పథకాలు**

**- సబ్ కలెక్టర్ నారాయణ అమిత్**

తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ జనవరి 26:ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలు కొరకు చిత్తశుద్ధితో వ్యవహరిస్తుందని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. మండలంలోని పైలెట్ ప్రాజెక్టుగాఎంపిక చేసిన రుద్రారం గ్రామంలో ఆదివారం నిర్వహించిన గ్రామ సభలో ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, రైతు భరోసా లబ్ధిదారులకు మంజూరి దృవ పత్రాలను మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణన్ అమిత్ తో కలిసి అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా పేరుతో పెట్టుబడి సాయం ఎకరాకు ఏడాదికి 12,000 చొప్పున



అందించడంతోపాటు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద భూమిలేని నిరుపేద కుటుంబ ఉపాధి హామీ కూలీలకు ఏడాదికి 12,000 అందిస్తుందని, పేదవాడి సొంత ఇంటి కల నెరవేర్చేందుకు ఇందిరమ్మ ఇంటి పథకాన్ని సొంత ఇంటి స్థలం గల వారికి ప్రాధాన్యత క్రమంలో అందించడంతో పాటు, పదేళ్లుగా అర్హులకు అందని రేషన్ కార్డులను అందిస్తున్నామన్నారు. సంక్షేమ పథకాల అమలు ప్రక్రియ నిరంతరమని, అందులో ఎలాంటి అపోహా లకు ఆస్కారం లేకుండా ఫిబ్రవరి మొదటి వారం నుండి మార్చి ఆఖరి వరకు అందరికీ ఈ పథకాలు అందించనున్నట్లు తెలిపారు. అనంతరం సబ్ కలెక్టర్ నారాయణన్ అమిత్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందుతాయని, దీనిపై ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని, వాటికి సంబంధించిన దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ మండల పరిషత్ కార్యాలయంలో నిరంతరం కొనసాగుతుందన్నారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్లు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రేషన్ కార్డులు రైతు భరోసా మంజూరి దృ వ పత్రాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి దేవ్ సింగ్, తహసీల్దార్ హరిబాబు, ఎంపీడీవో శేషగిరి శర్మ, మండల వ్యవసాయ అధికారి సైదా నాయక్ ఎంపీ ఓ మాతంగి రమేష్, ఏపీఎం కళావతి, ఏపీవో శేషయ్య, కృష్ణమూర్తి తదితరులున్నారు.

## మల్లాపూర్ డివిజన్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్జనవరి 26 (తెలంగాణ పత్రిక )ఉప్పల్ నియోజకవర్గంలోని మల్లాపూర్ డివిజన్ లో కాంగ్రెస్ పార్టీ అద్వర్యం లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలుఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలనుబి నిర్వహించారు. మల్లాపూర్ డివిజన్ లోని పలు కాలనీల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. జెండా ఆవిష్కరణ వేడుకలకు ముఖ్య అతిథిగా ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి హాజరయ్యారు.



## ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుక...

నేరేడుచర్ల (సూర్యాపేట జిల్లా) తెలంగాణ పత్రిక ప్రతినిధి:-జనవరి 26నేరేడుచర్ల మండలం పద్మశాలి సంఘం అధ్యక్షుడు పిల్లల మర్రి పుల్లారావు అధ్యక్షతన 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు జరిగినయి ఈ వేడుకలలో పద్మశాలి సంఘం అధ్యక్షుడు జాతీయ జెండా పతాక ఆవిష్కరణ చేసినారు ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా మహిళా అధ్యక్షురాలు నక్క రమాదేవి సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు ముసుం నరసింహ చెరుకుపల్లి నరసింహ మండల ఉపాధ్యక్షులు నక్క గిరి మాజీ అధ్యక్షులు బాలేన సైదులు కోశాధికారి, రెబ్బ రమేష్ నక్క శీను, కొంగర శీను రావిరాల సురేష్ నక్క రాంబాబు చిట్టిపోలు ఉపేందర్ ఎర్ర మాద సైదులు కొండ బాలకృష్ణ రవిఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## ఉప్పల్ మినీ శిల్పారామం లో గణతంత్ర దినోత్సవ వేడుకలు





మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 26 ( తెలంగాణ పత్రిక)ఉప్పల్ మినీ శిల్పారామం లో గణతంత్ర దినోత్సవం సందర్భంగా నాట్యం డాన్స్ అకాడమీ శ్రీమతి డి విజయ లక్ష్మి శిష్య బృందం బ్రహ్మాంజలి, ముధకారకర , వినాయక కౌతం, తాండవ నృత్యకారి, భక్త రామదాసు కీర్తన మొదలైన అంశాలను డియన్షి, యాషిత, అమూల్య, జోష్నా, భవ్య శ్రీ, లాస్య హంవీక మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

### - జాతీయ జెండా ఆవిష్కరించిన-పిట్టల నరేష్ ముదిరాజ్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 26 ( తెలంగాణ పత్రిక )భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా చిల్కానగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు పిట్టల నరేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలసి చిల్కానగర్ డివిజన్ లోని చిల్కానగర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన జాతీయ జెండాను ఆయన చేతులమీదుగా ఘనంగా ఆవిష్కరించారు అనంతరం పిట్టల నరేష్ ముదిరాజ్ మాట్లాడుతూ మాతృ భూమి కోసం తమ ధన మాన ప్రాణాలను త్యాగం చేసిన ఎందరో వీరుల త్యాగఫలం మన నేటి స్వేచ్ఛకే మూల భలం అని,నిజమైన సమాఖ్య స్ఫూర్తి ఫరిఢవిల్లేలా భారత ప్రజాస్వామ్య గణతంత్ర వ్యవస్థ బలపడాలని ఆకాంక్షిస్తూ భారత దేశ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు



తెలియజేసారు ఈ కార్యక్రమం లో చిల్కానగర్ డివిజన్ లోని బిఆర్ఎస్ పార్టీ నాయకులు,ఉద్యమకారులు యువజన మరియు విద్యార్థి విభాగం నాయకులు మరియు స్థానికులు పాల్గొన్నారు..

## హబ్సిగూడ డివిజన్ గణతంత్ర ఉత్సవాలలో పాల్గొన్న కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 26 ( తెలంగాణ పత్రిక)76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ డివిజన్లోని జిల్లాప్రజా పరిషత్ పాఠశాల హబ్సిగూడ శ్రీనివాసపురం కమ్యూనిటీ హాల్ శ్రీ సాయి అపార్ట్మెంట్స్ రాంరెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ వెంకట్ రెడ్డి నగర్ గోఖలే నగర్ తదితర ప్రాంతాల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరణ చేశారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు,



## కాంగ్రెస్ పార్టీ అద్వర్యం లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు...

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 26 ( తెలంగాణ పత్రిక)ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఉప్పల్ సర్వే ఆఫ్ ఇండియా, ఇందిరా గాంధీ విగ్రహం వద్ద జండా ఆవిష్కరణ వేడుకలకు ముఖ్య అతిథిగా ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి విచ్చేసి జాతీయ జెండాను ఎగురవేశారు.కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు రఘుపతి రెడ్డి,బజార్ జగన్నాథ్ గౌడ్,ఈగ అంజన్న,బాకారం లక్ష్మణ్,తెల్కల మోహన్ రెడ్డి, లింగంపల్లి రామకృష్ణ, తుమ్మల దేవిరెడ్డి, కొంపల్లి బాలరాజు, ఆకిటి అఘాంరెడ్డి,భాస్కర్ రెడ్డి, నాగూర్ నాయక్, భూతూర్కర్ రాజు, భూత్కూర్ మధన్ గౌడ్, ఖజా మౌలానా, సుంకు శేఖర్ రెడ్డి, మంద మురళీకృష్ణ రెడ్డి, చింతకింది శ్రీనివాస్, అన్వార్ పాషా, నాగూర్



బాషా, పీరంబీ సుశీల, గీత సుజాత సుద్దమ్మ, మల్లికార్జున్, తిరుపతి, వీరేష్, ప్రశాంత్ రెడ్డి,పాస్తం శ్రీరాములు,తుర్పటి జంగయ్య,రఘుకాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు

## డాక్టర్ ఆర్ఎల్ఆర్ స్కూల్లో 76వ గణతంత్రం దినోత్సవ వేడుకలు

జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి (జనవరి 26)జహీరాబాద్ నియోజకవర్గంలోని స్థానిక డాక్టర్ ఆర్ఎల్ఆర్ స్కూల్లో 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు ఈ వేడుకలో పిల్లలందరూ కలిసి ఆటపాటలతో ఉత్సాహంగా పాల్గొన్నారు మరియు ఆటల్లో గెలుపొందిన పిల్లలకు బహుమతులు అందించారు



## ఆలేరు క్యాంప్ కార్యాలయంలో జాతీయ జెండా ఎగరవేసిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య





యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) జనవరి 26 యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య జాతీయ జెండాను ఎగరవేశారు.అనంతరం ఆలేరు పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద,అలాగే మార్కెట్ కమిటీ కార్యాలయం వద్ద,జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్,వైస్ చైర్మన్,డైరెక్టర్లు, ఆలేరు పట్టణంలోని కౌన్సిలర్లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ..భారత దేశ పౌరులందరికి సమాన హక్కులు కల్పిస్తు,ప్రతి పౌరుడు ఆత్మగౌరవం తో జీవించడం కోసం అవకాశం కల్పించిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్.అంబెడ్కర్ రచించిన ప్రపంచంలో కెల్ల అతిపెద్ద భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన శుభ సందర్భంగా భారత ప్రజలకు,తెలంగాణ ప్రజలకు ఆలేరు నియోజకవర్గ ప్రజలందరికి 76వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## ఇచ్చిన హామీలు నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వం

### - నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి

వెల్దుర్తి మండలం జనవరి26 తెలంగాణ పత్రికమెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంబరాలు నిర్వహించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, కొత్త రేషన్ కార్డుల మంజూరు చేస్తున్న ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలుపుతూ స్థానిక లబ్ధిదారులతో కలిసి పాలభిషేకం నిర్వహించారు. ఇచ్చిన మాట ప్రకారం గ్యారెంటీ పథకాల అమలు చేస్తున్న ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. రాబోవు రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి, జిల్లా నాయకుడు నరేందర్ రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు మహేష్ రెడ్డి, రాష్ట్ర ఫిషర్మెన్ కార్యదర్శి తలారి మల్లేశం, జిల్లా మహిళా మండల



అధ్యక్షురాలు ముత్తబాయ్ వెల్దుర్తి పట్టణ అధ్యక్షుడు హౌస్ల మల్లేష్ శేఖర్ గౌడ్ జగ్గ శంకరయ్య గౌడ్ నంబూద్రి గుప్తా మరియు పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

## అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం తుంగతుర్తి రవి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 26 ( తెలంగాణ పత్రిక)సందర్భంగా ఘనతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి గణేష్ నగర్ లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా రవి అంబేద్కర్ సేవలను కొనియాడుతూ, దేశానికి రాజ్యాంగాన్ని అందించిన అంబేద్కర్ గారు భారత ప్రజాస్వామ్యానికి వెలకట్టలేని పునాదిని వేశారు అని తెలిపారు.అంబేద్కర్ జీవితయానం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తి అని, ఆయన చూపించిన సమానత్వం, న్యాయం, స్వేచ్ఛా విలువల మార్గంలో మనమందరం నడవాలని తుంగతుర్తి రవి పిలుపునిచ్చారు. వివక్షల్ని దూరంచేసి సమాజంలో అందరూ సమాన హక్కులు పొందేలా అంబేద్కర్ చేసిన కృషి అపారమని, ఈయన ఆశయాలు నేటి తరాలకు మార్గదర్శకం కావాలన్నారు.ఆయన ఆశయాలను అనుసరించి ప్రతిఒక్కరూ సమాజంలో సమానత్వం, సామరస్యం పెంపొందించేందుకు కృషి చేయాలని, అది అంబేద్కర్



కి నిజమైన గౌరవం చూపినట్లవుతుందని రవి అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమం లో వంగూరి పరమేష్,నీలారపు ఐలయ్య, బాలనర్సింహా, శ్రీనివాస్ గౌడ్, శంకర్ గౌడ్, సతీష్, శ్రీకాంత్, నరేశ్ తదితర కాలనీ వాసులు పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం బైక్ ర్యాలీ జెండా ఓపి ప్రారంభించిన కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి...

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఎదవ 26 ( తెలంగాణ పత్రిక)ఉప్పల్, చిల్కనగర్,బీరప్పగడ్డ పద్మశాలి కుల బంధువుల ఆధ్వర్యంలో ఫిబ్రవరి 1 తేదిన జరిగే మార్కండేయ జయంతి ఉత్సవాలు జయప్రదం చేయాలని గణతంత్ర దినోత్సవన్ని పురస్కరించుకొని ప్రతి కుల బంధువులకు మన బలాన్ని బలగాన్ని పరిచయం చేస్తూ ఉప్పల్ రామాలయం నుండి చిల్కనగర్ మార్కండేయ దేవాలయం వరకు గడప గడపకు చైతన్య యాత్ర నిర్వహించినముఈ చైతన్య యాత్రను ఉప్పల్ కార్పొరేటర్ మందముళ్ళ రజిత పరమేశ్వర్ రెడ్డి జండా ఊపి ప్రారంభించారుఈ కార్యక్రమంలో సంఘం నాయకులు పాశికంటి నాగరాజు, సామల కృష్ణ,యెన్నంరాజేందర్, సామల నాగరాజు,సకినాల ప్రసాద్,బెజ్జం శ్రీనివాస్, బాలచందర్,రేణుకా, చంద్రిక,కదువేరు మహేందర్,ఏడేల్లి



నరేష్,గుళ్లపాలి నాగరాజు, లోకానాదం,మల్లేష్ ,చంద్రం, కాంగ్రెస్ నాయకులు సల్ల ప్రభాకరరెడ్డి,

## ఉప్పల్ ప్రభుత్వ కళాశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 26 ( తెలంగాణ పత్రిక)భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఉప్పల్ లో ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్ గారు జాతీయ పతాక ఆవిష్కరణ చేశారు. ఎస్ ప్రత్యూష, ఎల్ అనిల్ లకు విద్యా ప్రతిభ పురస్కారం, ఎండి మోషిన్ కి, బి సాయికుమార్ కి క్రీడా పురస్కారాలు, సిహెచ్ యమునకి, కె.ప్రియదర్శిని కి విద్యార్థి సేవా పురస్కారం, ఈ సందర్భంగా జరిగిన వివిధ పోటీల విజేతలకు బహుమతుల ప్రదానం చేశారు. రాజనీతిశాస్త్ర అధ్యాపకులు పి.విజయ్ కుమార్ జూనియర్ అసిస్టెంట్ కె. అరుణలకు ఉత్తమ సిబ్బందిగా ప్రశంసాపత్రాలు అందుకున్నారు. కళాశాల విద్యార్థినీ విద్యార్థులు, ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# పందెం కోడిని వేలం వేసిన కోర్టు



(తెలంగాణ పత్రిక బ్యూరో ) జనవరి26: ఎన్నో వేలాలు జరుగుతుంటాయి,కానీ కోర్టులోనే వేలం పాట జరగడం ఎపుడైనా చూశారా, కనీసం విన్నారా,కానీ ఓ వ్యక్తి కోర్టులో ఓ పందెం కోడిని దక్కించుకున్నాడు.అనుమతి లేకుండా కోడి పందెంలు నిర్వహిస్తున్న ముఠాను పట్టుకున్న పోలీసులు, జనవరి 25వ తేదీన అత్తాపూర్‌లోని ఉప్పరపల్లి కోర్టులో హాజరుపర్చారు.నిందితులతో పాటు పందెం కోడిని సైతం పోలీసులు కోర్టులో ప్రవేశ పెట్టారు.అయితే నిందితులకు జరిమానా విధించడంతో పాటు కోడిని ఏం చేయాలనే ఆలోచనలో పడ్డారు న్యాయమూర్తి.దీంతో సదరు కోడిని వేలం వేయాలని కోర్టు జడ్జి ఆదేశించారు.వెంటనే ఆ వేలంలో పదుల సంఖ్యలో ఆసక్తి ఉన్న వారు పాల్గొన్నారు.అదే సమయంలో వేరే పనిపై కోర్టుకు వెళ్లిన తెలంగాణ రాష్ట్ర బార్ అండ్ రెస్టారెంట్ ఓనర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు రామకృష్ణ వేలంలో పాల్గొని ఆ కోడిని 2,300 రూపాయలకు దక్కించుకున్నారు. బంజారాహిల్స్‌లో ఈ సందర్భంగా ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసిన కోడిని దక్కించుకున్న రామకృష్ణతో పాటు పందెం కోడికి అసోసియేషన్ అధ్యక్షుడు దామోదర్ గౌడ్ సత్కరించారు. తనకు మూగ జీవాలు అంటే ఇష్టమని, ఎవరైనా ఈ కోడిని వేలంలో కొనుక్కుంటే ఎక్కడ చంపేసి తినాస్తారేమో అని భయమేసిందన్నారు రామకృష్ణ తాను కూడా వేలంలో పాల్గొని కోడిని దక్కించుకున్నానన్నారు.ఎంత రేటుకైనా దీన్ని కొనుగోలు చేసేవాడినని తెలిపారు. తనకు ఫామ్ హౌజ్ ఉందని, అక్కడ ఉన్న ఇతర జీవాలతో పాటు దీన్ని కూడా అల్లారుముద్దుగా పెంచుకుంటానని రామకృష్ణ చెప్పుకొచ్చారు.

# జిల్లా పోలీస్ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు




( తెలంగాణ పత్రిక సంగారెడ్డి స్టాపర్ జనవరి26):76 వ గణతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ శ్రీ చెన్నూరి రూపేష్ ఐపియస్. గారు జాతీయ జెండాను ఆవిష్కరించి, సిబ్బందితోకలిసిజాతీయగీతాలాపన చేసారు. అనంతరం సిబ్బందికి, సంగారెడ్డి జిల్లా ప్రజలందరికి 76 వ గణతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. 1950 జనవరి 26న భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిందని, అప్పటి నుండి ప్రతి సంవత్సరం ఈ రోజును గణతంత్ర్య దినోత్సవంగా జరుపుకుంటున్నామని గుర్తుచేశారు. రాజ్యాంగం అనే పవిత్ర పుస్తకంలో పొందుపరిచిన నియమావళి ఆధారంగానే నేడు కుల,మతాలకు అతీతంగా, కేవలం విద్యార్హతలతో ఉద్యోగాలు పొందగలుగుతున్నాం అన్నారు. పూర్వం చూసినట్లయితే రాజులు, వారి పిల్లలు ఇలా వారి తరతరాలు పాలించే వారు. కానీ రాజ్యాంగం అమలు అనంతరం రాచరిక పాలనకు చరమగీతం పాడి ప్రజాస్వామ్య ప్రభుత్వం ఏర్పడటంలో రాజ్యాంగం కీలక పాత్ర పోషించిందన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కల్పించిన ఓటు హక్కు ద్వారా ప్రజల చేత, ప్రజల కొరకు నాయకులను ఎన్నుకోవడం ద్వారా ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. రాజ్యంగంలో ప్రతి విషయాన్ని కూలంకషంగా వివరిస్తూ ప్రభుత్వాలు ఏ విధంగా రూల్ చేయాలి, నాయకులను ఏ విధంగా ఎన్నుకోవాలి, అధికారులను ఏ విధంగా రిక్రూట్మెంట్ చేసుకోవాలి అన్న విషయాలను రాజ్యాంగంలో పొందుపరచడం జరిగిందన్నారు. ఎన్ని కులాలు, మతాలు ఉన్నప్పటికీ మనందరం ప్రశాంతంగా ఉన్నామంటే అందుకు ముఖ్య కారణం భారత రాజ్యాంగంలో పొందుపరిచిన నిబంధనలే కారణం అన్నారు.దేశ పౌరులుగా భారత దేశ ప్రగతికి తోడ్పడాలంటే బార్డర్లో వెళ్లి శత్రు దేశాలతో యుద్ధం చేయాల్సిన అవసరం లేదని, మనకు కేటాయించిన పనిని అంకిత భావంతో నిర్వహించినప్పుడే దేశ ప్రగతికి బాటలు వేసినట్లు అవుతుందన్నారు. భారత రాజ్యాంగ రచనలో అంబేద్కర్ కృషి మరువలేనిదని,భారత రాజ్యంగ విశిష్టతను ప్రతి పౌరుడు తెలుసుకొని, మహనీయుల బాటలో నడవాలని, ప్రతి ఒక్కరు తమ విధులను పూర్తి నిబద్ధతతో నిర్వర్తిస్తూ దేశ ప్రగతికి పాటు పడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు.ఎస్పీ ఎ.సంజీవ రావ్, సంగారెడ్డి డియస్పి. సత్యయ్య గౌడ్, ఎఆర్.డియస్పి. నరేందర్, ఎస్.బి ఇన్స్పెక్టర్స్ విజయ్ కృష్ణ, డిసిఆర్.బి. ఇన్స్పెక్టర్ రమేష్, కంట్రోల్ రూమ్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ రెడ్డి, సంగారెడ్డి టౌన్ ఇన్స్పెక్టర్ రమేష్, రూరల్ ఇన్స్పెక్టర్, ఆనంద్, ఆర్.ఐ.లు రాజశేఖర్, రామరావ్, డానియల్, శ్రీనివాస్, సూపరింటెండెంట్ వెంకటేశం, మరియు వివిధ వింగ్స్ కు చెందిన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.జిల్లా సాయుధ పోలీసుదళ కార్యాలయం:లి 76 వ గణతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా సాయుధ పోలీసుదళ కార్యాలయం ఎఆర్.డియస్పి. నరేందర్ జాతీయ జెండాను ఆవిష్కరించి, సిబ్బందితో కలిసి జాతీయగీతాలాపన చేశారు.

# జాతీయ జెండాను ఎగరవేసిన ఎమ్మెల్యే చింతా ప్రభాకర్



( తెలంగాణ పత్రికసంగారెడ్డి స్టాపర్ జనవరి26): కండిషన్ వద్దు అర్హులందరికీ పథకాలు అందించాలి: ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి... వేడుకల్లో సంగారెడ్డి శాసనసభ్యులు చింతా ప్రభాకర్ పాల్గొని జాతీయ జెండాను ఎగరవేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడారు ఈరోజుకు 76 సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు అన్ని జాతులను ఏకృతం చేసి అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని రాజ్యాంగ ఉద్దేశం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులందరికీ భేషరతులు లేకుండా ఇవ్వాలి.రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందించాలి..పథకాలకు షరతులు పెట్టి ఎగనామం పెట్టే పరిస్థితి చేయకూడదు...నేటి నుంచి ప్రారంభమయ్యే పథకాల కోసం లబ్ధిదారులు ఎదురుచూస్తున్నారని గుర్తు చేశారు.కార్యక్రమంలో మాజీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, రాష్ట్ర మాజీ అధ్యక్షులు మామిళ్ళ రాజేందర్, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ నరహరి రెడ్డి, మందుల వరలక్ష్మి, మాజీ జడ్పీటీసీ కొండల్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఆర్ వెంకటేశ్వర్లు, కార్యదర్శి నర్సింలు, మ్యాకం విఠల్, మోహన్ రెడ్డి, ఖాజా ఖాన్,అశ్విన్ , ప్రభూ గౌడ్ తదితరులు ఉన్నారు...

# మండలంలో ఆకర్షణీయంగా అక్షర స్కూల్ పిల్లలు





వట్టిపల్లి సంగారెడ్డి తెలంగాణ పత్రిక జనవరి 26: వట్టిపల్లి మండలంలోని అక్షర స్కూల్ లో 76 గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని వట్టిపల్లి లోని అక్షర హైస్కూల్‌లో ఘనంగా జరుపుకోవడం జరిగింది. పిల్లలు నృత్యలతో, మిలిటరీ యూనిఫామ్‌లో విద్యార్థులు చేసిన కవాతు చూపరులకు ఎంతో ఆకర్షణీయంగా కనువిందు కనిపించింది ఈ కార్యక్రమంలో అక్షర స్కూల్ ప్రిన్సిపాల్ షేక్ అహ్మద్,ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు. పై విషయం పై స్కూల్ ప్రిన్సిపాల్ షేక్ అహ్మద్ మాట్లాడుతూ విద్యార్థులకు కావలసిన బోధనతో పాటు సమాజంలో జరిగే పరిణామాలపై అవగాహన కల్పిస్తూ ఇలా మిలటరీ యూనిఫాంలో మిలటరీలో జరిగే విన్యాసాలను ప్రజలకు తెలియజేయడం కోసం మా యొక్క చిన్ని ప్రయత్నం చేసాం నేటి బాలలే రేపటి పౌరులు అనే విధంగా విద్యార్థులు దేశ సేవలో ముందుకెళ్లాలని ఇలాంటి ప్రోగ్రామ్స్ చేయడం వల్ల విద్యార్థుల్లో ఐక్యమత్యం పెరిగి దేశ సేవ చేయాలని ఆలోచన వస్తుంది అదే విధంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది

# ఘనంగా 76వ ఘనతంత్ర దినోత్సవ వేడుకలు

## మండల కేంద్రం లో జాతీయ జెండాను ఆవిష్కరించిన అధికారులు

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, జనవరి,26):రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్రం లో ఈ రోజు 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా తహసీల్దార్ కార్యాలయం, మండల ప్రజాపరిషత్ కార్యాలయం, లో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగిం ది ఈ కార్యక్రమం లో తహసీల్దార్, ఆఫీస్ సిబ్బంది,ఎంపీడీఓ, ఆఫీస్ సిబ్బంది, మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు. పాలకేంద్రం వద్ద పాల ఉత్పత్తి దారుల సంఘం ఆధ్వర్యంలో జాతీయ జెండా ను ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో పాల ఉత్పత్తి దారులు, ప్రజలు, ప్రభుత్వ స్కూల్ విద్యార్థులు, పాల్గొన్నారు. ఆనంద్ విద్యానికేతన్ హై స్కూల్ విద్యార్థులు గ్రామం లోని వీదుల గుండా భారత్ మాతాకీ జై అంటూ తిరుగుతూ గాంధీ, నెహ్రు,తెలంగాణ తల్లి, చాకలి ఐలమ్మ, జవాన్, పోలీస్, వేషాధారణ లతో అంబేద్కర్ చౌరస్తా వద్ద పిల్లలకు కరాటే మాస్టర్ పిల్లలకు నేర్పిన టెక్నీక్ లను ప్రదర్శిస్తు గ్రామస్థులను ఆకట్టుకున్నారు.


# 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు






తెలంగాణ దినపత్రిక జనవరి 26,జగిత్యాల జిల్లా ప్రతినిధి జగిత్యాల జిల్లాలో 47 వార్డ్ టి ఆర్ నగర్ లో శివాజీ పుట్ల వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించిన కొండ నాగరాజు జల్లా రవి కొండ వేణుగోపాల్ మరియు శివాజీ యూత్ సభ్యులు అలాగే టి ఆర్ నగర్ ఆదర్శ ఆటో యూనియన్ వద్ద జాతీయ జెండాను ఎస్.కె అలీమ్ ఎగరవేశారు ఆటో యూనియన్ సభ్యులు ఇట్టి కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో సభ్యులు ఎస్.కె చాంద్ పాషా షబ్బీర్ భాయ్ ముస్తఫా సుల్తాన్ బాయ్ ఎక్బాల్ కాముని శ్రీనివాస్ చాంద్ మల్లేశం రహీం తదితరులు పాల్గొన్నారు

# 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు బుక్స్, పెన్నులు, ఫర్నిచర్స్ పంపిణీ

## -కురుమ సంఘం జిల్లా అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు గుంట శ్రీశైలం, కాంగ్రెస్ పార్టీ నాయకులు చేగొండ శంకరయ్య-



చెన్నూర్/జనవరి 26 (తెలంగాణ పత్రిక): మందమరి మునిసిపాలిటీ పరిధిలోని 6వ వార్డు నార్లాపూర్ గ్రామంలోని ప్రాథమిక ఉన్నంత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు లూథర్ కింగ్ జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుంట శ్రీశైలం,చేగొండ శంకరయ్యలు పాఠశాలకు ఫర్నిచర్స్ విద్యార్థులకు పెన్నులు నోట్ బుక్స్, కంపాక్స్ బాక్సులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో సరిపడ ఫర్నిచర్స్ లేకపోవడంతో విద్యార్థులకు అసౌకర్యంగా ఉండడం గమనించి కాంగ్రెస్ పార్టీ నాయకుల మిత్రులతో కలిసి వారికి ఫర్నిచర్స్, అందజేయడం జరిగిందన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాల పేరు ప్రఖ్యాతలు నిలబెట్టాలని వారు ఉన్నత స్థానంలో ఉండాలనీ కోరారు.అదేవిధంగా స్కూల్ అభివృద్ధి కోసం చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ ల దృష్టికి తీసుకువెళ్లి పాఠశాలకు చుట్టూ ప్రహరి గోడ నిర్మాణంతో పాటు విద్యార్థులకు బెంచీలు, మార్కర్ బోర్డ్, ఏర్పాటు చేయడంతో పాటు డిజిటల్ మోడల్ స్కూల్ గా తీర్చిదిద్దడానికి ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి నిధులు మంజూరు అయ్యేలా తమ వంతు కృషి చేస్తామని, నేను కూడా ఇదే పాఠశాలలో చదువుకున్నానని మేము అందరం కలిసి కూడా త్వరలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం స్కూళ్లలో ఏర్పాటు చేసుకుంటామని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నార్లాపూర్ ఆరో వార్డ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి అంకం రాజ్ కుమార్, కురుమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎనుగుల బీరయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోపతి శ్రీనివాస్, బొలిశెట్టి వేణు, కూన సత్యనారాయణ, కోరే చిన్నగట్టు, యూత్ కాంగ్రెస్ నాయకులు, నార్లపూర్ బి ఆర్ ఎస్ పార్టీ వార్డ్ మాజీ అధ్యక్షులు చేగొండ శంకరయ్య, బి ఆర్ఎస్ పార్టీ మహిళా నాయకులు, లలిత, పద్మ, అరుణ, గ్రామపెద్దలు అరకటి మొండయ్య, కోరే వెంకన్న, ఆర్.ఎం.పి డాక్టర్ వెంకటేశం,ప్రకాష్,ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# గంభీరావుపేటలో ఘనంగా 76వ ఘనతంత్ర దినోత్సవ వేడుకలు

## మండలంలో రెపరెపలాడిన జాతీయ జెండా



గంభీరావుపేట తెలంగాణ పత్రిక, జనవరి 26:రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి మండలంలోని తహసీల్దార్ కార్యాలయం లో భూపతి మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో రాజేందర్ గాంధీ అంబేద్కర్ విగ్రహల తోపాటు గ్రామపంచాయతీలో కార్యదర్శి లక్ష్మణ్ పోలీస్ స్టేషన్ లో ఎస్సై శ్రీకాంత్ ప్రాథమిక సహకార సంఘంలో నాప్కప్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు మార్కెట్ కమిటీ చైర్మన్ కోమిరిశెట్టి విజయ తిరుపతి పలు పార్టీల కార్యాలయాలు ప్రభుత్వ ప్రైవేటు విద్యాలయాలు వివిధ సంఘాలు యూనియన్లు జాతీయ జెండా ఆవిష్కరించారు మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో విద్యార్థులు విధుల గుండా భారత్ మాతాకీ జై అంటూ తిరుగుతూ గాంధీ. నెహ్రు తెలంగాణ తల్లి, చాకలి ఐలమ్మ, జవాన్, పోలీస్ తోపాటు వివిధ వేషాధారణ ఉపాధ్యాయులు పిల్లలకు నేర్పిన టెక్నీక్ లను ప్రదర్శిస్తు గ్రామస్థులను ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమంలో పలు కార్యాలయాల సిబ్బంది మండల ప్రజా ప్రతినిధులు నాయకులు ఉపాధ్యాయులు విద్యార్థులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలలో రిపబ్లిక్ డే వేడుకలు

చందుర్తి మండలం. తెలంగాణ పత్రిక. జనవరి 26.:చందుర్తి మండలం కిష్టంపేట గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గణ తంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో 76వ భారత రాజ్యాంగ గణతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు రజిత రెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,విద్యార్థులకు 76వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకుని వారి ఆదర్శాలకు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగం లోని విలువలు హక్కుల కోసం పాటు పడాలన్నారు. పాఠశాల విద్యార్థిని, విద్యార్థుల ఉపన్యాసాలను అభినందించారు. రిపబ్లిక్ డే వేడుకలు పురస్కరించుకొని , విద్యార్థిని , విద్యార్థులకు, పోతుగంటి సురేష్ , అం బిరి ప్రభాకర్, అంబిరి మహేష్ ప్రోత్సాహంగా బహుమతులు అందజేశారు .పూర్వ విద్యార్థి చిగుర్ల నాగేశం పాఠశాలకు మైకు ఇస్తానని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రజిత, గ్రామస్తులు ఉగులే శ్రీనివాస్, కరీం, దేవరాజు, చిగుర్ల మల్లేశం, అంబిరి నరేష్, ఇందిరమ్మ గ్రామ కమిటీ సభ్యులు, ఉపాధ్యాయ బృందం, అంగన్వాడి బృందం, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.




Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8941110143

# ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో 76వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు

## - హాజరైన ఎమ్మెల్యేలు,ప్రజాప్రతినిధులు, అధికారులు







యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)జనవరి 26 76వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఘనంగా నిర్వహించారు.జిల్లా కలెక్టర్ హనుమంతరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. డీసీపీ రాజేష్ చంద్రతో కలిసి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశమంతా ఆనందోత్సాహాలతో గణతంత్ర దినోత్సవాన్ని పండుగలా జరుపుకునే పర్వదినమిది అన్నారు.ప్రపంచంలోనే గొప్ప ప్రజాస్వామ్య దేశంగా భారత్ ను నిలుపుకునేందుకు, భారతరత్న డా. బీ.ఆర్. అంబేద్కర్ సారథ్యంలో రాయబడిన భారత రాజ్యాంగము జనవరి 26, 1950 రోజున అమలులోకి రావడంతో రిపబ్లిక్ డే వేడుకలు జరుపుకోవడం సంతోషమన్నారు.యాదాద్రి భువనగిరి జిల్లాలో సాధించిన ప్రగతిని వివరించారు. ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, రాష్ట్ర మహిళా అభివృద్ధి సంస్థ చైర్మన్ బండ్రుశోభారాణి, డీసీపీ రాజేష్ చంద్ర, అడిషనల్ కలెక్టర్లు వీరారెడ్డి, గంగాధర్, ఏసీపీ రాహుల్ రెడ్డి, ఆర్డీవో కృష్ణా రెడ్డి, మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు తదతరులు పాల్గొన్నారు.

**జిల్లా నివేదిక**

76వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలకు విచ్చేసిన యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, స్వాతంత్ర్య సమరయోధులకు, అధికారులకు, పాత్రికేయులకు మరియు విద్యార్థినీ, విద్యార్థులకు నా హృదయపూర్వక శుభాకాంక్షలు మరియు అభివ%శీ%దనములు.

దేశమంతటా ఆనందోత్సాహాలతో గణతంత్ర దినోత్సవాన్ని పండుగలా జరుపుకునే పర్వదినమిది. మన జాతీయ పతాకం రెపరెపలాడుతుంటే మనందరి హృదయాలు ఆనందంతో పరవశిస్తాయి.ప్రపంచంలోనే గొప్ప ప్రజాస్వామ్య దేశంగా భారత్ ను నిలుపుకునేందుకు, భారతరత్న డా. బి.ఆర్. అంబేద్కర్ గారి సారథ్యంలో వ్రాయబడిన భారత రాజ్యాంగము జనవరి 26, 1950 రోజున అమలులోకి వచ్చింది.ఇలాంటి పర్వదినాన దేశ స్వాతంత్ర్యము కోసము పోరాటము సాగించిన అమర వీరులకు,రాజ్యాంగ రూపకర్తలకు ఈ సందర్భముగా జోహారులు అర్పించుచున్నాను.జిల్లాలో అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి పథకాలు, సంక్షేమ కార్యక్రమాల ప్రగతిని మీకు వివరించడానికి సంతోషిస్తున్నాను.

**ప్రజా పాలన:**

మన జిల్లాలో ప్రజా పాలన సేవా కేంద్రాలు 17 మండల పరిషత్ కార్యాలయలలో ఒకొక్కటి చొప్పున 17 మరియు 6 మున్సిపాలిటీ కార్యాలయలలో 8 కేంద్రాలు మరియు సమీకృత జిల్లా కార్యాలయల సముదాయములో ఒకటి, మొత్తం 26 ప్రజా పాలన సేవా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. ప్రజా పాలన సేవా కేంద్రాలకు వచ్చిన 45 వేల 68 దరఖాస్తుల వివరాలను పరిశీలించడం జరిగింది.

**మహాలక్ష్మి పథకం:**

మన జిల్లాలో ఇప్పటివరకు - బస్సులలో 1 కోటి 4 లక్షల 96 వేల 322 మహిళా ప్రయాణికులకు 53 కోట్ల 5 లక్షల రూపాయలతో ఉచిత ప్రయాణం కల్పించనైనది. మహా లక్ష్మి పథకం ద్వారా మహిళా సాధికరత మరియు వంట గ్యాస్ సిలిండర్ ను తక్కువ ధరకు అందించాలని ఉద్దేశ్యంతో 500 రూపాయలకు LPG%సబ్సిడీ సిలిండర్ ఇవ్వాలని సంకల్పించి, అందులో భాగంగా మన జిల్లాలో 1 లక్ష 24 వెల 899 మంది మహా లక్ష్మి పథకం క్రింద అర్హులుగా గుర్తించి, 4 లక్షల 54 వేల 299 సిలిండర్ల ను అందచేసి 13 కోట్ల 96 లక్ష రూపాయలను వారి ఖాతాలలో సబ్సిడీ మొత్తమును జమ చేయడం జరిగింది.

**గృహజ్యోతి పథకం:**గృహజ్యోతి పథకంలో భాగంగా ఇప్పటివరకు 46 కోట్ల 98 లక్షల 29 వేల రూపాయల విలువ గల విద్యుత్ ను 1 లక్ష 46 వేల 312 మంది వినియోగదారులకు మార్చ్ 2024 నుండి జీరో బిల్ ఇవ్వడం జరుగుచున్నది.

**రైతు ఋణ మాఫీ:**రైతుల సంక్షేమమే ప్రధాన కర్తవ్యంగా రాష్ట్ర ప్రభుత్వం భావించి, పంట ఋణ మాఫీ 2024 ప్రకారం మన జిల్లాలో ఇప్పటివరకి 3 దఫాలుగా పంట ఋణాలు తీసుకున్న 68 వేల 584 మంది రైతులకు 553 కోట్ల 82 లక్షల రూపాయలు ఋణ మాఫీ చేయడం జరిగింది మరియు 4వ దఫా కొరకు 111 కోట్ల 65 లక్షల రూపాయలు ఋణ మాఫీ చేయుటకు 11 వేల 691 మంది రైతులను గుర్తించి జమ చేసే ప్రక్రియ ప్రారంభమైంది.

**రైతు భరోసా:** మన జిల్లాలో 2024-25 సంవత్సరము రైతు భరోసా పథకం కొరకు ప్రతి గ్రామములో వ్యవసాయ మరియు రెవిన్యూ శాఖ ద్వారా సాగుకు యోగ్యమైన భూములను గుర్తించి రైతు భరోసా పోర్టల్ లో పొందుపరచడం జరుగుతుంది. సాగుకు యోగ్యమైన భూములకు ఎకరాకు 12 వేల రూపాయల చొప్పున జనవరి 26 2025 నుండి రైతుల ఖాతాలలో జమ చేయడం జరుగుతుంది.

**చేయూత:**మన జిల్లాలో వృద్ధాప్య, వితంతు, వికలంగుల, కల్లుగీత, చేనేత, ఒంటరి మహిళలు మరియు బీడి కార్మికులు మొత్తం 1 లక్షా 615 మంది లబ్ధిదారులకు నెలకు 24 కోట్ల 85 లక్షల రూపాయల పెన్షన్ ను పంపిణి చేయడము జరుగుచున్నది.ఈ ఆర్థిక సంవత్సరంలో 45 సదరం క్యాంపులను నిర్వహించి, అర్హులైన 890 మంది దివ్యాంగులకు సర్టిఫికెట్స్ అందజేయడం జరిగింది.

**యువ వికాసం:** మన ప్రభుత్వం కొలువుతీరిన మొదటి సంవత్సరములోనే మన జిల్లాలో 248 టీచర్ ఉద్యోగాలను, 142 గ్రూప్-4 ఉద్యోగాలను మరియు 108 గురుకుల అధ్యాపకులను భర్తీ చేయడం జరిగింది. మొత్తం 498 ఉద్యోగాలు మన జిల్లాలో రావడం జరిగింది.

**(సాంఘిక, విద్య,ఆర్థిక, ఉద్యోగ, రాజకీయ మరియు కుల) సర్వే:**

జిల్లాలో అన్ని గ్రామపంచాయితీలలో మరియు 6 మున్సిపాలిటీలలో (సాంఘిక, విద్య,ఆర్థిక, ఉద్యోగ, రాజకీయ మరియు కుల సర్వే) 2 లక్షల 60 వేల 766 కుటుంబాలను తేది: 09 నవంబర్ 2024 నుండి 30 నవంబర్ 2024 వరకు విజయవంతంగా సర్వే నిర్వహించడం జరిగింది మరియు సర్వే డేటా మొత్తం కంప్యుటరీకరణ పూర్తి చేయడం జరిగింది.గ్రామ సభలు: ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా మరియు రేషన్ కార్డు గురించి జిల్లాలో అన్ని గ్రామపంచాయితీలలో మరియు 6 మున్సిపాలిటీలలో గ్రామ సభలు తేది: 21 జనవరి 2025 నుండి 24 జనవరి 2025 వరకు నిర్వహించడం జరిగింది.ఈ గ్రామ సభలలో అట్టి జాబితాను చదివి వినిపించడం తయారు జరిగింది మరియు నేటి నుండి అర్హులైన లబ్దిదారులకు అమలు చేయడం జరుగుచున్నది.

**రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము 9వ డిసెంబర్ 2023 తేదిన బీ.పి.ఎల్ కుటుంబాలకు మెరుగైన కార్పొరేట్ ఆరోగ్య బీమా సహాయాన్ని "రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం" ద్వారా 5 లక్షల నుండి 10 లక్షల రూపాయల వరకు పెంచడం జరిగింది. ఈ పథకం లో 1 వేయి 672 వ్యాధులకు ఆరోగ్య శ్రీ నెట్ వర్క్ ఆసుపత్రుల ద్వారా చికిత్సలు మరియు శస్త్ర చికిత్సలు అందచేయడం జరుగుతుంది. మన జిల్లాలో ఇప్పటివరకు 13 వేల 415 మందికి శస్త్ర చికిత్సలకు 32 కోట్ల 75 లక్షల రూపయలు ఖర్చు చేయడం జరిగింది.



**వ్యవసాయ శాఖ :** "రైతు బీమా పథకం ద్వారా మన జిల్లాలో గత సంవత్సరము నుండి మరణించిన 235 మంది రైతుల కుటుంబాలకు 11 కోట్ల 75 లక్షల రూపాయలు వారి నామిని ఖాతాలలో జమ చేయడం జరిగింది.

**ఉద్యానవన శాఖ:** ఆయిల్ పామ్‌కు ప్రభుత్వము పెద్ద ఎత్తున ప్రోహత్సకాలను అందిస్తున్నది. రైతులకు ఆయిల్ పామ్ మొక్కలు, ఎరువులు, డ్రిప్ ఇరిగేషన్ పై భారీగా సబ్సిడీ నిధులను కెటాయిస్తూన్నది. మన జిల్లాలో ఇప్పటివరకు 4 వేల 292 ఎకరాలలో ఆయిల్ ఫామ్ సాగుచేయబడుచున్నది. 7 కోట్ల 29 లక్షల రూపాయలు సబ్సిడీ మంజూరి చేయనైనది.

జిల్లా పంచాయితీ శాఖ: ఈ ఆర్థిక సంవత్సరములో రాష్ట్ర ఆర్థిక సంఘం నిధులు ద్వారా 1 కోటి 68 లక్షల రూపాయలు గ్రామ పంచాయితీలకు జమ చేయడం జరిగింది.

వైద్య మరియు ఆరోగ్య శాఖ: మాతా శిశు ఆరోగ్య కిట్ పథకం ద్వారా ఇప్పటివరకు 13 వేల 382 మంది గర్భిణి స్త్రీలను నమోదు చేయడం జరిగింది. జనవరి 2024 నుండి ఇప్పటివరకు ఆయుష్మాన్ ఆరోగ్య క్రేంద్రాలు మరియు బస్తి దవాఖానలో ద్వారా 7 లక్షల 42 వేల 947 మంది బయట రోగులకి చికిత్స ఇవ్వడం జరిగింది.

నీటి పారుదల మరియు ఆయకట్టు అభివృద్ధి: నృసింహ సాగర్ 11.39 TMC ల సామర్థ్యము తో రిజర్వాయర్ నిర్మాణము ఇప్పటివరకు 1 వేయి 571 కోట్ల రూపాయలతో వ్యయంతో 84% పనులు తుది దశలో ఉన్నవి. భునియదిగాని కాలువ పనులకు 266 కోట్ల 65 లక్షల రూపాయలతో పరిపాలన అనుమతి రావడం జరిగింది.ఈ కాలువ ద్వారా 14 వేల 575 ఎకరాల నూతన ఆయకట్టు అభివృద్ధి లోకి వస్తుంది.

పౌర సరఫరాల శాఖ: మన జిల్లాలో 2024-25 ఖరీఫ్ సీజన్లో 1 వేయి 171 మంది రైతుల నుండి 4 వేల 657 మెట్రిక్ టన్నుల సన్న ధ్యానము సేకరించి, వారిలో 1 వేయి 52 రైతులకు క్వింటాల్ కు 500 రూపాయల చొప్పున బోనస్ 2 కోట్ల 6 లక్షల రూపాయలు చెల్లించనైనది.

**మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం:**

2024-25 ఆర్థిక సంవత్సరములో ఉపాధి హామీ కూలీలకు 24 లక్షల 73 వేల పని దినాలు కల్పించి 78 కోట్ల 10 లక్షల రూపాయలు ఖర్చుచేయనైనది.

**స్వయం సహాయక సంఘాలు:**ఈ ఆర్థిక సంవత్సరములో 614 కోట్ల 30 లక్షల లక్ష్యం నిర్ణయించగా ఇప్పటివరకు 477 కోట్ల 86 లక్షల ఋణ సదుపాయం కల్పించనైనది.మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా సమీకృత జిల్లా కార్యాలయముల సముదాయం, జిల్లా కలెక్టరేట్, యాదాద్రి భువనగిరి యందు ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను ప్రారంబించడం జరిగింది.

పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా): మన జిల్లాలో (6) మున్సిపాలిటీల కుటుంబాలకు స్త్రీ నిధి పథకం ద్వారా 217 స్వయం సహాయక సంఘాలకు8 కోట్ల37 లక్షల రూపాయలు మంజూరి చేయడము జరిగింది.

గ్రామీణ నీటి సరఫరా శాఖ: జిల్లాలో 17 మండలాలలో 421 గ్రామపంచాయితీలు 742 గ్రామీణ ఆవాసాలు మరియు 6 మున్సిపాలిటీలలో 1లక్ష 56 వేల 225 ఇంటి నల్లాలకు గ్రామీణ నీటి సరఫరా పథకం ద్వారా రోజు త్రాగునీరు సరఫరా జరుగుచున్నది. ఆలేర్ మరియు భువనగిరి శాసనసభ నియోజకవర్గలలో 5 కోట్ల 20 లక్షల రూపాయలతో %ాణఖీ% నిధుల నుండి మంజూరి కాబడి బోరు బావుల నిర్మాణము, బోరు మోటర్లు పైప్ లైన్ల నిర్మాణ పనులు పూర్తి చేయడం జరిగింది.

పశుసంవర్ధక శాఖ: కేంద్ర ప్రభుత్వాము మిని కిట్ పథకం క్రింద 23 టన్నుల విత్తనములు 15 లక్షల రూపాయలతో 75 % సబ్సిడీ పై రైతులకు సరఫరా చేయడం జరిగింది.

మత్స్య శాఖ: జిల్లానందు 171 పెద్ద చెరువులు 469 చిన్న చెరువులు మరియు మూసి నది పరివాహక ప్రాంతంలో 10 చెరువులు కలవు. జిల్లాలో 171 మత్స్య పారిశ్రామిక సంఘాల ద్వారా 11 వేల 624 మత్స్యకారులు ఉన్నారు. మత్స్య శాఖ ద్వారా 1 కోటి 80 లక్షల చేపపిల్లలను 152 చెరువులలో వదలడం జరిగింది.

చేనేత మరియు జౌళి శాఖ: జిల్లాలో 6 వేల 771 చేనేత మగ్గాలు మరియు 2 వేల 240 మర మగ్గాలకు జియో ట్యాగింగ్ చేయబడినది. జిల్లాలో 6 చేనేతకార్మికులును జాతీయ చేనేత దినోత్సవం రోజున రాష్ట్ర స్థాయిలో సన్మానించడం జరిగింది. ఈ అవార్డు క్రింద 25 వేల నగదు పారితోషికంతో పాటు మేమొంటో, శాలువా తో సత్కరించడం జరిగింది.

**సంక్షేమ వసతి గృహాలు:** ప్రభుత్వ వసతి గృహాలలో నివశిస్తున్న బాల బాలికలకు డైట్ ఛార్జీలు 40 % మరియు కాస్మోటిక్ ఛార్జీలు 200 % పెంచడం జరిగింది. జిల్లాలో 95 ప్రభుత్వ వసతి గృహాలలో జిల్లా స్థాయి అధికారులు దత్తత తీసుకోని ప్రతి నెల వసతి గృహాలలో వినూత్నముగా నిద్ర చేయడం మరియు వసతి గృహాలలో సమస్యలు తెలుసుకొని పరిష్కరించడం జరుగుతుంది. ప్రతి ప్రభుత్వ వసతి గృహాలకు కామన్ మెనూ సిస్టమును పాటించడం జరుగుతుంది.

**మైనారిటీల సంక్షేమ శాఖ:** క్రిస్మస్ పండుగ 2024 సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ద్వారా యాదాద్రి భువనగిరి జిల్లాలోని క్రైస్తవ కుటుంబాలకు 2 వేల జతల దుస్తులు పంపిణి మరియు 4 లక్షల రూపాయలతో పేద క్రైస్తవ కుటుంబాలకు విందు ఏర్పాటు చేయడము జరిగినది.

మహిళా, శిశు, దివ్యాంగులు మరియు వయోవృద్ధుల శాఖ: జిల్లాలో సమగ్ర శిశు అభివృద్ధి పథకం ద్వారా 4 ప్రాజెక్టుల పరిధిలో 901 అంగన్ వాడీ కేంద్రాలు పనిచేయుచున్నవి.

ఆరోగ్య లక్ష్మి పథకం ద్వారా 4 వేల 399 మంది బాలింతలకు, గర్భవతులకు మరియు 12 వేల 121 మందికి 3 నుంచి 6 సంవత్సరాల పిల్లలకు పోషక ఆహారం అందిస్తున్నాము. జిల్లాలో దివ్యాంగులకు వికలాంగుల కార్పొరేషన్ ద్వారా ఉచితంగా 57 మంది లబ్దిదారులకు చెవి మిషన్లు, వీల్ చైర్లు, మోటార్ వెహికల్స్, ట్రై సైకిల్స్ మరియు లాప్ టాప్స్ పంపిణి చేయడం జరిగింది.

**విద్యుత్ శాఖ:**

జిల్లాలో 4 లక్షల 46 వేల 380 వినియోగదారులకు నిరంతర విద్యుత్ సరఫరా చేస్తున్నాము. 2024-25 సంవత్సరమునకు డిసెంబర్ 2024 వరకు 2 వేల 336 కొత్త వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఇవ్వడం జరిగినది. అదేవిధంగా 101 యూనిట్ల లోపు విద్యుత్ సబ్సిడీ పథకం ద్వారా 39 వేల 851 మంది SC మరియు ST వినియోగదారులకు 3 కోట్ల 97 లక్షల రూపాయలు సబ్సిడీ మంజూరి చేయడం జరిగింది.

**పంచాయితీరాజ్ ఇంజనీరింగ్ శాఖ:** 2024-25 సంవత్సరములో %జ==% నిధులతో 20 రోడ్ల నిర్మాణ పనులు మంజూరి కాబడినవి. ఇట్టి పనులు టెండర్ దశలో ఉన్నవి మరియు MGNREGS ద్వారా 18 అంగన్వాడి భవన నిర్మాణ పనులు 1 కోటి 44 లక్షల రూపాయలతో మంజూరై, పనులు పురోగతి లో ఉన్నవి.

**విద్యా శాఖ:**

ప్రభుత్వం పాఠశాలలో మౌళిక సదుపాయాలు త్రాగునీటి వసతి, టాయిలెట్స్ నిర్వహణ మరియు పరిశుభ్రత కొరకు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా 558 పాఠశాలలో 1 వేయి 929 పనులకు గాను 23 కోట్ల 81 లక్షల రూపాయలు పరిపాలన అనుమతులు ఇవ్వడం జరిగింది. 1 వేయి 910 పనులు పూర్తి అయినవి.10 వ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాదించుటకు అభ్యాస దీపికలు అందచేయడం జరిగింది.

**ఇంటర్మీడియట్ విద్య:**జిల్లాలో 11 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, 11 సాంఘిక సంక్షేమ కళాశాలలు, 2 మైనారిటీ జూనియర్ కళాశాలలు, 7 %ఖ+దీఎ%, 7 ఆదర్శ కళాశాలలు మరియు 65 ప్రైవేటు కళాశాలలు ఉన్నవి.ఈ విద్యా సంవత్సరము ఒక ఎస్.టి గురుకుల కళాశాల ప్రారంభం అయినది. 2024 వార్షిక పరీక్షలలో 12 వేల 647 మంది విద్యార్థులకు గాను 7 వేల 256 మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనారు.

**పరిశ్రమలు:**టి ఎస్ -ఐ పాస్ ద్వారా జనవరి 2024 నుండి ఇప్పటివరకు 198 కోట్ల 83 లక్షల రూపాయల పెట్టుబడితో 85 పరిశ్రమలకు అనుమతులు మంజూరు చేయడమైనది. ఈ పరిశ్రమ ద్వారా 1 వేయి 464 మందికి ఉపాధి అవకాశాలు కల్పించడం జరిగింది.టి- ప్రైడ్ పథకం ద్వారా జనవరి 2024 నుండి ఇప్పటివరకు 71 మంది షెడ్యూల్డ్ కులముల, షెడ్యూల్డ్ తెగల మరియు దివ్యాంగులకు 1 కోటి 1 లక్షల రూపాయలు సబ్సిడీ మంజూరి చేయనైనది.పి ఎం ఈ జి పి పథకం ద్వారా ఈ ఆర్థిక సంవత్సరములో 149 దరఖాస్తులకు 5 కోట్ల 63 లక్షల రూపాయలు బ్యాంకుల ద్వారా మంజూరి చేయడం జరిగింది.

**ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖ:-**

జిల్లాలో గీత కార్మికుల సంక్షేమ కార్యక్రమములో భాగంగా 2023-24 సంవత్సరములో 53 మంది గీత కార్మికుల కుటుంబాలకు 2 కోట్ల 11 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా అందజేయడం జరిగినది. తెలంగాణాకు వన మహోత్సవం కార్యక్రమము భాగంగా 22 వేల 850 ఈత, కర్జూర మొక్కలు నాటడం జరిగింది.

**పోలీస్ శాఖ :** మన రాచకొండ పోలీసులు ఫ్రెండ్లీ పోలీసు విధానాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తూ మన రాష్ట్రానికే ఆదర్శంగా నిలుస్తున్నారు. నేరాల నియంత్రణకై జిల్లాలో అన్ని గ్రామాలలో, పట్టణాలలో ముఖ్యమైన కూడళ్ళలో 15 వేల 572 సి.సి కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగింది.జిల్లా ప్రజలలో సాంఘిక దురాచారాలపై అన్నీ ముఖ్యమైన ప్రాంతాలలో సాంస్కృతిక ప్రదర్శనలు ఇస్తూ ప్రజలలో సరియైన అవగాహన కల్పిస్తున్నారు.యాదాద్రి భువనగిరి జిల్లాలో పరిపాలనను ప్రజలకు చేరువగా తీసుకెళ్ళి అభివృద్ధి ఫలాలను ప్రజలందరికి అందేటట్లు చేయడానికి సహకరిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు, అనధికారులు,పాత్రికేయులు,బ్యాంకర్లకు మరియు శాంతి భద్రతలు పరిరక్షిస్తున్న పోలీస్ అధికారులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు మరియు విద్యార్థిని విద్యార్థులకు శుభాశీస్సులు తెలియచేస్తూ ఇదే స్ఫూర్తితో అందరము కలిసికట్టుగా పనిచేసి మన జిల్లా సర్వతోముఖాభివృద్ధికి పాటుపడదాం.ఆ దిశలో మనమందరం అంకితమై శ్రమిస్తూ. తెలంగాణ రాష్ట్రం లో యాదాద్రి భువనగిరి జిల్లా ను అగ్రగామి గా నిలుపుదాం.

---

## సదాశివపేట పోలీస్ స్టేషన్లో ఘనంగా 76వ గణతంత్ర వేడుకలు

(సదాశివపేట తెలంగాణ పత్రిక ప్రతినిధి జనవరి, 26) సదాశివపేట పట్టణంలోని పోలీస్ స్టేషన్లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమం సిఐ మహేష్ కుమార్ గౌడ్, పోలీసు సిబ్బందిలు పాల్గొని జాతీయ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది.



## తెలంగాణ పత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన మాజీ మార్కెట్ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి



ఆమనగలు జనవరి 26 (తెలంగాణ పత్రిక): తెలంగాణ పత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ 2025 ను ఆదివారం ఆమనగల్ మాజీ మార్కెట్ చైర్మన్, హీరో షోరూం అధినేత నాలాపురం శ్రీనివాస్ రెడ్డి తెలంగాణ పత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ వాస్తవాలను వెలికితీయడంలో పత్రికలది ప్రథమ స్థానమని తెలిపారు. పత్రికల పేరు చిరస్థాయిగా నిలిచే విధంగా జర్నలిస్టులో పని చేయాలన్నారు. తెలంగాణ పత్రిక క్యాలండర్ ను నా చేతుల మీదుగా ఆవిష్కరిస్తున్నందుకు ఆనందంగా ఉందన్నారు. తెలంగాణ పత్రిక యాజమాన్యానికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్ రెడ్డి, శివ, రిపోర్టర్ ఉప్పు శ్రీశైలం పాల్గొన్నారు.

## దంపూర్ గ్రామం లో లబ్ధిదారుల ఎంపిక



భీమారం జనవరి 26(తెలంగాణ పత్రిక ):భీమారం మండలం దాంపూర్ గ్రామపంచాయతీలో, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు ఈ నాలుగు పథకాలు ముఖ్యమంత్రి ఎనముల రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు స్పెషల్ ఆఫీసర్ కల్పనా ప్రతిష్టా త్మకంగా ప్రవేశ పెట్టారు.ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమం లో స్పెషల్ ఆఫసర్ కల్పనా, ఎం పి డి ఓ మధుసూదన్, ఎం ఆర్ ఓ సదానందం, ఆర్ ఐ, మరియు ఇతర సిబ్బంది గ్రామ ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## జాతీయ జెండా ఆవిష్కరణ



బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, జనవరి, 26):రాజన్న సిరిసిల్ల జిల్లా బొయినిపల్లి మండల కోరేం గ్రామం లో ఘనతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ను ఆవిష్కరణ చేసి జాతీయ గీతాన్ని అలాపించడం జరిగింది. ఈ కార్యక్రమం లో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రోమాల అజయ్, రాగుల అశోక్, కళ్లెపెల్లి హనుమంత్, పోచమల్లు,రోమాల మహేష్, రోమాల లింగయ్య, రుమాల సురేష్, గాజుల రాజయ్య, లక్కీ, నరసయ్య,గాజుల లక్ష్మీరాజ్యం, పాల్గొన్నారు.

## వేములవాడ టూ వీలర్ మెకానిక్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఘనతంత్ర వేడుకలు



తెలంగాణ పత్రిక. వేములవాడ టౌన్. జనవరి 26. వేములవాడ టూ వీలర్ మెకానిక్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఘనతంత్ర వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ వేములవాడ అధ్యక్షులు పిట్టల నాగరాజు,ప్రధాన కార్యదర్శి మోటం సంజీవ్,క్యాషియర్ కందుల సురేష్, సంయుక్త కార్యదర్శి బోయిని కిషన్, సలహాదారులు గోయకారి శ్రీనివాస్, నర్సింగ్జి,శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ కమిటీ లో జాతీయ జెండా ఆవిష్కరణ



బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, జనవరి, 26):రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్ లు, కాంగ్రెస్ నాయకులు, పాల్గొని జాతీయ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది.

## కార్మెల్ కాన్వెంట్ హై స్కూల్ యాజమాన్యం పై తల్లి తండ్రుల ఆగ్రహం



పాలకుర్తి జనవరి 26(తెలంగాణ పత్రిక):పాలకుర్తి మండల కేంద్రంలోని 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు కార్మెల్ కాన్వెంట్ హై స్కూల్ గ్రామాల్లోని పిల్లలకు బస్సు సౌకర్యం కల్పించకపోవడంతో ప్రిన్సిపాల్ పై, విద్యార్థి సంఘాలు, తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేస్తామని విద్యార్థి సంఘాలు తెలిపారు.వేలల్లో ఫీజులు తీసుకుంటూ గణతంత్ర దినోత్స వానికి బస్సు సౌకర్యం కల్పించక పోవడమేందని మండిపడ్డారు. ఇట్టి విషయంపై జిల్లా కలెక్టర్ దృష్టి కూడా తీసుకువెళ్లారు.

## పాఠశాలలో 76 గణతంత్ర దినోత్సవ వేడుకలు

తెలంగాణ పత్రిక ఖమ్మం :వైరా (జనవరి 26)వైరా పట్టణంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని వాణి వివేకానంద పాఠశాలలో 76 వ భారత రాజ్యాంగ గణతంత్ర దినోత్సవ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చుండూరి కోటేశ్వరరావు,జాతీయ జెండాను ఎగురవేశారు .ప్రిన్సిపాల్ వాణి మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని అమలుపరిచి నేటికీ 76 సంవత్సరాలు అయిందని దేశంలో ప్రతి ఒక్కరికి సమానమైన హక్కులు ఐక్యమత్యంగా జీవించడానికి భారత రాజ్యాంగం ఎంతో ఉపయోగపడిందని మహనీయుల సేవలు ప్రతి ఒక్కరు ళ్ళ గుర్తుంచుకోవాలని ఆయన తెలిపారు అనంతరం రికార్డు స్థాయిలో జాతీయగీతంతో 200 మంది విద్యార్థులతో ఒకేసారి నృత్యం చేయడం ప్రత్యేక ఇండియా.వాణి వివేకానంద విద్యాలయం విద్యార్థులతో కలిసి ఆకర్షణీయంగా ఆకట్టుకున్నారు .అనంతరం సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాఠశాల కన్వీనర్ గింజపల్లి జనార్ధన్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# గ్రామ గ్రామాన ఘనంగా గణతంత్ర దినోత్సవం

(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు జనవరి 26: గణతంత్ర దినోత్సవ వేడుకలు గ్రామ గ్రామాన ఘనంగా జరుపుకున్నారు.మండల కేంద్రం నెల్లికుదురు తహసిల్దార్ కార్యాలయంలో తహ సిల్దార్ కోని చింతల రాజు,ఎంపీడీవో ఆఫీస్ ఎంపీడీవో బాలరాజు,పోలీస్ స్టేషన్లో ఎస్ఐ చిర్రరమేష్ బాబు,ఎమ్మార్సీలో ఎం ఈ ఓ రామదాస్, పిహెచ్సి డా. శారద, సెర్ప్ లో ఏపీఎం వరదయ్య, జి జె సి లో ప్రిన్సిపాల్ శ్రీనివాస్,పిఎసిఎస్ లో చైర్మన్ లక్ష్మి చంద్రశేఖర్ రెడ్డి,కస్తూరిబాలో ప్రిన్సిపాల్ సుమలత,మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఉపేందర్ రావు,గౌట్ హై స్కూల్,జడ్పిహెచ్ఎస్ లలో హెచ్ఎంలు రవి,జీవన్ కుమార్,శ్రీరామగిరి పి ఎస్ ఎస్ చైర్మన్ గుండా వెంకన్న,ఎర్రబెల్లి గూడెం పి ఎస్ ఎస్ చైర్మన్ దేవేందర్ రావు, ఆయా గ్రామపంచాయతీలలో పంచాయతీ కార్యదర్శులు పాఠశాలల్లో హెచ్ఎంలు, అంగన్వాడి కేంద్రాలలో



టీచర్లు, వివిధ పార్టీలు యువజన సంఘాల కార్యాలయాలలో ఆయా బాధ్యులు త్రివర్ణ ప్రతాకాలను ఎగురవేసి ఘనంగా జరుపుకున్నారు. కళాశాల ,పాఠశాలల్లో బాలబాలికలకు మిఠాయిలు పంపిణీ చేశారు.

# ఉత్తమ పోలీసు సేవలకు ప్రశంషా

## ఎంపికైన జగిత్యాల రూరల్ సీఐ, గొల్లపెల్లి ఎస్సైలు



జగిత్యాల జిల్లా :తెలంగాణ దినపత్రిక ప్రతినిధి 26౹01౹2025జగిత్యాల జిల్లాలో ఉత్తమ సేవల%శీ%ధించిన అధికారులు, ఉద్యోగులకు 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ప్రశంషా పత్రాలు అందించారు.పోలీస్ విభాగంలో జగిత్యాల రూరల్ సీఐ కృష్ణా రెడ్డి, గొల్లపల్లి ఎస్సై చిర్ర సతీష్, జగిత్యాల సబ్ డివిజనల్ పోలీస్ కార్యాలయంలో(డీఎస్పీ) విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ రాములు, జగిత్యాల ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో వైద్య విధులు నిర్వహిస్తున్న అసిస్టెంట్ ప్రొఫెసర్, ఆర్ఎంఓ విజయ్ కుమార్ రెడ్డి, డీ ఆర్ డీ ఏ శాఖలో పనిచేస్తున్న శ్రావణ్ కుమార్,డిపిఆర్ఓ కార్యాలయంలో పనిచేస్తున్న కనుకయ్య కొండయ్య తో పాటు వివిధ శాఖల్లో పనిచేస్తున్న అధికారులు,ఉద్యోగులు తదితరులు కలెక్టర్ ప్రశంషా పత్రాలు అందుకున్నారు. ఉత్తమ సేవల%శీ%ధించి ప్రశంషా పత్రాలు అందుకున్న అధికారులు, ఉద్యోగులకు జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు.కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్,అదనపు కలెక్టర్లు లత, గౌతమ్ రెడ్డి,జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి, ఎమ్మెల్యే సంజయ్ కుమార్, అధికారులు పాల్గొన్నారు.

# జగిత్యాల ప్రెస్ క్లబ్ లో గణతంత్ర వేడుకలు

## జాతీయ జెండాను ఎగురవేసిన అధ్యక్షులు కిషన్ రెడ్డి

జగిత్యాల జిల్లా :తెలంగాణ దినపత్రిక ప్రతినిధి 26౹01౹2025జగిత్యాల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో 76 వ గణతంత్ర దినోత్సవం వేడుకలను పాత్రికేయులు జరుపుకున్నారు.జగిత్యాల మున్సిపల్ కాంప్లెక్స్ లో గల ప్రెస్ క్లబ్ భవనంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ అనుబంధ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, జర్నలిస్ట్ లతో కలిసి ఆదివారం జాతీయ జెండా ఎగురవేశారు.భవిష్యత్ లో ఫెడరేషన్ కార్యక్రమాలను జగిత్యాల జిల్లాలో విస్తరించి జర్నలిస్టుల సమస్యల కోసం శాంతియుత పోరాటాలు చేస్తామని జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి పేర్కొన్నారు.కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ధ్యావర సంజీవరాజు, జిల్లా అధ్యక్షులు నల్లాల జైపాల్, జిల్లా ఉపాధ్యక్షులు మాకు రాజలింగం, జిల్లా సంయుక్త కార్యదర్శి ఆముద లింగారెడ్డి, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు తిరునగిరి శ్రీనివాస్, బుగ్గారం ప్రెస్



క్లబ్ అధ్యక్షులు దూడ జీవన్,పాత్రికేయులు కొంకటి మహేంద్ర నాథ్, వీర్ల కిషన్ రావు, బోరగళ్ల లావణ్య,మాణిక్యం గంగాధర్,రాగం రమేష్,సతీష్,రాజేష్, రవీందర్, సంతోష్, విజయ్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ దేశాలకు భారత్ ఆదర్శం

## సబ్ కలెక్టర్ నారాయణ అమిత్-ఉత్తమ సేవలకు ప్రశంస పత్రాలు అందజేత



తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ జనవరి 26:భారతదేశ స్వాతంత్రం కోసం ఎంతోమంది దేశభక్తుల త్యాగాల ఫలితంగా దేశానికి స్వాతంత్రం వచ్చిందని, బ్రిటిష్ పాలన అనంతరం సంపూర్ణ స్వరాజ్యం సిద్ధించి, భారత ప్రజాస్వామ్యం, గణతంత్ర రాజ్యాంగ ప్రపంచ దేశాలకు ఆదర్శంగా భారతదేశ అవతరించిందని సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ అన్నారు. ఆదివారం 76 గణతంత్ర దినోత్సవ వేడుకలు భాగంగా సబ్ కలెక్టర్ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం సబ్ కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అవతరించి పదిన్నర సంవత్సరాలు పూర్తి, తెలంగాణ రాష్ట్రం ను దేశంలోనే ప్రథమ స్థానంలో ఉంచుటకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయుచున్నది. ఈ సందర్భంగా మిర్యాలగూడ డివిజన్ పరిధిలో అమలు చేసిన సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు సమగ్ర ఇంటింటా కుటుంబ సర్వే: బలహీనవర్గాల అభ్యున్నతి తో పాటు సామాజిక విద్య ఉపాధి రాజకీయ అవకాశాలను అవసరమైన ప్రణాళికం తయారు చేయడానికి సమగ్ర కుటుంబ సర్వే చేశారు మిర్యాలగూడ డివిజన్ పరిధిలో లక్ష 70 వేల 357 కుటుంబాలకు సర్వే నిర్వహించారు. ప్రజాపాలన: డివిజన్లో అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి లబ్ధి చేకూరాలని ఉద్దేశంతో ప్రభుత్వం జనవరి 21 నుండి 24 వరకు గ్రామ సభల ద్వారా ప్రభుత్వ పథకాలు అర్హులైన వారిని ప్రజాపాలన ఉద్దేశం. రైతు భరోసా: డివిజన్ పరిధిలో రైతు బీమా పథకం కింద మరణించిన 9 మంది రైతులకు రైతు బీమా లబ్ధి చేకూర్చారు, 27, 515 మంది రైతులకు 177.68 లక్షల రూపా యలు రుణమాఫీ చేయడం జరిగింది, రైతు భరోసా సహాయాన్ని 10000 నుండి 12,000 పెంచారు. రేషన్ కార్డు లేని నిరుపేదలకు దరఖాస్తులను పరిశీలించి కొత్త రేషన్ కార్డులు మంజూరు. ఇల్లు లేని నిరుపేదలకు సొంత స్థలంలో ఇల్లు నిర్మించుకోవడానికి 5 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు. ప్రజా ప్రభుత్వం



ఏర్పడి నిండాలు ఎన్ని గంటలు ఉన్నాయి మహాలక్ష్మి పథకం ఆర్టిసి ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించింది,500 లకు గ్యాస్ సిలిండర్, గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల లోపు విద్యుత్ వాడే వినియోగదారులకు జీరో బిల్లు జారీ చేశారు. వితంతు వృద్ధాప్య చేనేత కార్మికులకు ఒంటరి మహిళలకు 2016/- రూ... వికలాంగులకు 4000 రూపాయలు చొప్పున ప్రతినెల పెన్షన్లు పంపిణీ చేయడం జరుగుతుంది. ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు అనుబంధ పోషకాహారం వ్యాధి నిరోధక టీకాలు మొదలైన మహిళా శిశు వికలాంగుల, వయోవృద్ధుల సంక్షేమం ద్వారా అందించారు. డివిజన్ పరిధిలో వయోవృద్ధుల సంరక్షణలో భాగంగా 60 దరఖాస్తులలో 25 దరఖాస్తుల సమస్యలను పరిష్కరించారు. కళ్యాణ్ లక్ష్మి షాదీ ముబారక్ పథకాల కింద లక్ష 1,16 ఇలా చొప్పున డివిజన్ పరిధిలో 2023- 25 సంవత్సరంలో 3614 మంది లబ్ధిదారులకు 10 కోట్లు మంజూరు చేశారు. యాదాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్ట్ ద్వారా రెండు వేల మందికి ప్రత్యక్షంగా పరోక్షంగా ఉపాధి లభించింది. డివిజన్లో భూ సమస్యలకు 400 దరఖాస్తుల రాగ 303 దరఖాస్తులను పరిష్కరించారు. మిర్యాలగూడ మున్సిపల్ పరిధిలో ఎలాంటి అనుమతులు లేకుండా ప్రభుత్వ భూములను అక్రమంగా కబ్జా చేసిన వారి నుండి భూములను తొలగించి ప్రభుత్వ అవసరాలకు స్వాధీన పరుచుకొని హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. తెలంగాణ ప్రభుత్వ అమలు చేసిన వివిధ సంక్షేమ పథకాలు అర్హతల వారికి అందేలా మిర్యాలగూడ నియోజకవర్గ శాసనసభ్యులు నాగార్జునసాగర్ సభ్యులు ఇతర ప్రజాప్రతినిధులు పట్టణ ప్రజలకు సత్వర న్యాయం చేసేందుకు కృషి చేస్తున్న వివిధ శాఖల డివిజన్ పరిధి అధికారులు పథకాల సమాచారాన్ని ప్రజలకు ఎప్పటికప్పుడు చేరవేస్తూ అభివృద్ధిలో మొదటి ఏవిధంగా ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. అనంతరం విద్యార్థులకు పరీక్ష ఫ్యాడు నోట్ బుక్స్ పంపిణీ పంపిణీ చేశారు. డివిజన్ పరిధిలోని రెవెన్యూ కార్యాలయాల్లో బాధ్యతాయుతంగా విధులు నిర్వహించిన అధికారులకు ఉత్తమ అవార్డులను సబ్ కలెక్టర్ అందించారు.ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి,డివిజన్ పోలీస్ అధికారి కే. చంద్రశేఖర్ రాజు,ఆర్టీవో సీఐ వీరస్వామి, పి.నాగార్జున, ఆప్కారి సీఐ,మున్సిపాలిటీ కమిషనర్ యూసఫ్, వన్ టౌన్ ఎస్ఐ సైదిరెడ్డి ప్రజా ప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.



## ఎల్ ఐ సి భీమారం శాఖ ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు : రేషవేణి శ్రీనివాస్




భీమారం జనవరి 26(తెలంగాణ పత్రిక ): భీమారం మండల కేంద్రం లో ఆదివారం రోజు 76వ ఘనతంత్ర వేడుకలని ఎల్ ఐ సి అడ్వైజర్ రేషవేణి శ్రీనివాస్ ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రేషవేణి శ్రీనివాస్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం 1950 జనవరి 26 న అమలు చేసినా రోజు అని మహాత్మము లసేవలు గుర్తు చేసుకుని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమం లో మంచిర్యాల ఎల్ఐసి బ్రాంచ్ ఏ ఏ ఓ సంజీవ్, ఎస్ బి ఏ సతీష్ కుమార్,కొమ్ము సురేందర్ , కొక్కుల నరేష్ , అయిటీపాముల సంతోష్ , పుట్ట అజయ్, మరియు ఎల్ఐసి కస్టమర్స్ పాల్గొన్నారు.

## రామన్నపల్లెలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



తంగళ్ళపల్లి తెలంగాణ పత్రిక జనవరి 26 తంగళ్ళపల్లి మండలం రామన్నపల్లె గ్రామంలో ఆదివారం సీఎంఆర్ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నిరుపేద కుటుంబాలకు అప్పన్న హస్తంగా కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని అందించడానికి సీఎంఆర్ఎఫ్ ఎంతగానో ఉపయోగపడు తుందని,సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం పేద ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉండి ఆదుకుంటుందని ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు తెలియజేశారు. సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులైన మేకల ఎల్లవ్వ రూ.37,500 జక్కుల దివ్య రూ.25,000 రూపాయల చెక్కులను కాంగ్రెస్ పార్టీ నాయకులు అందించారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు ఇట్టి సీఎంఆర్ఎఫ్ చెక్కులు రావడానికి కృషిచేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి,వేములవాడ ఎమ్మెల్యే జిల్లా అధ్యక్షులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి,తంగళ్ళపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జలగం ప్రవీణ్ (టోనీ) లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముందటి తిరుపతి యాదవ్, గ్రామ శాఖ అధ్యక్షులు ఆత్మకూరు నాగరాజు, యూత్ అధ్యక్షులు ముందటి రమేష్, తోకల కనకయ్య, నక్క సురేష్, ముందటి అనిల్, పిల్లి ఎల్లయ్య మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



తెలంగాణ పత్రిక ప్రతినిధి(జనవరి 26):రాయికోడ్ మండలం యూసఫ్ పూర్ గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ మొహమ్మద్ ఖాజామియా మాట్లాడుతూ దేశమంతా ఆనందోత్సాహాలతో గణతంత్ర దినోత్సవాన్ని పండుగలా జరుపుకునే పర్వదినమిది అన్నారు.ప్రపంచంలోనే గొప్ప ప్రజాస్వామ్య దేశంగా భారత్ ను నిలుపుకునేందుకు, భారతరత్న డా. బీ.ఆర్. అంబేద్కర్ సారధ్యంలో రాయబడిన భారత రాజ్యాంగము జనవరి 26, 1950 రోజున గణతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకోవడం సంతోషంఅన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు యాదుల్ ప్రకాష్ బాబు పాల్గొన్నారు

## కమల నిలయం లో గణతంత్ర దినోత్సవ వేడుకలు

జగిత్యాల పట్టణం, జనవరి 26, (తెలంగాణ పత్రిక): 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా భారతీయ జనతా పార్టీ జగిత్యాల నియోజకవర్గం కార్యాలయం కమల నిలయం లో జాతీయ పతాక ఆవిష్కరించి గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల పట్టణ అధ్యక్షులు కొక్కు గంగాధర్, జిల్లా ఉపాధ్యక్షులు హనుమల్ల కృష్ణ హరి, జిల్లా కార్యాలయ కార్యదర్శి జుంబర్తి దివాకర్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఆముదరాజు, సిరికొండ రాజన్న, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబారి కళావతి, మహిళా మార్జా పట్టణ అధ్యక్షురాలు దూరిశెట్టి మమత మరియు మహిళా మోర్చా నాయకురాలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఉత్తమ ఉద్యోగి అవార్డు అందుకున్న సీనేపల్లి శ్రవణ్ కుమార్



సూర్యాపేట జిల్లా బ్యూరో తెలంగాణ పత్రిక జనవరి 26 సూర్యాపేట గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ఆదివారం సూర్యాపేట పట్టణం లో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగి ప్రశంస పత్రమును మున్సిపల్ ఉద్యోగి శానిటరీ జవాన్ సీనేపల్లి శ్రవణ్ కుమార్ అందుకున్నారు. ఈ సందర్భంగా సీనేపల్లి శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ విధులను సక్రమంగా నిర్వహించి, ప్రజలకు సేవలు అందించినప్పుడే ప్రతి ఒక్కరిని గుర్తిస్తారని, అప్పుడే మనకు ఇలాంటి ఉత్తమ ఉద్యోగి ప్రశంస పత్రాలు అందుకోవచ్చని అన్నారు. ఉత్తమ ప్రశాంసా పత్రం అందుకున్న వారి స్ఫూర్తితో విధులను సక్రమంగా నిర్వహించి మన పురపాలక కార్యాలయానికి మంచి పేరు తీసుకుని రావాలని అన్నారు.

## జిల్లా హెల్త్ ఎడ్యుకేటర్ కి వైద్య ఆరోగ్యశాఖ జిల్లా ఉత్తమ ఉద్యోగిగా అవార్డు



హుజురాబాద్ జనవరి 26 (తెలంగాణ పత్రిక) గత 30 ఏళ్లుగా పంజాల ప్రతాప్ గౌడ్ వైద్య ఆరోగ్యశాఖలో అందిస్తున్న సేవలకు గాను జిల్లా ఉత్తమ వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగిగా ఆదివారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. కరీంనగర్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో వివిధ హోదాలలో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించుటలో విశేషంగా కృషిచేసిన పంజాల ప్రతాప్ డిస్టిక్ హెల్త్ ఎడ్యుకేటర్ గా ఉత్తమ వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగిగా ఎంపిక చేసి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా పంజాల ప్రతాప్ కి జిల్లాస్థాయి అవార్డు రావడం పట్ల హుజురాబాద్ డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ బి చందు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శ్యామ్, ఆఫ్తాల్మిక్ ఆఫీసర్ రగోతంరెడ్డి, డివిజన్ వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేసి శుభాకాంక్షలు తెలిపారు.

## ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఎక్సైజ్ డిపార్ట్మెంట్ ఎన్ఫోర్స్మెంట్ సిఐ స్వప్న కు ప్రశంసా పత్రం..



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 26 ఎక్సైజ్ నేరాలను అరికట్టడం లో, మాదకద్రవ్యాలు పట్టుకోవడం లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఎన్ఫోర్స్మెంట్ సిఐ స్వప్న కు తెలంగాణ ప్రోహిబిషన్ %ు% ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ కమలాసన్ రెడ్డి పంపిన ప్రశంసపత్రాన్ని నిజామాబాద్ డిప్యూటీ కమిషనర్ సోమిరెడ్డి కార్యాలయంలో అందచేశారు. ఈ సందర్భంగా ఎన్ఫోర్స్మెంట్ సీఐ స్వప్న మాట్లాడుతూ ప్రశంసా పత్రం అందుకున్నందుకు చాలా సంతోషకరంగా ఉందని. ఈ ప్రశంసా పత్రాన్ని అందుకోవడానికి సహకరించిన నా పై అధికారులు నాతోటి అధికారులు మరియు సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

# చిన్నకోడూరులో ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలు...

చిన్నకోడూరు/సిద్ధిపేట, జనవరి 26 (తెలంగాణ పత్రిక): సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండల కేంద్రంలో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. జిల్లాలోనే అత్యధిక విద్యార్థుల నమోదుతో ఇంగ్లీష్ మీడియంలో ప్రాథమిక విద్యను అందిస్తున్న చిన్నకోడూరు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో రిపబ్లిక్ డే దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధుసూదన్ రెడ్డి జెండాను ఆవిష్కరించారు. రిపబ్లిక్ డే పురస్కరించుకొని పాఠశాలలో ప్రత్యేకమైన సాంస్కృతిక కార్యక్రమాలు, విద్యార్థులచే నృత్యాలు, స్పీచ్ తో పాటు తదితర క్రీడా పోటీలు నిర్వహించి విజేతలైన విద్యార్థులందరికీ బహుమతులు అందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్న స్వాతంత్ర సమరయోధులను, వారు చేసినటువంటి త్యాగాలను స్మరిస్తూ విద్యార్థిని విద్యార్థులకు వివరిస్తూ మాట్లాడారు. దేశం కోసం ప్రాణ త్యాగాలు చేసిన, స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్న మహనీయుల బాటలో బాల్యము నుండే అడుగులు వేసి దేశానికి ఆదర్శంగా నిలవాలని చిన్నారులకు తెలిపారు. విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన ఆటలను, నృత్యాలను వారు అందరూ ఉత్సాహంగా తిలకించారు. ఉపాధ్యాయులు తిరుపతిరెడ్డి, కవిత, నవ్య, రజిత, శ్రీలత, లత, రాము, రేణుక, లావణ్య, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



చిన్నకోడూరు ప్రాథమిక పాఠశాలలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు..


# మాఘమాసకు ముస్తాబు అవుతున్న మల్లారెడ్డిపేట అంజన్న దేవస్థానం



గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 26 రాజన్న సిరిసిల్ల జిల్లా



గంభీరావుపేట మండలం మల్లరెడ్డిపేట గ్రామంలో జనవరి 29 బుధవారం రోజున జరగబోయే మాఘ మాస జాతరకు దేవాలయాన్ని ఆలయ చైర్మన్ ఆధ్వర్యంలో ముస్తాబు చేస్తున్నారు ఆలయాన్ని రంగులతో తీర్చిదిద్దుతూ ఆలయ పరిసరాలను శుభ్రం చేస్తూ రాబోయే భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని ఎంతో ప్రఖ్యాతిగాంచిన వీరాంజనేయ స్వామి దేవస్థానంను ఉమ్మడి జిల్లాతో పాటు చుట్టుపక్కల జిల్లాల ప్రజలు



పెద్ద ఎత్తున మాఘమాస రోజున దేవాలయానికి వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు ఈ దేవాలయం చుట్టూ ఆహ్లాద వాతావరణం పచ్చని చెట్లు గుట్టలు నీటి సెలయేరు నిండు ఉంటుంది ఈ మాఘ మాస జాతర ఉత్సవాలు అంగరంగ వైభవంగా కన్నుల పండుగ జరుగుతుంది జాతర ఉత్సవాలను చూడడానికి పెద్ద ఎత్తున ప్రజలు వస్తారు

# గ్రామాల అభివృద్ధికి నిరంతరం పాటుపడతా...

**- శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి**

తెలంగాణ పత్రిక,వేములపల్లి జనవరి 26:శక్తి వంచన లేకుండా గ్రామాల అభివృద్ధికి పాటుపడతానని ఎమ్మెల్యే భత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని అన్నపురెడ్డిగూడెం గ్రామంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అధికారులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు సమన్వయంతో పని చేయాలన్నారు. అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు. నిరంతర ప్రక్రియ అని అర్హులైన వారు దరఖాస్తు చేసుకున్నట్లయితే పరిశీలించి




అందిస్తామన్నారు. గ్రామంలో 46 మంది లబ్ధిదారులకు గాను 16 మందికి రేషన్ కార్డులు, 240 మందికి గాను నూటముప్పై ఐదు మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు, 21 మంది లబ్ధిదారులకు ఆత్మీయ భరోసా, అర్హత ఉన్న రైతులు అందరికీ రైతు భరోసా అందిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో ఏలాంటి విభేదాలు సృష్టించవద్దని, పార్టీ ఆదేశాలను ధిక్కరిస్తే కఠిన చర్యలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ్, స్పెషల్ ఆఫీసర్ బి శ్రీనివాసరావు, పిఎసిఎస్ చైర్మన్ జడ రాములు యాదవ్, ఎమ్మార్వో పుష్పలత, ఎమ్మార్వో పుష్పలత ఎండిఓ శారదా దేవి, నాయకులు కృపయ్య, మెండే లింగ నరసయ్య, మెండే శీను, సంద్రాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ ఒడి అనాధాశ్రమంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు పాల్గొన్న తుంగతుర్తి రవి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 26( తెలంగాణ పత్రిక)76వ గణతంత్ర దినోత్సవ వేడుకల లో భాగంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోగల "అమ్మ ఒడి" అనాధ ఆశ్రమంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి పాల్గొని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేసారు .ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ మానవసేవే, మాధవసేవ అని దృఢంగా నమ్మి ఎంతోమంది అనాధ పిల్లలకు ఆశ్రయం కల్పిస్తు అండగా నిలబడుతున్న అమ్మ ఒడి అనాధాశ్రమం నిర్వాహకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు.ఈ కార్యక్రమంలో వంగూరి పరమేష్, సురేందర్,మహేష్, శ్రీకాంత్, నరేష్,శ్రీనివాస్, జగన్ తదితర కాంగ్రెస్ నాయకులు,అమ్మ ఒడి అనాధాశ్రమం నిర్వాహకులు మోహన్, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా పాలనలో మోడల్ గ్రామపంచాయతీగా గజవాడ



(తెలంగాణ పత్రిక రేగోడు) ప్రజా పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న నాలుగు సంక్షేమ పథకాల్లో మండలంలోని గజ్వాడ గ్రామపంచాయతీ మోడల్ పంచాయతీగా ఎన్నికైంది. ఆదివారం గజవాడ గ్రామంలో స్పెషల్ ఆఫీసర్ మల్లేశం అధ్యక్షతన కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ నరేష్, ఎంపీడీవో సీతారావమ్మ, ఏవో జావీద్, ఆర్ ఐ ఫిరోజ్, పిసిసి సభ్యులను కిషన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దిగంబరావ్, తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలకు ఎంపికైన లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ....

గరిడేపల్లి,జనవరి 26(తెలంగాణ పత్రిక):మండల కేంద్రమైన గరిడేపల్లి లో రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల వంటి నాలుగు సంక్షేమ పథకాలలో ఎంపికైన లబ్ధిదారులకు ఆదివారం తహసిల్దార్ బండ కవిత పట్టాల పంపిణీ చేశారు. గరిడేపల్లి లో రేషన్ కార్డు కొరకు 1527 దరఖాస్తులు రాగా 290 మందికి, ఇందిరమ్మ ఇండ్ల కోసం 2596 మంది దరఖాస్తు చేసుకోగా 635 మందికి, ఆత్మీయ భరోసా కు 413 దరఖాస్తులు రాగా 186 మందిని ఎంపిక చేసినట్లు అధికారులు తెలిపారు. రైతు భరోసా గాను గ్రామంలో 7045 ఎకరాల సాగు భూమిని గుర్తించి 3053 మంది రైతులకు 4 కోట్ల,22 లక్షల,70 వేల రూపాయలను రైతు భరోసా కింద నేడు రైతు ఖాతాలలో జమ చేయనున్నట్లు అధికారులు తెలిపారు. గ్రామానికి చెందిన ప్రధాని సైదులుతో పాటు మరికొందరు ఒకసారి గా లేచి సంక్షేమ పథకాలను పేదవాళ్లకు ఇవ్వకుండా ఉన్నోళ్ళకి ఇస్తున్నారని ఇదెక్కడి న్యాయమని అధికారులతో వాగ్వివాదానికి దిగారు. అర్హత ఉండి లిస్టులో పేరు రాని లబ్ధిదారులు అధికారులను నిలదీశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పెండెం శ్రీనివాస్ గౌడ్ మాజీ సర్పంచ్ అంజన్ రెడ్డి మండల స్పెషల్ ఆఫీసర్ శ్యాంసుందర్ ప్రసాద్ ఎంపీడీవో ఆర్ సరోజ ఎంపీ ఓ హరి సింగ్, ఏపీ ఓ సురేష్ ఏవో ప్రీతం కుమార్, పంచాయతీ సెక్రెటరీ నాగేశ్వరరావు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



## 76 గణతంత్ర దినోత్సవ వేడుకలు




తుంగతుర్తి నియోజకవర్గ : ప్రతినిధి తెలంగాణ పత్రిక జనవరి 26. తుంగతుర్తి మండల కేంద్రంలోని రైతు సేవ సహకార సంఘం కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన 76 గణతంత్ర దినోత్సవం జాతీయ పతకము అవిష్కరణ కార్యక్రమం లో పాల్గొని జాతీయ జెండాను ఎగర వేసిన డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, ఉప్పల రాంబాబు అజయ్, నరేష్, వెంకన్న, అనిల్, పలువురు కార్యకర్తలు, నాయకులు,రైతులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు

## కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్న ఆరోగ్య మిత్ర



గరిడేపల్లి,జనవరి 26(తెలంగాణ పత్రిక):గణతంత్ర దినోత్సవం సందర్భంగా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం (ఆరోగ్యశ్రీ)ఆరోగ్య మిత్ర అందుకున్నారు.ఆదివారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం కల్మల్ చెరువు గ్రామానికి చెందిన అమ్మనబోయిన గురుప్రసాద్ యాదవ్ ఉత్తమ ఆరోగ్య మిత్ర అవార్డు అందుకున్నారు.గురు ప్రసాద్ 17 సంవత్సరాలుగా ఆరోగ్య మిత్ర కొనసాగుతూ కల్మల్ చెరువు ప్రాథమిక హాస్పిటల్ లో కొంత కాలం చేసి ప్రస్తుతం హుజూర్ నగర్ ప్రభుత్వ హాస్పిటల్ లో విధులు నిర్వర్తిస్తున్నారు.ఇన్ని సంవత్సరం నిరీక్షణకు ఈ ప్రశంసా పత్రం అందుకోవడం చాలా గర్వంగా ఉందన్నారు.ఉత్తమ ఆరోగ్య మిత్ర రావడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు...



### - జాతీయ జెండా ఎగురవేసిన ఎమ్మార్వో,ఎంపీడీవో,ఎస్ఐ



గరిడేపల్లి,జనవరి 26(తెలంగాణ పత్రిక):గరిడేపల్లిలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఆదివారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల కేంద్రంలో 76 వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ చలికంటి నరేష్, మండల రెవెన్యూ కార్యాలయంలో ఎమ్మార్వో బండ కవిత,మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆర్ సరోజ లు జాతీయ జెండా ఎగురవేసి 76 వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకుని వారి ఆదర్శాలకు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు.భారత రాజ్యాంగంలోని విలువలు హక్కుల కోసం పాటుపడాలన్నారు. స్వాతంత్ర్యం కోసం మన జాతీయ పోరాటానికి స్ఫూర్తి ఇచ్చిన సత్యం, అహింస,శాంతి,సంఘీభావం, సార్వత్రిక సౌభ్రాతృత్వం యొక్క గొప్ప ఆదర్శాలకు తిరిగి అంకితం చేసే రోజుగా గణతంత్ర దినోత్సవం జరుపుకుంటున్నారన్నారు.రాజ్యంగా సృష్టికర్త అంబేద్కర్ స్ఫూర్తితో దేశ ఐక్యతను చాటుతూ ప్రతి ఒక్కరు గణతంత్ర వేడుకలను జరుపుకోవాలని సూచించారు. వాసవి క్లబ్,గరిడేపల్లి యూత్ ఆధ్వర్యంలో వారు కూడా జెండా ఎగరవేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ పెండెం శ్రీనివాస్ గౌడ్,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు త్రిపురం అంజన్ రెడ్డి,మాజీ ఎంపీపీ పైడిమర్రి రంగనాద్,పోలీస్ స్టేషన్,ఎమ్మార్వో,ఎంపీడీవో కార్యాలయ సిబ్బందిలు తది తరులు పాల్గొన్నారు.



# మెగా రక్తదాన శిబిరం...





గరిడేపల్లి,జనవరి 26(తెలంగాణ పత్రిక):మెగా రక్తదాన శిబిరాన్ని గరిడేపల్లి యూత్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఆదివారం 76 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా తల సేమియా పిల్లల కోసం తల సేమియా సికిల్ సెల్ సొసైటీ ఖమ్మం వారి సహకారంతో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. పలువురు బ్లడ్ డోనర్స్ సహకారంతో 60 బ్లడ్ శాంపిల్స్ స్వీకరించి వారికి ఫ్రూట్స్ అందించడం జరిగింది.ఈ కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించిన నాయకులకు,గ్రామ పెద్దలకు,యూత్ సభ్యులకు,సికిల్ సొసైటీ వారికి ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్సై చలికంటి నరేష్, మాజీ జెడ్పిటిసి పెండెం శ్రీనివాస్ గౌడ్,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు త్రిపురం అంజన్ రెడ్డి,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డి,జై భీమ్ షెడ్యూల్ క్యాస్ట్ డెవలప్మెంట్ కమిటీ అధ్యక్షుడు కొత్తపల్లి రవి,సీనియర్ పాత్రికేయుడు బరిగల విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



తుర్కపల్లి ,జనవరి 26 (తెలంగాణ పత్రిక) తుర్కపల్లి మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు .మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ దేశ్య నాయక్ ,ఎంపీడీవో కార్యాలయంలో మండల స్పెషల్ ఆఫీసర్ జగదీష్ కుమార్, పోలీస్ స్టేషన్లో ఎస్సై తక్యుద్దీన్, పిఎసిఎస్ కార్యాలయంలో చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి ,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం శ్రీనివాస్ , గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి శైలజ, కాంగ్రెస్ మండల పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, బిజెపి మండల పార్టీ కార్యాలయంలో శత్రు నాయక్ నాయక్, టిఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయం లో అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి, విశ్వభారత్ గ్లోబల్ స్కూల్లో ప్రిన్సిపల్ సకినాల వెంకటప్రసాద్, ప్రధాన చౌరస్తాలో లంబడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు భూక్య సంతోష్ ,అన్ని గ్రామాల్లో గ్రామపంచాయతీ కార్యాలయాల్లో పంచాయతీ కార్యదర్శులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి, ఎంపీ ఓ వెంకటేశ్వర్లు, సూపరిండెంట్ వినోద్ రెడ్డి ,డిప్యూటీ తాసిల్దార్ కల్పన, ఆర్ఐలు జహంగీర్ ,రఘు, రామారావు సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్, అన్ని శాఖల అధికారులు నాయకులు పాల్గొన్నారు.

## ప్రజా పాలనలో మోడల్ గ్రామపంచాయతీగా గజవాడ

(తెలంగాణ పత్రిక రేగోడు) ప్రజా పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న నాలుగు సంక్షేమ పథకాల్లో మండలంలోని గజ్వాడ గ్రామపంచాయతీ మోడల్ పంచాయతీగా ఎన్నికైంది. ఆదివారం గజవాడ గ్రామంలో స్పెషల్ ఆఫీసర్ మల్లేశం అధ్యక్షతన కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ నరేష్, ఎంపీడీవో సీతారావమ్మ, ఏవో జావీద్, ఆర్ ఐ ఫిరోజ్, పిసిసి సభ్యులను కిషన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దిగంబరావ్, తదితరులు పాల్గొన్నారు.



## ఎందరో సమరయోధుల త్యాగ ఫలం.. నేటి మన గణతంత్ర దినోత్సవ సంబరం..





### - ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 26 (తెలంగాణ పత్రిక)గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని ఉప్పల్ మునిసిపల్ ఆఫీస్, మల్లాపూర్ ఎలిఫెంట్ సర్కిల్ ,కాప్రా మున్సిపల్ ఆఫీస్ ,ఏ ఎస్ రావు డివిజన్ పరిధిలోని జై జవాన్ కాలనీ లోని గణతంత్ర దినోత్సవం వేడుకలతో పాల్గొని జండా అవిష్కరణ చేసిన గౌరవ ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డిఈ కార్యక్రమం లో డీసీలు జగన్ , ఆంజనేయులు అధికారులు కార్పొరేట్లు , గీత ప్రవీణ్ ముదిరాజ్, దేవేందర్ రెడ్డి, శిరీష సోమ శేఖర్ రెడ్డి , ప్రభుదాస్ మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు గారు, పావని రెడ్డి, అంజయ్య డివిజన్ ప్రెసిడెంట్స్,ప్రధాన కార్యదర్శి లు బిఆర్ ఎస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గోన్నారు

## ఉప్పల్ ప్రెస్‌క్లబ్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ గణపతి 26 ( తెలంగాణ పత్రిక) ఉప్పల్ ప్రెస్ క్లబ్ లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి జెండా ఆవిష్కరణకు ముఖ్యఅతిథిగా హాజరైన ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాసరావు, సిఐ లక్ష్మీ మాధవి, ఉప్పల్ ఎస్సై చిరంజీవి, శివకుమార్, రఘు, ఉప్పల్ జర్నలిస్టు మిత్రులు పాల్గొన్నారు



# సిఐ రాంబాబుకు అత్యుత్తమ సేవ ప్రశంస పత్రం అందజేత

### - ఎమ్మెల్యే మెగా రెడ్డి,కలెక్టర్ ఆదర్శ్ సురభి,జిల్లా ఎస్పీ గిరిధర్ రావు



పెబ్బేరు వనపర్తి జిల్లా,జనవరి26 ( తెలంగాణ పత్రిక)వనపర్తి జిల్లా కొత్తకోట సర్కిల్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వర్తిస్తున్న రాంబాబు ఆదివారం అత్యుత్తమ సేవా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా పోలీస్ శాఖలోని వివిధ భాగాల్లో సర్కిల్ ఇన్స్పెక్టర్ గా ఆయన వీధుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎమ్మెల్యే మేఘారెడ్డి,కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ చేతుల మీదుగా ఉత్తమ అత్యుత్తమ సేవా పథకం అందుకున్నారు.కొద్దికాలంలోనే ఉన్నతమైన స్థాయిలో పేరు సంపాదించుకున్న సిఐ రాంబాబు కు,ఈ ప్రశంస పత్రం రావడంతో స్థానిక సిబ్బంది ప్రజా ప్రతినిధులు పలు మండల వాసులు హర్షం వ్యక్తం చేశారు. అదే విధంగా విధి నిర్వహణలో అంకిత భావంతో పనిచేస్తూ పలు నేరాలు అదుపు చేయడంతో పాటు రక్షణ క్రియాత్మక రంగాలలో వారు సాధించిన ప్రతిభ ఆధారంగా ఎంపిక చేసి ప్రశంస పత్రాన్ని అందచేశారు

## ప్రతి ఒక్క కుటుంబానికి సంక్షేమ పథకాలు అందజేస్తాం



తుర్కపల్లి ,జనవరి 26 (తెలంగాణ పత్రిక) ప్రతి ఒక్క కుటుంబానికి సంక్షేమ పథకాలు అందజేస్తామని ఆలేరు మార్కెట్ కమిటీ చైర్పర్సన్ అయినాల చైతన్య మహేందర్రెడ్డి అన్నారు .ఆదివారం తుర్కపల్లి మండలం కోనాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా లబ్ధిదారులకు మంజూరి ఉత్తర్వుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ఉచిత బస్సు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, 500 కే గ్యాస్ సిలిండర్ తో పాటు నాలుగు సంక్షేమ పథకాలను అందజేస్తున్నట్టు తెలిపారు. కోనాపూర్ గ్రామంలో 25 రేషన్ కార్డులు, 29 మందికి ఇందిరమ్మ ఇండ్లు, 571 మందికి రైతు భరోసా, ఇద్దరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లబ్ధిదారులను ఎంపిక చేసి ఉత్తర్వులను అందజేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ జగదీష్ కుమార్ ,ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి, ఎంపీ ఓ వెంకటేశ్వర్లు, ఏవో ఉమా శ్రీ, డిప్యూటీ తాసిల్దార్ కల్పన, సూపరిండెంట్ వినోద్ రెడ్డి, ఏపీవో లింగంపల్లి నరసయ్య, ఏఈ రమాపతి ,ఏఈవోలు, పంచాయతీ కార్యదర్శులు ,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు భాస్కర్ నాయక్, మాజీ ఎంపీటీసీలు కానుగంటి శ్రీనివాస్ యాదవ్, మోహన్ బాబు నాయక్, బిసి సెల్ అధ్యక్షుడు రామగోని వెంకటేష్, యూత్ మండల అధ్యక్షుడు వల్లపు రమేష్, ఏఎంసీ డైరెక్టర్ పట్టు నాయక్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు సొన్నాయిల రఘు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## టియుఎఫ్ఐడిసి నిధులతో సిసి రోడ్ ప్రారంభం



**- చైర్మన్ బుర్రి. శ్రీనివాస్ రెడ్డి**

తెలంగాణ పత్రిక,నల్లగొండ జనవరి 26:నల్లగొండ జిల్లా పోలీస్ కార్యాలయం పరేడ్ గ్రౌండ్స్ నందు ఎఫ్ఐడిసి నిధులతో పోలీస్ సిబ్బంది సౌకర్యార్థం సుమారు 800 మీటర్ల సిసి రోడ్డును ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి.ఈ ప్రారంభకార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ ఐపీఎస్,మున్సిపల్ కమిషనర్ ముసాబ్ హైమద్ ఎస్పి డీఎస్పీ రమేష్,నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి ఏ.ఆర్ డీఎస్పీ శ్రీనివాసులు,సిఐ రాఘవరావు,ఆర్. ఐ సంతోష్,గుమ్మల మోహన్ రెడ్డి, మధుసూధన్ రెడ్డి ,స్థానిక ప్రజా ప్రతినిధిలు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఐదేళ్ల పాటు ప్రజలకు సేవ చేయడం సంతోషంగా వుంది

**- సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు**
**- మున్సిపల్ చైర్మన్ పెరుమాళ్ల అన్నపూర్ణ**

సూర్యాపేట జిల్లా బ్యూరో తెలంగాణ పత్రిక జనవరి 26మున్సిపల్ చైర్మన్ గా ఐదేళ్ల పాటు ప్రజలకు సేవ చేయడం ఎంతో సంతోషంగా వుందని సూర్యాపేట మున్సిపల్ చైర్మన్ పెరుమాళ్ల అన్నపూర్ణ అన్నారు. తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలిపారు.ఆదివారం నాడు సూర్యాపేట మున్సిపల్ కార్యాలయం నందు జరిగిన గణతంత్ర వేడుకలలో కమీషనర్ శ్రీనివాస్ జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ పెరుమాళ్ల అన్నపూర్ణ మాట్లాడుతూ తన ఐదేళ్ల పదవి కాలంలో సూర్యాపేట పట్టణ అభివృద్ధి కి నిరంతరం కృషి చేశానని అన్నారు. మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి సహకారంతో సూర్యాపేట పట్టణ సమగ్ర అభివృద్ధి కి నిధులు తీసుకుని వచ్చి పట్టణ ప్రగతి, హరితహారం కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించామని అన్నారు. ఐదేళ్లపాటు ప్రజలకు సేవలు అందజేయడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ప్రతి వార్డులో సిసి రోడ్ల నిర్మాణంతో పాటు పలుచోట్ల పార్క్ లు, ప్రకృతి వనాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. మినీ ట్యాంక్ బండ్ నిర్మాణం, మెయిన్



రోడ్ నిర్మాణం చేయడం జరిగిందని అన్నారు. తాము అధికారం చేపట్టిన తరువాత కరోనా వంటి విపత్కర పరిస్థితులలో ప్రజలకు మున్సిపాలిటీ కార్మికులు అసాధారణ సేవలను అందించారని, వారికి ధన్యవాదములు తెలిపారు. పారిశుధ్య కార్మికులు నిరంతరం పనిచేయడం ద్వారానే పట్టణం పరిశుభ్రంగా వుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే దోసపాటి గోపాల్, మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, ఫ్లోర్ లీడర్ లు కాంగ్రెస్ పార్టీ కక్కిరేణి శ్రీనివాస్, బిజెపి పల్స మహాలక్ష్మి, కౌన్సిలర్ లు, కో ఆప్షన్ సభ్యులు , మున్సిపల్ అధికారులు, సిబ్బంది, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

సూర్యాపేట జిల్లా బ్యూరో తెలంగాణ పత్రిక జనవరి 26సూర్యాపేట పట్టణంలో పవిత్ర కంప్యూటర్ ఇన్స్టిట్యూట్ నిర్వాహకులు ఇరుగు సందీప్ ఆధ్వర్యంలో ఆదివారం గణతంత్ర దినోత్సవంసందర్భంగా ఇరుగు సందీప్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.మహనీయుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం సందీప్ మాట్లాడుతూదేశస్వాతంత్రం కోసం పూజ్య మహాత్మ గాంధీ నేతృత్వంలో అహింసా మార్గంలో పయనించి ఈ దేశానికి స్వాతంత్రం తీసుకొని రావడం జరిగిందని కొనియాడారు. ఈ స్వాతంత్రం ఉద్యమంలో మహనీయులతోపాటు అనేక లక్షల మంది ప్రజల త్యాగం ఉందన్నారు. ఈ సందర్భంగా వారంతా ప్రతిజ్ఞ చేసి అనంతరం మిఠాయిలు పంచిపెట్టారు.అందరికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమం లో న్యాయవాది మీసాల




శ్రీను, చందు, కిరణ్, అజయ్ విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికుల ఆధ్వర్యంలో రిపబ్లిక్ డే

చిన్నకోడూరు/సిద్దిపేట, జనవరి 26 (తెలంగాణ పత్రిక): మండల భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు మండల కేంద్రమైన చిన్న కోడూరులో ఆదివారం నిర్వహించారు. భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు చెరుకు నారాయణ మండల కేంద్రమైన చిన్నకోడూరులో జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులందరి ప్రక్షాన మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. కార్మికులను ప్రభుత్వం గుర్తించి అన్ని విధాలుగా ఆదుకోవాలని.. కార్మికులందరికీ ప్రభుత్వ పథకాల్లో లబ్ధిదారులుగా గుర్తించాలని కోరారు. కార్యక్రమంలో మండలంలోని ఆయా గ్రామాల కార్మిక నాయకులు కనకయ్య, ఐలయ్య, శంకరయ్య, రవి, ఎల్లయ్య, భూమయ్య, రాజు, పర్శరాములు,



రాజమల్లు,రాజు, లింగం, రమేష్, లింగయ్య, నర్సయ్య

# నేరేడుచర్ల అభ్యాస్ హై స్కూల్ నందు ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు





నేరేడుచర్ల (సూర్యాపేట జిల్లా) తెలంగాణ పత్రిక ప్రతినిధి:-జనవరి 26 నేరేడుచర్లలోని అభ్యాస్ హై స్కూల్ 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి జెండా ఆవిష్కరించిన అనంతరం పాఠశాల కరస్పాండెంట్ శీలం సీతారాం రెడ్డి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి అంబేద్కర్ యొక్క కృషి భావితరాలతో స్ఫూర్తిదాయమని కొనియాడటం జరిగింది. విద్యార్థినీ విద్యార్థులకు అంబేద్కర్ యొక్క జీవిత గాథలను వివరించడం జరిగింది.. తర్వాత పాఠశాలలో నిర్వహించినటువంటి క్రీడలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం.

# ప్రభుత్వ అధికారుల ఆదేశాలు బేఖాతరు..!

**- గణతంత్ర దినోత్సవ వేడుకల్లో కనిపించని డా. బి. ఆర్ అంబేద్కర్ గారి ఫోటో**

నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-జనవరి 26:- 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో త్రివర్ణ పతాకాన్ని ఎగరవేసిన అనంతరం 26 జనవరి గణతంత్ర దినోత్సవం గురించి ముఖ్యంగా మాట్లాడుకునే రోజు అని అందరికీ తెలిసిందే. కానీ ఆ గ్రామంలో మాత్రం ప్రభుత్వ అధికారుల ఆదేశాలను బేఖాతరు చేస్తూ గణతంత్ర దినోత్సవ వేడుకలకి అర్థం తెలియనట్లు డా. బి.ఆర్ అంబేద్కర్ గారి చిత్రపటాన్ని ఉంచకుండా త్రివర్ణ పతాకాన్ని ఎగరవేశారు. నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలం నరసింహ నగర్ తండాలో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ గారి ఫోటో ఉంచకుండా వారికి నచ్చినట్లు గణతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు అని చిత్రం చూసిన పలువురు విమర్శలు




చేస్తున్నారు గణతంత్ర దినోత్సవానికి స్వాతంత్ర దినోత్సవానికి తేడా తెలియదా అనేటట్లు వ్యవహరించడం పట్ల పలువురు మేధావులు ఆ గ్రామ ప్రభుత్వ ఉద్యోగులుగా వ్యవహరిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# లబ్ధిదారులకు మంజూరు ఉత్తర్వులు అందజేత

జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిది (జనవరి 26)జహీరాబాద్ మండలం చిరాగ్పల్లీ గ్రామంలో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొనిఅర్హులకు సంక్షేమ పథకాలు అందజేచేశారుసెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్ గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం అని అన్నారువ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు ఏడాదికి 12 వేల రూపాయలు అందించడం జరుగుతుందనిరేపటి నుండి రైతుల ఖాతాలో ఈ నగదు జమ అవుతుందని చెప్పారుప్రజా ప్రభుత్వం"ఇందిరమ్మ ఆత్మీయ భరోసా" పేరుతో ఏడాదికి 12 వేల రూపాయలు సాయం అందిస్తుందని తెలిపారుఅదేవిధంగా నిజమైన అర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామన్నారు.పేద కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేయడానికి శ్రీకారం చుట్టిందని అన్నారుఈ జాబితాలో పేరు లేని వారు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదనిరేషన్ కార్డులు నిరంతర ప్రక్రియ అని ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు ఇట్టి కార్యక్రమంలో ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభిస్తున్న "రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు సంక్షేమ పథకాల ప్రారంభోత్సవంలో తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్ గిరిధర్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర రోడ్లు మరియు భవనాల శాఖ స్పెషల్ సెక్రటరీ శ్రీమతి హరిచందన %ఞూూ% అడిషనల్ కలెక్టర్ మాధురి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డా సిద్దంఉజ్వల్ రెడ్డి ఆర్డీవోఎమ్మార్వో ఎంపిడిఓ అగ్రికల్చర్ అధికారులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా నియోజకవర్గ







నాయకులు జహీరాబాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సోసైటి చైర్మన్లు మాజీ సర్పంచ్ లు యూత్ కాంగ్రెస్ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# కళాకారులకు మద్దెల భూకరణ...



**- బొడిగె లింగస్వామి సౌజన్యంతో**

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం జనవరి 26. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని లింగరాజు పల్లి



గ్రామంలో. 76 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా బొడిగే లక్ష్మమ్మ మల్లయ్య గారి జ్ఞాపకార్థం లింగరాజుపల్లి, కళాకారులకి మద్దెల బహుకరించడం జరిగింది ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు మరియు యువకులు విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# రాయికోడ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల టాపర్ కు నగదు బహుమతి

రాయికోడ్ తెలంగాణ పత్రిక జనవరి 26: మండలం లోని రాయికోడ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో 2023-2024 విద్యా సంవత్సరం లో పదో తరగతి ఫలితాల్లో టాపర్ గా నిలిచిన విద్యార్థికి నగదు బహుమతి అందజేశారు. శంషొద్దీన్ పూర్ గ్రామానికి చెందిన టాపర్ మధుకర్ ను పాఠశాల పూర్వవిద్యార్థులు 2001-2002 టెన్త్ బ్యాచ్ విద్యార్థులు ఎంఈఓ అంజయ్య తో కలిసి మధుకర్ ను శాలువా పూల మాలలతో సన్మానించిన రూ. 10,000/- నగదు బహుమతిని అందజేశారు. విద్యార్థిని అభినందించారు. ఈ ఏడాది టాపర్ గా నిలిచినా ఇద్దరికీ కూడా నగదు బహుమతి అందజేస్తామని పూర్వ విద్యార్థులు తెలిపారు కార్యక్రమంలో మొగులప్ప జనార్దన్ సాయిరాం శెట్కార్ గోపాల్ నదరి రమేష్ హన్మంత్ రావు,అంజనేయులు జనార్దన్ శివ ప్రసాద్ హన్మాగౌడ్ ఎంఈఓ అంజయ్య ఉపాధ్యాయులు వినోద ఖైరత్ అలీ రజిని



సునంద సంగీత సునీతదేవి శివ లక్ష్మి అనంత్ రావు అపర్ణ సుకన్య కోటేశ్వర్ శ్రవణ్ కుమార్ జ్యోతి నాగరాణి నటరాజ్, జి. వేణు నాయకులు రాచయ్య స్వామి ప్రవీణ్ పాటిల్ విద్యార్థులు ఉన్నారు

# స్నేహితునికి ఆర్థిక సాయం అందజేత

గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 26 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం కేంద్రం బరిగలగూడెం కాలనీలో గ్యార నరేష్ భార్య పద్మ ఇటీవల మరణించడంతో ఇద్దరు పిల్లలు తల్లి లేని పిల్లలుగా మారడం జరిగింది పేదరికం ఆర్థిక సమస్యలతో తో పాటు పెద్ద కుమారుడు పుట్టు ముగా చెవుడు చిన్న కుమారుడు ఐదు నెలల పసిగుడ్డు చిన్నబాబుకు గుండెకు రంధ్రం తో ఉన్న తన స్నేహితుని కుటుంబాన్ని చూసి చలించిన తోటి స్నేహితులు ఎస్ ఎస్ సి బ్యాచ్ 2010 తరపున 9000 ఆర్థిక సాయం అందించి మన ధైర్యాన్ని కల్పిస్తూ అధైర్య పడొద్దు అండగా ఉంటామని దిమా వ్యక్తం చేశారు



నరేష్ తన తోటి స్నేహితులకు కృతజ్ఞతలు తెలిపారు

# పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం - మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



యాదాద్రి జిల్లా భువనగిరి ప్రతినిధి (తెలంగాణ పత్రిక) జనవరి 26ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతు భరోసా,ఇందిరమ్మ ఇళ్లు,ఆహార భద్రత (రేషన్) కార్డులు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందివ్వడం జరుగుతుందని రాష్ట్ర నీటిపారుదల,పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి అన్నారు.ఆదివారం రోజు వలిగొండ మండలం లోని నాతాళ్ల గూడెం గ్రామం లో ఏర్పాటుచేసిన ఆయా పథకాల పంపిణీ కార్యక్రమానికి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి,భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి,జిల్లా కలెక్టర్ హనుమంతరావు తో కలసి జ్యోతి ప్రజ్వలన చేసి నాలుగు పథకాలను లాంఛనంగా ప్రారంభించారు.ఆయా పథకాల కింద అర్హులైన లబ్ధిదారులకు మంజూరీ పత్రాలు అందజేశారు.అంతకుముందు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సందేశంతో కూడిన వీడియో క్లిప్ ను ప్రదర్శించారు.ముఖ్యమంత్రి సందేశాన్ని గ్రామ ప్రజలు వీక్షించారు.మంత్రి మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలు తీరును,ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు.పేద ప్రజల జీవితాల్లో వెలుగు నింపడమే ప్రభుత్వ సంకల్పం అని అన్నారు.ప్రజల జీవన పెంపొందించేందుకు సంక్షేమ పథకాలను తీసుకొని రావడం జరిగింది తెలిపారు.గణతంత్ర దినోత్సవ వేడుకల రోజున సంక్షేమ పథకాలు ప్రారంభించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు.చరిత్రలో ముందెన్నడు లేని రీతిలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని తెలిపారు.సంక్షేమ పథకాల అమలు చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఆత్మీయ భరోసా కింద గుంట భూమిలేని నిరుపేదలకు కుటుంబాలకు సంవత్సరానికి 12,000 రూపాయలు చొప్పున మొదట విడత ఆరు వేల చొప్పున,రెండో విడత ఆరు రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తుంది అన్నారు.రైతు భరోసా కింద వ్యవసాయ యోగ్యమైన భూములకి ఎకరానికి 12000 చొప్పున అర్హులైన వారికి అందివ్వడం జరుగుతుందని తెలిపారు.కొత్త రేషన్ కార్డులు అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు ఇవ్వడం జరుగుతుందని, అదనంగా కుటుంబ సభ్యులను పేర్లు యాడ్ చేసుకునే అవకాశం ఉందన్నారు.రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందన్నారు.ఇందిరమ్మ ఇల్లు అర్హత కలిగిన వారందరికీ ఇవ్వడం జరుగుతుందని,ఇంటి స్థలం ఉండి కట్టుకోవడానికి 5 లక్షల రూపాయలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ,ఇ బి సి,విద్యార్థులకు,యువజనుల పురోగతితో పాటు యావత్ తెలంగాణ రైతాంగానికి చేయూతనివ్వడం జరుగుతుందని తెలిపారు.మహిళలు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం చేస్తున్నారని తెలిపారు. ఆరోగ్యశ్రీ కింద పది లక్షల ఇవ్వడం జరిగిందని,500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఇవ్వడం జరిగిందని అన్నారు.200 యూనిట్ల వరకు విద్యుత్ ఇవ్వడం జరిగిందని,సన్నబియ్యానికి 500 రూపాయల బోనస్ ఇవ్వడం కూడా జరిగిందని తెలిపారు.భారతదేశ చరిత్రలోనే ఎక్కువ గా ధాన్యం కొనుగోలు చేయడం జరిగింది అన్నారు.పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయానికి యోగ్యమైన భూములకే రైతు భరోసా ఇవ్వాలని,భూమిలేని ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇవ్వాలనేది ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు.అర్హులైన ప్రతి వారికి సంక్షేమ పథకాలు అందుతాయి ఎవరు నిరాశ చెందవద్దు తెలిపారు.లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందే విధంగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు.గ్రామ సభలు పెట్టిందే అర్హులైన వారిని ఎంపిక చేసి అందరి సమక్షంలో సమావేశమై చర్చించి అర్హులకు ఇవ్వడం జరిగిందన్నారు.అర్హులైన లబ్ధిదారులు లిస్టులో పేరు ఆందోళనకు గురికా వద్దని అర్హులందరికీ అధికారులు పథకాలు అందే విధంగా చర్యలు తీసుకుంటారని అన్నారు.భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్



కుమార్ రెడ్డి మాట్లాడుతూ...ఏ కార్యక్రమం చేపట్టిన నాతాళ్ళగూడెం నుండే నాలుగు పథకాలను లాంఛనంగా అర్హులకు పత్రాలు ఇవ్వడం చాలా సంతోషమన్నారు.రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు వంటి పథకాలు అర్హులైన అందరికీ ఇవ్వడం జరుగుతుందని అన్నారు.రేషన్ కార్డు పై సన్న బియ్యం ఇవ్వాలనే ఉద్దేశం ప్రభుత్వానికి ఉందన్నారు.జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ..రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇల్లు అర్హులైన వారికి ఈ పథకాలు ఈ గ్రామాన్ని ఎన్నుకోవడంతో పండగ వాతావరణంలో అట్టహాసం గా నాలుగు పథకాలు అర్హులైన లబ్ధిదారులకు పత్రాలు లాంఛనంగా ఇవ్వడం జరిగిందన్నారు.లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా సర్వే నిర్వహించడం జరిగిందని, అర్హులందరికీ ఈ పథకాలు అందించడం జరుగుతుందని అన్నారు. రైతు భరోసా కింద వ్యవసాయ యోగ్యమైన భూములకు 12 వేల రూపాయలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద రెండు విడతలుగా మొదటి విడత ఆరు వేలు,రెండో విడత ఆరు వేలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.రేషన్ కార్డులు అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి ఇవ్వడం జరుగుతుందని అన్నారు.ఇందిరమ్మ ఇల్లు



గుంట భూమిలేని నిరుపేదలకు 5 లక్షల రూపాయల ఇవ్వడం జరుగుతుందని, పేదవారి సొంత ఇంటి కళ నెరవేరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ కమిషనర్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, వలిగొండ మార్కెట్ చైర్మన్ భూక్య భీమా నాయక్, భువనగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖ బాబురావు,రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి,జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి,ప్రజా ప్రతినిధులు,గ్రామ పెద్దలు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా ఊరడమ్మ లక్ష్మీ మాత బోనాల ఉత్సవాలు



తెలంగాణ పత్రిక జనవరి 26 న్యాల్కల్ మండల పరిధిలోని మల్గి గ్రామంలో ఊరడమ్మ లక్ష్మీ మాత బోనాల జాతర భాగంగా లో బీరప్ప బోనాలు బీరప్ప లగ్నం లో ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జట్గొండ మారుతీ కురుమ మాజీ ఎంపీటీసీ శివానంద శ్రీపతి లక్ష్మీ మాత ఆలయం కమిటీ సభ్యులు సిద్దారెడ్డి భూమా రెడ్డి విట్టల్ రాజు సంజు రెడ్డి బీమన్న అర్జున్ యువనాయకులు ప్రతాప్ రెడ్డి జైపాల్ రెడ్డి నర్సింహారెడ్డి దత్తు మారుతి కృష్ణ మహేష్ నగేష్ సునీల్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు

## నిర్మల్ పట్టణంలో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

### - జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-జనవరి 26:- భారత 76 వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని ఎన్ టి ఆర్ పోలీస్ పరేడ్ మైదానంలో రిపబ్లిక్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ముఖ్య అతిథిగా విచ్చేసి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. వివిధ శాఖల ద్వారా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి తన ప్రసంగం ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులు, పుర ప్రముఖులను కలెక్టర్ కలిసి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు కలెక్టర్ ప్రశంసాపత్రాలు బహూకరించారు. వ్యవసాయ, ఉద్యానవన, జిల్లా గ్రామీణభివృద్ధి సంస్థ, అటవీ, డెయిరీ, పశువైద్య, విద్య, వైద్యం, మహిళా శిశు సంక్షేమం, నీటి పారుదల, మిషన్ భగీరథ, ఫిషరీస్ తదితర శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ ను తిలకించారు. అంతకుముందు ప్రభుత్వం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతిష్టాత్మకంగా అమలులోకి తెచ్చిన రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాతో పాటు ఇతర సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల అమలు తీరును చాటుతూ శకటాల ప్రదర్శన ఆకట్టుకుంది.ఉత్సాహభరితంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు రిపబ్లిక్ డే వేడుక సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరింపజేశాయి. గుండెనిండా దేశభక్తి భావాన్ని నింపుకుని తమ ప్రదర్శనలతో గణతంత్ర దినోత్సవ వేడుకలకు వన్నె తెచ్చారు. ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలకు చెందిన బాలబాలికలు చూడచక్కని నృత్య రీతులను అలవోకగా ప్రదర్శిస్తూ ఔరా అనిపించారు. బాలబాలికలు ఏకరూప దుస్తులు ధరించి తమ అభినయంతో అలరింపజేశారు. గుండెనిండా దేశ భక్తిని నింపుకుని, జాతీయ సమైక్యతా భావం పెంపొందేలా దేశభక్తి గేయాలు ఆలపిస్తూ నృత్య ప్రదర్శనలతో అందరి దృష్టిని



ఆకర్షించారు. ఈ సందర్భంగా చిన్నారులను కలెక్టర్ తో పాటు ఇతర అతిథులు, జిల్లా ఉన్నతాధికారులు వారి వద్దకు వెళ్లి మెమొంటోలను బహూకరించి ప్రత్యేకంగా అభినందించారు. ఈ వేడుకల్లో అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది, స్వాతంత్ర్య సమరయోధులు, ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. అంతకుముందు క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ జెండాను



ఆవిష్కరించి చిన్నారులకు నోటుబుక్స్, పెన్నులను బహుకరించారు.ఈ కార్యక్రమాలలో అదనపు కలెక్టర్ లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్ లు, ఎస్పీ జానకి షర్మిళ అదనపు ఎస్పీలు అవినాష్ కుమార్ మహంతి, రాజేష్ మీనా, ఉపేంద్రా రెడ్డి, ఇతర అధికారులు, సిబ్బంది, ప్రజలు, ఉపాధ్యాయులు విద్యార్థులు, తదితరులు, పాల్గొన్నారు.

## ఆకుల సిద్ధప్పకు ఉత్తమ కానిస్టేబుల్ అవార్డు...



నవాబుపేట్ తెలంగాణ పత్రిక మండల పరిధిలోని చౌడూరు గ్రామానికి చెందిన ఆకుల సిద్ధప్ప షాద్ నగర్ ఆర్టీసీలో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్నారు,76వ,గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆయన విధి నిర్వహణలో తాను కనబరిచిన ప్రతిభకు గుర్తింపుగా ఉత్తమ కానిస్టేబుల్ అవార్డును టీజీ ఆర్టీసీ రీజనల్ మేనేజర్(ఆర్ఎం)సంతోష్ కుమార్ ఆకుల సిద్ధప్పకు అవార్డు ప్రధానవసం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ,ఆర్ఎం,డిఎం,ఆర్టీసీ అధికారులు,విజిలెన్స్ డిపార్ట్మెంట్ సిఐ,ఎస్సై కానిస్టేబుల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు




( తెలంగాణ పత్రిక ప్రతినిధి సదాశివపేట జనవరి 26)సదాశివపేట పట్టణంలోని శ్రీ వికాస్ ఉన్నత పాఠశాలలో 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి విద్యార్థుల తల్లిదండ్రులు హాజరైయ్యారు .స్కూల్ పాఠశాల మొదలుకొని గాంధీచౌక్ వరకు ప్రధానోపాధ్యాయులు ,



ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో విద్యార్థులతో మార్చ్‌ఫాస్టతో మరియు లెజిమ్స్ డాన్సో ర్యాలి నిర్వహించడం జరిగింది .గణతంత్ర దినోత్సవ సదర్భంగా స్కూల్ పరిసరాలలో స్కూల్ మేనేజింగ్ డైరెక్టర్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించడం జరిగింది, విద్యార్థులందరికీ ఆటల పోటిలు నిర్వహించారు . ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు పాఠశాల డైరెక్ట్ శ్రీ రవికుమార్ గారి చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఆ తర్వాత విద్యార్థులందరికి మిఠాయిలు పంచడం జరిగిందని పాఠశాల డైరెక్ట్ శ్రీ రవికుమార్ గారు సంతోషం వ్యక్తపరిచారు.కార్యక్రమములో పాటల సిబ్బంది మరియూ ప్రధానోపాద్యులు పాల్గోనడం జరిగింది

## చొప్పదండి పోలీస్ స్టేషన్ లో గణతంత్ర దినోత్సవం



చొప్పదండి, తెలంగాణ పత్రిక, జనవరి 26.చొప్పదండి పోలీస్ స్టేషన్ లో గణ తంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎస్ ఐ అనూష తో కలసి సి ఐ ప్రకాష్ గౌడ్ జాతీయ జెండా ఆవిష్కరించారు. ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు...



మందమర్రి టౌన్ జనవరి 26 (తెలంగాణ పత్రిక )మందమర్రి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గాండ్ల సంజీవ్ పతాకావిష్కరణ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. రాజ్యాంగం ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకోవడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ఈ దేశానికి దిక్సూచి అని సూచించారు రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ప్రకారమే తెలంగాణ రాష్ట్ర ఏర్పడిందని అది అంబేద్కర్ పుణ్యమే నాని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరికి రాజ్యాంగం హక్కులను ప్రసాదించిందని విధులను ప్రసాదించిందని వాటిని తెలుసుకొని వాటి ప్రకారం నడుచుకోవాలని అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రపంచానికి ఆదర్శమని పలు దేశాలు మన రాజ్యాంగాన్ని స్ఫూర్తిగా తీసుకొని వారు రాజ్యాంగాన్ని రచించుకున్నారని సూచించారు మహిళలకు విద్య ఉద్యోగాలు హక్కులను 18 సంవత్సరాలకే ఓటు హక్కును మనం రాజ్యాంగం ద్వారానే పొందుతున్నామని ప్రతి ఒక్కరు గ్రహించాలని సూచించారు. ఈ సందర్భంగా స్వీట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కడారి శ్రీధర్ మరియు క్లబ్ మెంబర్లు పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు గ్రీన్ బోర్డులు వితరణ..



( తెలంగాణ పత్రిక) నెల్లికుదురు జనవరి 26: మండలంలోని నరసింహుల గూడెం యుపిఎస్ కు ప్రకృతి సంరక్షణ సేవా సమితి ఆధ్వర్యంలో 6 గ్రీన్ బోర్డులు ఆదివారం బహుకరించారు. విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, పేరెంట్స్ కు మొలకెత్తిన గింజలు, నానపెట్టిన బాదంలు,తాటి బెల్లం పంపిణీ చేసి వాటి ఆవశ్యకతను వివరించారు ప్రతిఏటా ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం నాడు సమితి ఆధ్వర్యంలో విద్యార్థులకు నిఘంటువులు, కథల పుస్తకాలు వితరణ చేస్తున్నారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు బండా ఉప్పలయ్య మాట్లాడుతూ.. మా సమితి నుంచి అందజేసే డిక్షనరీలు, గ్రీన్ బోర్డులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సమితి ప్రతినిధులు పిల్లి లింగయ్య,యాతం ఉప్పలయ్య,గద్దె అంబరీష్,చలమల్ల వెంకటేశ్వర్లు, వనగండ్ల ఉపేందర్,ఉపాధ్యాయులు సంగ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవ జెండా ఆవిష్కరణ



తెలంగాణ పత్రిక ఒలిగొండ మండలం జనవరి 26.యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం కేంద్రంలోని 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా మండల ప్రజల కు శుభాకాంక్షలు తెలుపుతూ వలిగొండ మండలం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు నాగేశ్వర్ కమిటీ సభ్యులు పాల్గొని జెండా ఆవిష్కరణ చేసినారు. మరియు వలిగొండ కిరాణా సంఘం అధ్యక్షులు బెల్లీదే శ్రీను మరియు కమిటీ సభ్యులు పాల్గొని జెండా ఆవిష్కరణ చేసినారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి అప్పిశెట్టి సంతోష్, మండల కోశాధికారి గజ్జల అమరేందర్, పట్టణ అధ్యక్షులు బోగి పర్తి సంతోష్, పట్టణ ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి రంజిత్, పట్టణ కోశాధికారి గజ్జల శ్రీధర్, మండల యూత్ అధ్యక్షులు రేగురి అమరేందర్, మరియు ఆర్యవైశ్యులు గజ్జల వెంకటేశ్వర్లు నువ్వుల శ్రీనివాస్ బెలిదే ఖుషి కుమార్ బెలిదే లవ కుమార్ చీకటిమల్ల రాములు చీకటి మల్ల హరిబాబు కుటుంబ సభ్యులు. ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు...

**- 75 ఏళ్లుగా స్వేచ్ఛా, స్వాతంత్రాలకు అనుక్షణం**

**- ఊపిరిలూదుతోంది మన భారత రాజ్యాంగం.**

**- బుడిగె శ్రీకాంత్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు.**

హుజురాబాద్ జనవరి 26 (తెలంగాణ పత్రిక)భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా యువజన కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్ ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణం అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించి, కూడలి వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించడం జరిగింది. అనంతరం శ్రీకాంత్ మాట్లాడుతూ ఈ గణతంత్ర దినోత్సవం సందర్భంగా యావత్తూ ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. భారత రాజ్యాంగం అమలు చేసిన రోజు 1950 జనవరి 26న భారత రాజ్యాంగ ఫలాలను ప్రజలంతా అందుకొని స్వేచ్ఛగా జీవించేలా హక్కులను ఇచ్చిన రోజు ఈ రోజు గణతంత్ర దినోత్సవంగా జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. మన దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం లభించిన రోజు. ఈ రోజు మనందరికీ అత్యంత ఆనందకరమైన, సంతోషకరమైన రోజు. ఈ రోజు జాతి గర్వించదగిన రోజు., ఎందుకంటే భారత దేశం లోని అన్ని కులాలు అన్ని వర్గాల ప్రజలను ఐక్యంగా ఉంచే మన రాజ్యాంగంలోని విభిన్న విలువలను కూడా ఈ రోజు మనకు గుర్తు చేస్తుంది. ఇటువంటి మహోన్నతమైన జాతీయ పండుగను నిర్వహించుకుంటున్నందుకు చాలా గర్వంగా ఉందని అన్నారు. జనవరి 26,1950 నుంచి బ్రిటీష్





కాలం నాటి భారత ప్రభుత్వ చట్టం- 1935 రద్దయ్యింది. భారతదేశం సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా అవతరించింది. ఈ రోజున భారత ప్రజలందరూ సంపూర్ణ స్వేచ్ఛ, సమానత్వం, లౌకిక తత్వం, న్యాయాన్ని పూర్తి స్థాయిలో ఒక హక్కుగా పొందడం జరిగిందని గుర్తు చేశారు. ఎందరో స్వాతంత్ర్య సమరయోధులలో దేశ భక్తి, త్యాగం, ప్రధానంగా ఉండేవి, వారు తమ స్వంత ప్రయోజనాల గురించి ఆలోచించకుండా అన్నీ రకాల సవాళ్లను ఎదుర్కొన్నారు. ప్రస్తుత సమాజంలో కూడా నిత్యం ఎదురవుతున్న అనేక సమస్యలకు ఎదురెళ్లి మానవత్వంతో నిత్యం సహాయ సహకారాలు అందిస్తున్న వారు అనేక మంది



ఉన్నారు. ఇదీ భారతీయ సంస్కృతి వారసత్వంలోని భాగం. దేశ ప్రజలందరూ అత్యున్నత విలువలతో రాజ్యంగా బద్ధంగా నడుచుకున్నప్పుడు, మన పెద్దల ఆశలు, ఆశయాలు నెరవేర్చిన వాళ్లమవుతామని, అసలైన వారసులుగా నిలుస్తామని బుడిగే శ్రీకాంత్ అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బుడిగే శ్రీకాంత్, తెలంగాణ ఉద్యమకారులు అన్నం ప్రవీణ్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వినయ్, శ్యామ్, అభిలాష్, ప్రధాన కార్యదర్శి బిజిగిరి శ్రీకాంత్, కార్యదర్శి అజయ్, మహిళ నాయకురాలు భాగ్య, స్వప్న, నాయకులు జావిద్, సూర్య, రాజ్ కుమార్, వెంకటేష్, ప్రశాంత్, శివ, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

## అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందజేస్తాం...

**- గ్రామసభలో అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్,లక్ష్మి కిరణ్..**

**- గునుకులపల్లేలో ప్రతిష్టాత్మకంగా 4పథకాలను ప్రారంభించిన అధికారులు...**

చిగురుమామిడి,జనవరి 26(తెలంగాణ పత్రిక):ఎవరు అధైర్యపడొద్దని,అర్హులైన వారందరికీ రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని అడిషనల్ కలెక్టర్ లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీ కిరణ్ లు తెలిపారు. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం గుణుకులపల్లె గ్రామంలో ఆదివారం తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం,ఇందిరమ్మ ఇళ్లు,నూతన రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమాన్ని హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డితో లాంఛనంగా ప్రారంభించారు. రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం,ఇందిరమ్మ ఇళ్లు, నూతన రేషన్ కార్డుల పంపిణీనీ గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిందని తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు,రేషన్ కార్డుల



జారీ నిరంతర ప్రక్రియ అని వారు స్పష్టం చేశారు. గునుకులపల్లి గ్రామాన్ని ప్రభుత్వం మోడల్ గ్రామంగా ఎంపిక చేయడం సంతోషించదగ్గ విషయమని అన్నారు. గ్రామంలో ఎలాంటి సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని వారు తెలిపారు. ఇంకా ఆయా గ్రామాల్లో పథకాలకు సంబంధించి దరఖాస్తు చేసుకోని వారు ఉంటే సంబంధిత కార్యాలయాల్లో అర్జీలు అందజేయాలని సూచించారు. తమ గ్రామాన్నిమోడల్ గ్రామంగా ఎంపిక చేసినందుకు మంత్రి పొన్న ప్రభాకర్ కు గ్రామస్తులు ధన్యవాదాలు తెలియజేశారు. ఒక్కో పథకంలో ఐదుగురు చొప్పున లబ్ధిదారులకుపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ మహేశ్వర్, హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి,మండల స్పెషల్ ఆఫీసర్ వేణుగోపాలరావు,తహసీల్దార్ ముద్దసాని రమేష్,ఎంపీడీఓ మధుసూదన్, మండల పంచాయతీ అధికారి బండ రాజశేఖర్ రెడ్డి, ఏపీఎం మట్టల సంపత్,మాజీ జెడ్పిటిసి గీకురు రవీందర్,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కూన బాలయ్య,చిట్యాల బాల్ రెడ్డి,కాటం సంపత్ రెడ్డి,మహమ్మద్ బాబు మియా, అందేమేకల పరుశురాములు, కూన మహేందర్,బోయిని వేణుగోపాల్, రెడ్డి యాదగిరి, మహమ్మద్ షాబుద్దీన్,అందే సురేష్,గట్టు ప్రశాంత్,కూన శ్రీకాంత్,గజ్జల రాములు,కాత తిరుపతి,అందె బాబు,మహమ్మద్ రసూల్, శ్రీమూర్తి రమేష్,ఎనగందుల లక్ష్మణ్,కానవేణి శివకుమార్, కత్తుల దేవేందర్ యాదవ్,గ్రామస్తులు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,నాయకులు,వివిధ శాఖల అధికారులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలకు 76వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు..

నిజామాబాద్ ( తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 26జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు,రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డిఈరోజు 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ భవన్ వద్ద మరియు గాంధీ చౌక్ వద్ద జిల్లా కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి అధ్యక్షతన జాతీయ జెండా ఆవిష్కరించడం జరిగింది. అదేవిధంగా నెహ్రూ పార్క్ వద్ద నూడ చైర్మన్ కేశ వేణు,రైల్వే స్టేషన్ వద్ద రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తహేర్ బిన్ హందాన్ జాతీయ జెండా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చిన తరువాత దేశాన్ని రాజరిక పాలనలో కాకుండా ప్రజలందరికి స్వేచ్ఛ స్వాతంత్రం సమానత్వపు హక్కులు కల్పిస్తూ ప్రజాస్వామ్యబద్ధంగా పాలన అందించాలని రాజ్యాంగాన్ని అమలులోకి తీసుకువచ్చి 76 సంవత్సరాలు గడుస్తున్న సందర్భంగా జిల్లా ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కానీ ప్రస్తుతం కేంద్రంలో పరిపాలించిన పాలకులు ఏ స్వాతంత్రం కొరకు స్వేచ్ఛ కొరకు అయితే రాజ్యాంగాన్ని అమలు చేశాము వాటన్నింటినీ కాలరాస్తూ వ్యవస్థలన్నింటినీ తుంగలో తొక్కుతూ ప్రజల యొక్క స్వాతంత్రాన్ని ప్రశ్నించే గొంతు నొకూతురని ఆయన అన్నారు. ఎంతో మంది మేధావులు రాజ్యాంగ విలువలు కాపాడితే ప్రస్తుతం ఆ విలువలను నాశనం చేస్తూ,ప్రజల స్వచను హరిస్తూ ,రాజ్యాంగాన్ని అవమానిస్తూ ఈ రోజు కేంద్రం లో పాలన కొనసాగుతుంది. కావున ప్రజలందరూ రాజ్యాంగ విలువలు కాపాడే విధంగా రాజ్యాంగ విలువలకు తూట్లు పోస్తున్న వారిని ఎక్కడికక్కడ ప్రశ్నించాల్సిన బాధ్యతా మా






ఉంది. మరొక్క జిల్లా ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శు భాకాంక్షలు మనలా మోహన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు,మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్పగంగారెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతారెడ్డి రాజారెడ్డి,పీసీసీ డెలిగేట్ శేఖర్ గౌడ్,జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విపుల్, జిల్లా ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు వేణు రాజ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రత్నాకర్,జిల్లా కాంగ్రెస్ సీనియర్ ఉపాధ్యక్షులు మీసాల సుధాకర్ రావు, జిల్లా సేవదల్ అధ్యక్షులు సంతోష్, జిల్లా ఎసి సెల్ అధ్యక్షులు లింగం,జిల్లా ఫిషర్మన్ అధ్యక్షులు శ్రీనివాస్,మాజీ డిప్యూటీ మేయర్ ఫయ్యూం,కార్పొరేటర్ కుదుస్, పిసిసి మాజీ కార్యదర్శి రాంభూపాల్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఇషా,మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ ,నగర ఎస్సీ అధ్యక్షులు వినయ్, నగర మైనారిటీ అధ్యక్షులు అబ్దుల్ ఎజాజ్,నగర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేవతి, కౌడపు శరత్,స్వామి గౌడ్,,మహిళా కాంగ్రెస్ నాయకులు విజయలక్ష్మి, సుజాత, మలైకా బేగం, అపర్ణ,పద్మ,లవంగ ప్రమోద్,సంగెం సాయిలు, సాయి కిరణ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన గ్యారెంటీలు అమలు చేయకపోతే ప్రజాగ్రహం తప్పదు..

**- భూమి లేని వ్యవసాయ కూలీలందరికీ ఆత్మీయ భరోసా ఇవ్వాలి...**

**- పట్టణ పేద ప్రజలు ఏం పాపం చేశారు..!? వారికి సైతం ఆత్మీయ భరోసా ఇవ్వాలి-ఎమ్మెల్యే రామారావు పాటిల్**

నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-జనవరి 26:- ఇచ్చిన గ్యారెంటీలు అమలు చేయకపోతే కాంగ్రెస్ సర్కార్ పై ప్రజాగ్రహం తప్పదని , అర్హులందరికీ పథకాలు అందించాలని ఎమ్మెల్యే రామారావు పటేల్ అన్నారు. ఆదివారం కుంటాల మండలంలోని విట్టాపూర్ గ్రామంలో రైతు భరోసా, నూతనరేషన్ కార్డులు, ఇందిరమ్మ, ఆత్మీయ భరోసా పథకాలను ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. కేవలం కొందరికి మాత్రమే ధ్రువీకరణ పత్రాలు ఇచ్చి చేతులు దులుపుకుంటే ఊరుకునేది లేదన్నారు. దశలవారీగా లబ్ధిదారులకు పథకాలు అందించకపోతే ఆందోళన పోరాటాలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. ఆత్మీయ భరోసాలో అవకతవకలు ఉన్నాయని భూమిలేని ప్రతి కూలికి ఆత్మీయ భరోసా ద్వారా ఆదుకోవాలని అన్నారు. బైంసా పట్టణంలో వ్యవసాయ కూలీలు ఉన్నారని, వారికి సైతం పథకం వర్తించేలా చూడాలన్నారు. ఉపాధి హామీకి, ఆత్మీయ భరోసాకు లింక్ పెట్టడం సరికాదన్నారు.



## ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన పోలీస్ స్టాల్ ప్రదర్శన



### - చూపరులను ఆకట్టుకున్న డాగ్స్ స్క్వాడ్ ప్రదర్శన.

తెలంగాణ పత్రిక జనవరి 26 జగిత్యాల జిల్లా ప్రతినిధిగణతంత్ర దినోత్సవ సందర్భంగా పోలీస్ పరేడ్ మైదానంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ లో పోలీస్ శాఖ వారిచే ఏర్పాటు చేయబడిన స్టాల్, డాగ్ స్క్వాడ్ ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ యొక్క స్టాల్ లో పోలీస్ వ్యవస్థ పనితీరు, శాంతిభద్రతల పరిరక్షణ కోసం ఉపయోగించే అధునాతన సాధనాలు, పోలీస్ శాఖ అవలంబిస్తున్న సాంకేతిక పరిజ్ఞానం, సైబర్ క్రైమ్, షీ టీమ్స్, ఫింగర్ ప్రింట్, కమ్యూనికేషన్, బాబ్ డిస్పోసల్ టీమ్, ఆయుధాల గ్యాలరీ, డాగ్ స్క్వాడ్ , మొదలగు వాటి పై సవివరంగా తెలియజేసేందుకు ఏర్పాటుచేసిన స్టాల్స్ ల ప్రదర్శన అందరిని ఆకర్షించింది.

## నూకపల్లి అర్బన్ కాలనీ లో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవం



జగిత్యాల పట్టణం, జనవరి 26, (తెలంగాణ పత్రిక): జగిత్యాల నూకపల్లి అర్బన్ కాలనీ లో అర్బన్ కమిటీ మెంబెర్స్ ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ముఖ్య అతిథిగా మల్యాల ఎస్సై నరేష్ పాల్గోని పతాక ఆవిష్కరణ చేసినారు. అర్బన్ కాలనీ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్బన్ కాలనీ ప్రజలు కలిసిమెలిసి ఉండాలని సూచించారు. కాలనిలలో ఎలాంటి అవాంఛనీయ కార్యక్రమాలు జరిగిన, ఇబ్బందులు తలెత్తిన వెంటనే తెలియజేయాలనీ కోరారు. ఈ కార్యక్రమం లో అర్బన్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

## ఎంఆర్పిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు....



మఠంపల్లి, జనవరి 26(తెలంగాణ పత్రిక)సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలంలో అల్లిపురం ఎం ఆర్ పి ఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో 76వ గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాను గ్రామ శాఖ అధ్యక్షులు కొత్తపల్లి గణేష్ ఆవిష్కరణ చేశారు. ఈకార్యక్రమంలో ఎం ఆర్ పి ఎస్ గ్రామ ఉపాధ్యక్షులు నరేందర్,పొట్టేపంగు అశోక్,అధికార ప్రతినిధి చిన్నపంగు రాము,వర్కింగ్ ప్రెసిడెంట్ నూకపంగు సుధాకర్, ప్రధాన కార్యదర్శి పాతకోటి వెంకటేశ్వర్లు, కార్యదర్శి చిన్నపంగు నాగయ్య, సహాయ కార్యదర్శి ఇరుగు వినోద్, సాంస్కృతిక కార్యదర్శి చిన్నపంగు లాజర్,ప్రచార కార్యదర్శి బుర్ర శాంతి కుమార్, కార్యవర్గ సభ్యులు కడెం కనకయ్య, కొత్తపల్లి ప్రశాంత్, అమరారపు నరేష్, ఇరుగు సన్నీ, బుర్ర రాంబాబు, మేదర చింటు మరియు గ్రామ పెద్దలు, అధికారులు,గౌరవ సలహాదారులు, యూత్ సభ్యులు, మహిళలు, పిల్లలు,అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసారు.

# ఇందిరమ్మ ప్రభుత్వం అంటేనే పేదల రైతుల యువకుల ఆడబిడ్డల ప్రభుత్వం

### - రాష్ట్ర గృహ నిర్మాణ రెవెన్యూ పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

ధర్మసాగర్ జనవరి 26 (తెలంగాణ పత్రిక): ఇందిరమ్మ ప్రభుత్వం అంటేనే పేదల రైతుల యువకుల ఆడబిడ్డల ప్రభుత్వం అని రాష్ట్ర గృహ నిర్మాణ రెవెన్యూ పౌర సంబంధాల శాఖమంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం క్యాతంపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ రైతు భరోసా ఆత్మీయ భరోసా ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డులు పంపిణీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర గృహ నిర్మాణ పౌర సంబంధాల రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య తో కలసి పాల్గొన్నారు. స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో రెండు పండుగలు ఒకేసారి వచ్చాయని ప్రజల కోర్కెలు నెరవేర్చదే ఇందిరమ్మ ప్రభుత్వం అని రాష్ట్ర వ్యాప్తంగా 606మండలలో 606గ్రామాలలో ఈ రోజు 4నాలుగు సంక్షేమ పథకాలను ప్రారంభించుకుంటున్నామని ఈ పథకాల ప్రారంభోత్సవ గ్రామాలలో పూర్తి స్థాయిలో అర్హులైన లబ్ధిదారులకు ఒకేసారి ఇవ్వాలని నిర్ణయించామని మిగిలిన గ్రామాలలో మార్చి 31లోగ అర్హులైన ప్రతీ ఒక్కరికి సంక్షేమ పథకాలను అందిస్తామని ప్రజల అభిప్రాయం మేరకే సంక్షేమ పథకాల అమలు జరుగుతుందని ఇందిరమ్మ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వం రైతుల ప్రభుత్వం యువకుల ప్రభుత్వం మహిళల ప్రభుత్వమని అన్నారు.రాష్ట్రంలో ఒకే ఏడాదిలో 25లక్షల మంది రైతులకు 21 వేల కోట్ల రుణ మాఫీ చేశామనీ వ్యవసాయం సాగు చేసే రైతులకు రైతు భరోసా ద్వారా 12వేల రూపాయలు భూమి లేని నిరుపేదలకు ఏడాదికి 12 వేల రూపాయలు అందిస్తున్నట్లు వెల్లడించారు. గత 10ఏళ్ల పాలనలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని కానీ ఇందిరమ్మ ప్రభుత్వంలో అర్హులైన ప్రతీ ఒక్కరికి రేషన్ కార్డులు మంజూరు చేస్తామని తెలిపారు.పేదవాడి కష్టం తెలుసుకొని దానికి అనుగుణంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ పథకాల అమలు అనేది ఒకసారి ఇచ్చి వదిలేసేది కాదని నిరంతరం కొనసాగే కార్యక్రమం అని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి రాష్ట్ర ఫైనాన్స్ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ రామకృష్ణ రావు హన్మకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి ఇతర అధికారులు ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





# సిద్దిపేటలో ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలు...

సిద్ధిపేట జిల్లా ప్రతినిధి, జనవరి 26 (తెలంగాణ పత్రిక): సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీ గ్రౌండ్ లో ఆదివారం నిర్వహించిన 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి ముఖ్య అతిథిగా హాజరై పోలీసు గౌరవ వందనం స్వీకరించిన అనంతరం జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై క్లుప్తంగా వివరించారు. అనంతరం కమిషనర్ ఆఫ్ పోలీస్ డాక్టర్ బి.అనురాధ, రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యతో కలిసి స్వాతంత్ర్య సమర యోధులైన గోవర్ధనగిరి వెంకటాచారి, రంగు లింగయ్య, గొట్టిముక్కుల లక్ష్మి, ఎస్ పద్మ, దేవునూరి కొమురయ్య, ఇమ్మడి రాంరెడ్డి, ఇమ్మడి లింగారెడ్డి, సిహెచ్ లచ్చవ్వ లను సన్మానించారు.



ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి, జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, జిల్లా



అధికారులు, పలు శాఖల ఉద్యోగులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఇచ్చిన హామీలు నెరవేరుస్తుంది..

నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 26 రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డిఈ రోజు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి బాల్కొండ మండలం జలాల్పూర్ గ్రామంలో లబ్ధిదారులకు రైతు భరోసా,ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా మంజూరు పత్రాలు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలలో ఉన్న పాలకులు ప్రజలకు రేషన్ కార్డులు డబుల్ బెడ్రూంలు ఇస్తామని ఇవ్వలేకపోవడం ద్వారా ప్రజలు ఎంతో ఇబ్బందులు పడ్డారని ,గతంలో రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రతి ఊరిలో ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరిగిందని, భూమి లేని వారికి ఇందిరమ్మ ప్లాట్లు ఇచ్చి ఇల్లు కట్టుకోవడానికి సహాయం అందించడం జరిగిందని, కానీ గడిచిన టిఆర్ఎస్ పాలనలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ కూడా ఇవ్వలేదు అని మానాల మోహన్ రెడ్డి అన్నారు. అదేవిధంగా రైతు భరోసా రైతుబంధు పేరుతో ఎక్కువగా డబ్బులు ఉన్న వారికే వస్తున్నాయని ఉపాధి హామీ కూలీలు చెప్పడంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉపాధి హామీ కూలీలకు కూడా రైతు భరోసా ఇస్తామని హామీ ఇవ్వడం జరిగిందని అందులో భాగంగానే ఈరోజు ఉపాధి హామీ కూలీలకు సంవత్సరానికి ?12,000 అందించడం జరుగుతుందని మానాల మోహన్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక లక్ష్యంతో ముందుకు వెళ్తున్నారు. అందులో భాగంగానే ఇందిరమ్మ ఇళ్లు పథకం లో భూమి ఉండి ఇల్లు లేని పేదవారికి ఇల్లు కట్టుకోవడానికి 5 లక్షల రూపాయలు అందించడం జరుగుతుంది.ప్రభుత్వానికి చిత్త శుద్ధి ఉన్నప్పుడే ప్రజలకు ఇచిన హామీలు నెరవేర్చడం జరుగుతుందని అందుకే కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రేషన్ కార్డులు ఇవ్వడానికి సిద్ధంగా ఉంది అని మానాల మోహన్ రెడ్డి అన్నారు. అంతే కాకుండా ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాల మేరకు



ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం అందించడం జరిగిందని, గతంలో ఉన్న పాలకులు ఆరు నెలలకు ఒకసారి బస్సు చార్జీలను పెంచడం ద్వారా ఎక్కడికి వెళ్లాలన్నా తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్న మహిళల కొరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఉచిత బస్సు సౌకర్యం అందించడం జరిగిందని, అదేవిధంగా 500 రూపాయలకే వంటగ్యాస్ సిలిండర్ అందించడం జరుగుతుందని గ్రామాలలో అక్కడక్కడ కొంతమందికి 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ రావడంలేదని అలా రానివారు ఈ కేవైసీ చేయించుకోవాలని గ్రామంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఎవరికైతే 500 రూపాయలకు సిలిండర్ రావడం లేదు వారి వద్దకు వెళ్లి ఈ కేవైసీ చేయించే బాధ్యత మనందరి పైన ఉంది అని మానాల మోహన్ రెడ్డి సూచించారు. అదేవిధంగా గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం రెండు సంవత్సరాలుగా పెండింగ్లో పెట్టిన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను రేవంత్ రెడ్డి మంజూరు చేయడం జరుగుతుందని, అదేవిధంగా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించడం జరుగుతుంది అని , రెండు లక్షల లోపు ఉన్నవారికి రైతు రుణమాఫీ చేయడం జరిగిందని ఎవరికన్నా రుణమాఫీ కాకుంటే కేవలం సాంకేతిక లోపాల వల్లే జరిగిందని దానిని కూడా పరిష్కరించడం జరుగుతుంది అని మానాల మోహన్ రెడ్డి తెలిపారు. ప్రజలు పాలకులను నిజాయితీగా ఎన్నుకున్నప్పుడే డబ్బులకు లొంగి ఓట్లు వేయనప్పుడే నిజమైన వ్యక్తిని చూసి ఓట్లు వేసినప్పుడే అభివృద్ధి జరుగుతుంది అని డబ్బులు పంచే నాయకుడు మళ్ళీ డబ్బులు తిరిగి సంపాదించే ఆలోచన ఉంటుంది కానీ ప్రజలకు అభివృద్ధి అందించి ఆలోచన ఉండదు కాబట్టి రాబోయే సర్పంచ్ ఎన్నికలలో గ్రామాన్ని అభివృద్ధి చేసే వ్యక్తిని చూసి ఎన్నుకోవాలని గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బాల్కొండ మండల అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు నాగేంద్ర, జిల్లా ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు వేణు రాజు, వేల్పూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ కిషన్ గౌడ్, ఇమ్రాన్, మోహన్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ చిట్యాల శ్రీనివాస్, బాల్కొండ మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు జావిద్, బాల్కొండ మండల బీసీ సెల్ అధ్యక్షులు గంగమల్లు, ప్రవీణ్ గౌడ్, సంజీవరెడ్డి, దేవేందర్, రంజిత్, యూనిస్, అన్వర్, రియాజ్, వాబ్,మదర్, గంగాధర్, నగేష్, బద్రి, సొంతోష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# సుందరగిరి శివారులో రెండు కార్లు ఢీ

- ఆరుగురికి త్రుటిలో తప్పిన పెను ప్రమాదం...
- నుజ్జునుజైన కార్లు,ఊపిరి పీల్చుకున్న ప్రయాణికులు..
- ఘటన స్థలాన్ని పరిశీలించిన మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి.

చిగురుమామిడి,జనవరి26 (తెలంగాణ పత్రిక):కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామ శివారులోని శ్రీ పామండ పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయ సమీపంలోని ప్రధాన రహదారిపై రెండు కార్లు ఆదివారం మధ్యాహ్నం ఢీ కొన్నాయి.హుస్నాబాద్ నుండి కరీంనగర్ కు వస్తున్న కరీంనగర్ కు చెందిన కటకం శ్రీనివాస్ అనే వ్యక్తి కుటుంబ సభ్యులతో పాటు ఒక బాబుతో కలిసి కారులో కరీంనగర్ కు వస్తుండగా రోడ్డు పక్కన గోగు పువ్వు తెంపుకునేందుకు వెళ్లి తిరిగి కారుతో రోడ్ ఎక్కుతుండగా హుస్నాబాద్ నుండి కరీంనగర్ వైపు వస్తున్న కరీంనగర్ లోని జ్యోతి నగర్ కు చెందిన మాచర్ల కుమార్ అనే వ్యక్తి కారు రెండు ఒకదానికొకటి ఢీకొట్టాయి.ఈ సంఘటనలో రెండు కార్లు చాలావరకు డ్యామేజ్ అయ్యాయి. అందులో ప్రయాణిస్తున్న ప్రయాణికులకు ప్రాణాపాయం తప్పడంతో



అందరూ ఊపిరి పీల్చుకున్నారు.ప్రమాదం జరిగిన సమాచారం తెలుసుకున్న హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి అక్కడికి వెళ్లి ఘటన స్థలాన్ని పరిశీలించి ధైర్యం చెప్పారు.

## ధర్మసాగర్ లో ఘనంగా 76వ గణతంత్ర వేడుకలు



ధర్మసాగర్ జనవరి 26 తెలంగాణ పత్రిక: ఆదివారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా స్థానిక పోలీస్ స్టేషన్లో సిఐ ఏ ప్రవీణ్ కుమార్ రెవెన్యూ కార్యాలయంలో తహసిల్దార్ జి సదానందం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో అనిల్ కుమార్ పీహెచ్సి లో డాక్టర్ గోపీనాథ్ పిఎసిఎస్ కార్యాలయంలో గుండ్రెడ్డి రాజేశ్వర్ రెడ్డి జాతీయ పతాకం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల ప్రజలకు 76వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు మీడియా ముఖంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో వివిధ డిపార్ట్మెంట్ లకు సంబంధించిన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు...

నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 26: 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని నిజామాబాద్ నగరంలోని స్నేహ సొసైటీ ఫర్ రూరల్ ఆధ్వర్యంలో నిర్వహించబడు తున్న వివిధ ప్రాజెక్టులలో జాతీయ పతాకాన్ని ఎగురవేసి గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా వీక్లీ బజార్లో గల హెచ్. ఐ. వి ఎయిడ్స్ నివారణ కార్యక్రమ కార్యాలయంలో జాతీయ పథకాన్ని ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో టిఐ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎస్ సిద్దయ్య, ప్రాజెక్ట్ మేనేజర్ బాలరాజు సిబ్బంది పాల్గొన్నారు ఈ సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన మహిళ సెక్స్ వర్కర్స్ కు బహుమతులు అందజేశారు. అనంతరం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ప్రాంగణంలో గల సఖి కేంద్రంలో జాతీయ పతాకాన్ని ఎగరవేయడం జరిగింది స్నేహ సొసైటీ ముఖ్య కార్య నిర్వహణ అధికారి ఎస్ సిద్దయ్య, సఖి కేంద్రం సెంటర్ ఆడి-మినిస్టర్ భానుప్రియ, సఖి కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు. గౌతమ్ నగర్ లోని అందుల ప్రత్యేక పాఠశాలలో జాతీయ పతాకాన్ని ఎగరవేశారు ఈ కార్యక్రమంలో స్నేహ సొసైటీ కార్యదర్శి అంద-విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేసి మిఠాయిలు పంచారు. అనంతరం గిర్రాజ్ కాలేజీ ఎదురుగా ఉన్న జిల్లా అందుల



వనరుల కేంద్రంలో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు ఈ కార్యక్రమంలో అంద విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు. మారుతి నగర్ లో గల మానసిక వికలాంగుల పాఠశాలలో జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆటల పోటీల్లో గెలుపొందిన మానసిక వికలాంగులకు బహుమతులు ప్రధానం చేశారు. స్నేహ సొసైటీ క్యాలెండర్2025 నీ స్నేహ సొసైటీ అధ్యక్షుడు డాక్టర్ మహిపాల్, కార్యదర్శి ఎస్ సిద్దయ్య కార్యవర్గ



సభ్యులు ఎస్ దయానంద్, టి సుధాకర్, బి.వి రమణారెడ్డి ప్రిన్సిపల్ ఎస్ జ్యోతి, వైస్ ప్రిన్సిపాల్ రాజేశ్వరి లోకల్ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ బాబా గౌడ్, వైస్ చైర్మన్ జగదంబరం రావు మరియు జీవన్ రావు ఆర్కె డెక్ట్ ప్రకాష్ రావు కృష్ణారావు విడుదల చేశారు. అనంతరం దివ్యాంగ విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను మరియు యోగాను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో స్నేహ సొసైటీ అందుల పాఠశాల విద్యార్థిని విద్యార్థులు సిబ్బంది మరియు మానసిక పాఠశాల విద్యార్థిని విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

## బి.కె.పల్లి లో45 అడుగుల త్రివర్ణ పతాకం..



(తెలంగాణ పత్రిక)నెల్లికుదురు జనవరి 26: మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం బ్రాహ్మణ కొత్తపెల్లి యుపిఎస్ 45 మంది బాలబాలికలు గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని 3 రోజులు శ్రమించి 45 అడుగుల జాతీయ జెండాను తయారు చేశారు. ఆదివారం గ్రామంలో వీధివీధిన త్రివర్ణ పతాకాన్ని ప్రదర్శించారు. అనంతరం పాఠశాలలో పలు సాంస్కృతిక కార్యక్రమాలలో బాల బాలికల ప్రదర్శనలు అలరించాయి. జిమ్నాస్టిక్స్ కు విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా హెచ్ఎం ఎం వెంకటేష్ బాలబాలికల నైపుణ్యాన్ని ప్రతిభను అభినందించారు. దాతలు జెల్ల సోమయ్య,తాళ్ల సతీష్,మాదగాని సుమన్, టీచర్స్ సాయి ప్రసాద్,అశోక్ కుమార్,యాకయ్య, అనిల్ కుమార్,సంపత్ కుమార్,పాఠశాల కమిటీ సభ్యులు, పేరెంట్స్ పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామ,పట్టణలలో ఘనంగా 76వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు

పెబ్బేరు వనపర్తి జిల్లా జనవరి26 ( తెలంగాణ పత్రిక) స్థానిక మున్సిపల్ కేంద్రంతో పాటు పెబ్బేరు మండలంలోని అయా గ్రామాలలో 76వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. పెబ్బేరు పట్టణ కేంద్రంలోని పోలీస్‌స్టేషన్ దగ్గర ఎస్ఐ హరి ప్రసాద్ రెడ్డి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడిఓ రవీందర్,తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ లక్ష్మీ ,ప్రెస్ క్లబ్ కార్యాలయం దగ్గర ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గొడుగు బాలవర్ధన్,వ్యవసాయాధికారి కార్యాలయంలో వ్యవసాయ అధికారి,ఎంఈవో జయరాములు,సింగిల్ విండో కార్యాలయంలో చైర్మన్ కోదండరాంరెడ్డి,మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ ఎద్దుల కరుణ శ్రీ, రంగాపురం పంచాయతీ కార్యాలయం దగ్గర పంచాయతీ కార్యదర్శి ప్రదీప్ కుమార్ త్రివర్ణ పతాకాన్ని అవిష్కరించారు. కార్యక్రమంలో ఆయా పార్టీల ప్రజాప్రతినిధులు,అధికారులు నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు...రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం అమలులోకి వచ్చి పేద బడుగు బలహీన వర్గాలకు హక్కులు కల్పించిందన్నారు. మహిళలకు సమాన అవకాశాలు వచ్చాయన్నారు.ప్రస్తుత సమాజంలో యువత స్వాతంత్ర ఫలితాలను సద్వినియోగం చేసుకోవాలని మంచి మార్గంలో పయనించాలని హితవు పలికారు.అనంతరం జాతీయ జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, అధికారులు,ప్రజా ప్రతినిధులు,ఉపాధ్యాయులు, ఆశా



కార్యకర్తలు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## రావులపెంట వాసికి ఇంటింటా ఇన్నోవేషన్ అవార్డు

తెలంగాణ పత్రిక,వేములపల్లి జనవరి 26:మండలంలోని రావులపెంట గ్రామానికి చెందిన కోట నవీన్ 2025 సంవత్సరానికి టి జీఐసీ అందించిన ఇంటింటా ఇన్నోవేషన్ అవార్డు పొందాడు. ఈ సందర్భంగా ఆదివారం గ్రామస్తులు అభినందించి సన్మానించారు. తెలంగాణ ప్రభుత్వం టిజిఐసి ఆధ్వర్యంలో తెలంగాణ



ఆవిష్కరణలను ప్రోత్సహిస్తూ ఇస్తున్న అవార్డు గ్రామానికి చెందిన వ్యక్తికి రావడం సంతోషమన్నారు. ఐదు లక్షల రూపాయల ఖర్చు గల డ్రోన్ స్ప్రేయర్ కు బదులుగా 50 వేల రూపాయలతో వ్యవసాయ డ్రోన్స్ స్ప్రేయర్ ను ఆవిష్కరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రామ్ రెడ్డి ,గ్రామస్తులు దొంతి రెడ్డి వెంకటరెడ్డి, శ్రీరామ్ రెడ్డి, సతీష్ రెడ్డి, ఎంఈఓ లక్ష్మణ్ నాయక్, తరి సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పదవతరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**- పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఓ అపూర్వ కలయిక**

**- స్పష్టం చేసిన పూర్వ విద్యార్థులు**

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 26, (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం పాములపర్తి గ్రామంలో విద్యనభ్యసించిన 2000-01 సంవత్సరం పదవ తరగతి బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఇప్పలగూడెంలోని ఓ గెస్ట్ హౌస్ లో ఆదివారం అందునా గణతంత్ర దినోత్సవం నాడు ఆనందోత్సాహాల మధ్య జరిగింది. పదవ తరగతి పూర్తి చేసుకుని 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సిల్వర్ జూబ్లీ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం అపూర్వ కలయికలా అందరూ అసూయ పడేలా జరుపుకున్నారు. ఒకటో తరగతి నుండి పదవ తరగతి వరకు చదువుకున్న రోజులు, ఉల్లాసంగా ఉత్సాహంగా ఆనందంగా ఆడి పాడి అలసి సొలసిన చిన్ననాటి చిలిపి చేష్టల బాల్య జీవిత గత జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ కొన్ని గంటల పాటు ఆ పాత మధుర జ్ఞాపకాల స్మృతులను గుర్తుకు తెచ్చుకుని ఆనంద డోలికల్లో తేలియాడారు. ముఖ్యంగా ఆనాటి ఉపాధ్యాయులు, వారి బోధనా శైలిని గుర్తుకు తెచ్చుకుని కృతజ్ఞతలు తెలుపుకున్నారు. పదవతరగతి వరకు చదువుకున్న అప్పటి స్నేహితులు వారు చేసిన అల్లరి పనులు,




చదువుల్లో, ఆటపాటల్లో పోటీ పడి చదివిన, ఆడి పాడిన రోజులను గుర్తు చేసుకుని సంతోషంతో కేరింతలు కొట్టారు. 25 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థినీ విద్యార్థులు స్నేహితులు అందరూ ఒకేచోట కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. తమకు నచ్చిన హావభావాలతో గ్రూపు ఫోటోలకు ఫోజులిచ్చి అందరూ కలిసి ఫోటోలు, వీడియోలు తీసుకున్నారు. అనంతరం అందరూ కలిసి ఏర్పాటు చేసుకున్న రుచికరమైన భోజనాలు చేసి కొంతసేపు అలా స్నేహితులతో కలిసి ముచ్చట్లు చెప్పుకుంటూ సేదతీరారు. ఈ కార్యక్రమంలో సభ్యులైన సీనియర్ పాత్రికేయులు, జర్నలిస్టు నాయకులు రమేష్ దాచారం, పాత్రికేయులు పొట్ట అశోక్ కుమార్, ఇప్పలగూడెం మాజీ సర్పంచ్ భర్త చాడ సుధాకర్ రెడ్డి, తాడూరి వెంకటేష్, తాడూరి దుర్గా ప్రసాద్, గొల్లపల్లి సంతోష్ కుమార్, సిలివేరి స్వామి, మంగి స్వామి, శ్రీనివాస్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, చంద్రారెడ్డి, బంగారు రెడ్డి, పరమేశ్వర రెడ్డి, నర్సింలు, శ్రీనివాస్, బాబు, సాధుల్లా, భాస్కర్, బైండ్ల రమేష్, పూర్వ విద్యార్థినిలు సంతోషి, రజిని, రాధిక, రేఖ, స్వప్న, రేణుక, యాదమ్మ, కనకరాణి, రాజేశ్వరి, లలిత, కనకజ్యోతి, కళావతి, లావణ్య, పూలమ్మ, కనకలత, స్వరూపరాణి, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

## హుస్సేన్ సాగర్ లో అగ్నిప్రమాదం

హైదరాబాదులోని హుస్సేన్ సాగర్ లో అగ్నిప్రమాదం సంభవించింది. బాణసంచా పేలడంతో రెండు పడవల్లో మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో ముగ్గురికి గాయాలయ్యాయి. నలుగురు సురక్షితంగా బయటపడ్డారు. ఇవాళ రిపబ్లిక్ డే సందర్భంగా భారత మాతకు మహా హారతి పేరిట హుస్సేన్ సాగర్ లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో పాటు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, ఇతర ప్రముఖులు కూడా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా... హుస్సేన్ సాగర్ మధ్యలో నీటి మీద బాణసంచాతో ఓ ప్రదర్శన నిర్వహించాలని భావించారు. రెండు బోట్లలో పెద్ద ఎత్తున బాణసంచా ఉంచి హుస్సేన్ సాగర్ మధ్యకు తరలించారు. అయితే, బాణసంచా కాల్చే సమయంలో అగ్నిప్రమాదం జరిగింది. రెండు పడవలు మంటల్లో చిక్కుకున్నాయి. ఆ సమయంలో పడవల్లో ఏడుగురు ఉన్నారు. రెండు పడవల్లో ఒక బోటు పూర్తిగా దగ్ధమైనట్టు తెలుస్తోంది.

## హబ్సిగూడ డివిజన్లోని పలు కాలనీల గణతంత్ర దినోత్సవంలో పాల్గొన్న ఆకారపు అరుణ్ పటేల్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 26 ( తెలంగాణ పత్రిక)76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా హబ్సిగూడ డివిజన్ లోని పలు కాలనీలో జాతీయ పతాక ఆవిష్కరణ కు ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉప్పల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ ఆదివారం హబ్సిగూడ డివిజన్ లో వెంకట్ రెడ్డి నగర్ లో సురేష్, నవరన్ గూడా లో పాషా, రామ్ రెడ్డి నగర్ లో నాగచారి బృందం పిలుపుమేరకు జెండా ఆవిష్కరణ వేడుకల్లో ముఖ్య అతిథిగా ఆకారపు అరుణ్ పటేల్ హాజరయ్యారు. అదేవిధంగా ఆకారపు అరుణ్ పటేల్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ గణతంత్ర



దినోత్సవ శుభాకాంక్షలు. గణతంత్ర దినోత్సవం కేవలం వేడుకలకు మాత్రమే కాదు మన రాజ్యాంగంలో పొందుపరిచిన విలువలను గుర్తుచేస్తుంది. ఈ రోజున భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజు. ప్రతి పౌరుడికి ప్రాథమిక హక్కులతో సాధికారత కల్పిస్తుంది. ఇది మనమందరం గర్వించాల్సిన, గౌరవించవలసిన రోజు అదేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం 6 గ్యారంటీలు ప్రతి ఒక్క నిరుపేదలకి ప్రతి గ్రామంలో అందిస్తామని చెప్పడం జరిగింది దానికి ముందుండి మా కార్యకర్తలు పని చేయాలి అని చెప్పడం జెరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళ నాయకులు కాలనీవాసులు పాల్గొన్నారు.

## శంభు దేవాలయంలో మాజీ మంత్రి హరీష్ రావు ప్రత్యేక పూజలు



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 26, (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం లోని కొండపాక మండలం దుద్దెడ గ్రామంలోని శ్రీ స్వయం భూ శంభు దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవల్లో ఆదివారం మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు, ఎమ్మెల్సీ వంటేరు యాదవరెడ్డి, ఎఫ్ డి సి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డిలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఉత్సవాల నిర్వాహకులు మాజీ ఎమ్మెల్యే ను ఘనంగా సన్మానించారు. వారి వెంట పలువురు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# రేవంత్ పాలనలో ఇంటింటా సంక్షేమ సంబరం..

# కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీ అమల్లోకి..

## ప్రజా పాలనతో తెలంగాణలో సంక్షేమ యుగం...కోనాపూర్ బక్కప్ప

(తెలంగాణ పత్రిక ప్రతినిధి సదాశివపేట జనవరి 26):ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో తెలంగాణలో ప్రతి ఇంటా సంక్షేమ సంబరం జరుపుకుంటున్నారని జిల్లా కాంగ్రెస్ నాయకులు కోనాపూర్ బక్కప్ప అన్నారు. ఆయన మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా అమలు చేస్తున్న నాలుగు సంక్షేమ పథకాలను పురస్కరించుకొని కోనాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో లబ్ధిదారుల గురించి మాట్లాడుతూ తెలంగాణలో ప్రతి ఇంటికి సంక్షేమం ప్రతి గడప ముందు అభివృద్ధి జరుగుతుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీకి కట్టుబడి ఇప్పటికే పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఆదివారం నుంచి మరొక నాలుగు పథకాలకు శ్రీకారం చుట్టడం సంతోషంగా ఉందన్నారు. రైతుకు పంట పెట్టుబడి సహాయం కింద రైతు భరోసా, భూమిలేని నిరుపేదలకు ఏటా రెండు విడతలుగా 12 వేల రూపాయలు అందించేలా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా



రూ,ఐదు లక్షల ఆర్థిక సహాయం, నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని తెలిపారు,సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియ అర్హులైన ప్రతి ఒక్కరికి ఆరు గ్యారెంటీలను అందిస్తామని స్పష్టం చేశారు,తెలంగాణ ప్రజలకు లబ్ధి చేకూర్చేలా నాలుగు కొత్త సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి మరియు తెలంగాణ ప్రజల పక్షాన ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు సుధాకర్ సర్ స్థానిక ప్రజా ప్రతినిధులు,లబ్ధిదారులు,ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.....

# టిడిపి ఇంచార్జి మానుక ప్రవీణ్

# ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

కోరుట్ల (తెలంగాణ పత్రిక )జనవరి 26.తెలుగుదేశం పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జ్ మానుక ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో పట్టణంలోని పార్టీ కార్యాలయంలో 76,వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయంలో మానుక ప్రవీణ్ కుమార్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా మానుక ప్రవీణ్ కుమార్ మాట్లడుతూ నియోజకవర్గ ప్రజలు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశ ఐక్యతకు, సార్వభౌమత్వానికి, నిస్వార్థ సేవకు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాటు పడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు చలిగంటి నర్సింగం, బాలే మారుతి, అంకం రాజ గంగారాం, ఎనుగందుల శ్రీనివాస్, వెంకటేష్, గజ్జల్లి రాజగణేష్, పాతర్ల విజయ్ కుమార్, కటకం మహాదేవ్, తెలుగు యువత నాయకులు ఎండి నదీమ్, సిద్ధార్థ, అర్జున్, రమేష్, వినయ్, లింబాద్రి,



ఏం.ఉదయ్, ఎండి సఫాన్, ఏ.మహేష్, అలీమ్ తెలుగు మహిళా నాయకురాలు మల్లేశ్వరి, జ్యోతి, లచ్చేవార్ రాణి, కళ్యాణి, అంజలి, పద్మ, శాంతా, విజయ, సోనీ తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల ఆశయాలను సాధిద్దాం:

# సామాజిక కార్యకర్త కొత్తపల్లి సైదులు



తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ జనవరి 26:ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగం భారత రాజ్యాంగం అని, రాజ్యాంగ రచనలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కృషి ఎంతో ఉందని, భారత రాజ్యాంగాన్ని మనకు మనం సమర్పించుకొని, దానిని ఆదర్శంగా చేసుకొని పరిపాలన చేసుకోవడానికి ముందుకు వెల్లిన రోజే ఈ యొక్క గణతంత్ర దినోత్సవం అని సామాజిక కార్యకర్త ,వేద న్యూస్ నియోజకవర్గ ఇన్చార్జ్ కొత్తపల్లి సైదులు అన్నారు. ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ ని కలిసి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఎందరో మహనీయుల త్యాగాల ఫలితం గా స్వేచ్ఛ వాయువులు మన భారతావని పీల్చుకుంటుందని, వారి ఆశయాలకు అనుగుణంగా మనందరం నడుచుకోవాలని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. వారితో పాటు ఈ కార్యక్రమంలో కొత్తపల్లి అఖిల్ సాయి కూడా ఉన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వ నూతన పథకాల పంపిణీ

# కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్



జనవరి 26 (తెలంగాణ పత్రిక) జగిత్యాల రూరల్ : రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా ,కొత్త రేషన్ కార్డులు ,ఇందిరమ్మ ఇల్లు వంటి పథకాలకు అర్హత పొందిన లబ్ధిదారులకు మంజూరు పత్రాలను జిల్లా కలెక్టర్ అందజేశారు. జిల్లాలో చివరి లబ్ధిదారుడి వరకు పథకాలను అమలు చేస్తామని తెలిపారు.అలాగే ఇందిరమ్మ ఇల్లు, కొత్త రేషన్ కార్డులు నిరంతర ప్రక్రియని అని అన్నారు.మండల కేంద్రంలో గాని జిల్లా కేంద్రంలో గాని ప్రజాపాలన సేవ విభాగంలో దరఖాస్తు చేసుకోవచ్చని తెలియజేశారు.రాష్ట్ర ప్రభుత్వం అర్హుల ప్రక్రియ మార్చి వరకు తీసుకుంటుందని. కావున లబ్ధిదారులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు.ఈ కార్యక్రమంలో, ఆర్డీవో జీవకర్ రెడ్డి, డిపిఓ , మధన్ మోహన్, ఎమ్మార్వో, ఎంపీడీవో, మండల ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

పోతంగల్ తెలంగాణ పత్రిక జనవరి 26 :పోతంగాల్ మండలంలోని జల్లాపల్లి ఫారం, జల్లాపల్లి అభాది పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడు కలు పాఠశాల ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సామాజిక సేవా కార్యకర్త మండల మాజీ కోప్షన్ మెంబర్ డాక్టర్ ఎంఏ. హకీమ్ హాజరై పాఠశాల విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడారు. పాఠశాల సమిష్టి బాధ్యత అందరి బాధ్యత అని వేడుకల్లో అన్నారు అన్ని రంగాల్లో జల్లా పల్లి ఫారం విద్యార్థుల పాఠశాలలో చదివిన విద్యార్థులు వివిధ ప్రభుత్వ ఉద్యోగాల్లో స్థిరపడ్డారని పేర్కొన్నారు. జల్లాఫలి ఫారం పాఠశాలలో చదివిన ఆణిముత్యాలు ఐపీఎస్ ఆఫీసర్ లుగా సైంటిస్టులుగా ఇంజనీరింగ్ ఉద్యోగాలు సాధించినరాన్నారు. విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నతమైన ఉ ద్యోగాలు సంపాదించాలంటే గురువులపై తల్లిదండ్రుల పైన్నే ఆధారపడి ఉందన్నారు అనంతరం ఆయన చేతుల మీదుగా విద్యార్థులకు బహుమ తులను ప్రధానం చేశారు .ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపా ధ్యాయులు శ్రీరామ్, గ్రామ నాయకులు జయరాం యశ్వంత్ రాములు



అబ్దుల్లా షేర్ సజ్జద్ దేవీ సింగ్ పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీస్ కార్యాలయంలో

# రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

## జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా:ఎస్పీ శరత్ చంద్ర పవార్ ( ఐపీఎస్)

తెలంగాణ పత్రిక,నల్లగొండ జనవరి 26:గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పోలీస్ కార్యాలయం నందు జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ జాతీయ జెండాను ఆవిష్కరించి, సిబ్బందితో కలిసి జాతీయ గీతాలాపన చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సిబ్బందికి, జిల్లా ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేశారు.దేశానికి రాజ్యాంగం అవసరమని భావించిన నాటి దార్శినికులు, మేధావులు రాజ్యాంగ పరిషత్ ఏర్పాటు చేసి రాజ్యాంగ ముసాయిదా కమిటీ చైర్మెన్గా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ను ఎన్నుకున్నారని చెప్పారు.రాజ్యాంగం 1950 జనవరి 26న అమల్లోకి రావడంతో జనవరి 26న నాటి నుండి గణతంత్ర దినోత్సవంగా ఎంతో ఘనంగా జరుపుకుంటున్నామని తెలిపారు.అందరి సమిష్టి కృషితో జిల్లాను గంజాయి మారక ద్రవ్యాలు నిర్మూలించి,అన్ని రంగాల్లో అభివృద్ధిలో తీసుకు వెళ్తామన్నారు.అనంతరం జిల్లా స్థాయిలో 68 మంది ఉత్తమ పోలీసులకు ప్రశంస పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో యస్. బి డి.ఎస్పి రమేష్,నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి, ఏ.ఆర్ డీఎస్పీ శ్రీనివాసులు, డిసియర్బి డీఎస్పీ సైదా, డిటీసీ డీఎస్పీ విఠల్ రెడ్డి,ఏ.ఓ శ్రీనివాస్,సిఐలు రాఘవరావు,రాజశేఖర్ రెడ్డి, శివ శంకర్,శ్రీను



నాయక్, మహాలక్ష్మయ్య, ఆర్.ఐలు సంతోష్,శ్రీనివాస్, సూరప్పా నాయుడు,పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు జయరాజు, సోమయ్య ,ఐటీ, డిసి ఆర్బి, ఎస్బి, విభాగాల అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# ఉమ్మడి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

## ముఖ్య అతిథిగా హాజరైన వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



చందుర్తి మండలం. తెలంగాణ పత్రిక. జనవరి 26:చందుర్తి మండల కేంద్రంలో ఉమ్మడి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు . అనంతరం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు లింగాల లింగయ్య జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరయ్యారు. అనంతరం ప్రెస్ క్లబ్ సభ్యులను ఆత్మీయంగా పలకరించి వారికి ఘనతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్బంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు లింగయ్య మాట్లాడుతూ, భారత రాజ్యాంగంలోని విలువలు హక్కుల కోసం పాటుపడాలన్నారు. జాతీయ పోరాటానికి స్ఫూర్తి ని చ్చిన సత్యం, అహింస, శాంతి, సంఘీభావం, సార్వత్రిక సౌభ్రాతృత్వం గొప్ప ఆదర్శాలకు తిరిగి అంకితం చేసే రోజుగా గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు,గ్రామస్తులు, నాయకులు, కుల సంఘాల నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ సేవల గ్రహితకు ఘన సన్మానం.

# ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో....



కోటగిరి (తెలంగాణ పత్రిక) జనవరి 26. కోటగిరి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఉత్తమ సేవలు అందించిన కొత్తపల్లి గోపాలమిత్ర గాయక్వాడ్ రాముకు ప్రశంస పత్రాన్ని ఇస్తూ మెమొంటోను అందజేసి రాములక్ష్మి దంపతులకు ఘనంగా సన్మానించారు. ఇంటిగ్రేటెడ్ డెవల ప్మెంట్ సభ్యులు మాట్లాడుతూ... ఆయన సేవలను మరువలేనివి అని గుర్తు చేశారు. గత 18 సంవత్సరాల నుండి పశువులకు వైద్యం అందిస్తూ పాడి పశువులకు సకాలంలో సేవలు అందిస్తున్నందుకుగాను ఆయనకు సన్మానించడం జరిగిందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం సందర్భంగా రాములక్ష్మి దంపతులు మాట్లాడుతూ.... ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సొసైటీ కమిటీ సభ్యులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ 76వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాభివృద్ధి అధికారి శ్రీనివాసరావు పాఠశాల ఉపాధ్యాయ బృందం ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు తాటి వీరేశం పోల విఠల్ రావు గుప్తా బర్ల సత్యనారాయణ గంగాధర్ గౌడ్ బర్ల రవికుమార్ ప్రభాకర్ శర్మ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో

# ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలు



వెంకటాపురం (తెలంగాణ పత్రిక) జనవరి.26:76వ భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద బీఆర్ఎస్ పార్టీ దిమ్మ దగ్గర బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గంప రాంబాబు చేతుల మీదుగా జాతీయ పతావిష్కరణ చేశారు.

బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గొడవర్తి నరసింహమూర్తి మాట్లాడుతూ ఎందరో మహానుభావులు స్వతంత్ర సమరయోధులు జాతిపిత మహాత్మా గాంధీ, నెహ్రూ, సుభాష్ చంద్రబోస్, రాజా రామ్మోహన్ రాయ్, ఈశ్వరచంద్ర విద్యాసాగర్ రావు, సీతారంజన్ దాస్, సురేంద్రనాథ్ బెనర్జీ, ఇలా ఎంతోమంది మహానుభావుల త్యాగఫలమే ఈరోజు మనం అనుభవి స్తున్నామని 1947వ సంవత్సరం భారతదేశనికి స్వతంత్రం వచ్చింది కానీ అధికారికంగా 1950 జనవరి 26వ తారీకు నాడు రాజ్యాంగపరంగా రాజ్యాధికారం వచ్చిన రోజు కనుక ప్రతి సంవత్సరం రిపబ్లిక్ డే జరుపుకుంటున్నాం అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వేల్పురి లక్ష్మీనారాయణ , ముదుంబా శ్రీనివాస్, , బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి డర్రా దామోదర్, ఉపాధ్యక్షులు జాగర శివాజీ యాదవ్, శాంతమూర్తి యాదవ్, యూత్ అధ్యక్షులు నాని, వేల్పూరి రవి, తుమ్మ రామకృష్ణ, మహిళా అధ్యక్షురాలు పెనుమత్స మాధురి, మాజీ అధ్యక్షురాలు జానకమ్మ, మాజీ సర్పంచ్ నారాయణమ్మ, కొప్పుల మల్లయ్య, కొప్పుల వినోద్, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

# నాయి బ్రాహ్మణ సేవా సంఘంలో

# 76వ గణతంత్ర్య దినోత్సవ వేడుకలు

## -ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర కార్యదర్శి ఆలగడప గిరిధర్

తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ జనవరి 26:మిర్యాలగూడ పట్టణము సుందర్ నగర్ లో గల నాయి బ్రాహ్మణ సేవా సంఘం కార్యాలయం నందు ఆదివారం 76 వ గణతంత్ర్య దినోత్సవ వేడుకలు నాయి బ్రాహ్మణ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ముఖ్య అతిదిగా ముఖ్యఅతిథిగా నాయి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆలగడప గిరిధర్ పాల్గొన్నారు.అనంతరం గౌరవ అధ్యక్షుడు జంపాల సత్యనారాయ ణతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి ఆలగడప గిరిధర్,మాజీ జిల్లా నాయకులు ఎలగపల్లి కృష్ణమూర్తి,మాజీ గౌరవ అధ్యక్షుడు కేతపల్లి యాదగిరి, పట్టణ అధ్యక్షులు రాయించు నరసింహ లు మాట్లాడుతూ భారతదేశాన్ని ప్రపంచములోనే గొప్ప సామ్యవాద,లౌకిక, ప్రజాస్వామ్య,గణతంత్ర దేశముగా నిలుపు కునేందుకు భారతరత్న డాక్టర్. బీ. ఆర్ అంబేద్కర్ సారధ్యములో భారత రాజ్యాంగం 1950 జనవరి 26 న అమలులోకి తెచ్చుకోవడం జరిగిందని గుర్తు చేశారు.భారత దేశ స్వాతంత్ర్యం కోసం పోరాటం చేసిన అమరవీరులకు మరియు రాజ్యాంగాన్ని నిర్మించిన రాజ్యాంగ వేత్తలకు ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి ఆలగడప గిరిధర్ జోహార్లు అర్పిం చారు.ఈ కార్యక్రమములో వెలిజాల హనుమంతు,నాగబెల్లి యాదగిరి, రామలింగం, తాండవ కృష్ణ,కార్యదర్శి మేడిపల్లి సైదులు,కోశాధికారి రాచమల్ల వెంకన్న,శ్రీకాంత్, ఇటికాల సత్యనారాయణ, కామోజు వెంకన్న,భిక్షం, సత్యం, తిరుపతయ్య,నాయి బ్రాహ్మణ సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టులకు ఇండ్లు,సానుకూలంగా:'వేం'



(తెలంగాణ పత్రిక)నెల్లికుదురు జనవరి 26: మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం జర్నలిస్టులకు త్వరలోనే ఇండ్లు,ఇండ్ల స్థలాలను ఇచ్చేందుకు కృషి చేస్తానని ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి తెలిపారు.ఆదివారం ఆయన కేసముద్రం వెళ్తున్న క్రమంలో నెల్లికుదురు క్రాస్ వద్ద మండల ప్రింట్,ఎలక్ట్రానిక్ జర్నలిస్టులు వేం ని కలిసి ఇంటి స్థలాలు,ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని అభ్యర్థించారు. ఈ మేరకు ఆయన సానుకూలంగా స్పందించి హామీ ఇచ్చారు.కార్యక్రమంలో జర్నలిస్టులు గొల్లపల్లి విజయ్ బాబు, బొడ్డు అశోక్, పంజాల వాసుదేవ గౌడ్,మద్ది వెంకటేశ్వర్లు, హెచ్ మహేందర్, మల్యాల నరసయ్య,బైరు శ్రీనివాస్ గౌడ్,బొలగాని యాకయ్య గౌడ్,మస్కపురి సుధాకర్, కుమార్,సింగారం ప్రసాద్, జగన్ యాదవ్,జిలకర శ్రీధర్, నగేష్, చెదల యాకాంతం తదితరులు పాల్గొన్నారు.

## ఎనిమిదవ వార్డులో గణతంత్ర దినోత్సవం



(తెలంగాణ పత్రిక ప్రతినిధి సదాశివపేట జనవరి 26):సదాశివపేటలోని ఎనిమిదవ వార్డులో గణతంత్ర దినోత్సవం సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్ టిఆర్ఎస్ నాయకులు శివరాజ్ పాటిల్ మరియు మాజీ సర్పంచ్ ఏ సుదర్శన్ రెడ్డి చేతులమీదుగా జాతీయ జెండాను ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎందరో త్యాగ పురుషుల వల్ల గణతంత్రం ఏర్పడడం జరిగిందని, వారి ఫలితమే నేడు ప్రజలు స్వేచ్ఛ హక్కులు ఏర్పడ్డాయి అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ 19వ వార్డు ఇన్చార్జి బరాడి శివ, నాయకులు సత్యనారాయణ, డాకురి అశోక్ గౌడ్, కాజా, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## 76వ గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ





పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం :- జనవరి 26. (తెలంగాణ పత్రిక (ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలో, గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 76 వ గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల పార్టీ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించిన మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిట్టే వెంకన్న. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, వివిధ హెూదాలో ఉన్న నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 76 వ. గణతంత్ర దినోత్సవ వేడుకలు



వెంకటాపురం (తెలంగాణ పత్రిక) జనవరి. 26:ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోని ఆర్ అండ్ బి కే స్టోర్ వద్ద గణతంత్ర దినోత్సవ వేడుకలు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో వెంకటాపురం మండల అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు నాలుగు సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగింది ఈ పథకాలను మండల నాయకత్వం ఆధ్వర్యంలో ప్రజల్లోకి తీసుకెళ్లి లబ్ధి చేకూరే విధంగా పేదలకు వారికి నాయకులు పనిచేయాలని చెప్పడం జరిగింది. కార్యక్రమంలో వెంకటాపురం కాంగ్రెస్ పార్టీ పీఏసీ చైర్మన్ మోహన్ రావు, మరియు భద్రచలం నియోజకవర్గం బ్లాకు అధ్యక్షులు చి డెం శివ, అలాగే కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాలసాని వేణు, మరియు ములుగు జిల్లా ఉపాధ్యక్షులు మన్నెం సునీల్ బాబు,వెంకటాపురం మండల కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గణతంత్ర దినోత్సవ వేడుకలో పాల్గొన్నారు.

## ఆమనగల్ పట్టణంలో 76వ గనతంత్ర దినోత్సవ వేడుకలు

ఆమనగల్లు జనవరి 26(తెలంగాణ పత్రిక ):రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మండల కేంద్రం లో గణతంత్ర దినోత్సవం రోజున పలు రాజకీయ నాయకులు మున్సిపాలిటీ ఆఫీసులో, పోలీస్ స్టేషన్ లో , పాఠశాలలలో , ప్రభుత్వ ఆఫీసులలో జాతీయ జెండాలను ఎగురవే శారు. అంబరాన్ని అంటే విధంగా డీజే సౌండ్ లతో మార్చ్ ఫాస్ట్ చేస్తూ జాతీయ గీతాలను ఆలకించారు. పట్టణం మొత్తం జాతీయ గీతాలతో మ్రోగిపోయింది. స్వతంత్ర సమరయోధులను గుర్తు చేసుకున్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందజేయాలి... లేదంటే బిఆర్ఎస్ పార్టీ తరుపున ఉద్యమిస్తాం

### సంగారెడ్డి ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చింతా ప్రభాకర్





( తెలంగాణ పత్రిక ప్రతినిధి సదాశివపేట జనవరి 26): సదాశివపేట మండలం ఎల్లారం గ్రామంలో ప్రజాపాలన 4 సంక్షేమ పథకాల లబ్దిదారుల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు... కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ హాజరై లబ్ధిదారులకు పత్రాలను పంపిణీ చేశారు. రైతు రుణమాఫీ పై ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అధికారులను నిలదీశారు. జిల్లాలో రైతు రుణమాఫీ చెక్కు సీఎం రేవంత్ రెడ్డి విడుదల చేస్తే రైతుల ఖాతాలో ఎందుకు జమ కాలేదు అని అధికారులను ప్రశ్నించారు. కొంత మంది రైతులకు అయ్యింది కొంత మంది రైతులకు కాలేదు అని అధికారులు బదులు ఇచ్చారు.పూర్తి స్థాయి లో రుణమాఫీ జరిగేలా చూడాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడుతూ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు లబ్ధిదారులను ఎంపిక పారదర్శకంగా ఉండాలి. ఎకరం లోపు భూమి ఉన్న వారిని కూడా వ్యవసాయ కూలీలుగా గుర్తించాలి. వ్యవసాయ కూలీలకు ఇచ్చే రూ.12వేలు ఇవ్వాలి. 1 గుంట భూమి ఉన్న వారికి రూ.250 రైతు భరోసా కింద వస్తే.. భూమి లేని వారికి రూ.12వేలు వస్తున్నాయి. 1 గుంట భూమి ఉండటం వల్ల ఆ కూలి నష్టపోతున్నాడు. రైతు భరోసా వానకాలం, యాసంగికి కలిపి 15వేల రూపాయలు ఇవ్వాలి. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద ఉపాధి హామీలో జాబ్ కార్డ్ ఉన్నవారందరికీ వర్తించే విధంగా పునరాలోచించాలని కోరినారు. ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మన్ రామ్ రెడ్డి, సహకార సంఘం చైర్మన్ రత్నాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ సిద్దన్న తదితరులు పాల్గొన్నారు.

# పైలెట్ గ్రామంగా ఎంపికైన అనంతపల్లి గ్రామం

### కాంగ్రెస్ ప్రవేశ పెట్టిన నాలుగు రకాల స్కీమ్ లకు ప్రారంభోత్సవం

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, జనవరి,26)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం అనంతపల్లి గ్రామం లో ఈ రోజు రేషన్ కార్డ్స్, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్ల పథకము, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నాలుగు రకముల స్కీములకు గాను ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది తేదీ : 26.01.2025 రోజున మధ్యాహ్నం రెండు గంటలకు మండల ప్రత్యేక అధికారి ఎస్ వినోద్ సీఈఓ జెడ్పి, అధ్యక్షతన గ్రామ సభ ప్రారంభించడమైనది. ఇట్టి కార్యక్రమంలో తహసీల్దార్ కే నారాయణ రెడ్డి , ఎంపీడీవో బి జయశీల, మండల వ్యవసాయ అధికారి కే ప్రణిత, మండల పంచాయతీ అధికారి ఏ శ్రీధర్, మండల రక్షక బటాధి కారి, మరియు సిబ్బంది, మండల వ్యవసాయ కమిటీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమణా రెడ్డి, ప్రధాన కార్యదర్శి ,గ్రామ మండల కార్యకర్తలు, తాజా మాజీ సర్పంచి సత్యనారాయణ రెడ్డి, ఎంపిటిసి, మరియు గ్రామ ప్రజలు, లబ్ధిదారులు అందరూ హాజరై ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతముగా పూర్తి చేసినారు. ఇట్టి కార్యక్రమములో లబ్ధిదారులు అందరికీ నాలుగు పథకాల ప్రొసీడింగ్స్ లబ్ధిదారులకు అందజేయమైనది.





## కొడిమ్యాల పోలీస్ కార్యాలయంలో

# గణతంత్ర దినోత్సవ వేడుకలు




కోడిమ్యాల జనవరి26.తెలంగాణ పత్రిక.కొడిమ్యాల మండల కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో 76 వ గణతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎస్సై సందీప్ కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించి,సిబ్బందితో కలిసి జాతీయ గీతాలాపన చేసారు.అనంతరం పోలీస్ సిబ్బందికి, కొడిమ్యాల మండల ప్రజలందరికి 76 వ గణతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.వారు మాట్లాడుతూ 1950 జనవరి 26న భారత రాజ్యాగం అమలులోకి వచ్చిందని, అప్పటి నుండి ప్రతి సంవత్సరం ఈ రోజును గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటున్నామని గుర్తుచేశారు. రాజ్యాగం అనే పవిత్ర పుస్తకంలో పొందుపరిచిన నియమావళి ఆధారంగానే నేడు కుల,మతాలకు అతీతంగా,కేవలం విద్యార్హతలతో ఉద్యోగాలు పొందగలుగుతున్నాం అన్నారు.పూర్వం చూసినట్లయితే రాజులు, వారి పిల్లలు ఇలా వారి తరతరాలు పాలించే వారు.కానీ రాజ్యంగం అమలు అనంతరం రాచరిక పాలనకు చరమగీతం పాడి ప్రజాస్వామ్య ప్రభుత్వం ఏర్పడటంలో రాజ్యాంగం కీలక పాత్ర పోషించిందన్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## 4 సంక్షేమ పథకాల అమలును ప్రారంభించిన మంత్రి సీతక్క.

ఏటూరునాగారం(ములుగు) జనవరి26 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను ఆదివారం ములుగు మండలం జీవంతరావు పల్లి గ్రామం లో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో లాంఛనంగా ప్రారంభించారు.ఆయా పథకాల కింద అర్హులైన లబ్దిదారులకు మంజూరీ పత్రాలు అందజేశారు. అంతకుముందు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సందేశంతో కూడిన వీడియో క్లిప్ ను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో



మండల ప్రత్యేక అధికారి కొమురయ్య , డి సి ఎస్ ఓ షా ఫైజల్ హుస్సేని, తహసిల్దార్ విజయ భాస్కర్, స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## గర్శకుర్తి పద్మశాలి ఆధ్వర్యంలో ఘనంగా

# 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



గంగాధర తెలంగాణ పత్రిక జనవరి 26: గర్శకుర్తి గ్రామంలో పద్మశాలి కుల బంధువుల ఆధ్వర్యంలో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవం వేడుకలు, పద్మశాలి సేవా సంఘం, కార్మిక సంఘం వద్ద గవర్నమెంట్ స్కూల్ పిల్లలు జాతీయ గీతం ఆలపించి జెండా కార్యక్రమం జరిపినారు పద్మశాలి సేవా సంఘం వద్ద అన్నల్ దాసు లక్ష్మి రాజం, కార్మిక సంఘం వద్ద అధ్యక్షుడు గడ్డం నారాయణ చేతుల మీదుగా జాతీయ పతాకం ఎగరవేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు గుండా రాజేశం ,నల్ల శ్రీనివాస్, దూస సురేందర్, కార్యదర్శి అలువాల రాజేశం, కోశాధికారి చిందం చంద్రశేఖర్, వ్యాపార సంఘం అధ్యక్షుడు అలువాల విటోబా, మాజీ సర్పంచ్ అలువాల నాగలక్ష్మి తిరుపతి, కల్వకోట సబిత శ్రీనివాసరావు, మాజీ ఎంపీటీసీ తడిగొప్పుల రజిత రమేష్ , భావన ఋషి స్వచ్ఛంద సేవ సంస్థ అధ్యక్షుడు గజ్జల శ్రీనివాస్, అలువాల గణేష్, వేముల శ్రీనివాస్, అన్నలుదాస్ శ్రీనివాస్ ,కోలిపాక రాజు, చిప్ప శ్రీనివాస్, కొలిపాక తిరుపతి, కొలిపాక రమేష్ , చిందం శ్రీకాంత్ కార్మిక సంఘం ఉపాధ్యక్షుడు రేణికుంట శ్రీనివాస్,పద్మశాలి కుల బంధువులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు తదుపరి స్వీట్ పంపిణీ కార్యక్రమం చేశారు

## శ్రీ సరస్వతి శుభోదయ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో గణతంత్ర వేడుకలు



తంగళ్ళపల్లి తెలంగాణ పత్రిక జనవరి 26 :తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని శ్రీ సరస్వతి శుభోదయ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1949 నవంబర్ 26వ తేదీన భారత రాజ్యాంగం ఆమోదించబడిందని1950.. జనవరి 26వ తేదీన భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిందని అప్పటినుండి మనం గణతంత్ర ఉత్సవాలు జరుపుకుంటున్నామనికులాలకు మతాలకు అతీతంగా జరుపుకునే పండుగని చెప్పడం జరిగింది, గణతంత్ర దినోత్సవం సమాజానికి తెలియజేయునది ఏమనగా శాంతి భద్రతలు మరియు ఐక్యమత్యమే మన బలం అనేది సమాజానికి దిశ నిర్దేశం చెప్తుందని ఈ సందర్భంగా తెలియజేశారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకుబహుమతులు అందజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ శ్రీనివాస్ యాదవ్, ప్రిన్సిపల్ మాధవి, లతా రెడ్డి, పద్మశ్రీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఇట్టి గణతంత్ర దినోత్సవంలో పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన పోలీస్ స్టాల్ ప్రదర్శన



జనవరి 26 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణంగణతంత్ర దినోత్సవ సందర్భంగా పోలీస్ పరేడ్ మైదానంలోఏర్పాటు చేసిన స్టాల్స్ లో పోలీస్ శాఖ వారిచే ఏర్పాటు చేయబడిన స్టాల్, డాగ్ స్క్వాడ్ ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ యొక్క స్టాల్ లో పోలీస్ వ్యవస్థ పనితీరు, శాంతిభద్రతల పరిరక్షణ కోసం ఉపయోగించే అధునాతన సాధనాలు, పోలీస్ శాఖ అవలంబిస్తున్న సాంకేతిక పరిజ్ఞానం, సైబర్ క్రైమ్, షీ టీమ్స్, ఫ్రింగర్ ప్రింట్, కమ్యూనికేషన్, బాంబ్ డిస్పోసల్ టీమ్, ఆయుధాల గ్యాలరీ, డాగ్ స్క్వాడ్ ,మొదలగు వాటి పై సవివరంగా తెలియ జేసేందుకు ఏర్పాటుచేసిన స్టాల్స్‌ల ప్రదర్శన అందరిని ఆకర్షించింది.

## ఇనుగుర్తి-ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలు..



(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి జనవరి 26: రిపబ్లిక్ డే వేడుకలు మండల కేంద్రం ఇనుగుర్తి తో పాటు వివిధ గ్రామాలలో ఆదివారం ఘనంగా జరుపుకున్నారు.తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ ఆకుల రవి, పీహెచ్సీలో మెడికల్ ఆఫీసర్ డా.సురేష్,ఎం ఆర్ సి లో ఎంఈఓ జంగా రూపా రాణి, బాలికల గురుకులంలో ప్రిన్సిపాల్ జయశ్రీ, అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షులు పప్పుల వెంకన్న,అయ్యగారి పల్లి లో యువసేన యూత్ అధ్యక్షులు ఉప్పు నాగరాజు, పశు వైద్యశాలలో డా.ఎం రవీందర్, జిపి కార్యాలయంలో కార్యదర్శి లక్ష్మీకాంత్,ఆయా గ్రామాలలోని జిపి లలో పంచాయతీ కార్యదర్శులు పాఠశాలల్లో హెచ్ఎంలు మువ్వన్నెల జెండా ఎగురవేశారు.ఈ సందర్భంగా మిఠాయిలు పంచుకున్నారు. స్వతంత్ర సమరయోధులైన జాతీయ నాయకుల చరిత్రలను స్మరించుకున్నారు.

# సీఎం. ఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

### రాష్ట్ర మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎండి యాకుపాషా ఆధ్వర్యంలో

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- జనవరి 26. (తెలంగాణ పత్రిక (ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండలం కేంద్రం పరిధిలోని, మట్వాడ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబమైన సయ్యద్ జానీకి, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ సహకారంతో, ముఖ్యమంత్రి సహాయ నిధుల నుండి మంజూరు అయిన, 4 లక్షల రూపాయల చెక్ ను, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యుడు కోరిక బలరాం నాయక్ ఆదేశానుసారంగా, రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎం డి. యాకుబ్ పాషా, సయ్యద్ జానికి అందజేశారు. వారితోపాటు సొసైటీ డైరెక్టర్ యాకూబ్ పాషా, మండల సీనియర్ నాయకులు ఎండి. ఖదీర్ పాషా, మహమ్మద్ రహీం, తదితరులు పాల్గొన్నారు.



# అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు:మంత్రి సీతక్క





ఏటూరునాగారం(ములుగు) జనవరి26 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్: సంక్షేమ రాజ్యానికి చిరునామగా తెలంగాణ రాష్ట్రం, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. ఆదివారం వెంకట పూర్ మండలం

లింగ పూర్ లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలిసి మంత్రి ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సందేశంతో కూడిన వీడియో క్లిప్ ను ప్రదర్శించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడు తూ రాష్ట్ర ప్రజలందరికి 76 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఈ రోజు రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలకి ఇచ్చిన మాట మేరకు రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్ళు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డులు అనే నాలుగు సంక్షేమ పథకాలు ప్రారంభించటం చాలా సంతోషంగా ఉందని, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేస్తమని తెలిపారు. 70 మందికి రైతు భరోసా, 14 ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, 22 మందికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడంతో పాటు 32 నూతన రేషన్ కార్డులను మంజూరు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ గిరిబాబు,ఎంపి డి ఓ రాజు, స్థానిక అధి కారులు, ప్రజాప్రతి నిధులు, గ్రామస్థులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# తల్లి,తండ్రి తో పాటు గురువును దైవంగా భావించలి

**- పాఠశాలల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం. వొడితల ప్రణవ్..- మున్సిపల్ వైస్ చైర్మన్ దేశినీ స్వప్న-కోటి సహకారంతో పిల్లలకు క్రీడా దుస్తులను పంపిణీ.- పిల్లలతో కలిసి 76వ గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న ప్రణవ్.- పాఠశాలల సమస్యలపై ప్రత్యేక దృష్టి.- కొత్తపల్లి ప్రభుత్వ పాఠశాల సమస్యలపై సానుకూల స్పందన.- ప్రణవ్ రాకతో సందడిగా మారిన కొత్తపల్లి ప్రభుత్వ పాఠశాల.**





హుజురాబాద్ జనవరి 26 (తెలంగాణ పత్రిక):హుజురాబాద్ నియోజక వర్గంలోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తాము కట్టుబడి ఉన్నామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్ అన్నారు.ఆదివారం రోజున జమ్మికుంట పట్టణంలోని కొత్తపల్లిలో గల ప్రభుత్వ పాఠశాలలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొనీ,మున్సిపల్ వైస్ చైర్మన్ దేశినీ స్వప్న-కోఠి సహకారంతో పిల్లలకు క్రీడా దుస్తులను పంపిణీ చేసి,క్రీడల్లో ఉత్తమప్రతిభ కనబరిచినవారికి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో కొన్ని సమస్యలు తమ దృష్టికి వచ్చాయని వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు ఏదైనా ఒక సబ్జెక్టును ఎంచుకొని ఆ రంగంలో ముందుకు వెళ్లాలని సూచించారు.విద్యార్థులు తల్లి,తండ్రి తో పాటు గురువును దైవంగా భావించి భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని,క్రీడారంగంలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఇదే పాఠశాలకు చెందిన విద్యార్థులు రాష్ట్రీయ స్థాయి క్రీడల్లో ఉత్తమ ప్రతిభ చూపెట్టడం సంతోషాన్ని కలిగించిందని ఇదే క్రమంలో మరింత ముందుకు వెళ్లి దేశ స్థాయిలో ముందుకు వెళ్లాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అధికారులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ కమిటీని రద్దుచేసి కొమరం భీమ్ కమిటీని నియమించాలి

## జి.ఎస్.పి రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి దొర డిమాండ్



అమలాపురం( తెలంగాణ పత్రిక) జనవరి. 26 : ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో ఆర్ ఎం బి గెస్ట్ హౌస్ ఆవరణలో జివిస్పి సమావేశం పూనెం ప్రతాప్ అధ్యక్షతన జరిగిన సమావేశంఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో జిఎస్పి రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి దొర మాట్లాడుతూ ఐదవ షెడ్యూల్ భూభాగములోఏజెన్సీ ప్రాంతంలో ఇందిరమ్మ కమిటీలను తక్షణమే రద్దుచేయాలని అన్నారు.ఏజెన్సీ ప్రాంతాన్ని కాపాడిన ఆదివాసి పోరాట యోధుడు కొమరం భీం కమిటీని ఈ ప్రభుత్వం నియమించాలని ఆయన డిమాండ్ చేశారు. 19 76లో ఆదివాసీల కులంలోకి లంబాడీలని కలిపిన ఈ కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఆదివాసులకు గుర్తు చేశారు.చతీష్ ఘడ్,ఒరిస్సా, మధ్యప్రదేశ్, రాష్ట్రాలలో లంబాడీలు ఓసి, బీసీ,లుగా చలమని అవుతున్నప్పటికీ ఈ తెలంగాణ ప్రభుత్వంలో ఎలా ఎస్టీలు అవుతారని ఆయన సూటిగా ప్రశ్నించారు. 19 76 లో కాంగ్రెస్ పార్టీ లంబాడీలను ఎస్టీ జాబితాలో ఓటు బ్యాంకు రాజకీయం కో సమే విలీనం చేశారనిఅన్నారు.త్వరలో సర్పంచ్ ఎన్నికల్లో మాత్రం ఏజెన్సీ ప్రాంతానికి కాంగ్రెస్ పార్టీ ని రాకుండా అడ్డుకుండే బాధ్యత ఆదివాసులపై ఉందని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆదివాసుల కోసం ఏం చేసిందని ఆయన సూటిగా ప్రశ్నించారు.ఏజెన్సీ ప్రాంతంలోకి సర్పంచ్ ఎన్నికల్లోకి వస్తే మాత్రం కాంగ్రెస్ పార్టీని బొంద పెడతామని ఆయన ఘాటుగా విమర్శించారు.ఈకార్యక్రమంలో కారం నాగేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.

# సెయింట్ జాన్స్ స్కూల్ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు..



వేములవాడ. తెలంగాణ పత్రిక. జనవరి 26.వేములవాడ లో ని సెయింట్ జూన్స్ స్కూల్ లో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాఠశాల ప్రిన్సిపాల్ స్వరూప ఆహ్వానం మేరకు ముఖ్య అతిధులుగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు మ్యాకల పర్శరాములు పాల్గొన్నారు. ఈసందర్భంగా పర్శరాములు మాట్లాడుతూ భారత రాజ్యాంగం అమలులోకి 1950 జనవరి 26 వచ్చిన సందర్భంగా ప్రతి సంవత్సరం ఈ గణతంత్ర దినోత్సవం జరుపుకుంటున్నమని తెలిపారు.రాజ్యాంగం రూపొందించడానికి 2 సంవత్సరాల 11 నెలల 18 రోజుల డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ కృషి ఎంతో ఉంది అన్నారు.నేటి బాలలే రేపటి పౌరులుగా దేశానికి ఎన లేని సేవలు చేయాలనీ పిల్లల్ని కొనియాడారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రిన్సిపాల్ స్వరూప, బీసీ సంక్షేమ సంఘం వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి అరుణ్ తేజ, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధికార ప్రతినిధి కోరుట్ల రమేష్, పాఠశాల ఉపాధ్యాయ, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# కోడిమ్యాలలో 7.వ వార్షికోత్సవ వేడుకలు రెడ్ స్టార్ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో నిత్య జన గణ





కొడిమ్యాల జనవరి 26.తెలంగాణ పత్రిక..కొడిమ్యాల మండలం మరియు గ్రామ ప్రజలకు ముందుగా 76 వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు.రెడ్ స్టార్ (ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో కొడిమ్యాల అంగడి బజార్ లో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నిత్య జన గణ మన జాతీయ గీతాలాపన ఏడు వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. గణతంత్ర వేడుకలో భాగంగా జాతీయ జెండాను రెడ్ స్టార్ (ఫ్రెండ్స్ యూత్ సభ్యుడు రిటైర్డ్ ఆర్మీ పోలీస్ నాతే ప్రదీప్ జాతీయ జెండా ను ఆవిష్కరించారు. అనంతరం అన్ని పాఠశాలల విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులకు ఉపాధ్యాయులకు, ప్రజా ప్రతినిధులకు, నాయకులకు, కుల సంఘ సభ్యులకు, గ్రామ ప్రజలకు, అన్ని యూత్ సభ్యులకు, పాత్రికేయ మిత్రులకు అధిక సంఖ్యలో కార్యక్రమములో పాల్గొని వీక్షించి దేశభక్తిని చాటుకున్న ప్రతి ఒక్కరికి రెడ్ స్టార్ (ఫ్రెండ్స్ యూత్ తరపున ప్రత్యేక ధన్యవాదములు.

# 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా విశిష్ట పురస్కారం





కొమురంభీమ్ ఆసిఫాబాద్ జనవరి 26,తెలంగాణ పత్రిక కుంరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రం పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో 76వ గణతంత్ర దినోత్సవం ఘనంగా జరిగింది ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, అదనపు జిల్లా కలెక్టర్ (లోకల్ బాడీ )దీపక్ తివారి, అదనపు జిల్లా కలెక్టర్ (రెవిన్యూ )డేవిడ్, స్థానిక శాసనసభ్యురాలు శ్రీమతి కోవ లక్ష్మి,జిల్లా లో ఉద్యోగ విధులరీత్యా అత్యున్నత సేవలు అందించిన ఉద్యోగులుకు సేవా పురస్కారాలు అందించారు, మారుమూల గిరిజన ప్రాంతంలో అంకిత భావం తో విధులు నిర్వహిస్తూ గిరిజన విద్యార్థుల కు విద్యా బుద్దులు నేర్పుతున్న గిరిజన సంక్షేమ శాఖా ఉపాధ్యాయుల సేవలు గుర్తించి జిల్లా మొత్తం లో ముగ్గురు ప్రాథమిక పాఠశాల లో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు తలండి శంకర్ ప్రభుత్వ గిరిజన ప్రాథమిక పాఠశాల రేగుల్ గూడా స్కూల్ కాంప్లెక్స్ ఆసిఫాబాద్, కొట్నాక్ రామకృష్ణ ప్రభుత్వ గిరిజన ప్రాథమిక పాఠశాల బెల్గం(%స్త్ర%) స్కూల్ కాంప్లెక్స్ మొవాడ్, ఆడే.రాంకుమార్ ప్రభుత్వ గిరిజన ప్రాథమిక పాఠశాల అలీగూడ(%ఎ%) స్కూల్ కాంప్లెక్స్ కంచన్ పల్లి లకు పురస్కారం అందించారు,ఈసందర్భంగా పురస్కార గ్రహీతలు గిరిజన సంక్షేమ శాఖా అధికారులు ఉప సంచాలకులు ఆర్ రమాదేవి ఏసీ ఏం ఓ పూర్కా ఉద్ధవ్ లకు ధన్యవాదములు తెలిపారు.

# రాష్ట్రంలో పాలన తుగ్లక్ పాలన కొనసాగుతుంది..



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 26కాంగ్రెస్ పాలనలో జిల్లాలో ఏ ఒక్క ఎమ్మెల్యే సొంత గ్రామంలో అయినా అభివృద్ధి జరుగుతుందని నిరూపిస్తే ముక్కు నేలకు రాసుకుంటా.ఆర్మూర్ నియోజక వర్గంలో కేవలం 13 నెలల్లోనే రాకేష్ రెడ్డి పనితనం ఏమైంది ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నాయి.

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ తుగ్లక్ పాలన కొనసాగుతుందని బీఆర్ఎస్ జీవన్ రెడ్డి ఆరోపించారు. ప్రజలను వంచించడం, మోసం చేయడం కాంగ్రెస్ పార్టీ నైజం గా మారిందన్నారు. ఆదివారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గణతంత్ర దినో త్సవం రోజు నాలుగు పథకాలను ప్రారంభిస్తామని చెప్పి మాట తప్పిన కాంగ్రెస్ కు ప్రజలు నిలదీయాలని జీవన్ రెడ్డి పిలుపునిచ్చారు. జిల్లాలో ఉన్న కాంగ్రెస్ ఎమ్మెల్యేలు తమ స్వగ్రామంలోకి వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలపై ఒక్కటైనా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ప్రజలచే నిరూపిస్తే ముక్కు నేలకు రాసుకొని, రాజకీయ సన్యాసం చేస్తానన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దేవుళ్ళ మీద ఒట్లు కనిపించే వారి పైన తిట్లు తప్ప ఏది చేతకాదని జీవన్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం నిర్వహించిన గ్రామసభలు అట్టర్ ఫ్లాప్ కావడంతో కాంగ్రెస్ నాయకులు తలలు పట్టుకున్నారని ఆయన అన్నారు. అందరికీ ప్రభుత్వ పథకాలు ఇస్తామని చెప్పి తప్పించుకున్న కాంగ్రెస్ పార్టీని ప్రజలను నిలదీయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ మీడియా సమావేశంలో నగర మేయర్ నీతూ కిరణ్, మాజీ నూడా చైర్మన్ చామకూర ప్రభాకర్ రెడ్డి, తెలంగాణ శంకర్, సత్యపాల్, మహిళా నాయకురాలు ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

# ఆందోణన చెందకండి,అండగా ఉంటాం...ప్రణవ్



హుజురాబాద్ జనవరి 26 (తెలంగాణ పత్రిక)ప్రజల ఆకాంక్షలను,కళలను నెరవేర్చే నాలుగు పథకాలకు ఆదివారం అంకురార్పణ చేయడం శుభ సూచకమని,ఇంత వరకు చరిత్రలో ఏ రాజకీయ పార్టీ,ప్రభుత్వం నాలుగు పథకాలు ఇందిరమ్మ ఇళ్లు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రైతు భరోసా, నూతనంగా రేషన్ కార్డుల పంపిణీ లాంటి పథకాలను ప్రారంభించిన దాఖలాలు లేవని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.ఆదివారం రోజున హుజురాబాద్ మండల పరిధిలోని ధర్మరాజుపల్లెలో నాలుగు పథకాలకు సంబంధించిన ప్రారంభ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు పథకాలు ప్రతి ఒక్కరికి అందజేస్తామని దీనిపై ప్రజలకు ఎవరికి ఆందోళన అవసరం లేదని,అర్హులైన ప్రతి లబ్ధిదారినీకి ప్రభుత్వ పథకాలు అందజేస్తామని తెలిపారు.ఒకే రోజు నాలుగు ప్రజలకు ఉపయోగపడే పథకాలు ప్రారంభిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రి వర్గానికి హుజురాబాద్ ప్రజల పక్షాన కృత్తజ్ఞతలు తెలియజేశారు.ఇదే విధంగా మార్చ్ 31 తారీఖు లోపు అన్ని గ్రామాల లబ్ధిదారులకు పట్టాలను అందజేయడం జరుగుతుందని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రేషన్ కార్డులు ఇవ్వని బీఆర్ఎస్ ప్రభుత్వం..

## మేం..అర్హులందరికీ పథకాలు ఇస్తాం..మ్మెల్యే మురళి నాయక్.

(తెలంగాణ పత్రిక)ఇనుగుర్తిజనవరి 26: గత బిఆర్ఎస్ ప్రభుత్వానికి పేదలకు రేషన్ కార్డులు ఇవ్వాలన్న సోయి లేదని కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులందరికీ ప్రజా ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు ఇస్తామని ఎమ్మెల్యే డా.భూక్య మురళి నాయక్ ప్రకటించారు. మండలంలోని పాత తండాలో ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాల మంజూరి పత్రాలను ఆదివారం లబ్ధిదారులకు అందజేసి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. సంక్షేమ పథకాలు నిరంతర ప్రక్రియ రానివారు ఆందోళన చెందవద్దని విడతలవారీగా అర్హులందరికీ వర్తింప చేస్తామన్నారు. కార్యక్రమంలో స్పెషలాఫీసర్ కృష్ణవేణి,తహసీల్దార్ ఆకుల రవి, ఎంపీ ఓ హరిప్రసాద్, పిహెచ్సి ఏఎంసీ డైరెక్టర్లు కొట్టం మహేందర్, కొట్టం రాము,కాంగ్రెస్ నాయకులు కట్టయ్య,అశోక్ గౌడ్, సతీష్,రాజేందర్ రెడ్డి, రావుల మల్లేశం గౌడ్,శోభన్,చంద్రు తదితరులు పాల్గొన్నారు.



# దివ్యాంగులలో ఆత్మ విశ్వాసాన్ని నింపేందుకే
# ఈ సహాయ ఉపకరణాల పంపిణీ. మంత్రి సీతక్క

## ఉత్తమ సేవా పథకం అందుకున్న ఏసీబి ఇన్స్ పేక్టర్...శ్రీనివాస్



కొడిమ్యాల జనవరి 26. తెలంగాణ పత్రిక..కొడిమ్యాల మండలం తిప్పయపెల్లి గ్రామానికి చెందిన సి హెచ్.శ్రీనివాస్ నిజామాబాద్ జిల్లా లో ఏసీబి, సిఐ గా విధులు నిర్వర్తిస్తున్నాడు. విధి నిర్వహణలో ప్రతిభ కనబరచినందుకు,ఉత్తమ సేవా పతకాన్ని ఆదివారం ఘన తంత్ర వేడుకల్లో ఏసీబి, డిజి విజయ్ కుమార్ ఐ పి ఎస్ చేతుల మీదుగా అందుకున్నాడు. ఈ సందర్భంగా డిజి...విజయ్ కుమార్ మాట్లాడుతూ ,రానున్న రోజుల్లో ఇంకా బాగా పని చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచనలు చేశారు. ప్రభుత్వం నుంచి మరిన్ని పథకాలు సాధించాలని అలాగే ఇతర సిబ్బంది కూడా పతకాలు అందుకున్న వారిని స్ఫూర్తిగా తీసుకొని తాము కూడా పతకాలను సాధించేందుకు కృషి చేయాలన్నారు. సేవా పతకాలను అందుకోవడం వల్ల సిబ్బందిలో ఉత్సాహాన్ని నింపడంతో పాటు తోటి వారికి ఆదర్శంగా నిలుస్తారని అన్నారు.

## పోలీస్ స్టేషన్లో 76వ గణతంత్ర వేడుకలు



మందమర్రి టౌన్ జనవరి 26 (తెలంగాణ పత్రిక)మందమర్రి పట్టణ పోలీస్ స్టేషన్లో ఘనంగా 76 వ గణతంత్ర దినోత్సవం వేడుకలు.. జెండా ఆవిష్కరణ మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి ఎగరవేశారు ఎస్సై రాజశేఖర్ అడిషనల్ ఎస్సై శ్రీనివాస్ పోలీస్ స్టేషన్ సిబ్బంది మరియు హోంగార్డ్ సిబ్బంది పాల్గొన్నారు

## ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ నూతన సంవత్సరం క్యాలెండర్ ను ఆవిష్కరించిన మంత్రి సీతక్క



ఏటూరునాగారం(ములుగు) జనవరి26 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్: జర్నలిస్టు వృత్తిలో ట్రైబల్ జర్నలిస్టుల పాత్ర ఎంతో ముఖ్యమైందని ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ట్రైబల్ జర్నలిస్టులు పనిచేయాలని సూచించారు, ఈ కార్యక్రమంలో, ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవి చందర్ , ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు,బానోత్ వెంకన్న, గౌరవాధ్యక్షులు, భూక్య సునీల్, కార్యదర్శి ఎం, శరత్, సహాయ కార్యదర్శి పి సునీల్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా ఘనతంత్ర వేడుకలు



మఠంపల్లి, జనవరి26,( తెలంగాణ పత్రిక) సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలంలో ఘనతంత్ర వేడుకలు ప్రభుత్వకార్యాలయాలలో, స్వచ్ఛంద సంస్థల కార్యాలయాలలో, ప్రభుత్వ, ప్రయివేట్ విద్యాసంస్థలలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించారు.గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమపథకాలను అర్హులైన వారికి అందించారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ మంగనాయక్, మండల అభివృద్ధి అధికారి బాణాల శ్రీనివాస్, ఎం ఇ ఓ వెంకటాచారి, ఏ ఓ శ్రీనివాస్, ఎస్ ఐ పి. బాబు, పంచాయతీ కార్యదర్శులు, వివిధ పార్టీల నాయకులు, కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

గంగాధర తెలంగాణ పత్రిక జనవరి 26: గర్శకుర్తి గ్రామంలోఅంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో జండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు దాసరి శేఖర్ దాసరి రాజయ్య దాసరి మల్లేశం మరియు సభ్యులుపొత్తూరి విజయ్ మామిడిపెల్లి సాయి బాబా ఆంజనేయులు దాసరి మామిడిపల్లి సుధాకర్ దాసరి రత్నవిలాస్ గడప సంజీవ్ దోబ్బల నందకుమార్ న్యతరి పవన్ దాసరి వంశీ న్యతారి అక్షయ్ దాసరి అక్షయ్ దాసరి శ్రీకాంత్ గడప లవన్ తదితరులు పాల్గొన్నారు



ఏటూరునాగారం(ములుగు)జనవరి26 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్: దివ్యాంగులలో ఆత్మ విశ్వాసాన్ని నింపేందుకే ఈ సహాయ ఉపకరణాల పంపిణీ అని, వారిని ఆత్మగౌరవంతో జీవించేలా చేయడమే ప్రజా ప్రభుత్వ ప్రథమ లక్ష్యం రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. బుధవారం ములుగు జిల్లా కేంద్రం లోని గిరిజన భవన్ లో జిల్లా సంక్షేమ అధికారిణిఅధ్యక్షతన దివ్యాంగులకు వివిధ రకాల సహాయ ఉపకరణాలు అందించే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ దివ్యాంగులలో ఆత్మ విశ్వాసాన్ని నింపేందుకే ఈ సహాయ ఉపకరణాల పంపిణీ చేయడం జరుగుతుందని, వారిని ఆత్మగౌరవంతో జీవించేలా: చేయడమే ప్రజా ప్రభుత్వ ప్రథమ లక్ష్యం అని, అందులో భాగంగానే మన ములుగు జిల్లాలోని దివ్యాంగులకు గతం లో 4 చోట్ల ప్రత్యేకమైన శిబిరాలను నిర్వహించి దరఖాస్తులను స్వీకరించి అందులో నుండి అర్హులను ఎంపిక చేయడం జరిగిందని, ఈ అర్హులైన దివ్యాంగులకు అలింకో సంస్థ సహకారంతో సహాయ ఉపకరణాలను అందించడం జరుగుతుందని అన్నారు. ఈ సహాయ ఉపకరణాలను తీసుకున్న లబ్ధిదారులు పునరుత్తేజ%శీ%తో తమ జీవితాన్ని కొనసాగిస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు. వైకల్యం అనేది ఏదో ఒక్క అవయవానికి మాత్రమే ఉంటుంది. కాబట్టి వైకల్యం ఉన్న అవయవాన్ని గురించి వేదనకు గురికాకుండా ఆరోగ్యంగా ఉన్న మిగతా అవయవాల తో ధైర్యంగా ముందుకు వెళ్ళే ప్రయత్నం చేయాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమానికి కట్టుబడి ఉందని, అందులో భాగంగానే వారికి ప్రభుత్వ/ప్రైవేట్ ఉద్యోగ అవకాశాల కోసం ప్రత్యేకంగా ఒక వెబ్ సైట్ ను ఏర్పాటు చేయడం జరిగిందని, వారికి వివిధ రకాలుగా ప్రోత్సాహకాలు, అందించడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం దివ్యా%శీ%గుల కోసం వారు ప్రయాణించే బ్యాటరీ వాహనాలకే వారు చిరు వ్యాపారం చేసుకునేందుకు వీలుగా ఒక డబ్బా తో కూడిన ఏర్పాటు తో ప్రత్యేకంగా వాహనాలను రూపొందించడం జరుగుతుందని, త్వరలోనే ఆ కార్యక్రమం ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. దివ్యా%శీ%గులు ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని రకాల సేవలను వివియోగించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మంత్రి సీతక్క ములుగు జిల్లా ను అన్ని అంశాల్లో ముందు ఉంచేలా కృషి చేస్తున్నారని, అందులో భాగంగానే దివ్యాంగులకు సహాయ ఉపకరణాలు అందించేందుకు ఈ ప్రత్యేక శిబిరాలు తెలంగాణా రాష్ట్రం లోనే మొదటిసారిగా మన ములుగు జిల్లాలో ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. దివ్యాంగులు ఈ సహాయ ఉపకరణాలను వినియోగించుకొని మరింత ధైర్యంతో వారిలోని వైకల్యాన్ని దాటి ముందడుగు వేయాలని సూచించారు. దివ్యాంగులు కూడా సమాజం తో అన్ని విధాలా పోటీ పడాలని, వారు అన్నిరంగాల్లో స్వయం సమృద్ధి సాధించేలా సహకారం అందించడం జరుగుతుందని అన్నారు. గతం లో అవకాశం రాని దివ్యా%శీ%గుల కోసం భవిష్యత్తులో ఈ శిబిరాలను జిల్లా వ్యాప్తంగా మండల కేంద్రాలలో నిర్వహించి వారికి కూడా సహాయ ఉపకరణాలు అందించడం జరుగుతుందని అన్నారు. అలింకో సంస్థ ప్రతినిధి శివ సాయి మాట్లాడుతూ మా సంస్థ తరపున దివ్యాంగులకు ఎన్నో ప్రాంతాల్లో ప్రత్యేక శిబిరాలు నిర్వహించి అర్హులైన దివ్యాంగులను గుర్తించి వారికి వివిధ సహాయ ఉపకరణాలు అందించడం జరుగుతుందని, మా అలింకో సంస్థ సేవలను అభినందించిన గౌరవ మంత్రివర్యులు శ్రీమతి దనసరి సీతక్క గారు ములుగు జిల్లాలోని దివ్యాంగులకు కూడా ప్రత్యేక శిబిరాలు నిర్వహించి అర్హులైన వారికి సహాయ ఉపకరణాలు అందించేందుకు ప్రత్యేక శిబిరాలను ఏర్పాడు చేయాలని ఆహ్వానించడంతో ములుగు జిల్లాలో ఇంత మహత్తరమైన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి గారికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమం లో ముందుగా సభాధ్యక్షత వహించినటువంటి జిల్లా సంక్షేమాధికారిని శిరీష మాట్లాడుతూ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క



ప్రత్యేక చొరవతో దివ్యాంగులకు సహాయ ఉపకరణాలు అందించే%శీ%దుకు గత రెండు నెలల క్రితం జిల్లాలో ములుగు, పస్రా, ఏటూరునాగారం, కన్నాయిగూడెం లలో ప్రత్యేక శిబిరాలు నిర్వహించి దరఖాస్తులను తీసుకోవడం జరిగిందని అన్నారు. ఆ దరఖాస్తుదారుల నుండి అర్హులైన 467 మంది లబ్దిదారులను గుర్తించి వారికి 63 లక్షల రూపాయలతో 857 పరికరాలను మంజూరీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ రోజు ములుగు గిరిజన భవన్ లో ములుగు, వెంకటాపూర్, కొత్తగూడ మండలాలకు చెందిన లబ్ధిదారులకు నేడు ఇక్కడ సహాయ ఉపకరణాలను అందించడం కోసం ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ శిబిరం లో 155 మంది లబ్ది దారులకు గాను 25 లక్షల రూపాయల విలువచేసే 322 ఉపకరణాలను అందించడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా పైన తెలిపిన మండలాల నుండి అర్హులైన దివ్యా%శీ%గులకు రెట్రో ఫిట్టెడ్ ట్రై సైకిళు ళ 32, చేతితో నడిపే ట్రై సైకిళ్ళు 39, వీల్ చైర్స్ 39, వినికిడి యంత్రాలు 30, మూడు చక్రాల స్కూటర్లు, వివిధ రకాల చేతికర్రలు 151 మొదలగునవి, అలీంకో సంస్థ – హైదరాబాద్ వారి సహకారం తో "సామాజిక అధికారితా శివిర్" లో భాగంగా అందించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం మంత్రి అర్హులైన దివ్యాంగులకు సహాయ ఉపకరణాలు అందించడం జరిగింది.అనంతరం మంత్రి, కలెక్టర్ దివ్యంగులతో కలసి మధ్యాహ్నం భోజనం చేశారు. ఈ కార్యక్రమం లో గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, డిఎస్పీ రవీందర్, అలింకో సంస్థ ప్రతినిధులు సాయి కుమార్, దివ్యాంగుల సంక్షేమ సంఘం జిల్లా %ఱ% రాష్ట్ర స్థాయి నాయకులు పెద్దబోయిన శ్రీనివాస్, పూజరి మాణిక్యం, లబ్ధిదారులైన దివ్యాంగులు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

### ముగ్గులు పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతుల ప్రధానం. ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు తంగళ్ళపల్లి శ్యాం కిషోర్

హుజురాబాద్ జనవరి 26 (తెలంగాణ పత్రిక)కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో ఆర్యవైశ్య యువజన సంఘం తరఫున ఈ సంక్రాంతి ముగ్గులు పోటీ నిర్వహించడం జరిగింది. ఈ పోటీల్లో పాల్గొని విజేతలు అయినటువంటి ఆర్యవైశ్య మహిళా మణులకు ఆదివారం రోజున బహుమతుల ప్రధానం చేయడం చేసారు. అలాగే కైట్ ఫెస్టివల్ కి వచ్చినటువంటి చిన్నపిల్ల లందరికీ గిఫ్ట్స్ ఇవ్వడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ...ముందు ముందు కార్యక్రమంలో ఆర్యవైశ్య మహిళా మణులు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు నరసయ్య. ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు తంగళ్ళపల్లి శ్యాం కిషోర్.. మహిళా అధ్యక్షురాలు ముక్క మాధవి ఆర్యవైశ్య సంఘ నాయకులు,మహిళలు,పిల్లలు పాల్గొన్నారు.



## కోరుట్ల ఎలక్ట్రీషియన్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులుగా బెజ్జంకి కృష్ణారెడ్డి.



కోరుట్ల (తెలంగాణ పత్రిక )జనవరి 26. కోరుట్ల ఎలక్ట్రిషన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో రిపబ్లిక్ డే రోజున బెజ్జంకి కృష్ణారెడ్డి నీ గౌరవ అధ్యక్షులుగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గంగా నర్సయ్య, అన్నం యాదగిరి, రాజు ముదిరాజ్, లక్ష్మీపతి, రామ్ కుమార్, రవి రామకోటి, మరియు సంఘ సభ్యులు పాల్గొన్నారు. గౌరవ అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు, సంఘ సభ్యులకు కృతజ్ఞతలు బెజ్జంకి కృష్ణారెడ్డి తెలిపినారు.

## పండుగల సాగిన ప్రజాపాలన
# అర్హులందరికీ నాలుగు సంక్షేమ పథకాలు

### ఆనందోత్సాహంలో రామ్ సాగర్ గ్రామస్తులు

కొడిమ్యాల జనవరి 26. తెలంగాణ పత్రిక.కొడిమ్యాల మండలం రాంసాగర్ గ్రామంలో ఎంపీడీవో స్వరూప ఆధ్వర్యంలో గ్రామసభ ఏర్పాటు చేసి పైలట్ ప్రాజెక్టులో భాగంగా చేపట్టిన రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి అర్హులైన లబ్ధిదారులకు ఎమ్మార్వో ఎంపీడీవో అగ్రికల్చర్ ఆఫీసర్ స్పెషల్ ఆఫీసర్ మంజూరు పత్రాలను అందజేశారు. మంజూరైన పత్రాలు అందజేసిన వివరాలు రైతు భరోసా 266 ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 13 రేషన్ కార్డు 80 ఇందిరమ్మ ఇల్లు 36 అందజేశారు.వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి మండలంలోని ఒక గ్రామాన్ని పైలట్ ప్రాజెక్టుగా తీసుకొని సంక్షేమ పథకాలను అందించాలని ప్రభుత్వం నిర్ణయించిందని, దీనిలో భాగంగా గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నేడు మండలంలోని రాంసాగర్ గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ




భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి మంజూరు పత్రాలను ఇవ్వడం జరిగిందన్నారు. మండలంలోని అర్హులైన ప్రతీ కుటుంబానికి సంక్షేమ పథకాలను అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ఎంపీడీవో అగ్రికల్చర్ ఆఫీసర్ స్పెషల్ ఆఫీసర్ గ్రామ ప్రజలు లబ్ధిదారులు తదితరులు వివిధ నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ పాఠశాల మరియు కళాశాల నర్సాపూర్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహణ



నర్సాపూర్ ప్రతినిధి జనవరి:26( తెలంగాణ దినపత్రిక )తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ పాఠశాల మరియు కళాశాల బాలుర-1 నర్సాపూర్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ఈ విద్యాసంస్థ ప్రిన్సిపాల్ నసీమ షేక్ గారు అధ్యక్షత వహించారు. పాఠశాల మరియు కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు అందరూ ఎంతో ఉత్సాహంగా ఈ వేడుకల్లో పాల్గొన్నారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. గానం, నృత్యం, మరియు ఉపన్యాసాల ద్వారా దేశభక్తిని ప్రతిబింబిస్తూ, వేడుకలకు ప్రత్యేక శోభని చేర్చారు. కార్యక్రమం చివరగా ఆటలు మరియు పాటల పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతుల పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమం విద్యార్థులలో దేశభక్తిని మరియు సామూహికతను పెంపొందించేలా మంచి ప్రభావాన్ని చూపించింది.

## హలో మాదిగ - చలో హైదరాబాద్
## లక్ష డప్పులు వెయ్యి గొంతుల కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

మల్లాపూర్: జనవరి 26 2025 (తెలంగాణ పత్రిక):రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని మందకృష్ణ మాదిగ గారి పిలుపుమేరకు లక్ష డప్పులు వెయ్యి గొంతుల కళా ప్రదర్శన కార్యక్రమంలో ప్రతి ఒక్క మాదిగ బిడ్డ చంకన డప్పు వేసుకొని ఫిబ్రవరి 7న హైదరాబాద్ తరలి రావాలని ఓబులాపూర్ అంబేద్కర్ విగ్రహం వద్ద మాదిగ కుల సంఘాల నాయకులు ఏర్పాటు చేసిన సమావేశంలో కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు మారంపెల్లి శ్రీధర్ తెలపడం జరిగింది. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా మరియు అంటరానితనంతో బాధపడుతున్న కులాలను షెడ్యూల్ క్యాస్ట్ గా రాజ్యాంగంలో పొందుపరిచి షెడ్యూల్ క్యాస్ట్ లో ఉన్న 59 కులాలు అభివృద్ధి చెందాలని విద్యా, ఉపాధి మరియు రాజకీయ రంగాలలో రిజర్వేషన్లను కల్పించడం జరిగింది. అలాంటి రిజర్వేషన్ ఫలాలు షెడ్యూల్ క్యాస్ట్ లోని ఒక కులానికి పరిమితమవుతున్న నేపథ్యంలో రిజర్వేషన్ ఫలాలు షెడ్యూల్ క్యాస్ట్ లోని అన్ని కులాలకు జనాభా ప్రాతిపదికన అందాలనే సామాజిక న్యాయం కొరకు ఎస్సీ వర్గీకరణ చేయాలని గత 30 సంవత్సరాలుగా మందకృష్ణ మాదిగ గారు నిరంతర పోరాటం చేయడం జరిగింది. నిరంతర పోరాట ఫలితంగా ఎస్సీ వర్గీకరణ అనేది సామాజిక న్యాయం అని చెప్పి సుప్రీంకోర్టు రాష్ట్రాలు వర్గీకరణను అమలు చేసుకోవచ్చని తీర్పు ఇవ్వడం జరిగింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర



ప్రభుత్వాన్ని ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మందకృష్ణ మాదిగ గారు ఫిబ్రవరి 7న లక్ష డప్పులు వెయ్యి గొంతుల కళా ప్రదర్శన కార్యక్రమానికి పిలుపునిచ్చిన సందర్భంగా ప్రతి ఒక్క మాదిగ బిడ్డ చంకన డప్పు వేసుకొని హైదరాబాదు తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాదిగ కుల సంఘాల ఐక్య వేదిక రాష్ట్ర నాయకులు, న్యాయవాది ఎర్ర రమేష్ కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు మారంపెల్లి శ్రీధర్, ఎం ఆర్ పి ఎస్ జిల్లా నాయకులు మొర్తాడ్ రాజశేఖర్, ఓబులాపూర్ కుల సంఘం పెద్ద మనుషులు కోరుట్ల రమేష్, బిడుదుల అంజి, గుడిసె రవి, కోరుట్ల భాను ప్రకాష్, కోరుట్ల రాకేష్, బద్దెన రాజం ,బద్దెన చిన్న సాయన్న, కోరుట్ల పోచయ్యలు పాల్గొన్నారు.

## ఘనంగా రిపబ్లిక్ డే దినోత్సవ వేడుకలు

చిన్నకోడూర్, జనవరి, 26,( తెలంగాణ పత్రిక): సిద్దిపేట జిల్లా, చిన్నకోడూరు మండలం, రామంచ గ్రామంలో రిపబ్లిక్ డే దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ హై స్కూల్ విద్యార్థులు జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో వివిధ వేషధారణలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. పలు స్వచ్ఛంద సంస్థల కార్యకర్తలు, గ్రామ యువకులు, రిటైర్డ్ సైనికులు 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో రామంచ గ్రామ పంచాయతీ ఆవరణలో, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో, ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జండా ఆవిష్కరణ కార్యక్రమాలు జరిగాయి, ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, విద్యార్థులు, గ్రామ యువకులు, గ్రామపంచాయతీ సిబ్బంది, పలువురు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది

## ఉత్తమ అధికారి గా ప్రదీప్ రెడ్డి



మఠంపల్లి, జనవరి 26,(తెలంగాణ పత్రిక )సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండల అటవీశాఖ అధికారిగా నలబోలు ప్రదీప్ రెడ్డి ఆదివారం జరిగిన ఘనతంత్ర వేడుకల్లో ఉత్తమ అధికారిగా ప్రశంశా పత్రాన్ని అందుకున్నారు. ఈసందర్భంగా పలువురు అధికారులు, నాయకులు, ప్రజలు అభినందనలు తెలిపారు.

## చిన్నకోడూరు మండల కేంద్రంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు.



చిన్న కోడూర్, జనవరి, 26,( తెలంగాణ పత్రిక): 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని చిన్నకోడూరు మండల కేంద్రంలో పలుచోట్ల అంగరంగ వైభవంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు జరిగాయి. చిన్నకోడూరు మండల పోలీస్ స్టేషన్లో ఎస్సై బాలకృష్ణ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్సై బాలకృష్ణ మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని జాతిపిత స్వాతంత్రాన్ని తెచ్చారు. ఈ కార్యక్రమంలో చిన్నకోడూరు ఎస్సై బాలకృష్ణ, ఏఎస్ఐ వెంకట్ గౌడ్, హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుళ్లు, పలువురు సిబ్బంది పాల్గొన్నారు

## వేములవాడలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు





వేములవాడ, జనవరి 26తెలంగాణ దినపత్రిక వేములవాడ పట్టణంలోని గీత విద్యానికేతన్ మరియు అన్ని పాఠశాలల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి.

విద్యార్థులు స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో ప్రత్యేక ఆకర్షణగా దర్శనమిస్తున్నారు. జై జవాన్, జై కిసాన్, బోలో స్వతంత్ర భారత్ మాతాకి జై అంటూ విద్యార్థులు నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. పలు ప్రధాన కూడళ్ల వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించి స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు.

## సేవ పథకం ఎంపికైన రాయికల్ ఏఎస్ఐ...



జగిత్యాల జనవరి 26(తెలంగాణ ప్రతిక జిల్లా ప్రతినిధి): రాయికల్ మండలంలోని పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న ఏఎస్ఐ దేవేందర్ నాయక్ కి 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా జగిత్యాల జిల్లా కేంద్రంలో కలెక్టర్, ఎస్పీ , ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ చేతుల మీదుగా అతి ఉత్కృష్ట్ సేవా పదక్ పథకం అందజేశారు.

## గ్రామపంచాయతీ కార్యాలయంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

తెలంగాణ పత్రిక ప్రతినిధి(జనవరి 26):రాయికోడ్ మండల కేంద్రంలో పంచాయతీ కార్యాలయం వద్ద పంచాయతీ కార్యదర్శి శివశంకర్ జెండా ఎగురవేశారు 76వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు చెప్పారు ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కేదార్నాథ్ పటేల్ ఏసప్ప మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఉప సర్పంచ్ రామకృష్ణ వీరభద్రేశ్వర దేవాలయ కమిటీ చైర్మన్ ప్రభాకర్ ( సతీష్) వైస్ చైర్మన్ భీమన్న. గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు



# త్రివర్ణ పతాకాన్ని ఎగరవేసిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి

### మార్కెట్ యార్డులో 76వ గణతంత్ర వేడుకలు నిర్వహించిన నూతన కమిటీ

కమలాపూర్ తెలంగాణ పత్రిక ప్రతినిధి ( జనవరి26) కమలాపూర్ మండల కేంద్రం లోని 76 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్ మార్కెట్ కమిటీ కార్యాలయంలో జాతీయ జెండా ఎగరావేశారు. ఈ సందర్భంగా ఝాన్సీ రాణి మాట్లాడుతూ భారత రాజ్యాంగం కన్నా గొప్ప గ్రంథం ఏదీ లేదని డా,, బి.ఆర్ అంబేద్కర్ వ్రాసిన రాజ్యాంగం అమలైన రోజు కన్న గొప్ప పండుగ ఏదీ లేదని అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో రాసిన విధంగా భారతదేశంలో కుల మత స్త్రీ పురుష భేదం లేకుండా అందరూ సమానంగా ఉండాలని ఆమె ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ దేశిని ఐలయ్య డైరెక్టర్ లు సముద్రాల కృష్ణ, గట్టు శ్రీధర్,జనగాని శివకృష్ణ, వంటకాల అనిల్ రెడ్డి, చకిలం దయాకర్, యాకోబు పాష,నెగ్గుల లింగయ్య, కిన్నెర కృష్ణమూర్తి, అకినపల్లి బిక్షపతి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పుల్లూరి శ్రీనివాసరావు శనిగరం రమేష్ అనిల్ శివ సునీల్ మార్కెట్ సూపర్వైజర్ యాకయ్య తదితరులు పాల్గొన్నారు.



# రాజకీయంలో వీడ్కోలు అనేది పదవికే గాని సేవకు కాదు::ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) జనవరి 26: యాదాద్రి భువనగిరి యాదగిరిగుట్ట మున్సిపాలిటీ చైర్మన్,వైస్ చైర్మన్,కౌన్సిలర్ల వీడ్కోలు సన్మాన సభ ఆదివారం రోజు మధ్యాహ్నం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ముఖ్య అతిథిగా హాజరై మున్సిపల్ పాలకవర్గాన్ని శాలువా తో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ..రాజకీయంలో వీడ్కోలు అనేది పదవికే గాని సేవకు కాదన్నారు. ప్రజల కష్టసుఖాల్లో తోడుండే నాయకులకు ప్రజల గుండెల్లో ఎప్పుడూ పదవి ఉన్నట్టే అన్నారు. సేవా దృక్పథం ఉన్న నాయకులకు నిరంతరం ప్రజల అభిమానం ఉన్న నాయకులకు విరమణ అనేది ఉండదని,మళ్ళీ ఎన్నికలు వచ్చే వరకు మిమి వార్డుల్లో బాధ్యతయుతంగా పని చేసి అభివృద్ధి సహకరించాలన్నారు.

# శ్రీనిధి ఒలంపియాడ్ పాఠశాలలో 76వ గనతంత్ర దినోత్సవ వేడుకలు

### స్వాతంత్ర సమరయోధుల వేషధారణతో ఆకట్టుకున్న చిన్నారులు

జగిత్యాల జనవరి 26 తెలంగాణ పత్రిక:పట్టణంలోని శ్రీ నిధి ఒలంపియాడ్ పాఠశాలలో 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మేఘమాల రాజేందర్ మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం మనది. భారతరత్న డాక్టర్ బి ఆర్.అంబేద్కర్ సారథ్యం లో రచించిన భారత రాజ్యాంగం 26 జనవరి 1950 న అమలులోకి వచ్చింది. భారతదేశ స్వాతంత్ర్యం కోసం పోరాటం చేసిన అమరవీరుల కు,రాజ్యాంగ వేత్తలకు,ఈ సందర్భంగా నా జోహార్లు అర్పిస్తున్నాను. భారత రాజ్యాంగం ఆవిష్కరించిన రోజు సందర్భంగా గణతంత్ర దినోత్సవం వేడుకలు జరుపుకుంటామని తెలియజేశారు .స్వతంత్ర సమరయోధుల వేశధారణలో చిన్నారులు ఆకట్టుకున్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాఠశాల కరస్పాండెంట్ ముసిపట్ల రాజేందర్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పోషకులు పాల్గొన్నారు.



### దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ప్రతిభను చూపిన డప్పు కళాకారుడు అమరవరపు సతీష్

సూర్యాపేట జిల్లా హీరో తెలంగాణ పత్రిక జనవరి 26:దేశ రాజధాని ఢిల్లీ లో ఘనతంత్ర దినోత్సవ వేడుకులకు సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం అప్పన్నపేట గ్రామానికి చెందిన అమరవరపు పెద్ద బజార్ విమల దంపతుల కుమారుడు డప్పు కళాకారుడు "జానపద కళా సామ్రాట్" అవార్డు గ్రహీత అమరవరపు సతీష్ కు 2వ సారి అరుదైన అవకాశం దక్కింది. 76వ ఘనతంత్ర దినోత్సవ వేడుకులో తెలంగాణ మట్టి కళారూపం అయిన డప్పు దరువును దేశ రాజధాని ఢిల్లీ రాష్ట్రపతి భవన్ కర్తవ్య పత్ లో మన ఆదినాదం డప్పు దరువులు వినపించడం జరిగింది. 76వ గణతంత్ర వేడుకలకార్యక్రమంలో దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, రాష్ట్రపతి ద్రౌపది ముర్మ్, ఇండోనేషియా దేశ అధ్యక్షుడు ప్రభోవో సుభయాంటో కేంద్ర మంత్రులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకకు 2వ సారి కూడా అవకాశం రావడం పట్ల ఉస్తాద్ బిస్మిల్లా ఖాన్ అవార్డు గ్రహీత అందె భాస్కర్ కి,తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ కి, భారత సంగీత నాటక అకాడమీకీ, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి కృతజ్ఞతలు తెలిపారు. అమరవరపు సతీష్ కు రెండుసార్లు అవకాశం రావడంతో మనమందరం గర్వించాలి.



# ఆలేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈనెల 30న 'మెగా జాబ్ మేళా

### ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక ) జనవరి 26:ఆలేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్లేస్ మెంట్ సెల్ ఆధ్వర్యంలో మ్యాజిక్ బస్సు సంస్థ సౌజన్యంతో ఈ నెల జనవరి 30వ తేది నాడు నిరుద్యోగ విద్యార్థులకు 'మెగా జాబ్ మేళా'కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ముఖ్య అతిథిగా ఆలేరు ఎమ్మెల్యే మరియు ప్రభుత్వవిప్‌బీర్ల అయిలయ్య చేత ప్రారంభించబడును. ఈ జాబ్ మేళా లో ఇంటర్,డిగ్రీ ఉత్తీర్ణులైన చదువుతున్న అభ్యర్థులు ఎవరైనా ఎటువంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేకుండా పాల్గొనవచ్చు. సాఫ్ట్ వేర్,బీపీఓ,ఈ కామర్స్ ఆర్థిక సేవలు, ఆరోగ్య సేవలు వంటి రంగాలకు సంబంధించి సుమారుగా 15 కంపెనీలు ఈ జాబ్ మేళా లో పాల్గొని ఇంటర్వ్యూల ద్వారా అభ్యర్థులను ఎంపిక చేసుకుంటారు. ఉద్యోగార్థులు అందరూ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగే ఈ కార్యక్రమం ద్వారా ఉద్యోగాలు పొందేందుకు ప్రయత్నించాలని కళాశాల ప్రధానాచార్యులు ప్రొఫెసర్ రాజారామ్ ఒక ప్రకటన లో తెలియజేశారు. హాజరయ్య అభ్యర్థులు వారి రెజ్యూమ్, టెన్త్ మెమో,ఇంటర్ మెమో,డిగ్రీ మెమోల తో పాటు ఆధార్ మరియు పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలతో హాజరు కావాల్సి ఉంటుందని కళాశాల ప్లేస్ మెంట్ ఆఫీసర్ మరియు కామర్స్ అధ్యాపకులు ఎస్ నాగమణి తెలియజేశారు. జాబ్ మేళాలో పాల్గొని అభ్యర్థులు ఉదయం 10 గంటలకు అలేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో హాజరు కావాలని కోరారు.



## యూనివర్సిటీ అభివృద్ధికి శాయశక్తులా కృషి



నల్లగొండ : మహాత్మాగాంధీ యూనివర్సిటీ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని నూతన వీసీ అల్తాఫ్ హుస్సేన అన్నారు. వీసీ(ఉపకులపతి)గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూనివర్సిటీ అభివృద్ధి కోసం ఆచార్యులతో పాటు నానటీచింగ్, నాల్గో తరగతి ఉద్యోగుల సహకారంతో పాటు ప్రభుత్వం సహకారంతో యూనివర్సిటీని ఉన్నతంగా తీర్చిదిద్దుతానన్నారు. గతంలో 2016 నుంచి 2019 వరకు వీసీగా పనిచేశానని, అప్పుడు కూడా నైపుణ్యాలన్నింటిని ఉపయోగించి యూనివర్సిటీ అభివృద్ధి కోసం శ్రమించా నన్నారు.

మరొకసారి తనకు అవకాశం కల్పించిన ముఖ్యమంత్రికి, జిల్లా మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. యూనివర్సిటీలో మెరుగైన ఉన్నతవిద్యకు కృషి చేస్తానన్నారు. సూక్ష్మస్థాయి పరిశీలన, నైపుణ్యాల పెంపు సారూప్యత ఉన్న విభాగాల సంఘటిత కార్యాచరణ, పరస్పర సహకారాలు, నైపుణ్య అభివృద్ధి అవసరమన్నారు. అన్నిశాఖల అధికారులు, అధ్యాపకులతో చర్చించి స్పష్టమైన ప్రణాళికతో ముందుకు సాగుతామన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య అల్వాల రవి, ఓఎసడీ కొప్పుల అంజిరెడ్డి, సీవోఈ ఉపేందర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ అరుణప్రియ, మారం వెంకటరమణారెడ్డి, ప్రేమ్‌సాగర్, సుధారాణి, అధికారి మిర్యాల రమేష్, దోమల రమేష్, అన్నపూర్ణ, రేఖ, రూప, వసంత, మాధురి, సబీనా హెరాల్డ్‌తో పాటు అధ్యాపకులు, బోధనేంతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఏసీలు బాగు చేయకుంటే ఉద్యోగాలు పోతాయ్



తిరుపతి: 'రుయా ఆపరేషన్ థియేటర్లలో ఏసీ మిషన్లు పనిచేయక ఇన్‌ఫెక్షన్‌కు గురవుతున్న విషయాన్ని గతంలో మీ దృష్టికి తెచ్చా. నెలలు గడిచినా సక్రమంగా స్పందించకపోవడంతో పేద రోగులకు అన్యాయం జరుగుతోంది. ఆ పని కూడా చేయకపోతే మీరెందుకు? ఈ నెలాఖరులోగా బాగు చేయకుంటే ఏఈ, రుయా ఎలక్ట్రికల్ సిబ్బంది ఉద్యోగాలు పోతాయి'అని కలెక్టర్ వెంకటేశ్వర్ ఏపీఎంఎస్ఐడీసీ ఎలక్ట్రికల్ ఇంజినీర్లను హెచ్చరించారు. రుయా హాస్పిటల్ అభివృద్ధి కమిటీ (హెచ్‌డీఎస్) సమావేశం ఎస్వీ వైద్య కళాశాలలో శుక్రవారం నిర్వహించారు. చైర్మన్ హోదాలో కలెక్టర్, కో చైర్మన్ హోదాలో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, నగరపాలక కమిషనర్ మౌర్య సమావేశం లో పాల్గొన్నారు. గత సమావేశాల్లోని తీర్మానాలను సమీక్షించారు. వైద్య విభాగాధిపతులు, ఏజెన్సీల ప్రతినిధులతో చర్చించారు.


సౌకర్యాల కల్పనకు అన్ని విధాలుగా చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. హెచ్‌డీఎస్ సభ్యుడు బండ్ల లక్ష్మీపతి, ప్రిన్సిపల్ చంద్రశేఖరన్, డీఎంహెచ్‌వో శ్రీహరి, ఏపీ ఎంఎస్ఐడీసీ ఈఈ శివరామిరెడ్డి, డీసీహెచ్ఎస్ ఆనందమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## అపోహ వీడండి... చలామణి పెంచండి

### రూ.10 నాణెం చెల్లుబాటుపై ప్రచారం

వేములవాడ:ఖాతాదారునికి రూ.10 నాణేలను పంపిణీ చేస్తున్న బ్యాంకు అధికారులు కొంతకాలంగా రూ.10 నాణెం చెల్లుబాటులో లేదనే అపోహలు తీవ్రమయ్యాయి. బడా వ్యాపారులతోపాటు యాచకులు సైతం నాణెం తీసుకునేందుకు నిరాకరించే పరిస్థితులు నెలకొన్నాయి. చిరిగిన నోటు తీసుకుంటున్నారు కాని నాణేం మాత్రం వద్దంటున్నారు. కొందరికి చెల్లుబాటులో ఉందని తెలిసినా.. నిరాకరిస్తున్న సంఘటనలున్నాయి. దీంతో మార్కెట్‌లో చిల్లర కొరత తీవ్రమవుతుంది. ఈ క్రమంలో ఈ నాణెం చెల్లుబాటులో ఉందని.. దీనిపై అపోహలు, దుష్ప్రచారాలు వీడి చలామణిని పెంచాలంటూ యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా సహకారంతో రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా విస్తృత ప్రచారానికి పూనుకుంది. బ్యాంకులో పంపిణీ..: ఇప్పటికే ఆర్‌బీఐ ముద్రించిన పోస్టర్లను నగరంలోని పలు వ్యాపార సంస్థల ముందు అంటించడంతో నాణెం వినియోగంపై అవగాహన పెంచేలా చర్యలు తీసుకున్నారు. తాజాగా యూనియన్ బ్యాంకులోని వివిధ శాఖల్లో ఈ నాణేల పంపిణీ తప్పనిసరి చేశారు. గోదావరిఖని లక్ష్మీనగర్‌లోని యూనియన్ బ్యాంకు శాఖలో ఇటీవల ఒక్కరోజే 50వేల రూ.10 నాణేలను వివిధ వ్యాపార, వాణిజ్య వర్గాలకు పంపిణీ చేశారు. ఈ నాణాన్ని 2005లో ప్రవేశపెట్టగా.. అప్పటినుంచి 2019 వరకు 14 సార్లు ఆర్‌బీఐ ముద్రించి మార్కెట్‌లోకి విడుదల చేసింది. చిరిగిన నోటు తీసుకుంటున్నారు కాని నాణేం మాత్రం వద్దంటున్నారు. కొందరికి చెల్లుబాటులో ఉందని తెలిసినా..

నిరాకరిస్తున్న సంఘటన లున్నాయి. దీంతో మార్కెట్‌లో చిల్లర కొరత తీవ్రమవుతుంది. ఈ క్రమంలో ఈ నాణెం చెల్లుబాటులో ఉందని..నాణేలకు చట్టబద్ధత: రూ.10 నాణానికి చట్టబద్ధత ఉంది. నాణేం చలామణిలో లేదనేది కేవలం అపోహ మాత్రమే. దీనిపై ఇప్పటికే ఆర్‌బీఐ పలుమార్లు స్పష్టం చేసింది. ఇప్పటికైనా వివిధ వర్గాల వారు అపోహలు వీడి.. చిల్లర కొరత తీర్చుకోవాలి.



# “తెలంగాణ పత్రిక” ప్రత్యేక కథనానికి స్పందించిన సిద్దిపేట జిల్లా పోలీసు ఉన్నతాధికారులు

- విచారణ ప్రారంభించిన ఆపరేషన్ స్మైల్ నోడల్ అధికారి, ఏసీపీ యాదగిరి
- త్వరలోనే బాధ్యులపై శాఖ పరమైనా చర్యలు తీసుకోనున్నట్లు సమాచారం..!?
- ఆ ఉద్యోగులకు ఎసరు వచ్చినట్టేనా..!?
- బాధ్యులపై జిల్లా పోలీస్ కమిషనర్ సీరియస్ గా ఉన్నారా..!?
- ఆ కానిస్టేబుల్ తీరు పట్ల ఆపరేషన్ స్మైల్ నీరుగారిందా..!?


తెలంగాణ పత్రిక
తెలంగాణ పత్రిక
ఆపరేషన్ స్మైలా..!? కరప్షన్ స్మైలా..!?

కుకునూరుపల్లి, జనవరి 26,(తెలంగాణ పత్రిక): గజ్వేల్ నియోజకవర్గం కుకునూరుపల్లి మండల కేంద్రంలోని ఇటుక బట్టీలలో పనిచేస్తున్న బాల కార్మికుల వ్యవహారంలో జరిగిన తతంగం పట్ల తెలంగాణ పత్రికలో “ఆపరేషన్ స్మైలా..!? కరప్షన్ స్మైలా..!?” శీర్షికతో ప్రచురితమైన కథనాన్ని చదివిన జిల్లా పోలీసు అధికారులు విచారణ ప్రారంభించినట్లు అధికారులు తెలిపారు. ఈ విషయంపై పోలీసు అధికారులు “తెలంగాణ పత్రిక” ప్రతినిధితో మాట్లాడి కథనంపై చర్చించారు. కథనంపై విచారణ ప్రారంభించిన ఆపరేషన్ స్మైల్ నోడల్ అధికారి, ఏసీపీ యాదగిరి స్పందిస్తూ బాధ్యులు ఎవరున్నా వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. బాలకార్మిక చట్టాలను పటిష్టంగా అమలు చేసే విధంగా చర్యలుంటాయని అధికారులు తెలిపారు. ఈ ఆపరేషన్ లో నిర్లక్ష్యంగా విధులు నిర్వర్తించి పోలీసు శాఖకు చెడ్డ పేరు తెచ్చే విధంగా పని చేసిన ఆ అధికారులపై కచ్చితంగా చర్యలు ఉండే అవకాశం ఉందని అధికార వర్గాలు చర్చించుకుంటున్నాయి. చూడాలి మరి జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్ ఎలాంటి చర్యలు తీస్కుంటారో. బాధ్యులను విధుల నుండి తప్పిస్తే గాని ఇలాంటి సంఘటనలు పునరావృతం కావని ప్రజల నుండి బలమైన వాదన వినిపిస్తుంది.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు




తొగుట జనవరి 26, (తెలంగాణ పత్రిక): తొగుట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్లో రిపబ్లిక్ డే దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల హెడ్మాస్టర్ జెండా ఎగరవేసి వేడుకలను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా హెడ్మాస్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్న స్వాతంత్ర సమరయోధులను, వారు చేసినటువంటి త్యాగాలను స్మరిస్తూ మాట్లాడారు. కార్యక్రమానికి హాజరైన పలువురు మాట్లాడుతూ దేశం కోసం ప్రాణ త్యాగాలు చేసిన, స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్న మహనీయుల బాటలో యువతి యువకులందరూ నడిచి దేశానికి ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు. అనంతరం పిల్లలకు క్రీడలలో గెలిచిన వారికి బహుమతులను బహుకరించారు.

## ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీ అమలు చేస్తాం : కోదాడ ఎమ్మెల్యే పద్మావతి



మునగాల - ప్రతినిధి, జనవరి 26, (తెలంగాణ పత్రిక)ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీ అమలు చేస్తామని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి అన్నారు. ఆదివారం మునగాల మండలం తాడ్వాయి గ్రామంలో నిర్వహించిన నూతన పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లబ్ధి దారులకు మంజూరు పత్రాలు అందించారు. ఎమ్మెల్యే పద్మావతి మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన ప్రతి మాటను నెరవేర్చే దిశగా ప్రజా ప్రభుత్వం కార్యాచరణ ప్రారంభించిందని అన్నారు. గతంలో పేదలకు పని కల్పించేందుకు చట్టబద్ధతను కల్పిస్తూ ఉపాధి హామీ పథకాన్ని తమ ప్రభుత్వం ప్రవేశ పెట్టిందని, ఆ నిరుపేద భూమిలేని లబ్ధిదారులకు నేడు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా క్రింద 12 వేలు సంవత్సరానికి సహాయం అందించేందుకు నూతన పథకాన్ని ప్రారంభిస్తున్నామని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 13 నెలల నుంచి మాత్రమే ప్రజలు కొంతమేర సంతోషంగా ఉన్నారని, ప్రజా ప్రభుత్వం రాగానే 21 వేల కోట్ల రైతుల రుణమాఫీ, ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 గ్యాస్ సిలిండర్, యువత కోసం ప్రభుత్వం ఖాళీల భర్తీ, నైపుణ్యత అందించేందుకు స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు వంటి అనేక కార్యక్రమాలు అమలు చేశామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డులు, రైతులకు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలు చేస్తున్నామని అన్నారు. ఉగాది నుంచి రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం ప్రతి మనిషికి 6 కిలోలు ఉచితంగా సరఫరా చేస్తామని అన్నారు. రైతు భరోసా నిధులు అందిస్తున్నామని, రేపటి నుంచి నిధులు బ్యాంకులు పడ్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారిని శిరీష, ్మండల ఎంపిడిఓ రమేష్ దీన్ దయాళ్, తహసిల్దార్ ఆంజనేయులు, ఏఒ రాజు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుల జైపాల్ రెడ్డి, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**- త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు**

నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-జనవరి 26:- నిర్మల్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం 76వ గణతంత్ర వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ, డా. బి. ఆర్. అంబేద్కర్ గారి చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు త్రివర్ణ పతాకాన్ని ఎగరవేశారు. జాతీయ గీతం ఆలపించి జిల్లా ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమని, యావత్ ప్రపంచానికి ప్రజాస్వామ్య విలువలను అందించడంలో మన దేశం అగ్రగామిగా నిలిచిందన్నారు.

## ముువ్వన్నెల జెండాకి సగర్వంగా సలాం చేస్తోంది

**- టీపీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు**



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 26, (తెలంగాణ పత్రిక):76వ గణతంత్ర భారతంలో వెల్లువిరిస్తోంది రాజ్యాంగ స్ఫూర్తి..! ముువ్వన్నెల జెండాకి సగర్వంగా సలాం చేస్తుంది అఖండ భరత జాతి అని టీపీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు పేర్కొన్నారు. ఆదివారం గజ్వేల్ పట్టణంలోని ఇందిరాపార్క్ చౌరస్తా వద్ద గజ్వేల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోహన్ అన్న గారి రాజిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన 76వ గణతంత్ర దినోత్సవం వేడుకల్లో బండారు శ్రీకాంత్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రావు ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ముువ్వన్నెల జాతీయ పతాకానికి సెల్యూట్ చేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రావు మాట్లాడుతూ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ, ముఖ్యంగా గజ్వేల్ నియోజకవర్గం ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శుల నాయిని యాదగిరి, గోపాల్ రావు పంతులు, గజ్వేల్ మండల అధ్యక్షులు బయ్యారం మల్లారెడ్డి, గజ్వేల్ పట్టణ సేవాదళ్ అధ్యక్షులు సయ్యద్ బాబా, సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అనిల్ రెడ్డి, గజ్వేల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కొత్తపేట కరుణాకర్ రెడ్డి, గజ్వేల్ మండలం యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బాలయ్య రాజుగౌడ్, గజ్వేల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సమీర్ ఇర్షాద్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కప్ప భాస్కర్, నాయిని తిరుపతి, పంజాల రవిగౌడ్, శేర్ల భాస్కర్, మామిడి కృష్ణ, మహమ్మద్ ఫరూక్ జానీ, ములుగు మండల అధ్యక్షులు శ్రీనివాస్ గుప్తా,జాలిగామ గ్రామ అధ్యక్షులు నాయకం శ్రీనివాస్, డాకిరెడ్డి బుచ్చిరెడ్డి, మంగలి యాదగిరి, కుమ్మరి ఆనంద్, బెందే రాజలింగంగౌడ్, మంగలి స్వామి, గౌటి మహేష్, గౌటి శివ, కుమ్మరి కిషోర్, తాళ్ల నవీన్ గౌడ్, మల్లేశం, మంగలి నరసింహులు, కూరాకుల మహేష్, తిరుపతి, మల్లయ్య, సాదు లివన్ రెడ్డి, లొగ్గరి శ్రీకాంత్, తలకొక్కుల ప్రేమ్ కుమార్, ఉప్పల సతీష్ కుమార్, స్వామి, కప్ప శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో 76వ గణతంత్ర జెండావిష్కరణ



. పెబ్బేరు వనపర్తి జిల్లా జనవరి26( తెలంగాణ పత్రిక) పెబ్బేరు మున్సిపల్ పట్టణ లో నాల్గవ వార్డు వినాయక నగర్ లో అంగన్వాడీ కేంద్రంలో ఆదివారం రోజు 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా అంగన్ వాడి టీచర్ జెండా ఎగరవేయడం జరిగింది. అదేవిధంగా పట్టణ మండల పరిధిలో ఘనంగా గణతంత్ర దినోత్సవం వేడుకలు జరుపుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రీ స్కూల్ పిల్లలు,కాలనీ వాసులు పాల్గొని అనంతరం స్వీట్స్ తిన బండారాలు స్వీకరించడం జరిగింది. అదేవిధంగాప్రభుత్వ కార్యాలయాల్లో పోలీస్ స్టేషన్లో రెవెన్యూ, పలు ప్రభుత్వ కార్యాలయాల్లో ఘనంగా గణతంత్ర దినోత్సవములు జరుపుకోవడం జరిగింది.

## కుకునూరుపల్లి మండల కేంద్రంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**- మండల కార్యాలయం ముందు జెండా ఆవిష్కరణ చేసిన తహసీల్దార్ మల్లికార్జునరెడ్డి**
**- పాల్గొన్న అధికారులు, వివిధ పార్టీల నాయకులు, గ్రామ ప్రజలు, యువకులు**





కుకునూరుపల్లి, జనవరి 26,(తెలంగాణ పత్రిక):76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కుకునూరుపల్లి మండల కేంద్రంలో పలు చోట్ల జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు ఉత్సాహంగా జరిగాయి. మండల కార్యాలయం ముందు తహసీల్దార్ మల్లికార్జునరెడ్డి జెండా ఆవిష్కరణ చేసి రాజ్యాంగ నిర్మాణంలో డా బిఆర్ అంబేద్కర్ చేసిన కృషిని నెమరు వేస్కున్నారు. కుకునూరుపల్లి జిల్లా, మండల పాఠశాలల్లో జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఎంఈవో బచ్చలి సత్తయ్య నిర్వహించి, రాజ్యాంగ నిర్మాణం గురించి విద్యార్థులకు వివరించారు. శివ రియల్ ఎస్టేట్, బస్టాండ్ వద్ద వివిధ యూనియన్ ల ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మల్లికార్జునరెడ్డి, ఎంఈవో సత్తయ్య, పంచాయతీ కార్యదర్శి స్వప్న, ఎన్ఆర్ఈజీఎస్ కౌన్సిల్ మాజీ సభ్యురాలు కోల సద్గుణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు విరుపాక శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు ఐలం శివ, కాచం నవీన్, పిఆర్టియు కుకునూరుపల్లి మండల అధ్యక్షులు కూరెల్లి శ్రీనివాస్ రెడ్డి, డిటిఎఫ్ నాయకులు రామచంద్రం, తెరవే రాష్ట్ర అధ్యక్షులు కొండి మల్లా రెడ్డి, మాజీ ఎంపీటీసీ లు ఇండ్ల కనకయ్య ముదిరాజ్, తూమ్ మహేందర్, భూములుగౌడ్, కోల రవీందర్, కోలా ఉపేందర్, రెడ్డమైన రవీందర్, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు మల్లం ఐలయ్య, మాజీ కో ఆప్షన్ సభ్యులు అజీముద్దీన్, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు అబేద్ అలీ, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం కరుణకర్, కొంతం రాజు, బూరమైన నర్సింలు, కొంతం రవీందర్ వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు గ్రామ ప్రజలు యువకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా రిపబ్లిక్ డే దినోత్సవ వేడుకలు

తొగుట జనవరి 26, (తెలంగాణ పత్రిక): తొగుట మండల కేంద్రంలోని శ్రీ భారతి హైస్కూల్లో రిపబ్లిక్ డే దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ దుంపలపల్లి సత్యనారాయణ జెండా ఎగరవేసి వేడుకలను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్న స్వాతంత్ర సమరయోధులను, వారు చేసినటువంటి త్యాగాలను స్మరిస్తూ విద్యార్థిని విద్యార్థులకు వివరిస్తూ మాట్లాడారు. దేశం కోసం ప్రాణ త్యాగాలు చేసిన, స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్న మహనీయుల బాటలో యువతి యువకులందరూ నడిచి దేశానికి ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు. విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన ఆటలను, నృత్యాలను వారు అందరూ ఉత్సాహంగా తిలకించారు. అనంతరం పిల్లలకు క్రీడలలో గెలిచిన వారికి బహుమతులను బహుకరించారు.

## గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న మండల బీజేపీ అధ్యక్షులు అనుముల సంపత్ రెడ్డి




కుకునూరుపల్లి, జనవరి 26,(తెలంగాణ పత్రిక): కుకునూరుపల్లి మండల కేంద్రంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి కుకునూరుపల్లి మండల బీజేపీ అధ్యక్షులు అనుముల సంపత్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగ సూత్రాలను అందరూ అలవర్చుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా కార్యకర్తలు నాయకులు అందరూ సీట్లు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గౌరారం కృష్ణ, మండల పార్టీ నాయకులు సదానంద గౌడ్, బోనాల రాజు, దాసరి స్వామి, మంద రాజు, ఆంజనేయులు, నవీన్, చందు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంక్షేమ కార్యక్రమాలను ప్రారంభించడం హర్షణీయం



నంగునూరు, జనవరి 26 (తెలంగాణ పత్రిక): ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, రేషన్ కార్డులు ఆర్హులకు అందించాలనే సంకల్పంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఆదివారం ప్రారంభించడం హర్షణీయమని కాంగ్రెస్ పార్టీ నంగునూరు మండల మాజీ అధ్యక్షుడు యండి ఇమ్రాన్, నాయకులు బోజు రాములు, బడే అశోక్, బడుగు సదానందం, బొజ్జ గోపి అన్నారు. ఆదివారం వారు సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు రాజకీయాలకు కులమతాలకు అతీతంగా అర్హులైన వారి అందరికి అందించడమే ప్రభుత్వ ఉద్దేశ్యం అని తెలిపారు. దశలవారీగా అందరికి సంక్షేమ పథకాలు అందించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం అహర్నిశలు కృషి చేస్తుందని ప్రతిపక్ష పార్టీల నమ్మ వద్దని కోరారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, రేషన్ కార్డులు అందిస్తామని చెప్పు,అధికారంలోకి వచ్చిన తరువాత ఎందరికి మంజూరు చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన గ్రామసభలకు వచ్చిన స్పందనే గత బీ ఆర్ ఎస్ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం అన్నారు. అధికారం కోల్పోయి దిక్కుతోచని స్థితిలో ఉన్న బీఆర్ఎస్ నాయకులు తమ పార్టీ ఉనికిని కాపాడుకోవడానికి అవరోధాలు సృష్టిస్తున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడం జరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఆర్ఎస్ఎన్ కు టీయూడబ్ల్యూజే నివాళి

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 26, (తెలంగాణ పత్రిక): సీనియర్ పాత్రికేయుడు, వర్కింగ్ జర్నలిస్ట్స్ ఉద్యమ నాయకుడు, మాజీ ఎమ్మెల్సీ ఆర్.సత్యనారాయణ అకాల మరణం పట్ల తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) ప్రగాఢ సంతాపం వ్యక్తం చేసింది. ఆదివారం జిల్లా కేంద్రం సంగారెడ్డిలో సత్యనారాయణ మృతదేహాన్ని టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ సందర్శించి నివాళ్ళర్పించారు. తమ సంఘంలో దశబ్దాల పాటు క్రియాశీలక పాత్ర పోషించి, మెతుకుసీమ వర్కింగ్ జర్నలిస్టుల ఉద్యమంలో ఆర్.సత్యనారాయణ పోషించిన పాత్ర చిరస్మరణీయమని విరాహత్ అలీ కొనియాడారు. అలాగే మెదక్ జిల్లాలో జరిగిన అనేక సామాజిక ఉద్యమాలకు ఆయన అందించిన సహకారం మరచిపోలేనిదన్నారు. మెతుకుసీమ ప్రజల కన్నీటి గోసపై వార్త పత్రికలో ఆయన రాసిన వరస కథనాలు నేటికి జిల్లాలో చర్చనీయాంశమని విరాహత్ అలీ గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆరేండ్ల ఎమ్మెల్సీ పదవిని, ఆరు నెలల కాలంలో త్యాగం చేసిన ఘనత సత్యనారాయణకే దక్కిందన్నారు. విరాహత్ అలీతో పాటు టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షులు ఫైసల్ అహ్మద్, సంగారెడ్డి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు యాదగిరి, విష్ణు కుమార్, మెదక్ జిల్లా అధ్యక్షుడు శంకర్ దయాల్ చారీ, యూనియన్ సీనియర్ నాయకులు మురళీధర్ శర్మ, పానుగంటి కృష్ణ, మల్లికార్జున్ రెడ్డి, లతీఫ్, కంది శ్రీనివాస్ రెడ్డి తదితరులు మృతదేహాన్ని సందర్శించారు.

# రాష్ట్ర ప్రభుత్వం పనితీరుపై ప్రజల సంతృప్తి..

- కాంగ్రెస్ శ్రేణులు ప్రజలతో కలిసి పని చేయండి
- కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులకు అందించండి
- ప్రతిపక్ష పార్టీల నిజస్వరూపాన్ని ప్రజలకు వివరించండి
- టీపీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు




గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 26, (తెలంగాణ పత్రిక):తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పనితీరుపై ప్రజలు సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారని, కాంగ్రెస్ శ్రేణులు ప్రజలతో కలిసి పని చేయాలని టీపీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు పిలుపునిచ్చారు. ఆదివారం ఆయన గజ్వేల్ మండలం జాలిగామలో విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులకు అందించేందుకు అధికారులతో సమన్వయంతో కలిసి ముందుకెళ్లాలని సూచించారు. రాజకీయ లబ్ధి కోసం గుంట నక్కల్లాగా వేచి చూస్తున్నా ప్రతిపక్ష పార్టీలకు ఎలాంటి అస్త్రాలను అందివ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను నిజాయితీ, నిబద్ధతతో, పారదర్శకంగా అమలు చేయాలని స్పష్టం చేశారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ప్రజల కనీస అవసరాలను పట్టించుకున్న పాపాన పోలేదని, ఒక్కరికి కూడా రేషన్ కార్డును అందివ్వలేదని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు సంక్షేమ పథకాలను అందించే ప్రయత్నం చేస్తుంటే బిఆర్ఎస్ నాయకులు ఓర్వలేక తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజలను అయోమయంలోకి నెట్టేస్తున్నారని మండిపడ్డారు. ప్రతిపక్ష పార్టీల నిజస్వరూపాన్ని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రజలకు వివరించాలని సూచించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు ప్రతిపక్ష పార్టీలు తీవ్ర ప్రయత్నాలు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వంపై, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై పనికిమాలిన అవాకులు, చవాకులు పేలుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్ల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం తమను పట్టించుకోలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం ఆలోచన చేస్తూ వివిధ పథకాలను అందిస్తూ ముందుకు వెళుతుందని ప్రజలు గ్రహించారని, స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు ప్రతిపక్ష పార్టీలకు కర్రు కాల్చి వాత పెట్టడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర ప్రజలు బిఆర్ఎస్ ప్రభుత్వానికి, నాయకులకు తగిన గుణపాఠం చెప్పి ఇంటికి పంపించినా వారికి జ్ఞానోదయం కలగకపోవడం విచారకరమన్నారు. ఈ సమావేశంలో గజ్వేల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బయ్యారం మల్లారెడ్డి, గజ్వేల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోహన్ అన్న గారి రాజిరెడ్డి, గజ్వేల్ పట్టణ సేవాదళ్ అధ్యక్షులు సయ్యద్ బాబా, ములుగు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ గుప్తా, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు కొమ్ము విజయకుమార్, కొండపోచమ్మ దేవస్థానం మాజీ చైర్మన్ భాస్కర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అనిల్ రెడ్డి, గజ్వేల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సమీర్ ఇర్షాద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మహమ్మద్ ఫరూక్ జానీ, జాలిగామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయకులు శ్రీనివాస్, కప్ప భాస్కర్, బాలయ్య గారి రాజు గౌడ్, శేర్ల భాస్కర్, పంజాల రవి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శివపార్వతుల కళ్యాణోత్సవం...







- కన్నుల పండువగా శివపార్వతుల కళ్యాణం
- వేలాదిగా తరలి వచ్చిన భక్త జనం
- రథోత్సవంతో వైభవంగా ముగిసిన బ్రహ్మోత్సవాలు

కొండపాక, జనవరి 26, (తెలంగాణ పత్రిక):కళ్యాణం.. కమనీయం.. శివపార్వతుల కళ్యాణం లోకానికి శుభకార్యం అంటూ శివ పంచాక్షరి మంత్రం మారుమోగుతుండగా ఆదిదేవుడు శ్రీ స్వయంభు దేవుడు పార్వతీ దేవి పరిణయమాడారు. ఆదివారం కొండపాక మండల పరిధిలోని దుద్దెడ గ్రామంలో కొలువైన పురాతన ప్రాశస్త్యం కలిగిన శైవ క్షేత్రము శ్రీ స్వయంభూ శంభు లింగేశ్వర ఆలయం వార్షిక బ్రహ్మోత్సవాలలో మూడవ రోజు ఉదయం శివపార్వతుల ఉత్సవ విగ్రహాలను స్థానిక హనుమాన్ దేవాలయం నుండి మేళ తాళాలు, కోలాటం నృత్యాలతో ఎదుర్కోలుగా కళ్యాణ వేదికకు తీసుకొని వచ్చి కళ్యాణ క్రతువును నిర్వహించారు. అనంతరం మండపంపై వేంచేసిన శివ పార్వతులకు గొల్లపల్లి రఘురామ శర్మ, శ్రీనివాస్ శర్మ నేతృత్వంలో వేద బ్రాహ్మణులు కళ్యాణ క్రతువును నిర్వహించారు. స్వామివారి తరపున గ్రామానికి చెందిన నర్ర సవిత–రాఘవ రెడ్డి కుమార్తె బండి కీర్తి – మాధవ రెడ్డిలు వ్యవహరించగా అమ్మవారి తరపున సికింద్రాబాద్ కు చెందిన నీలిమ – మహేశ్ దంపతులు కన్యాదానం చేశారు. శివపార్వతుల కళ్యాణానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా స్వయంభూ శంభు దేవాలయ ట్రస్ట్ పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు. అనంతరం భక్తులకు పెద్ద ఎత్తున మహా అన్నదానం చేశారు.కాగా బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రముఖులు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి, జిల్లా జడ్పీ ఛైర్ పర్సన్ వేలేటి రోజా–రాధా కిషన్ శర్మ ఆలయంలో స్వయంభు దేవున్ని దర్శించుకొని పాల్గొని స్వామివారి ఎదుర్కోలు సేవలో పాల్గొన్నారు. కాగా రాత్రి రథోత్సవం గ్రామంలోని వీధుల గుండా కన్నుల పండువగా సాగింది. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ కు చెందిన దాతలు ఉప్పల రాధ, పద్మ, శ్రీనివాస్ ఆలయ ట్రస్టు అధ్యక్షులు మంచాల శ్రీనివాస్, సభ్యులు తాజా మాజీ సర్పంచ్ ఆరేపల్లి మహాదేవ్ గౌడ్, పెద్దంకుల శ్రీనివాస్, వడ్లకొండ శ్రీనివాసు, నర్రా రాఘవరెడ్డి పెద్ది కుమార్, మంచాల శ్రీనివాస్ చిన్న పాబ్బోజు శ్రీనివాస్, నూనె కుమార్, దేశాయి రెడ్డి, అమిరిశెట్టి వెంకటేశం, మంచాల కృష్ణమూర్తి,పెద్ది నర్సయ్య, అనంతుల నరేందర్ బూరుగుల వెంకటరమణ పాబ్బోజు రాజయ్య, గురజాడ బాలాజీ మాజీ ఎంపిటిసి, కాటా రమేష్ పెద్ది శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి....

- పైలెట్ ప్రాజెక్టుగా నాగరాజుపల్లి
- నాలుగు పథకాలకు 573 ప్రొసీడింగులు అందజేత
- పథకాల అమలు నిరంతర ప్రక్రియ
- రానివారు అర్హులైతే న్యాయం చేస్తాం
- మండల స్పెషల్ ఆఫీసర్ దేవకీదేవి

నంగునూరు, జనవరి 26 (తెలంగాణ పత్రిక):ప్రభుత్వం ప్రతిస్తాత్మకంగా ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్విని చేసుకోవాలని మండల ప్రత్యేక అధికారి, జిల్లా పంచాయతీ అధికారి దేవకి దేవి అన్నారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నాగరాజు పల్లి గ్రామం పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాలను ప్రారంభించేందుకు నాగరాజుపల్లి లో ఆదివారం గ్రామ సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందేశాన్ని బిగ్ స్క్రీన్ పై ప్రజలకు వినిపించారు. అనంతరం దేవికి దేవి మాట్లాడుతూ పథకాల అమలు నిరంతర ప్రక్రియ అని చెప్పారు. పథకాలు మంజూరు కాని వారు అధైర్య పడద్దని వారిని గుర్తించి న్యాయం చేస్తామని తెలిపారు. ప్రభుత్వం పథకాల అమలు కోసం గ్రామాన్ని మొదటగా పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసారని, ఇందులో భాగంగా ఆత్మీయ భరోసా కింద 16 మందిని, రేషన్ కార్డుల కోసం 94 మంది, ఇందిరమ్మ ఇంటి కోసం వంద మందిని ఎంపిక చేయడం జరిగిందన్నారు. రైతు భరోసా కోసం గ్రామంలో 360 మంది లబ్ధిదారులను గుర్తించామన్నారు. అర్హులు ఎవరికైనా ఈ పథకాలు మంజూరు కాకపోతే మండల కేంద్రంలో ఏర్పాటు ప్రజా పాలన కౌంటర్ లో దరఖాస్తు చేసుకుంటే వెంటనే పరిశీలించి వారికి న్యాయం చేయడం జరుగుతుంది అన్నారు. ఇప్పటివరకు అన్ని శాఖల అధికారులు గ్రామంలో ఇంటింటికి తిరిగి లబ్ధిదారులను ఎంపిక చేయడం అభినందనీయమన్నారు. గ్రామంలో ఎలాంటి ఆరోపణలు రాకపోవడం పట్ల అధికారులను అభినందించారు. సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పూజల హరికృష్ణ పాల్గొని మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి పేదల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టారని చెప్పారు. పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నాగరాజు పల్లి గ్రామంలో ఎంపిక చేసిన విధంగానే అన్ని గ్రామాల్లో అధికారులు ఇంటింటికి తిరిగి లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. అధికారులు ఎక్కడయినా పొరపాట్లు జరిగితే తన దృష్టికి తెస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. పాలమాకుల నంగునూరు పిఏసిఎస్ చైర్మన్లు ఎల్లంకి మహిపాల్ రెడ్డి, కోల రమేశ్ గౌడ్ లు మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందించడం అభినందనీయమని వీటిని అమలు పరిచే విధంగా చూడాలని అన్నారు. ప్రతి సంక్షేమ పథకం లబ్ధిదారునికి




అందించేందుకు తమ వంతు కృషి చేస్తామన్నారు. గత ప్రభుత్వంలో మంజూరైన ఇండ్లను దృష్టిలో పెట్టుకొని వారికి ఇల్లు మంజూరు అయ్యేవిధంగా చూడాలని అధికారులకు కోరారు. అనంతరం వివిధ పథకాల ద్వారా మంజూరైన 573 మంది లబ్ధిదారులకు ఉత్తర్వులను అందజేశారు. సిద్దిపేట రూరల్ సీఐ శ్రీనివాస్, రాజగోపాల పేట ఎస్సై ఆసిఫ్ బందోబస్తును ఏర్పాటు చేశారు. గ్రామసభలో ఎలాంటి ఆందోళనలు జరగకపోవడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సరిత, ఎంపీడీవో లక్ష్మప్ప, ఏవో గీత, వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్, బి ఆర్ ఎస్ పార్టీల నేతలు దేవులపల్లి యాదగిరి, శంకర్, బాబు, పవన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు.. అభివృద్ధికి ఆదర్శనీయం..

- మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి

కుకునూరుపల్లి, జనవరి 26,(తెలంగాణ పత్రిక):తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు పథకాలు రాష్ట్ర అభివృద్ధికి ఆదర్శనీయమనీ మాజీ ఎమ్మెల్యే సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి అన్నారు. ఆదివారం కుకునూరుపల్లి మండలం మేదినీపూర్ గ్రామంలో అధికారులతో కలిసి ఆయన ఆత్మీయ భరోసా, రైతు భరోసా ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులకు సంబంధించిన కార్యక్రమాలను అధికారులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కుకునూరుపల్లి మండల తహసిల్దార్ మల్లికార్జునరెడ్డి, కొండపాక మండల ఎంపీఓ మల్లికార్జున్, స్పెషల్ ఆఫీసర్ శ్రీకాంత్ రెడ్డి, కుకునూరుపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విరుపాక శ్రీనివాస్ రెడ్డితో పాటు గ్రామ ప్రజలు, మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



Telangana patrika_ Jan_ 27th_ File_ 3_ 4 pgs:Telangana patrika_ Jan_ 27th_ File_ 3_.qxd 27-Jan-25 5:28 AM Page 3



# వీరమరణం పొందిన జవాన్ కుటుంబానికి రేవంత్ సర్కార్ అండ - ఠాగూర్ బాలాజిసింగ్

### -మన ప్రాంత వ్యక్తి ముఖ్యమంత్రి అవ్వడం వల్లనే జవాన్ కుటుంబానికి న్యాయం జరిగింది

తెలంగాణ పత్రికనాగర్ కర్నూల్ జిల్లా చారకొండ లోని బోరబండ తండా కి చెందిన ఆర్మీ జవాన్ మణిపాల్ నాయక్ 2004లో వీర మరణం పొందారు. మాజీ జడ్పీ జిల్లా వైస్ చైర్మన్,పివిసి నెంబర్ ఠాగూర్ బాలాసింగ్ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మణిపాల్ నాయక్ విగ్రహానికి పూలమాలవేసి ఆయన చేసిన సేవలను గుర్తు తెచ్చుకుంటూ సమాజం, ప్రభుత్వాలు ఆయనకు జరిగిన అన్యాయాన్ని గురించి ఠాగూర్ బాలాజీ మాట్లాడుతూ మణిపాల్ నాయక్ 2004 కాశ్మీర్ లో వీరమరణం పొందారు. మణిపాల్ కుటుంబానికి గత 2004 నుంచి 2014 వరకు ఆంధ్ర పాలకులు తెలంగాణ వచ్చిన తర్వాత కూడా 2014 నుంచి 2023 వరకు ఈ జవాన్ కుమారునికి ఎలాంటి సహాయం చేయలేకపోయారు. ముఖ్యమంత్రి కార్యాలయం, కలెక్టరేట్ కార్యాలయం, గవర్నర్ కార్యాలయాలు, రాష్ట్రపతి కార్యాలయం చుట్టూ ఎన్నోసార్లు ఎన్నో రోజులు ఎన్నో సంవత్సరాలుగా ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతూనే ఉన్నారు కానీ ఏ ప్రభుత్వాలు ఏ నాయకులు స్పందించలేదు ఈ



జవాన్ కుటుంబానికి న్యాయం చెయ్యలేదు. గత పాలకులు చేస్తా అని ఎన్నో మాటలు చెప్పి మాటలతోనే గడిపారు తప్ప ఈ ఆర్మీ జవాన్ మణిపాల్ కుటుంబానికి ఇలాంటి భరోసా కల్పించలేదు. కానీ మన ప్రాంత బిడ్డ ఎనుముల రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అవ్వడం వల్ల ఎమ్మెల్యే వంశీకృష్ణ సహకారంతో వెంటనే ఎనుముల రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లిన వెంటనే ఆయన స్పందించి కలెక్టర్ దగ్గరికి కాల్ చేసి కలెక్టర్ తో మాట్లాడి ఈ వీరమరణం పొందిన జవాన్ కుటుంబానికి న్యాయం చేయాలని ఆదేశాలు ఇచ్చారు. ఠాగూర్ బాలాసింగ్ దగ్గరుండి వాళ్ళ కుటుంబానికి 5 ఎకరాల భూమి పట్టా పాస్ బుక్ మంజూరు చేయించడం జరిగింది. దేశం కోసం ప్రాణాలు అర్పించిన మణిపాల్ నాయక్ కు ప్రభుత్వ ఎప్పుడూ అండగా ఉంటుందని ఆయన అన్నారు. దేశం కోసం దేశ ప్రజల కోసం, ఆర్మీ జవాన్లు దేశ సరిహద్దుల్లో పనిచేయడం వల్లనే ప్రజలందరూ ప్రశాంతంగా ఉంటున్నాము అనే విషయాన్ని మరిచిపోయి ఆర్మీ జవాన్ కుటుంబానికి న్యాయం చేయలేకపోయినా గత ప్రభుత్వాలు వైఖరిని సిగ్గుచేటుగా వ్యవహరించాలని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మన ప్రాంత వ్యక్తి అవ్వడం వల్లనే మణిపాల్ కుటుంబానికి న్యాయం జరిగింది. మన వ్యక్తి ముఖ్యమంత్రి అయితే ఉదాహరణకు ఇలాంటి సమస్యలు ఎన్నో పరిష్కరించుకోవచ్చు న్యాయం అభివృద్ధి మన ప్రాంతం కి జరుగుతాయని ఠాగూర్ బలాజి సింగ్ అన్నారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ జెల్ల గురువయ్య గౌడ్,కొండల్ గౌడ్, టిఆర్ఎస్ నాయకులు గజ్జె యాదయ్య గౌడ్, యాదగిరి గౌడ్,జెసిబి వెంకటయ్య,డాక్టర్ శ్రీను, ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర నాయకులు లస్కర్, బంజారా జాతీయ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యనిర్వాక అధ్యక్షులు వెంకట్ నాయక్, నాయకులు భరత్,శత్రు,సుధీర్,కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం అమలు చేసిన పథకాలను ప్రారంభించిన ఎంపీడీవో



వట్టిపల్లి సంగారెడ్డి తెలంగాణ పత్రిక జనవరి 26 వట్టిపల్లి మండల కేంద్రంలోని సాయి పేట గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రైతు భరోసా రేషన్ కార్డులు ప్రభుత్వము చేపట్టిన నాలుగు పథకములు సాయి పేట గ్రామములో ప్రారంభించిన వట్టిపల్లి మండల ఎంపీడీవో శశి ప్రభ ప్రత్యేక అధికారులు వట్టిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రమేష్ ప్రతాప్ జోషి గ్రామ పెద్దలు నాయకులు పంచాయతీ కార్యదర్శులు తాసిల్దార్ మరియు డిప్యూటీ తాసిల్దార్ మండల పరిషత్తు సిబ్బంది హాజరైనారు అర్హులైన వారికి జాబితాలోని పత్రాలను అందజేశారు ఇంకెవరైనా రేషన్ కార్డుకి అర్హులై ఉంటే వారికి కూడా త్వరలో పూర్తి సర్వే చేసి రావలసిన వారికి రేషన్ కార్డు తప్పకుండా మంజూరు చేస్తామని వట్టిపల్లి ఎంపీడీవో శశి ప్రభ చెప్పుకొచ్చారు

## శివపల్లి గ్రామంలో నూతన పథకాల ప్రారంభోత్సవం...



ఎలిగేడు, జనవరి26, (తెలంగాణ పత్రిక)- ఎలిగేడు మండలం శివపల్లి గ్రామంలో నిర్వహించిన నూతన పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యే మాట్లాడుతూ, నాలుగు నూతన ప్రభుత్వ మార్గదర్శకాలు ప్రకారం గ్రామసభలో ప్రవేశపెట్టిన ప్రాథమిక జాబితా పై వచ్చిన అభ్యంతరాలను మరోసారి విచారించి అర్హత ఉంటేనే అమలు చేస్తామని అదే సమయంలో పథకాలు రాలేదని అందిన ప్రతి దరఖాస్తులు పరిశీలించే అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి పథకాలను లబ్ధి చేకూర్చేలాచే చర్యలు తీసుకుంటామని అన్నారు. నిరుపేద భూమిలేని లబ్ధిదారులకు నేడు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద రూ.12,000/- రూపాయలు సంవత్సరాలకు సహాయం అందించేందుకు ప్రారంభిస్తున్నామని శివపల్లి గ్రామంలో 73 కుటుంబాలను ఎంపిక చేసి ఈ పథకాన్ని అమలు చేస్తున్నామని అన్నారు. అలాగే 176 మందికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామని అర్హులకు రేషన్ కార్డులు వస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, ఎమ్మార్వో, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, ఎలిగేడు సింగిల్ విండో చైర్మన్ గోపు విజయ భాస్కర్ రెడ్డి, ఎలిగేడు మండల అధ్యక్షుడు సామ రాజేశ్వర్ రెడ్డి, దుగ్యాల సంతోష్ రావు, వెంకటేశ్వరరావు, కొండ తిరుపతి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారంటీల అమలు చేసిన ఘనత ఒక్క కాంగ్రెస్ పార్టీకే దక్కుతుంది

### - వాస్తాపూర్ లో నాలుగు పథకాలను ప్రారంభించిన డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు

నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-జనవరి 26:- దేశ చరిత్రలో ఇచ్చిన మాటకు కట్టుబడి ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అని డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు అన్నారు. నిర్మల్ జిల్లా మామడ మండలం వాస్తాపూర్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రతిష్టాత్మకమైన అమలు చేసిన నాలుగు సంక్షేమ పథకాలను ఆదివారం ప్రారంభించారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎన్నికల్లో ఇచ్చిన హామీలు మహాలక్ష్మి, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వంటి పథకాలను అమలు చేసిందని అన్నారు. గత ప్రభుత్వ నిర్వాహకం వల్ల రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దిగజారిందనప్పటికి, పేదలకు ఇచ్చిన హామీ మేరకు సంక్షేమ పథకాలు అందించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుకు సాగుతున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాబోయే రోజుల్లో పేదలకు సంక్షేమ అభివృద్ధి పథకాలు ప్రకటించనున్నదని తెలిపారు. హామీల అమలు విషయంలో ఎవరు ఆందోళన చెందవద్దని, ప్రతిపక్షాల ప్రచారాలను నమ్మి ఆగం కావద్దని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు భుజంగ శ్రీనివాస్ రెడ్డి ,మాజీ జెడ్ పి టి సి సోనియా సంతోష్ రాథోడ్ ,బాపయ్య ,రఫీ ,ఏల్చల్ గంగారెడ్డి, తదితరులు ఉన్నారు.





# చేపల వేటకు వెళ్లి... మృత్యువాత...

### - విద్యుదాఘాతానికి గురై మత్స్యకారుడి మృతి

నంగునూరు, జనవరి 26 (తెలంగాణ పత్రిక):చేపల వేటకు వెళ్ళి ప్రమాదవశాత్తు విద్యుదాఘాతంతో ఓ మత్స్యకారుడు మృతి చెందాడు. అక్కెనపల్లిలోని మోయ తుమ్మెద (పెద్ద) వాగులో శనివారం ఈ ఘోరం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రానికి చెందిన కన్నారం జంపయ్య(45) శనివారం అక్కెనపల్లిలొన్ని మోయ తుమ్మెద(పెద్ద) వాగులో చేపల వేటకు వెళ్ళాడు. ప్రమాదవశాత్తు విద్యుత్ తీగ అతని చేతికి తగలడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. రాజగోపాల పేట పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సిద్దిపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు.



### రూ.5 వేల ఆర్థిక సాయం...

ప్రమాదవశాత్తు మోయతుమ్మెద వాగులో చేపల వేటకు వెళ్లి విద్యుత్తు షాక్ గురై మృతి చెందిన కన్నారం జంపయ్య కుటుంబానికి రూ.5000 ఆర్థిక సాయం బిఆర్ఎస్ నేతలు అందించారు. జంపయ్య విద్యుత్ షాక్ తో గురై మరణం చెందిన విషయాన్ని నంగునూరు గ్రామస్తులు మాజీ మంత్రి హరీశ్ రావు దృష్టికి తీసుకెళ్ళారు. మండల సోషల్ మీడియా ఇంచార్జి ఆకుబత్తిని రాముతో పంపగా ముదిరాజ్



యువజన సంఘం సభ్యుల ఆధ్వర్యంలో మృతిని కుటుంబానికి అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కనుకయ్య, పోచయ్య, కనకరాజు, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ రచించిన రాజ్యాంగం భారత పౌరులందరికీ స్ఫూర్తిదాయకం

### - మాజీ సర్పంచ్, శివ మిత్ర ఫౌండేషన్ అధ్యక్షులు ఐలం శివ

కుకునూరుపల్లి, జనవరి 26, (తెలంగాణ పత్రిక):అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అందరికి స్ఫూర్తి దాయాకమని శివ మిత్ర ఫౌండేషన్ వ్యవస్థాపకులు, మాజీ సర్పంచ్ ఐలం శివ అన్నారు. ఆదివారం కుకునూర్పల్లి మండల కేంద్రంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం భారత పౌరులందరికీ స్ఫూర్తిదాయకం అని పేర్కొన్నారు. భారత దేశంలో పేదరికం పోవడానికి ఆయన రచించిన రాజ్యాంగమే ఆధారమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు



వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, వివిధ గ్రామాల ప్రజలు, యువకులు పాల్గొన్నారు.

# తాసిల్దార్ సరితను సన్మానించిన కాంగ్రెస్ నేతలు

నంగునూరు, జనవరి 26 (తెలంగాణ పత్రిక):ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నాలుగు పథకాల అమలు చేసేందుకు ముఖ్య పాత్ర పోషించిన సిద్దిపేట జిల్లా నంగునూరు మండల తహశీల్దార్ సరితను కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ తో పాటు గ్రామస్తులు సన్మానించారు. నాగరాజుపల్లిని నాలుగు పథకాల అమలు కోసం పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేశారు. ఈ ఇందులో భాగంగా గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమెను సన్మానించారు. గ్రామంలో లబ్ధిదారుల ఎంపిక కోసం తహశీల్దార్ అహర్నిశలు కృషి చేసిందని, ఆమెతో పాటు అధికారులను సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పిసిసి కార్యదర్శి దేవులపల్లి యాదగిరి, మండల పార్టీ అధ్యక్షుడు తప్పెట శంకర్ గ్రామస్తులు ముక్కెర లింగం, చేర్యాల బాలయ్య, జక్కిరెడ్డి మహిపాల్ రెడ్డి, బండి ప్రసాద్, చేర్యాల రాజు, నర్మెట చంద్రం, గుండెలి




యాదగిరి, ఆడెపు నవీన్ పాకాల భాస్కర్, ఇప్పల సాయిలు, కనక రెడ్డి, పిల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు బహుమతులు అందజేత

నర్సాపూర్ ప్రతినిధి జనవరి:26( తెలంగాణ దినపత్రిక ) నర్సాపూర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చక్రవర్తి గౌడ్ మండల పరిధిలోని నారాయణపూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ముందుగా పాఠశాలలో నిర్వహించిన వివిధ క్రీడ పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి మరియు పాఠశాలలోని 120 మంది విద్యార్థినీ,విద్యార్థులకు నర్సాపూర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చక్రవర్తి గౌడ్ తన సొంత నిధులతో బహుమతులను అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ,పట్టుదలతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని,విద్య బోధించిన ఉపాధ్యాయులకు,తల్లిదండ్రులకు,గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల




ప్రధానోపాధ్యాయులు రవికుమార్,ఉపాధ్యాయులు కృష్ణ,యూత్ కాంగ్రెస్ నాయకులు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 26, (తెలంగాణ పత్రిక):గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరక్టర్ మహంకాళి శ్రీనివాస్ భార్య మహంకాళి కరుణ దశదిన కర్మ సందర్భంగా ఆదివారం ఇందిరా పార్క్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా నర్సారెడ్డి మాట్లాడుతూ అన్ని దానాలలో ఎంతో శ్రేష్టకరమన్నారు. నర్సారెడ్డి తో పాటు ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మాజీ మున్సిపల్ చైర్మన్ గాడి పల్లి భాస్కర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్, నాయకులు ఊడెం శ్రీనివాసరెడ్డి, పంజాల రమేష్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు వెల్దండ నరసింహారెడ్డి, భానుప్రియ, హరినాథ్, వహీద్, నర్సింలు గౌడ్,



కర్ణాకర్ రెడ్డి, రాములు గౌడ్, వెంకటస్వామి, యాదగిరి, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవం వేడుకలు...



నంగునూరు, జనవరి 26 (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. నంగునూరు తాసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ సరిత, ఎంపీపీ కార్యాలయంలో ఎంపీడీవో లక్ష్మప్ప, ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ దేశిరెడ్డి, రాజగోపాల్ పేట పోలీస్ స్టేషన్లో ఎస్ఐ అసిఫ్ జెండాను ఎగురవేసి గణతంత్ర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. దీంతోపాటు ఆయా గ్రామాల్లోని గ్రామపంచాయతీ కార్యాలయం ముందు ప్రత్యేక అధికారులు, వివిధ ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల్లో జెండాను ఎగురవేసి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.

# ఆటపాటలతో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



తెలంగాణ పత్రిక నాగర్ కర్నూల్ జిల్లా చారకొండ మండల చంద్రాయన్ పల్లి గ్రామంలో 76గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రధానోపాధ్యాయులు వెంకటరమణ ఆధ్వర్యంలో ఆటపాటలతో చక్కని నృత్యం లతో గణతంత్ర దినోత్సవం ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు బిజెపి నాయకులు పాల్గొని విద్యార్థి విద్యార్థులకు పెన్సిల్ పుస్తకాలు పంపిణీ చేశారు. చాలా సంవత్సరాలుగా చంద్రాయన్ పాఠశాలలోనే పనిచేస్తున్న హెచ్ఎం వెంకటరమణ కు అంగన్వాడీ టీచర్ భాగ్యమ్మకు గ్రామ నాయకులు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, మాజీ ఉప సర్పంచ్ పర్వతాలు, గజ్జ వెంకటయ్య ,కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు చిలికేశ్వరం నారాయణ, యువ నాయకులు చిలికేశ్వరం శంకర్, గడ్డమీద శ్రీను, బాధగోని వీరయ్య, బాధగోని రామకృష్ణ, కొండల్, శ్రీను, నిరంజన్, కృష్ణయ్య విద్యార్థులు, గ్రామ ప్రజలు, యువకులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ హైస్కూల్‌లో జెండావిష్కరణ



చొప్పదండి, తెలంగాణ పత్రిక, జనవరి 26.మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రుక్మాపూర్ లో ప్రధానోపాధ్యాయులు శ్రీదర్ అధ్యక్షతన జరిగిన గణతంత్ర వేడుకలో తాజామాజీ ఎం పి పి చిలుక రవీందర్ పాల్గొన్నారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ 76వ గణతంత్ర వేడుకలని జరుపుకొనుచున్నామని,డా? బి అర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారా దేశంలో వ్యవస్థీకృత సంస్కరణలను రాజ్యాంగ అమలులో చిత్తశుద్ధితో నిరంతరాయంగా కొనసాగించుకొనుచూ ముందుకు వెల్తున్నామని గర్తుచేసారు, విద్యార్థిని విద్యార్థులు ఇష్టపడి చదువుకోవాలని, జన్మనిచ్చిన తల్లిదండ్రులకు, చదువునేర్పిన గురువులకు మంచిపేరు తెచ్చేలా సత్ప్రవర్తనతో మెదిలి సమాజంలో మంచి పేరుతెచ్చుకోవాలని అన్నారు.అనంతరం గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్ రుశేంద్రమణి, ఉపాధ్యాయులు సముద్రాల అంజయ్య,మాజీ సర్పంచులు కర్రె శ్రీనివాస్ ,ముద్దసాని చిరంజీవి, వార్డు సభ్యులు తాటికొండ లక్ష్మీరవీందర్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, గ్రామంలోని యువత, విద్యార్థినీ విద్యార్థులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# శంభు దేవాలయంలో మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ప్రత్యేక పూజలు



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 26, (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం లోని కొండపాక మండలం దుద్దెడ గ్రామంలోని శ్రీ స్వయం భూ శంభు దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవల్లో ఆదివారం గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఉత్సవాల నిర్వాహకులు మాజీ ఎమ్మెల్యే ను ఘనంగా సన్మానించారు. పార్వతీ పరమేశ్వరుల పల్లకి సేవలో నర్సారెడ్డి పాల్గొని పల్లకిని మోసి తన భక్తిని చాటుకున్నారు. నర్సారెడ్డి వెంట పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# ఆర్గానిక్ కేటరిన్స్, స్పెషల్ మెయిల్స్ సెంటర్ ను ప్రారంభించిన ఆంక్ష రెడ్డి



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 26, (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గంలో ఇందిరా మహిళా శక్తి పట్టణ పేదరిక నిర్మూలన గజ్వేల్ - ప్రజ్ఞాపూర్ ఎంకె హెూమ్ ఫుడ్స్ ఆర్గానిక్ క్యాటరిన్స్ అండ్ స్పెషల్ మిల్ సెంటర్ ను ఆదివారం మాజీ ఎమ్మెల్యే, సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డితో కలిసి రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు ఆంక్ష రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్సీ రాజమౌళి గుప్తా, మాది మున్సిపల్ చైర్మన్ గాడి పల్లి భాస్కర్, మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నర్సయ్య, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ వివిధ వార్డుల కౌన్సిలర్లు, డ్వాక్రా మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల్ పట్టణ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ..



నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-జనవరి 26:- భారత దేశ 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్మల్ పట్టణంలో ఉన్న ప్రెస్ క్లబ్ భవనంలో ఏర్పాటుచేసిన 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా జిల్లా గ్రంథాలయ చైర్మన్ అర్జుమంద్ అలీ హాజరై త్రివర్ణ పతాకాన్ని ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా సోదరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర సమరయోధుల త్యాగ ఫలితమే సంబరాలు

**- ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి**



తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ జనవరి 26:76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఎంఎల్ఏ క్యాంప్ కార్యాలయం నందు నాయకులు,కార్యకర్తలతో కలిసి జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు.అనంతరం మిర్యాలగూడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పాల్గొని డిసిసి అధ్యక్షులు శంకర్ నాయక్ తో కలిసి జాతీయ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిర్యాలగూడ డివిజన్ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మన భారత దేశం గణతంత్ర దేశంగా ఏర్పాటై నేటితో 76 సంవత్సరాలు పూర్తిచేసుకుంది అంతే కాదు మన తెలంగాణ రాష్ట్రం ఏర్పాటై 10 ఏళ్లు పూర్తవుతున్నా , రాష్ట్రం అప్పుల కుప్పగా మారిపోయి చిన్నా భిన్నం అయిపోయింది.గత ఏడాది నుంచే మన తెలంగాణలో ప్రజా పాలన మొదలైంది,రాజ్యాంగం అమలులోకి వచ్చిన గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేసిన నాలుగు సంక్షేమం పథకాలను రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లాంటి పథకాలు అమలు చేస్తూ మరో సారి ప్రజా ప్రభుత్వం అని రుజువు చేసింది అన్నారు.మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా పలు చోట్ల వేడుకల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు, అధికారులు, కార్యకర్తలు బి.ఎల్.ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# దాతల సేవలు అభినందనీయం...

**- ప్రధానోపాధ్యాయుడు ముకుందం**

**- వంటేరు రాజశేఖర్ రెడ్డి సహకారంతో విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్సులు అందజేత**



నంగునూరు, జనవరి 26 (తెలంగాణ పత్రిక):దాతలు ప్రభుత్వ పాఠశాలకు అందిస్తున్న సహాయ సహకారాలు ఎంతో అభినందనీయం అని ఖానాపూర్ ప్రాథమిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆరగొండ ముకుందం అన్నారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం ఖానాపూర్ గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాలలో 45 మంది విద్యార్థులకు గ్రామానికి చెందిన వంటేరు రాజశేఖర్ రెడ్డి రూ. 20 వేల విలువ గల స్పోర్ట్స్ డ్రెస్సులను అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు ఆరగొండ ముకుందం మాట్లాడుతూ.. విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించేందుకు దాతల సహకారం ఎంతైనా అవసరమని పేర్కొన్నారు. వంటేరు రాజశేఖర్ రెడ్డి అడగగానే తన సొంత ఖర్చులతో పాఠశాల విద్యార్థులకు 20వేల రూపాయలతో స్పోర్ట్స్ డ్రెస్ లను అందజేయడం అతని సేవా భావానికి నిదర్శనమని తెలిపారు.ఈ కార్యక్రమంలో అనుముల జయాపాల్ రెడ్డి, రంగారెడ్డి, రాజయ్య, బాల్ద మల్లేశం, కాయిత కృష్ణమూర్తి, గుండెల్లి యాదయ్య, పెంబర్తి అనిల్ యాదవ్, గుండెల్లి శ్రీకాంత్, నవీన్ యాదవ్, సందీప్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# 27వ వార్డులో 76వ గణతంత్ర దినోత్సవం వేడుకలు



కోదాడ,జనవరి26,(తెలంగాణ పత్రిక) కోదాడ లోని 27వ వార్డ్ లో ఉన్న ప్రాథమిక పాఠశాలలో 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా కౌన్సిలర్ షేక్ షాబుద్దీన్ కోదాడ శాసనసభ్యులు ఉత్తం పద్మావతి ఆదేశాల మేరకు విద్యార్థిని విద్యార్థులకు వారి కుటుంబ సభ్యులు మరియు వార్డు మిత్రులతో కలిసి పెన్స్, పెన్సిల్స్, ప్యాడ్స్ మరియు స్కేల్స్ పంపిణీ చేయడం జరిగినది.

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయి



**- సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియ స్పెషల్ ఆఫీసర్ రవి నాయక్**

**- పైలట్ ప్రాజెక్టుగా రఘునాధపాలెం**

**- మంత్రి ఉత్తమ్ కు ధన్యవాదాలు తెలియజేసిన గ్రామ ప్రజలు**

తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజక ఇన్చార్జి జనవరి 26అర్హులైన ప్రతి పేదవారికి తెలంగాణ ప్రభుత్వం ద్వారా సంక్షేమ పథకాలు అందుతాయని సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియ కొనసాగుతుందని మండల ప్రత్యేక అధికారి రవి నాయక్ అన్నారు.ప్రజాపాలన నాలుగు పథకాల అమలులో భాగంగా పైలట్ ప్రాజెక్టుగా మఠంపల్లి మండలంలోని రఘునాధపాలెం గ్రామంలో ఆదివారం అర్హులైన లబ్ధిదారులకు నాలుగు పథకాలు సంబంధించిన ధృవీకరణ పట్టాలు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలనలో భాగంగా అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తామని అన్నారు.నూతన రేషన్ కార్డులు 339,ఇందిరమ్మ ఇళ్లు 452,ఆత్మీయ భరోసా 130,రైతు భరోసా ద్వారా 1266 లబ్ధిదారులకు లబ్ధి చేకూరుతుందని తెలిపారు.అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన సభా వేదికలో నాలుగు పథకాలకు సంబంధించిన లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాలను అందజేశారు ఇట్టి కార్యక్రమంలో లబ్ధిదారులు మాట్లాడుతూ మండలంలో ఇన్ని గ్రామపంచాయతీలు ఉండగా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి రఘునాథ పాలెంను పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయడం చాలా సంతోషించదగ్గ విషయం అని ఎప్పటినుండో ఎదురుచూస్తున్న సంక్షేమ పథకాలు గణతంత్ర దినోత్సవం రోజున మాకు అందించడం మా ఊరిలోనే కాకుండా సంక్షేమ పథకాలు అందుకున్న ప్రతి ఇంటిలో ఒక పండగల ఉన్నదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి రుణపడి ఉంటామని వారికి ధన్యవాదాలు తెలియజేస్తూ ఆనందం వ్యక్తం చేశారు .ఈ కార్యక్రమంలో తహశీల్దార్ లావూరి మంగ,మండల పరిషత్ అభివృద్ధి అధికారి బాణాల శ్రీనివాస్,వ్యవసాయ అధికారి శ్రీనివాస్,ఏపీవో ఉమా,పంచాయతీ కార్యదర్శి లక్ష్మణ్ నాయక్,పిఎసిఎస్ చైర్మన్ రామచంద్రయ్య,మండల స్థాయి,గ్రామ స్థాయి నాయకులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# హుజూర్ నగర్ పట్టణ అంబేద్కర్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజక ఇన్చార్జి జనవరి 26 హుజూర్నగర్ పట్టణ కేంద్రంలో అంబేద్కర్ కమిటీ అధ్యక్షుడు మీసాల.శరత్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీఐ చరమందరాజు ఎస్సై ముత్తయ్య ఇట్టి కార్యక్రమంలో పాల్గొని డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే జాతీయ జెండా ఆవిష్కరణ గావించారు.సీఐ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ దేశానికి చేసిన సేవలను మరియు భారత రాజ్యంగంను గురించి కొనియాడారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి గల్లా వెంకటేశ్వర్లు,పట్టణ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు చింతీరాల.నాగయ్య,కౌన్సిలర్ కాస్థాల.శ్రావణ్,మాజీ కౌన్సలర్స్ మీసాల.కిరణ్ కుమార్, కంకణాల.పుల్లయ్య, దళిత నాయకులు మందవెంకటేశ్వర్లు,మెళ్ళచెరువు.ముక్కంటి,కస్తాల.సైదులు,నటుకుల.ప్రసాద్,రెడపంగు.రాము,కస్తాలరవీందర్,పల్లె.క్రాంతి,చిన లక్ష్మయ్య,కందుకూరి.రాము,సొంపంగు.రవీందర్,మెండం.లకమినర్సు,పాశం.కోటమ్మ,పొత్తుల.జ్ఞానయ్య,తదితరులు పాల్గొన్నారు.